ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విజయవాడ

: fb.com/vaartha Digital

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

17-5-2025 శనివారం సంపుటి: 31 సంచిక: 105 పేజీలు: 12 వెల: 6.50

రక్షణ రంగానికి మరో రూ.50వేల కోట్లు!

చార్‌ధామ్ యాత్రకు తగ్గిన భక్తులు 9లో

# పొగాకు రైతుకు నష్టం రానివ్వం


## కొనుగోళ్లు ఆగకూడదు..

### క్వింటాల్‌కు రూ.12,500 చెల్లించాలి

### రైతులతో బైబ్యాక్ పాలసీ ఒప్పందం చేసుకోవాలి

### అధికారులు, ట్రేడర్లకు సిఎం చంద్రబాబు ఆదేశం

### కోకో కొనుగోళ్లకు త్వరలో ఆయిల్‌పామ్ విధానం



**విజయవాడ మే 16,ప్రభాతవార్తప్రతినిధి:**రాష్ట్రంలో పొగాకు పండించిన రైతులు ఎట్టిపరిస్థితుల్లో నష్టపోకూడదని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. పొగాకు రేటు తగ్గకుండా వెంటనే గిట్టుబాటు ధరకు ట్రేడర్లు కొనుగోలు చేసేలా చూడాలన్నారు. కొనుగోళ్లను ఆపకూడదని, రైతుల దగ్గర ప్రస్తుతం ఉన్న పంట కొనుగోళ్లను వెంటనే జరపాలని స్పష్టం చేశారు. తాను రైతులు, పరిశ్రమలుసంస్థల యజమానులు ఇద్దరితోనూ స్నేహపూర్వకంగా ఉంటానని, అలా అని రైతులకు అన్యాయం జరిగితే మాత్రం సహించేది లేదని చెప్పారు. ఈ విషయాన్ని ట్రేడర్లు దృష్టిలో పెట్టుకోవాలని, ప్రస్తుతం తలెత్తిన సంక్షోభాన్ని నివారించకుంటే ఉపేక్షించేది లేదని చర్యలు తీసుకోవడానికి కూడా వెనుకాడనని ముఖ్యమంత్రి కొనుగోలుదారులను హెచ్చరించారు. ఉండవల్లి నివాసంలో శుక్రవారం ముఖ్యమంత్రి పొగాకు, కోకో, మిర్చి, ధాన్యం కొనుగోళ్లుగిట్టుబాటు ధరలపై అధికారులు, ట్రేడర్లతో సమీక్ష నిర్వహించారు. ఇందులో ప్రధానంగా పొగాకు ధర పతనం కావడంపై ముఖ్యమంత్రి అసహనం వ్యక్తం చేశారు. గిట్టుబాటు ధర వచ్చేలా చూసి రైతుల్లో అధికారులు నమ్మకం నింపాలని, ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకు రాకుండా చూడాలని స్పష్టం చేశారు. 20 మిలియన్ కిలోల పొగాకు కొనుగోలు లక్ష్యం: HD బర్లే పొగాకును నాణ్యత ఆధారంగా క్వింటాల్‌కు రూ.12,500కు కంపెనీలు కొనుగోలు చేయాలి. GPI, ITC కంపెనీలు తక్షణమే 20 మిలియన్ కిలోల కొనుగోళ్లను ప్రారంభించాలి. కంట్రోల్ రూమ్, వాట్సాప్ గ్రూప్ ద్వారా రోజువారీగా కొనుగోళ్లను పర్యవేక్షించాలి. వ్యవసాయ శాఖ ప్రతి రెండు రోజులకు ఒకసారి కొనుగోలు వివరాలను నివేదించాలి. వచ్చే సాగు సీజన్‌లో అంతర్జాతీయ డిమాండ్, ధరల ఆధారంగా బర్లే సాగు విస్తీర్ణాన్ని నియంత్రించేలా, ఈరకం సాగు వైపు మళ్లకుండా రైతుల్లో అవగాహన పెంచేందుకు 2025 జూన్ నుంచి సమావేశాలు నిర్వహించాలి అని ముఖ్యమంత్రి స్పష్టంగా పేర్కొన్నారు. రైతుల ఇళ్లల్లోనూ, పొలాల్లోనూ ఎక్కడా పొగాకు నిల్వలు కొనుగోళ్లు జరగకుండా మిగిలిపోకూడదని. తక్షణం కంపెనీలు కనీస మద్దతు ధరకు కొనుగోళ్లు చేసి అవసరమైతే గోడౌన్లలో నిల్వ ఉంచుకోవాలని సూచించారు. కొనుగోళ్ల ఏస్థాయిలో జరుపుతున్నారు, ఎంతమేర ధర చెల్లిస్తున్నారు అనే నివేదిక సోమవారం కల్లా ఇవ్వాలని ఆదేశించారు. రైతుల్లో అసంతృప్తి రావడానికి వీల్లేదని, వారు నష్టపోకూడదని స్పష్టం చేశారు ఎఫ్‌సీవీ, వైట్ బర్లీ, హెచ్డీ బర్లీ ఈ 3 రకాల పొగాకు కలిపి 202425 కాలంలో రాష్ట్రంలో 1,90,456 హెక్టార్లలో సాగు చేశారని 450 మిలియన్ కేజీల దిగుబడి వచ్చిందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఇది అత్యధిక పంట దిగుబడి అని, మిగిలిన పంటల నుంచి పొగాకు సాగువైపు రైతులు మొగ్గుచూపించడంతో అనూహ్యంగా ఉత్పత్తి రెట్టింపై సమస్య ఉత్పన్నమైందన్నారు. పొగాకు ధర పతనం కాకుండా చర్యలు తీసుకోవడంలో పొగాకు బోర్డు విఫలమైందని జీపీఐ, ఐటీసీ వంటి ట్రేడర్లతో సరైన సమన్వయం లేదని ముఖ్యమంత్రి అన్నారు. అత్యధిక ధరలు ఆశ చూపించి రైతులు పొగాకు సాగు చేసేలా చేస్తున్న కంపెనీలు, తీరా పంట చేతికి వచ్చేసరికి అమాంతం ధరలు తగ్గించడం సరికాదన్నారు. కనీస మద్దతు ధర కల్పించకుండా సంక్షోభాన్ని సృష్టిస్తున్నారని కంపెనీల తీరును ముఖ్యమంత్రి తప్పుబట్టారు. ప్రస్తుతం నెలకొన్న సమస్యను అధిగమించాలంటే బైబ్యాక్ పాలసీ ఉత్తమమని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ఇకపై కంపె నీలతో రైతులు బైబ్యాక్ ఒప్పందం చేసుకోవాలని సూచించారు. బైబ్యాక్ విధానం అమలు, >>2



శుక్రవారం మహబూబ్‌నగర్‌జిల్లా పిల్లలమర్రి మహావృక్షం వద్ద ప్రపంచ సుందరీమణులు

# 'పిల్లలమర్రి'చెంత వరల్డ్ 'మిస్'లు

**మహబూబ్‌నగర్ బ్యూరో, మే 16 ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న ప్రపంచ సుందరి పోటీలకు వివిధ దేశాల నుండి వచ్చిన సుందరీమణులు శుక్రవారం సాయంత్రం మహబూబ్ నగర్ జిల్లాలోని చారిత్రాత్మక పిల్లల మర్రి పర్యాటక కేంద్రాన్ని సందర్శించారు. సుం దరీ మణులుకు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి,ఎస్‌పి.డి.జానకిలు ఘనంగా స్వాగతం పలికారు. 16వ శతాబ్దానికి చెందిన శ్రీ రాజరాజేశ్వర దేవాలయం సందర్శించి ఫోటోలు దిగారు. పురావస్తు ప్రదర్శనశాలను సందర్శించారు. అక్కడ చారిత్రాత్మక శిల్పాలు, ఉమ్మడి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి సేకరించిన పురాతన కళాఖండాలు, వాటి విశిష్టతలు తెలుసుకున్నారు. మ్యూజియం వద్ద రాష్ట్ర ఎక్సైజ్ >>2

## పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు

### అధికారులు అప్రమత్తం

**విజయవాడ,మే16,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భారీ వర్షం కురిసింది. ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురవడంతో విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. రోడ్లపై వర్షాపు నీరు నిలిచి వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. ఎన్టీఆర్, కృష్ణా,ఏలూరు.శ్రీకాకుళం జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో శుక్రవారం ఉదయం నుంచే భారీ వర్షాలు కురిసాయి. ఈ వర్షాలకు విజయవాడనగర లోతట్టు ప్రాంతాల్లో నీరు చేరి ప్రజలు ఇబ్బంది పడ్డారు. బాపట్లజిల్లా వ్యాప్తంగా తెల్లవారుజాము నుంచి భారీ వర్షం కురుస్తోంది. దీంతో కొన్నిచోట్ల చెట్లు పడిపోయి విద్యుత్ సరఫరాకు తీవ్ర అంత రాయం ఏర్పడింది. జిల్లాలోని చీరాల, వేటపాలెం, అద్దంకి, మెదరమెట్ల, కొల్లూరు ప్రాంతాల్లో ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తోంది. యద్దనపూడి మండలం వింజనంపాడులో వీచిన గాలులకు చెట్లు విరిగి విద్యుత్ తీగలపై పడటంతో విద్యుత్ సరఫరా నిలిచి పోయింది. భారీ వర్షంతో >>2

# 'హరిత ఎనర్జీ'కి ప్రాధాన్యం

### పునరుత్పాదక ఇంధన ఉత్పత్తిలో దేశానికే ఎపి ఆదర్శం

### గుత్తి మండలంలో ఎనర్జీ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసిన మంత్రులు లోకేష్, గొట్టిపాటి



**గుత్తి, మే 16 ప్రభాతవార్త:**భారతదేశంలో 2030లోగా 500 జిగావాట్ల పునరుత్పాదక ఇంధన ఉత్పత్తిని సాధించాలన్న ప్రధానమంత్రి నరేంద్రమోడి సంకల్పంలో భాగంగా ఆంధ్రరాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో 100 జిగావాట్ల ఉత్పత్తి సాధిం చాలన్నది ఎన్‌డిఎ కూటమి లక్ష్యమని రాష్ట్ర ఐటి, విద్యా శాఖామంత్రి నారా లోకేష్ ఉద్ఘాటించారు. అనంతపురం జిల్లాలోని గుత్తి మండలం బేతాపల్లి శివారు ప్రాంతంలో ప్రముఖ రెన్యూ సంస్థ 22 వేల కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ఏర్పాటు చేయతలపెట్టిన హైబ్రేడ్ రెన్యువబుల్ ఎనర్జీ ప్రాజెక్ట్ నిర్మాణానికి శుక్రవారం మంత్రి నారా లోకేష్‌తో పాటు విద్యుత్‌శాఖామంత్రి గొట్టిపాటి రవికు మార్‌లు శంకుస్థాపన చేసి భూమిపూజ చేశారు.

దావోస్‌లో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులో భాగంగా సప్రఖ్యాత డి కార్బనైజేషన్ సొల్యూషన్ కంపెనీ అయిన వెన్యూ ఎనర్జీ గ్లోబల్ పిఎల్‌సి సంస్థ రాష్ట్రంలో 22 వేల కోట్ల రూపాయల పెట్టుబడి పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ మేరకు 1.8 జిగావాట్ల సోలార్ పవర్, 1జిగా వాట్ విండ్ పవర్, దాదాపు 2.8 జిగావాట్ల ఉత్పత్తి సామర్థ్యం కలిగి 2 జిగావాట్ల బ్యాటరీ శక్తి నిల్వ వ్యవస్థతో కూడిన ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించుకుంది. శుక్రవారం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అధ్యక్షతన జరిగిన సమావేశంలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ మేకింగ్ ఇండియా స్ఫూర్తితో ఈ ప్రాజెక్ట్‌ను రూపొందించడం జరిగిందన్నారు. అత్యాధునిక స్థాయిలో ఈ ప్లాంట్ రూపకల్పన జరుగుతుందన్నారు. విద్యుత్ ఉత్పత్తికి ఉపకరించే సోలార్ ప్యానెల్లను శుభ్రపరిచేందుకు భారీ స్థాయిలో నీటి అవసరం వుండగా నీటిని ఆదా చేసేందుకు నీటి రహిత రోబోటిక్ క్లీనింగ్ వ్యవస్థను సంస్థ ఏర్పాటు చేస్తుందన్నారు. తమ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు 20 లక్షల ఉద్యోగాల కల్పనకై కట్టుబడి వున్నామన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఒక్క కంపెనీ సైతం రాష్ట్రంలో పెట్టిబడి పెట్టిన పాపానపోలేదన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ముందుచూపుతో పెద్దఎత్తున ఎనర్జీ, ఐటి, ఎలక్ట్రానిక్ రంగాల్లో పెట్టుబడులు వస్తున్నాయన్నారు. రియలన్స్, హట్సన్, పిసిఎస్, ఎన్‌టిపిసి గ్రీన్ హైడ్రో, వేదాంతిక, గ్రూప్ షీల్డ్, స్వెయిల్, తదితర సంస్థలు దాదాపు 3 లక్షల కోట్ల మేర రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నాయని ఆయన తెలియచేశారు. ఎనర్జీ ప్లాంట్లు ఏర్పాటు కావడం వల్ల విద్యుత్ చార్జీలు తగ్గే అవకాశం వుందన్నారు. తాము ఇప్పటి వరకు విద్యుత్ చార్జీలు ఒక్క రూపాయి కూడా పెంచలేదని గుర్తు చేశారు. ఎనర్జీ ప్లాంట్ ఏర్పాటుకు సహకరించిన రైతులకు మంత్రి లోకేష్ కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో స్థానికంగా వుండే యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ఆయన తెలియచేశారు. భూమిపూజ >>2

## లిక్కర్ కుంభకోణం

# ధనుంజయరెడ్డి, కృష్ణారెడ్డిని అరెస్టు చేసిన సిట్

### ముందస్తు బెయిలుకు సుప్రీం తిరస్కృతి

**విజయవాడ,మే16,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో నిందితులకు సుప్రీం కోర్టులో చుక్కెదురైంది. నిందితులు కృష్ణమోహన్ రెడ్డి, ధనుంజయ్ రెడ్డిలకు ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించింది. శుక్రవారం ఈ కేసు విచారణ జరిపిన ధర్మాసనం లిక్కర్ కేసు దర్యాప్తు కొనసాగుతున్నందువల్ల ముందస్తు బెయిల్ ఇవ్వలేమని న్యాయస్థానం స్పష్టం చేసింది. కృష్ణమోహన్ రెడ్డి, ధనుంజయ్ రెడ్డిలకు ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు గతంలో హైకోర్టు నిరాకరించింది. దీంతో వారు హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. జస్టిస్ పార్థీవాలా నేతృత్వంలోని ధర్మాసనం ముందు ఈరోజు విచారణ జరిగింది. లిక్కర్ కేసులో ముందస్తు బెయిల్ ఇస్తే విచారణాధికారి చేతులు కట్టేసినట్లు అవుతుందని సుప్రీం ధర్మాసనం అభిప్రాయపడింది. ఈ క్రమంలో కృష్ణమోహన్ రెడ్డి, ధనుంజయ్ రెడ్డిలకు ప్రస్తుత పరిస్థితుల్లో ముందస్తు బెయిల్ ఇవ్వడం కుదరదని న్యాయస్థానం తేల్చి చెప్పింది. గత ప్రభుత్వంలో అధికార పార్టీ పెద్దలకు రూ. 3,200 కోట్ల మద్యం ముడుపులు చేరినట్టు ఆరోపణలు >>2

# పర్యాటకంలో స్టార్‌హోటళ్లు

### భోగాపురం ఎయిర్‌పోర్టు ప్రాంతంలో హోటళ్లు, రిసార్టుల ఏర్పాటును పరిశీలించిన అజయ్ జైన్



శుక్రవారం భోగాపురం ప్రాంతంలో పర్యటిస్తున్న అజయ్ జైన్

**భోగాపురం (విజయనగరంజిల్లా ), మే 16 ప్రభాతవార్త :** విజనగరం జిల్లాలో భోగాపురం వద్ద అంతర్జాతీయ విమానాశ్రయం సిద్ధమవుతున్న తరుణంలో ఈ ప్రాంతానికి పర్యాటకులు పెద్ద ఎత్తున తరలివచ్చే అవకాశం వుందని, పర్యాటకుల వసతి కోసం అవసరమైన హోటళ్లు, రిసార్టుల అభివృద్ధికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నట్టు పర్యాటక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ చెప్పారు. భోగాపురం ప్రాంతంలో నిర్మాణంలో వున్న ఏర్పాటు కానున్న పలు హోటళ్లు, రిసార్టులను పరిశీలించే నిమిత్తం జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్‌తో కలసి ఆయన శుక్రవారం మండలంలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పర్యాటక రంగం అభివృద్ధికి హోటళ్ల నిర్మాణం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. భోగాపురం మండలంలోని రెడ్డి కంచేరు వద్ద సన్‌రే అవని గ్రూపు ఆధ్వర్యంలో రూ.100 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేయనున్న బీచ్ రిసార్ట్స్‌ను పరిశీలించారు. కవులవాడ వద్ద ఇదే గ్రూపు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న కన్వెన్షన్ సెంటర్ నిర్మాణం పనులను పరిశీలించారు. సుమారు 3 వేల మందికి వసతి కల్పించేలా కన్వెన్షన్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని సన్‌రే గ్రూపు ఎం.డి. రాజబాబు ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శికి వివరించారు. దీని ద్వారా 300 మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. అక్కడ సన్‌రే గ్రూపు ఆధ్వర్యంలో నిర్మించిన బీచ్ రిసార్టులు, గోల్ఫ్ కోర్సును ప్రత్యేక ప్రధాన కార్యదర్శి పరిశీలించారు. ఇదే ప్రాంతంలో ఏర్పాటు చేసిన గ్రీన్‌హౌస్‌లను పరిశీలించారు. పర్యాటక అభివృద్ధిలో భాగంగా >>2

## ఉద్యోగుల బదలీలకు

# గ్రీన్ సిగ్నల్

### జూన్ 2 దాకా నిషేధం సడలింపు

### ఒకేచోట ఐదేళ్లు చేస్తే మార్పు తప్పనిసరి

**విజయవాడ,మే16,ప్రభాతవార్తప్రతినిధి:**రాష్ట్రంలో ఉద్యోగుల బదిలీలపై ప్రభుత్వం నిషేధం సడలించింది. శుక్రవారం నుంచి జూన్ 2వ తేదీవరకు బదిలీలపై నిషేధాన్ని సడలిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. జూన్ 3నుంచి బదిలీలపై మళ్లీ నిషేధం అమల్లోకి వస్తుందని తెలిపింది. ఈ నెలాఖరు నాటికి ఒకేచోట ఐదేళ్ల పనిచేసిన ఉద్యోగులు తప్పనిసరిగా బదిలీ అవుతారు. ఐదేళ్ల పూర్తికాని ఉద్యోగులు కూడా అభ్యర్థనపై బదిలీకి అర్హులే.అలాగే 2026 మే 31లోపు రిటైర్ అయ్యే వారికి బదిలీ ఉండదు. వారిని విజ్ఞప్తిపై లేదా పరిపాలన కారణాలతో బదిలీ చేయొచ్చని ప్రభుత్వం మార్గదర్శకాలు జారీచేసింది. **బదలీల్లో వారికి ప్రాధాన్యం:** బదిలీ కోసం ఒక >>2



## పార్లమెంటు ప్రత్యేక సమావేశాలకు కేంద్రం 'నో' 2లో

# రక్షణ ఉపగ్రహం రెడీ

- రేపు ఉదయం 5.59 గం.కు షార్ నుంచి పిఎస్ఎల్‌వి-సి61 ద్వారా నింగిలోకి
- శత్రు రహస్యాలు ఛేదించేందుకే ప్రయోగం
- తిరుమలేశుని దర్శించిన చైర్మన్ నారాయణన్



శ్రీహరికోటలో ప్రయోగానికి సిద్ధంగా పిఎస్ఎల్‌వి-సి61

**శ్రీహరికోట (తడ), మే 16 ప్రభాతవార్త:** పహల్గామ్‌లో ముష్కరుల దాడి తర్వాత పొరుగు దేశంతో యుద్ధం చేసి తమదే పైచేయి అనిపించుకున్న భారత్ దుర్భేద్యమైన తన రక్షణ వ్యవస్థను మరింత పటిష్టం చేసుకోనుంది. బ్రహ్మోస్, భార్గవాస్త్ర లాంటి సుదర్శన చక్రాలు అందుబాటులోఉన్న మన వీర సైనికుల అమ్ములపొదిలో మరో దివ్యాస్త్రం చేరనుంది. ఇఒఎస్09 పేరుతో సరిహద్దుల రక్షణ ప్రధానలక్ష్యంగా ఈఉపగ్రహాన్ని రూపొందించారు. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) ఆదివారం ఉదయం 5.59 గంటలకు పిఎస్ఎల్‌వి-సి61 రాకెట్ ద్వారా ఈ ఉపగ్రహాన్ని నింగికి చేర్చనున్నారు. మన తెలుగు నేల శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రం మొదటి ప్రయోగ వేదిక నుంచి ఈ కీలక ప్రయోగం జరగనుంది. 1696.24 కిలోల బరువు ఉన్న ఇఒఎస్ 09ను అంతరిక్షంలోని 534 కిలోమీటర్ల దూరంలో ప్రవేశపెట్టేందుకు ఇస్రో ప్రణాళికలు రచించింది. 18 నిమిషాల్లోపే ఇఒఎస్09 నిర్ణీత కక్ష్యకు చేరనుంది. ఆ తర్వాత రాకెట్‌లోని నాలుగవ దశ మరో కక్ష్య వైపు పయనించి క్రమేణా కిందికి దిగుతూ భూమికి 351 కిలోమీటర్ల దూరంలో చేరి తన పరిశోధనలు >>2

## లైట్ మెట్రో ప్రాజెక్ట్‌కు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

**విజయవాడ,మే16,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతిలో భాగంగా ఏర్పాటు చేయనున్న లైట్ మెట్రోను రెండుదశలుగా పూర్తి చేయనున్నారు.ఇందుకు ప్రభుత్వం అనుమతినిచ్చింది. వేసింది. దీనికి సంబంధించి డీటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టు తయారీ బాధ్యతను శిస్ట్రా కన్సల్టెన్సీకి అప్పగించింది. కంపెనీ ప్రాథమిక నివేదికను మెట్రో రైల్ కార్పొరేషన్‌కు అప్పగించినట్లు తెలిసింది. విభజన హామీల్లో భాగంగా కేంద్రం అమరావతికి రైల్ కనెక్టివిటీ అవకాశం కల్పించింది. దీనిలో భాగంగా ఎర్రుపాలెం-నంబూరు మధ్య రైల్వేలైన్‌కు అనుమతులూ వచ్చాయి. అదే సమయంలో విజయవాడ నుండి రాజధాని అమరావతికి లైట్ మెట్రోను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. విజయ వాడలో లైట్ మెట్రో (ట్రామ్ తరహా >>2

# ఉగ్రవాదులకు చెంపదెబ్బ 'సిందూర్'



శుక్రవారం విజయవాడలో జరిగిన తిరంగా యాత్రలో పాల్గొన్న సిఎం చంద్రబాబు, డి.సిఎం పవన్, బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి తదితరులు

### 2047కు అత్యంత సంపన్న దేశాల్లో భారత్ అగ్రస్థానం

### విజయవాడ తిరంగాయాత్రలో పాల్గొన్న సిఎం చంద్రబాబు, డి.సిఎం పవన్, బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి ప్రభృతులు

**విజయవాడ,మే16,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచంలో 2047నాటికి అత్యంత సంపన్నవంతమైన దేశాల్లో భారత్ ప్రథమ,ద్వితీయ స్థానాల్లో ఉంటుందని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు.ప్రధాన మంత్రి నరేంద్రమోడీ నేతృత్వంలో శరవేగంగా అభివృద్ధి జరుగుతుంటే ఉగ్రవాద శక్తులు విజృంభిస్తున్నాయన్నారు.ఉగ్రవాదశక్తులను భారత ఏరి పారేస్తుందని, సమూలరీతిలో తుడిచి పెట్టేస్తుందన్నారు. కాశ్మీరులో పాకిస్తాన్ ఉగ్రవాదులు ఈ దేశ స్త్రీల నుదిటి బొట్టును చెరిపేస్తే 'ఆపరేషన్ సింధూర్' పహల్గాం దాడులకుబాధ్యులై 100మందిపైగా ఉగ్రవాదులను మట్టు పెట్టామన్నారు. >>2

17-5pg2exHMNWJQE.qxd:17-5pg2exHMNWJQE.qxd 01/01/01 9:50 AM Page 1





శాస్త్రవేత్తలు రూపొందించిన ఇఓఎస్09 ఉపగ్రహం

# రక్షణ ఉపగ్రహం రెడీ

>> ప్రారంభించనుంది. ఇందుకు మొత్తం 101 నిమిషాల సమయం పడుతుందని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. అయితే ఇఓఎస్09 ఉపగ్రహ ప్రయోగమే ఇందులో కీలకం. శ్రీహరికోట నుంచి ఇది 101వ రాకెట్ ప్రయోగం. భారత్‌కు ఎంతో పేరు తెచ్చిన పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్ (పిఎస ఎల్వి) సిరీస్‌లో ఇది 63వ ప్రయోగం.నాలుగు దశలతో నిర్మాణం జరిగిన పిఎస్ఎల్వీలో మొదటి దశను నాలుగు స్ట్రాపాన్లు అంటిపెట్టుకుని ఉంటాయి. ఈ తరహా రాకెట్లను పిఎస్ఎల్వి ఎక్స్ ఎల్ అంటారు. ఈ విధంగా రాకెట్‌ను రూపొందించడం ఇది 27వసారి. ప్రయోగ సమయంలో 44.5 మీటర్ల ఎత్తు, 321 టన్నుల బరువుతో పిఎస్ఎల్వి-సి61ని రూపొందించారు. ఈ ప్రయోగానికి సంబంధించి శనివారం ఉదయం 7.59 గంటలకు కౌంట్‌డౌన్ ప్రారంభించే అవకాశం ఉంది. ఇందుకు సంబంధించి శుక్రవారం ఇస్రో ఛైర్మన్ వి.నారాయణన్ శ్రీహరి కోటలో శాస్త్రవేత్తలతో సమావేశమయ్యారు. తిరుమల శ్రీవారిని దర్శించుకున్న నారాయణన్ మళ్లీ శ్రీహరికోటను చేరుకుని రాకెట్ ప్రయోగ సన్నాహాల్లో బిజీ అయ్యారు. **అన్ని వేళల్లోను పనిచేసే అద్భుతం:** ఇఓఎస్09 ఉపగ్రహం అన్ని వేళల్లోను అన్ని వాతావరణ పరిస్థితుల్లోనూ అద్భుతంగా పనిచేస్తుందని ఇస్రో ఛైర్మన్ వి.నారాయణన్ పేర్కొన్నారు. ఈ ప్రయోగ విజయాన్ని కాంక్షిస్తూ ఆయన తిరుమలలో శ్రీవారిని దర్శించుకున్నారు. ఆయన వెంట షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్ కూడా ఉన్నారు. ఈ ఎర్త్ అబ్జర్వేషన్ శాటిలైట్ దేశానికి ఎన్నో సేవలందిస్తుందని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. ఐదేళ్ల పాటు అంతరిక్షం నుంచి సేవలు అందించే ఈ ఉపగ్రహంలోని అత్యాధునిక సి బ్యాండ్ సింథటిక్ ఎపర్చర్ రాడార్ (ఎస్ఎఆర్) అమర్చి ఉన్నారు. ఇది భారీ వర్షం, పొగమంచు, ఆకాశంలో మేఘాలు ఉన్నప్పటికీ పనిచేస్తుంది. క్లిష్టమైన వాతావరణ పరిస్థితులు, రాత్రి పగలు కూడా భూ ఉపరితలానికి సంబంధించిన రిజల్యూషన్ ఫోటోలను తీసి భూకేంద్రాలకు సమాచారం అందించే సామర్థ్యం కలిగి ఉంది. ఇంతకుముందు ఉపయోగించిన కొన్ని కెమెరాలకు భిన్నంగా ఇందులో మరింత శక్తివంతమైన కెమెరాలు అమర్చారు. ఆపరేషన్ సింధూర్ తర్వాత జరుగుతున్న ఈ ఉపగ్రహ ప్రయోగం ఎంతో ప్రాధాన్యతను సంతరించుకుంది. ఇది పాకిస్తాన్‌తో పాటు చైనా సరిహద్దుల్లోని భారతదేశ సున్నిత ప్రదేశాలను పర్యవేక్షించడం, మన దేశంలోని విస్తారమైన తీరప్రాంతాన్ని కాపాడటంలో రక్షణ రంగానికి సేవలు అందిస్తుందని చెప్తున్నారు. రీశాట్ సిరీస్‌లో ఇఓఎస్9కు ఎంతో ప్రాధాన్యత ఉంది. గతంలో రీశాట్ 1ఏ పేరుతో ఒక ఉపగ్రహాన్ని ప్రయో గించి ఉన్నారు. ఇప్పుడు ఇఓఎస్ 09ను రీశాట్ 1బిగా కూడా పేర్కొంటున్నారు. రాడార్ ఇమేజింగ్ ఉపగ్రహాలు నిర్మించడం ఇస్రోకు కొత్త కాదు గాని ఇటువంటి కీలక పరిస్థితుల్లో అతి త్వరగా ఒక ఉపగ్రహ ప్రయోగం చేపట్టడం విశేషం. కేవలం దేశ సరిహద్దుల పరిరక్షణే కాకుండా వ్యవసాయం, అటవీ, భూగర్భ శాస్త్రం, ప్రకృతి వైపరీత్యాలు వంటివాటిని కూడా ముందుగా పసిగట్టడం ఈ రీశాట్ ఉపగ్రహ శక్తి ఉంది. ఇదిలా వుంటే కీలక రాకెట్ ప్రయోగం కావడంతో శ్రీహరి కోటలో మరింత పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. కేవలం ఒక్క మెయిన్ గేటు ద్వారా మాత్రమే అంతరిక్ష కేంద్రానికి ఉద్యోగులను, అధికారులను అనుమతిస్తున్నారు. స్థానిక పోలీసుస్టేషన్ సమీపంలోని గేటు, సందర్శకుల గ్యాలరీకి వెళ్లేగేటు వంటివి మూసేశారు. సిఐఎస్ఎఫ్‌దళాలు, స్థానిక పోలీసులు, తీరప్రాంత రక్షణ దళాలు వంటివి 24 గంటల పాటు నిఘా ఉంచాయి. షార్ అడవుల్లో కూంబింగ్ పూర్తి చేశారు.

# వెయ్యికోట్ల టాస్మాక్ స్కామ్‌లోఆకస్మిక దాడులు

**చెన్నై, మే 16:** తమిళనాడు మద్యం కుంభకోణానికి సంబంధించి శుక్రవారం ఈడీ అధికారులు ఏకకాలంలో వివిధ చోట్ల దాడులు చేసారు. సుమారు 1000 కోట్ల కుంభకోణంగా భావిస్తున్న ఈ స్కాంపై ఈడీ విస్తృత దర్యాప్తుచేస్తోంది. ఈకేసులో మనీలాండరింగ్ జరిగిందన్న అభియోగాలపై ఈడీ రంగంలోకి దిగిన సంగతి తెలిసిందే. సుమారు రూ.1000 కోట్ల మేర అవకతవకలు జరిగినట్లు తెలుస్తోంది. టాస్మాక్ అధికారులు, ఏజెంట్లనే టార్గెట్‌గా ఈ సోదాలు జరిగాయి.తమిళచలన చిత్రనిర్మాత ఆకాశ్‌భాస్కరన్ ఇంట్లోకూడా సోదాలు నిర్వహించారు. తమిళంలో ఇడ్లీ కడాయి, పరాశక్తి చలనచిత్రాలను ఆయన నిర్మిస్తున్నారు.

# ఉగ్రవాదులకు చెంపదెబ్బ'సిందూర్'

>> శుక్రవారం స్థానిక ఇందిరాగాంధీ నగరపాలక సంస్థ క్రీడా మైదానం నుంచి బెంచీ సర్కిల్(నాస్తిక కేంద్రం) సీమ వరకు తిరంగ యాత్రను నిర్వహించారు.సీఎం చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్,ఏపీ బిజెపి అధ్యక్షురాలు దగ్గుబాటు పురందేశ్వరి,మంత్రులు నాదెండ్ల మనోహర్,పార్ధసారధి, సత్యకుమార్ యాదవ్,పి.నారాయణ,ఇతర రాష్ట్రమంత్రులు,ఎంపీలు, ఎంఎల్‌సీలు,ఎమ్ఎల్ఏలు, జనసేన ,టీడీపీ, బారతీయ జనతా పార్టీకి చెందిన నాయకులు,నగరవాసులు,పెద్ద ఎత్తున ర్యాలీ పాల్గొన్నారు.జాతీయ సమైక్యత,సమగ్రత చాటేలా విద్యార్దులు,గీతాలాపనలు,నృత్యాలు చేసారు. పహల్గాం లో ఉగ్రదాడులకు ప్రతిగా దేశ ప్రధాని మోదీ చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావడం, శత్రుదేశం తోక ముడవడంతో మన సత్తా ప్రపంచానికి చాటి చెప్పడంతో దేశ ప్రజలు చేపట్టిన దేశవ్యాప్త తిరంగ యాత్రకు మద్దతుగా శుక్రవారం తిరంగా యాత్ర ర్యాలీని విజయవాడ నడిబొడ్డున బందర్ రోడ్‌లో నిర్వహించారు. ఈ తిరంగా యాత్రకు ప్రజలు, యువత, మాజీ సైనికులు, విద్యార్థులు చేతుల్లో జాతీయ జండాలను చేపట్టి పెద్ద సంఖ్యలో హాజరుకావడం వారిలోని దేశభక్తికి నిదర్శనంగా నిలుస్తుంది. నగరంలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం నుండి తిరంగా యాత్ర ప్రారంభమైంది. బందర్ రోడ్ లోని పీవీపీ మాల్, వివంతా హోటల్ ల మీదుగా బెంజ్ సర్కిల్ కు చేరుకుంది.

**భారత్‌ను ఏ కుట్ర శక్తులు ఏమీ చేయలేవు: సీఎం చంద్రబాబు:** ఈ సందర్భంగా పురందేశ్వరి అధ్యక్షతన జరిగిన కూడలి సమావేశంలో సీఎం చంద్రబాబు ఉద్వేగ భరిత ప్రసంగం చేసారు.మన పింగళి వెంకయ్య రూపొందించిన మనజాతీయ జెండాను చూడగానే దేశభక్తి ,ఉద్వేగం ఉప్పొం గుతాయన్నారు. ఉగ్రవాదులు ఈ దేశంపై కన్నెత్తి చూడకుండా దీటైన జవాబునిచ్చామన్నారు.దేశ ప్రజలంతా సైనికదళాల పరాక్రమంచూసారు. వారి భూభాగంలోకి వెళ్ళి ఉగ్రతండాలను ధ్వంసం చేసామన్నారు.దేశ రక్షణలో పాతికేళ్ళు నిండని యువకుడు మురళీ నాయక్ అయిదుగురు ఉగ్రవా దులను చంపి మరణించారన్నారు.ఉగ్రవాదులు ఎక్కడ ఉన్నా అంతం చేయాలన్నదే ప్రధాని నరేంద్ర మోడీ ఉక్కు సంకల్పమన్నారు.భారత్‌పై దాడిచేస్తే అదేవారికి చివరి రోజు అవుతుందన్నారు. మీ కుట్రలు, కుతంత్రాలు భారత్‌ను ఏమీ చేయలేవన్నారు.దేశానికి సరైన సమయంలో మోడీ నాయకుడిగా ఉన్నారన్నారు.

**సరిహద్దుల్లో దాడులు చేస్తే,మేము ఇళ్ళలో దూరి కొడతాం: డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ :** పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదాన్ని భారత్ చాలా కఠినంగా ఎదుర్కొంటుందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పష్టం చేసారు. పహల్గాం దాడిపై నటులు స్పందించలేదన్నారు.మురళీ నాయక్ దేశాన్ని ప్రేమించాడు. ప్రాణాలు అర్పించారు.డబ్బు కోసం సెలబ్రిటీస్‌గా మారిన వారి నుంచి దేశభక్తి ఆశించవద్దని సినిమా హీరోలంతా దేశాన్ని నడిపేవారు కాదని అన్నారు. వాళ్లంతా ఎంటర్‌టైన్ చేసేవాళ్లు మాత్రమేనని చెప్పారు. శాంతి వచనాలు ఇక పని చేయవని అన్నారు.పావురాలు ఎగరవేయడం, సహనం.,సహనం అనడం ఇక ఉండదన్నారు. పాకిస్థాన్ వాళ్లు తమ దేశంలోకి వచ్చి కొడితే ... వాళ్ల సరిహద్దు దాటి వారి ఇళ్లల్లోకి వచ్చి తాము కొడతామని పవన్ కల్యాణ్ తీవ్రంగా హెచ్చరించారు.

**పాకిస్థాన్ తోకముడిచింది: బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి :** మన పౌరులపై పాకిస్థాన్ దాడులు చేస్తే.. వారి స్థావరాలను ధ్వంసం చేశాం. సరిహద్దుల్లో వారి ప్రాణాలను సైతం లెక్క చేయకుండా దేశప్రజలకు రక్షణ వలయంగా నిలబడుతున్న సైనికులకు, ప్రధాని మోదీకి సంఘీభావంగా ఈ తిరంగా యాత్ర చేపట్టాం. ఈ యాత్రకు అందరూ స్వచ్ఛందంగా వచ్చారు. మన రాష్ట్రానికి చెందిన ముద్దుబిడ్డ మురళీ నాయక్ ప్రాణాలు కోల్పోయిన సందర్భంలో ధీటైన సమాధానం ఇచ్చారు. ఉగ్రవాదం .. చర్చలు సమాంతరంగా వెళ్లలేవు.. ఉగ్రవాదం .. వాణిజ్యం సమాంతరంగా వెళ్లకూడదని మోదీ స్పష్టంగా చెప్పారు. నీరు, రక్తం కూడా సమాంతరంగా పారలేవనే ధృడమైన అభిప్రాయాలను ప్రధాని మోదీ సందేశాన్ని పొరుగు దేశానికి ఇచ్చారు. పాకిస్థాన్ నేడు తోకముడిచి మన ప్రభుత్వానికి సింధూ జలాలను వదలాలని లేఖ రాసింది. మన దేశం గడ్డు కాలాన్ని ఎదుర్కొంటున్న నేపథ్యంలో సైనికులకు అండగా ఉంటూ మన ప్రజలంతా సంఘీభావం తెలిపారు. భవిష్యత్‌లో కూడా ఇదే స్ఫూర్తితో సైనికులకు, మోదీకి ప్రజలంతా అండగా ఉండాలి అని దగ్గుబాటి పురందేశ్వరి పేర్కొన్నారు.

# ధనుంజయరెడ్డి, కృష్ణారెడ్డిని అరెస్టు చేసిన సిట్

>> వచ్చాయి. దీనిపై సీఐడీ దర్యాప్తునకు ప్రభుత్వం ఆదేశించింది. విజయవాడ పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు (ఐజీ ర్యాంక్) నేతృత్వంలో సిట్‌ను రంగంలోకి దించింది. పార్టీ కార్యాలయానికి చేరిన మద్యం సొమ్ములు చేర్చడంలో రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ధనుంజయ్ రెడ్డి, మాజీ సీఎం ఓఎస్డీ కృష్ణమోహన్‌రెడ్డి, భారతీ సిమెంట్స్ శాశ్వత డైరెక్టర్ గోవిందప్ప బాలాజీల పాత్రను సిట్ అధికారులు పసిగట్టారు. వీరిలో బాలాజీ వృత్తి రీత్యా చార్టర్డ్ అకౌంటెంట్ (సీఏ). ఉమ్మడి చిత్తూరు జిల్లా పలమనేరు సమీపంలోని వి.కోట మండలం పీ.కొత్తూరు ఆయన గ్రామం. చిత్తూరు జడ్పీ ఛైర్మన్ శ్రీనివాసులుకు ఆయన సోదరుడు. సీఏ చదివిన బాలాజీ కొంతకాలం బెంగళూరులో ఉన్నారు. ఆ తర్వాత ఆస్ట్రేలియా వెళ్లి ఉద్యోగం చేశారు. హైదరాబాద్‌కు తిరిగివచ్చి 2009లో అప్పటి ప్రముఖ చార్టర్డ్ అకౌంటెంట్ విజయసాయిరెడ్డి వద్ద చేరారు. బాలాజీ గోవిందప్ప విజయసాయి ద్వారానే జగన్ కుటుంబానికి చేరువయ్యారు. వైసీపీ ఆవిర్భావంతో విజయసాయి రెడ్డి ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావడంతో బాలాజీ పూర్తి స్థాయిలో భారతీ సిమెంట్స్‌తో పాటు జగన్, భారతి ఆర్థిక లావాదేవీలను దగ్గరుండి చక్కబెడుతూ, వారికి అత్యంత సన్నిహితునిగా మారారు. అనతికాలంలోనే భారతీ సిమెంట్స్ డైరెక్టర్‌గా ఎదిగారు. వైకాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక లిక్కర్ పాలసీ మొదలు ముడుపుల వసూళ్ల వరకూ ప్రతి అడుగులోనూ బాలాజీ పాత్ర ఉంది. రాజ్ కసిరెడ్డి తెచ్చి ఇచ్చిన కోట్లాది రూపాయల మద్యం ముడుపులను ఊరు పేరు లేని షెల్ కంపెనీల్లోకి మళ్లించడంలో మాస్టర్ మైండ్ గోవిందప్పదేనని సిట్ ఆధారాలు సేకరించింది. ఈ క్రమంలో రెండవ రోజు సిట్ విచారణకు వచ్చిన నిందితులు కృష్ణమోహన్ రెడ్డి , ధనుంజయ్ రెడ్డిలకు విచారణ ముగిసిన తరువాత ఊహించని రీతిలో షాకిచ్చింది.,వారిని అరెస్ట్ చేసి.రిమాండ్ నిమిత్తం కోర్టుకు పంపింది.

# పొగాకు రైతుకు నష్టం రానివ్వం

>> కొనుగోళ్లు జరిగేలా పొగాకు బోర్డు పర్యవేక్షించాలని ముఖ్యమంత్రి చెప్పారు. గ్లోబల్ డిమాండ్, సప్లయ్‌కు అనుగుణంగా ధర నిర్ణయించి రైతులకు లాభాలు వచ్చేలా చేయాలన్నారు. గిట్టుబాటు ధర ఇవ్వకుండా ఇబ్బంది పెడితే రైతులు పూర్తిగా పొగాకు పండించడం మానేస్తారని, అప్పుడు కంపెనీలన్నీ మూతపడే పరిస్థితి తలెత్తుందనే విషయాన్ని గుర్తుపెట్టుకోవాలని చెప్పారు. **కొనుగోళ్ల ఆలస్యంపై కంపెనీల వివరణ :** పొగాకు బోర్డు కేవలం పొగాకు ఉత్పత్తి, ప్రాసెసింగ్, ఎగుమతులను నియంత్రిస్తుంది. వైట్ బర్లే (వినుకొండ బర్లే)ను 90 శాతం కంపెనీలు కొనుగోలు చేశాయి. మిగిలిన బర్లే రకాన్ని రైతులు కంపెనీలతో ఏ విధమైన ఒప్పందం లేకుండా సాగు చేస్తున్నారు. మిర్చి, మొక్కజొన్న, పత్తిలో తెగుళ్ల ఎక్కువ అవ్వడం, బర్లే పొగాకు మొక్కలు స్థానిక నర్సరీల్లో అందుబాటులో ఉండటంతో రైతులు ఈ రకం సాగుకు మొగ్గు చూపిస్తున్నారు. బాపట్ల, ప్రకాశం, నంద్యాల, గుంటూరు జిల్లాల్లో ప్రధానంగా ఈ రకాన్ని ఎక్కువ సాగు చేస్తున్నారు. దిగువ ఆకులు 15 మిలియన్ కిలోలు ఇప్పటికే కంపెనీలు, స్థానిక వ్యాపారులు కొనుగోలు చేశారు. మిగిలిన పంటను కొనేందుకు ఎగుమతి ఆర్డర్ల కోసం ఎదురు చూస్తున్నామని, అలాగే గోదాముల కొరత, నిధుల సమస్య ఉందని, కూలీల సమస్య వల్ల గ్రేడింగ్, ప్రాసెసింగ్ ఆలస్యంగా సాగుతోందని కంపెనీలు చెబుతున్నాయి. **కోకో పంట గిట్టుబాటు ధరపైనా సమీక్షించిన ముఖ్యమంత్రి చంద్రబాబు** కోకో గింజలను కిలోకు రూ.500 ధరకు తగ్గకుండా కొనుగోలు చేయాలని మాండలీజ్ సంస్థకు సూచించారు. కోకో గింజల కొనుగోలులో రైతులను ఏ కంపెనీ దోపిడి చేయడాన్ని సహించేది లేదన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీల ద్వారా మిరప పంటను విక్రయించిన రైతుల జాబితాను సిద్ధం చేయాలని వ్యవసాయ మార్కెటింగ్ శాఖ అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. తక్కువ ధరకు అమ్మడం ద్వారా రైతులు ఎంతమేర నష్టపోయారనే దానిపై అధ్యయనం చేయాలని చెప్పారు. ఈ జాబితాలో దళారులను పూర్తిగా తొలగించి, నిజమైన రైతులను మాత్రమే చేర్చాలని స్పష్టం చేశారు. మరోవైపు ఇప్పటివరకు ఈ రబీలో 1,41,144 మంది రైతుల నుంచి 17.62 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించామని, వీరికి రూ. 3,258 కోట్లు జమ చేసినట్టు అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో 202324 రబీ కాలానికి కేవలం 10.97 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 49,866 మంది రైతుల నుంచి కొనుగోలు చేసి రూ.1,103 కోట్లు చెల్లించడం జరిగిందన్నారు. అలాగే, ఈ ఖరీఫ్‌లో 5,65,369 మంది రైతుల నుంచి 35.95 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించామని, వీరికి రూ. 8,278 కోట్లు జమ చేసినట్టు అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో 2023-24 ఖరీఫ్ కాలానికి కేవలం 29.97 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 4,97,907 మంది రైతుల నుంచి కొనుగోలు చేసి రూ.6,549 కోట్లు చెల్లించడం జరిగిందన్నారు.

# పార్లమెంట్‌ప్రత్యేక సమావేశాలకు కేంద్రం 'నో'

**న్యూఢిల్లీ, మే 16:** జమ్ముకశ్మీర్ లోని పహల్గాంలో ఉగ్రవాదుల దాడి.. ఆ దాడికి ప్రతీకారంగా ఆపరేషన్ సింధూర్ పేరుతో పాకిస్థాన్ లోని ఉగ్రవాద స్థావరాలపై భారత్ సర్జికల్ స్ట్రైక్స్ ఫలితంగా రెండు దేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు తదితర అంశాలపై చర్చించేందుకు పార్లమెంట్ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. అయితే పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలకు కేంద్రం తన విముఖతను వ్యక్తంచేస్తోంది. దాంతో ఈ ఏడాది జూలైలో జరిగే వర్షాకాల సమావేశాల్లోనే ఇప్పటి పరిస్థితులపై ప్రతిపక్షాలు లేవనెత్తే ప్రశ్నలకు కేంద్రం సమాధానం చెప్పనుందనే విషయం స్పష్టమవుతోంది. కాగా ఐక్యత, సంఘీభావం అవసరమైన ఈ తరుణంలో వీలైనంత త్వరగా ఉభయసభల ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయడం ముఖ్యమని విపక్షం భావిస్తోందని పేర్కొంటూ ఇటీవల రాహుల్‌గాంధీ కేంద్రానికి లేఖ రాశారు. పలువురు విపక్ష ఎంపీలు సైతం ఇదే డిమాండ్ వినిపించారు. విపక్షాల డిమాండ్‌లను అధికారపక్షం తోసిపుచ్చింది. ఆపరేషన్ సింధూర్ ఇంకా ముగియలేదని, తాత్కాలికంగానే నిలిచిందని, ఈ సమయంలో అనవసర చర్చలకు తావివ్వొద్దని పేర్కొంది. ఆపరేషన్ సింధూర్ ముగిసిన తర్వాత పార్లమెంట్ ప్రత్యేక సమావేశం డిమాండ్‌ను లేవనెత్తాలని సూచించింది. ఈ క్రమంలో కేంద్రం పార్లమెంట్ స్పెషల్ సెషన్ నిర్వహణకు నో చెప్పింది.

# ఉద్యోగుల బదలీలకు గ్రీన్ సిగ్నల్

>> స్టేషన్‌లో అన్ని కేడర్లలో పనిచేసిన కాలాన్ని పరిగణిస్తారని ఉత్తర్వుల్లో తెలిపింది. అంటే ఉద్యోగి పనిచేసిన నగరం, పట్టణం, గ్రామంగా పరిగణిస్తారు కానీ కార్యాలయం, సంస్థను పరిగణనలోకి తీసుకోరని స్పష్టం చేసింది. బదిలీల్లో దృష్టి సమస్యలున్నవారికి ప్రాధాన్యం ఇస్తారు. మానసిక వైకల్యంగల పిల్లలున్న ఉద్యోగులు సంబంధిత వైద్య సదుపాయాలున్న స్టేషన్‌కు బదిలీ అడిగితే ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. గిరిజన ప్రాంతాల్లో రెండేళ్లకుపైగా పనిచేసిన వారికి, 40 శాతం కంటే ఎక్కువ వైకల్యం ఉన్న వారికి ప్రాధాన్యం ఉంటుంది. ఉద్యోగి, భాగస్వామి, వారిపై ఆధారపడిన పిల్లల్లో ఎవరికైనా క్యాన్సర్, ఓపెన్ హార్ట్ సర్జరీ, న్యూరో సర్జరీ, కిడ్నీ మార్పిడి వంటి దీర్ఘకాలిక వ్యాధులుంటే ఆ వైద్య సదుపాయాలున్న చోటుకు బదిలీకి ప్రాధాన్యం ఇవ్వనున్నారు. కారుణ్య నియామకం కింద నియమితులైన వితంతు మహిళా ఉద్యోగులకు ప్రాధాన్యముంటుందని ప్రభుత్వం ఉత్తర్వుల్లో తెలిపింది.

**గడువులోపు రిపోర్ట్ చేయకపోతే!** పదోన్నతి ఉంటే తప్పనిసరిగా ప్రస్తుత స్థానం నుంచి బదిలీ అవుతారని ప్రభుత్వం తెలిపింది. ఒకవేళ ఇతర ప్రాంతాల్లో పదోన్నతి పోస్టు లేకపోతే మాత్రమే ప్రస్తుత స్థానంలో కొనసాగుతారని వెల్లడించింది. దంపతులిద్దరూ ప్రభుత్వ ఉద్యోగులైతే వారిని ఒకేచోట లేదా దగ్గరగా ఉండేచోట్ల నియమించేలా చూడాలని ప్రభుత్వం స్పష్టంచేసింది. నోటిఫైడ్ ఏజెన్సీ ప్రాంతాల్లో బదిలీల తర్వాతే నాన్‌గిరిజన ప్రాంతాల్లో ట్రాన్స్‌ఫర్లు ఉంటాయి. నాన్ ఐటీడీఏ ప్రాంతం నుంచి ఐటీడీఏ ప్రాంతంలో పోస్టింగ్ పొందిన ఉద్యోగులు గడువులోపు రిపోర్ట్ చేయకుంటే క్రమశిక్షణ చర్యలు తీసుకోనున్నట్లు తేల్చి చెప్పింది. జిల్లా, జోనల్, మల్టీజోనల్ కేడర్లలోని ఉద్యోగుల బదిలీలు, పోస్టింగ్‌లకు సంబంధించి ఉమ్మడి జిల్లాలు, జోన్‌లు, మల్టీ జోన్‌లను మాత్రమే యూనిట్‌గా పరిగణిస్తారు. బదిలీ ప్రక్రియకు ఆయా విభాగాధిపతులే పూర్తి బాధ్యులు. పారదర్శకంగా, నిర్దేశిత కాలపరిమితిలోగా వివాదాలకు తావు లేకుండా చేయాల్సిన బాధ్యత వారిదేనని స్పష్టం చేసింది. మార్గదర్శకాలు ఉల్లంఘిస్తే తీవ్రంగా పరిగణించనున్నట్లు తేల్చి చెప్పింది.

# పర్యాటకంలో స్టార్‌హోటళ్లు

>> ఈ సంస్థ సవరవల్లి ప్రాంతంలో సన్‌రే రిసార్టుకు అనుబంధంగా ఏర్పాటు చేయనున్న త్రీ స్టార్ హోటల్ ప్రాజెక్టుకు ఆ ప్రాంతంలో అందుబాటులో వున్న 3.6 ఎకరాల ప్రభుత్వ భూమి అందజేసేందుకు అవసరమైన ప్రతిపాదనలు పంపించాలని ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జిల్లా కలెక్టర్‌కు సూచించారు. ఈ ప్రాజెక్టు ఏర్పాటు ద్వారా ప్రభుత్వానికి ఆదాయం ఇవ్వడంతోపాటు తక్కువ ఖర్చుతో పర్యాటకుల వసతుల కల్పనకు బహుళ విధాలుగా ఉపయోగపడేలా వుండాలని చెప్పారు. జిల్లా సరిహద్దున భీమిలి మండలం అన్నవరం సముద్రతీరంలో ఏర్పాటవుతున్న మే ఫెయిర్ హోటల్ నిర్మాణ స్థలాన్ని ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్‌జైన్ పరిశీలించారు. రూ.40 కోట్ల వ్యయంతో ఏర్పాటవుతున్న యీ ఫైవ్ స్టార్ హోటల్‌కు భూముల కేటాయింపులపై భీమిలి ఆర్డీవో సంగీత్ మాధుర్ తో మాట్లాడారు. హోటల్‌కు రహదారి నిర్మాణంపై కూడా ఆరా తీశారు. అన్నవరం వద్ద ఓబెరాయ్ గ్రూపు ఆధ్వర్యంలో నిర్మాణంలో వున్న ఫైవ్ స్టార్ హోటల్‌ను పర్యాటక ప్రత్యేక ప్రధాన కార్యదర్శి పరిశీలించారు. నిర్మాణంలో ఎదురవుతున్న సమస్యలపై ఆ సంస్థ ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ సరఫరా మినహా ఎలాంటి సమస్యలు లేవని నిర్మాణ సంస్థ ప్రతినిధులు వివరించారు. రోజుకు 9 గంటలు మాత్రమే త్రీ ఫేజ్ సరఫరా వస్తోందని అందువల్ల సమస్యగా వుందన్నారు. దీనిపై చర్యలు తీసుకుంటామన్నారు.విజయనగరం పట్టణంలో రోడ్లు భవనాల శాఖ స్థలంలో స్టార్ హోటల్ నిర్మించడం ద్వారా పర్యాటకుల వసతుల కల్పనకు ప్రతిపాదనలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్‌కు ప్రభుత్వ ప్రదాన కార్యదర్శి అజయ్ జైన్ సూచించారు. ఈ స్థలంలో హోటల్ నిర్మాణం ద్వారా అతిథిగృహం నిర్మాణంతోపాటు హోటల్ కూడా ఏర్పాటు చేయవచ్చుని తద్వారా రోడ్లు భవనాల శాఖకు కూడా ఆదాయం సమకూరుతుందన్నారు. జిల్లాలో గృహనిర్మాణ ప్రగతిపై కూడా ఆశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా వున్న అజయ్‌జైన్ కలెక్టర్‌తో ఆరా తీశారు. గృహ నిర్మాణానికి అదనపు సహాయం ప్రకటించినందున గృహనిర్మాణాలను వేగవంతం చేయాలని కోరారు. ఇళ్ల నిర్మాణానికి ఇదే సరైన సమయమని చెప్పారు. గృహనిర్మాణ సంస్థ జిల్లా ప్రాజెక్టు డైరక్టర్ మురళి గృహనిర్మాణ ప్రగతిపై వివరించారు.ఈ పర్యటనలో పర్యాటక శాఖ ప్రాంతీయ డైరక్టర్ జి.వి.బి. జగదీష్, జిల్లా పర్యాటక అధికారి కుమారస్వామి, ఆర్.డి.ఓ. కీర్తి, భీమిలి ఆర్.డి.ఓ. సంగీత్ మాధుర్, తహశీల్దార్‌సురేష్, విశాఖ జిల్లా పర్యాటక అధికారి మాధవి తదితరులు పాల్గొన్నారు.

# లైట్ మెట్రో ప్రాజెక్ట్‌కు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

>> రవాణా)ను రెండు దశల్లో ఏర్పాటు చేయనున్నారు. మొదటి దశలో రెండు భాగాలుగా నిర్మించనున్నారు. మొదటి భాగం (1ఎ)లో విజయవాడ నుండి గన్నవరం, రెండో భాగం(1బి)లో విజయవాడ నుండి పెనమలూరు వరకూ 38.40 కిలోమీటర్లు నిర్మించనున్నారు. రెండో దశలో విజయవాడ నుండి అమరావతిలోని నీరుకొండ రిజర్వాయర్ వరకూ 27.75 కిలోమీటర్లు ఎల్‌ఆర్‌టి (లైట్ మెట్రో ట్రాన్సిట్) ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ప్రస్తుతానికి మొదటి దశకు మాత్రమే డిపిఆర్ సిద్ధం చేశారు. ఈ మేరకు రుణ సమీకరణకూ మెట్రో చర్చలు జరుపుతోంది. విజయవాడ నుండి గన్నవరం వరకూ ఏర్పాటు చేయనున్న రైల్వేలైన్‌లో 23 కిలోమీటర్లు ఎలివేటెడ్ కారిడార్, 2.9 కిలోమీటర్లు అండర్‌గ్రౌండ్ కారిడార్ మొత్తం 25.9 కిలోమీటర్లు, రెండోదశలో పెనులూరు లైన్లో 12.5 కిలోమీటర్లు పూర్తిగా ఎలివేటెడ్ కారిడార్‌గా నిర్మించనున్నారు. మొత్తం రెండు రూట్లలో 33 స్టేషన్లు ఉండనున్నాయి. కేంద్రం నుండి అనుమతులు వస్తాయని మెట్రో కార్పొరేషన్ అధికారులు తెలిపారు.

విశాఖలో మెట్రోకు రూ.14,309 కోట్లు కేటాయించారు. విశాఖపట్నంలోనూ నాలుగు కారిడార్లలో మెట్రో ఏర్పాటు చేయనున్నారు. దీనిలో ప్రభుత్వ వాటా 40 శాతం, ప్రైవేటు డెవలపర్ వాటా 60 శాతం ఉండేలా ప్రణాళిక సిద్ధం చేశారు. దీనికి రూ.11,498 కోట్లు అంచనాలేసి ప్రభుత్వానికి పంపగా ఆమోదం లభించింది. డిపిఆర్ తయారీకి అవసరమైన కన్సల్టెంట్ల నియామక బిడ్ల సమర్పణ గడువు 14వ తేదిన ముగిసింది. ఈ క్రమంలో తాజాగా ప్రభుత్వం ఈ నెల 21వ తేదీ వరకూ అర్హత ఉన్న కన్సల్టెంట్లు బిడ్లను సమర్పించేందుకు గడువును పొడిగించింది.



హైదరాబాద్‌లోని ఎఐజి ఆసుపత్రిని సందర్శించి పిల్లలను పరామర్శిస్తున్న ప్రపంచ సుందరీమణులు

# పిల్లల మర్రి చెంత వరల్డ్‌'మిస్'లు

>> పర్యాటక,సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, శాసన సభ్యులు, జిల్లా కలెక్టర్, ఎస్.పిలతో ఫోటోలు దిగారు. అనంతరం పిల్లలమర్రి మహా వృక్షం సందర్శించారు. దాదాపు మూడున్నర ఎకరాల్లో విస్తరించి ఎన్నో మానులు కానీ మొదటి మాను ఎక్కడో ఇప్పటికీ తెలుసుకోలేక పోయిన 700 సంవత్సరాల వయస్సు కలిగిన మహా మర్రివృక్ష ప్రకృతి అందాలను చూసి సుందరీమణులు తన్మయంతో మైమరచి పోయారు. అడుగడుగున తెలంగాణ సాంప్రదాయ సాంస్కృతిక కార్యక్రమాలు బోనాలు, లంబాడ నృత్యం, రంగు రంగుల రంగవల్లి, భారతీయ సాంస్కృతిక ప్రదర్శ నలు తిలకించిన సుందరీమణులు తన్మయంతో పులకించిపోయారు. తెలంగాణ బతుకమ్మ పాటలకు అందాల బొమ్మలు ఆడి పాడి ఆనందించారు. పిల్లల మర్రి చెట్టు చరిత్రను జిల్లా అటవీ శాఖ అధికారి సుందరీమణులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక, ఆబ్కారీ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచ సుందరీమణుల ద్వారా ప్రపంచానికి చాటి చెప్పాలని రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక, ఆబ్కారీ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పిలుపు నిచ్చారు. ప్రపంచ సుందరి పోటీల్లో పాల్గొనేందుకు వివిధ దేశాల నుండి విచ్చేసిన పోటీదారులకు స్వాగతం పలికారు. శతాబ్దాలుగా, లెక్కలేనన్ని మంది సాధువులు, ఆధ్యాత్మిక నాయకులు ఈ వృక్షశాస్త్ర అద్భుతాన్ని సందర్శించారు. మీరందరూ మీమీ దేశాలను గెలుపొందాలనే ఆశలు, కలలను నిజం చేస్తూ, మీ సంబంధిత దేశాలను గర్వపడేలా చేసే ఆదర్శనీయమైన లక్ష్యంతో తెలంగాణలో ఉన్నారు. మీ రాక మమ్మల్ని చాలా సంతోష పరిచింది ఈ పట్టణ ప్రాంతానికి ప్రపంచవ్యాప్త ప్రాముఖ్యతను తెచ్చిపెట్టింది. రాష్ట్ర ప్రభుత్వం తరపున విచ్చేసిన సుందరీమణులు అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. స్థానిక శాసన సభ్యులు యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పిల్లల మర్రి అనేది కేవలం పాలమూరు జిల్లాకు మాత్రమే కాకుండా తెలంగాణ రాష్ట్రం, భారత దేశానికి గర్వకారణమని అన్నారు. ప్రపంచ సుందరి పోటీల్లో పాల్గొనేందుకు విచ్చేసిన ఆసియా ఖండం సుందరీమణులు పాలమూరు జిల్లాలోని పిల్లల మర్రి విశిష్టతలను వీక్షించేందుకు విచ్చేసినందుకు గర్వకారణంగా ఉందని అన్నారు. ప్రపంచ సుందరీమణులు ఎన్నో తీపి జ్ఞాపకాలతో తిరిగి వెళతారని పేర్కొన్నారు. పిల్లల మర్రి మహావృక్షం 700 సంవత్సరాల క్రితం జన్మించిందని, మరో 700 సంవత్సరాలు జీవించి ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, దేవరకద్ర శాసన సభ్యులు జి. మధుసూదన్ రెడ్డి, షాద్ నగర్ శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్, మక్తల్ శాసన సభ్యులు వాకిటి శ్రీహరి, గద్వాల శాసన సభ్యులు కృష్ణ మోహన్ రెడ్డి, నారాయణపేట శాసన సభ్యులు పర్ణిక రెడ్డి, కల్వ కుర్తి శాసన సభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి, జిల్లా ఎస్పీ డి. జానకి, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ శివేంద్ర ప్రతాప్, సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ పట్టాల కేసులో వల్లభనేనికి 29 వరకు రిమాండ్

**విజయవాడ,మే16,ప్రభాతవార్తప్రతినిధి:** నకిలీ పట్టాల కేసులో మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని హనుమాన్ జంక్షన్ పోలీసులు నూజివీడు కోర్టులో హాజరుపరచగా విచారించిన ధర్మాసనం ఈ నెల 29 వరకు రిమాండ్ విధించింది. పీటీ వారెంట్‌కు అనుమతించిన కోర్టు వంశీతోపాటు అతని అనుచరుడు మోహన రంగారావుకు 14 రోజుల రిమాండ్ విధించింది. వంశీకి అనారోగ్య సమస్యలు ఉన్నాయని ఆ కారణాలను బెయిల్ ఇచ్చేందుకు పరిగణనలోకి తీసుకోవాలని వంశీ తరపు న్యాయవాది విన్నవించగా సంతృప్తి చెందని న్యాయమూర్తి రిమాండ్ విధిస్తూ తీర్పునిచ్చారు. వంశీకి వైద్య పరీక్షల అనంతరం విజయవాడ జిల్లా జైలుకు హనుమాన్ జంక్షన్ పోలీసులు తరలించనున్నారు.బెయిల్ వస్తుందన్న ఉద్దేశంతో కోర్టు వంశీ అనుచరులు, కుటుంబ సభ్యులు దగ్గరకు వచ్చారు.2019లో గన్నవరం ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో వల్లభనేని వంశీ బాపులపాడు మండలంలో ఓటర్లను ప్రభావితం చేయడానికి నకిలీ పట్టాలు ఇచ్చారనే అభియోగంతో ఆయనపై బాపులపాడు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసు విచారణ నిమిత్తం వంశీని కస్టడీ కోరుతూ బాపులపాడు పోలీసులు నూజివీడు కోర్టులో పీటీ వారెంట్ దాఖలు చేయగా ఈ నెల 19లోగా నూజివీడు సెకండ్ అడిషనల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరుపరచాలని గురువారంకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ క్రమంలో వంశీ కోర్టుకు హాజరుకాగా నూజివీడు రెండో అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్టేట్ శ్రావణి కేసు విచారణ చేపట్టి ఈనెల 29 వరకు రిమాండ్ విధించారు.ఇప్పటికే తెలుగుదేశం కార్యాలయంపై దాడి కేసులో వంశీ రిమాండ్‌లో ఉన్నాడు. గన్నవరం నియోజకవర్గంలో అక్రమ మైనింగ్‌కు పాల్పడ్డారంటూ వంశీపై మరో కేసు నమోదు చేశారు.

## 'హరిత ఎనర్జీ'కి ప్రాధాన్యం

>> గావించిన అనంతరం మంత్రి స్వయంగా జెసిబి నడిపి ప్లాంట్ స్తంభాలకు గుంతలు తీశారు. అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ రాష్ట్ర అభివృద్ధి పట్ల రూపొందించిన డాక్యుమెంటరీని ప్రదర్శించారు. అనంతరం రెన్యూ సంస్థ చైర్మన్, సిఇఒ సుమంత్‌సిన్హా మాట్లాడుతూ తొలి విడతగా 800 ఎకరాల్లో 587 మెగావాట్ల సౌరశక్తి, 250 మెగావాట్ల పవన శక్తి సామర్థ్యంతో ప్లాంట్ ఏర్పాటు చేస్తామన్నారు. అదేవిధంగా 415 మెగావాట్ల సామర్థ్యం కలిగిన బ్యాటరీ యూనిట్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. భవిష్యత్తులో ప్లాంట్‌ను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్‌ప్రెసిడెంట్ శివప్రసాద్, రెవెన్యూ సర్వీసెస్ బిజినెస్ అండ్ విండ్ ప్రాజెక్ట్ గ్రూప్ ప్రెసిడెంట్ బలరాంమెహతాతో పాటు జిల్లా వ్యాప్తంగా ఆయా శాఖల అధికారులు, ఎన్‌డిఏ కూటమి నాయకులు, పెద్దఎత్తున రైతులు పాల్గొన్నారు.

## పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు

>>పట్టణంలోని రహదారులు చిత్తడిగా మారాయి. విజయనగరం, గుంటూరు, నంద్యాల, కర్నూలు, అనంతపురం, వైఎస్సార్, శ్రీసత్యసాయి జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వానలకు అవకాశముందని పేర్కొంది. ఆగ్నేయ అరేబియా సముద్రం, మాల్దీవులు, కొమోరిన్, దక్షిణ బంగాళాఖాతం, అండమాన్ దీవుల్లోని మరికొన్ని ప్రాంతాలకు నైరుతి రుతుపవనాలు విస్తరించాయి. తమిళనాడు తీరాన్ని ఆనుకుని నైరుతి బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. వీటి ప్రభావంతో రాబోయే నాలుగు రోజుల్లో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తాయని వాతావరణ విభాగం తెలిపింది. శుక్రవారం అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం, అనకాపల్లి, కాకినాడ, చిత్తూరు జిల్లాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసాయి. గురువారం సాయంత్రం 7 గంటల వరకు ఏలూరు జిల్లా నిడమర్రు, డా.బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో 54 మిల్లీమీటర్లు, కాకినాడ జిల్లా కాజులూరులో 42 మి.మీ. వర్షపాతం నమోదైందని తెలిపింది. మరోవైపు బాపట్ల జిల్లా ఇంకొల్లులో 42.6 డిగ్రీలు, వినుకొండ (పల్నాడు), దగదర్తి (నెల్లూరు)లో 42.5, ముచ్చినపల్లి (ఎన్టీఆర్)లో 41.9 డిగ్రీల అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని వివరించింది.

## వారం - వర్జ్యం

తేది : 17-05-2025, శనివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
వైశాఖ మాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, కృష్ణ పక్షం
పంచమి పూర్తి
పూర్వాషాఢ సా.5.40
వర్జ్యం రా.2.03-3.44
దు.తె.5.37-7.17
శుభసమయం :ఉ.7.30-8.30, సా.6.00-7.00
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం :** చేపట్టిన కార్యక్రమాలు సకాలంలో పూర్తి చేస్తారు. పాత మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**వృషభం :**కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. సభలు, సమావేశాలలో పాల్గొంటారు.

**మిథునం:** భూ వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. విందు, వినోదాలలో పాల్గొంటారు.

**కర్కాటకం:** ఇంటర్వ్యూలు, పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు. ప్రయాణాలలో నూతన పరిచయాలు.

**సింహం:** భూ వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. అనుకోని అవకాశాలు లభిస్తాయి.వీటిని సద్వినియోగం చేసుకుంటారు.

**కన్య :**అంచనాలు తప్పుతాయి. పనులలో జాప్యం జరిగినా నిదానంగా పూర్తి చేస్తారు. ధనవ్యయం.

**తుల :** దూరప్రాంతాల నుండి వచ్చిన వార్త, కొంత ఊరట చెందుతారు. శ్రమాధికం, దైవదర్శనాలు.

**వృశ్చికం:** భూవివాదాలలో తొందరపాటు వద్దు. కుటుంబ బాధ్యతలు పెరిగినా సమర్థవంతంగా నిర్వహిస్తారు.

**ధనుస్సు:**పనులలో తొందరపాటు వద్దు. జీవితభాగస్వామి నుండి సహాయ సహకారాలు అందుకుంటారు.

**మకరం:** నూతన ఉద్యోగయోగం పొందుతారు. కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది.

**కుంభం:**దూర ప్రాంతాల నుండి శుభ ఆహ్వానాలు అందుతాయి. గృహ యోగం. పనులలో విజయం సాధిస్తారు.

**మీనం :** ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. నూతన వస్తు, వస్త్రాలు కొనుగోలు చేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

17-05Pg3exHMNWJQECL.qxd:17-05Pg3exHMNWJQECL.qxd 01/01/01 9:44 AM Page 1



# ఆంధ్రప్రదేశ్ పైనే ప్రధాని మోడీ దృష్టి


కేంద్ర రైల్వే సహాయ మంత్రి సోమన్నతో అనంతపురం ఎంపి అంబికా లక్ష్మినారాయణ, హిందూపురం ఎంపి బికె.పార్థసారధి

- రాష్ట్రంలో రైల్వే పనులు శరవేగంగా జరుగుతున్నాయి
- రైల్వే సహాయ మంత్రి సోమన్న

**అనంతపురం, మే 16 ప్రభాతవార్తబ్యూరో** ఆంధ్రప్రదేశ్‌లో డబుల్ ఇంజన్ సర్కార్ ఉన్న నేపథ్యంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా సాగుతున్నాయని రైల్వే శాఖ సహాయ మంత్రి సోమన్న తెలి పారు. అనంతపురం లోని రైల్వే స్టేషన్‌లో ఉన్న విఐపి లాంజ్‌లో శుక్రవారం ఆయన ఎంపీ అంబికా లక్ష్మి నారాయణతో కలసి ప్రెస్ మీట్ నిర్వ హించారు. ప్రధానమంత్రి మోడీ ఆంధ్రప్రదేశ్‌పై ప్రత్యేకంగా దృష్టి సారించారని.. మిగిలిన రాష్ట్రాల కంటే ఏపీ గురించి ఎక్కువగా ఆయన ఆలోచిస్తున్నారని అన్నారు. అనంతపురం రైల్వేస్టేషన్‌లో 30 కోట్లతో మొదటి దశలో అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఆయన తెలిపారు. 2వ దశలో 22 కోట్లతో లిఫ్టులు, ఎసే ్కటర్లు, ఏసీ రూమ్‌లు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. మరోవైపు బెంగళూరు నుంచి పుట్ట పర్తి వరకు ఉన్న రైలును అనంతపురం నుంచి ప్రారంభిస్తున్నట్టు మంత్రి సోమన్న వెల్లడించారు. అనం తపురం ఎంపీ అంబికా లక్ష్మి నా రా య ణ మా ట్లా డుతూ.. అనంత పురం, ధర్మ వరం, గుత్తి, హిందూపురం రైల్వే స్టేషన్లను త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. అనంతపురం రైల్వే స్టేషన్‌లో మొట్ట మొదటిసారిగా ఎసే ్కటర్లు ప్రారంభిస్తున్నట్లు తెలి పారు. జిల్లాకు ఇంకా కొన్ని రైళ్లు మంజూరు చేయాల్సి న అవసరం ఉందన్నారు. జిల్లాలో పండ్లతోటలు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో ఇక్కడ కిసాన్ రైలు ఏర్పాటు చేస్తే.. రైతులకు ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. దీనిపై త్వరలోనే రైల్వేశాఖ ఒక ప్రకటన చేస్తుందని ఎంపీ తెలిపారు. ఇది ఇలా ఉండగా కేంద్ర రైల్వే సహాయ మంత్రి సోమన్న అనంతపురం రైల్వేస్టేషన్‌లో ఆధునీకరణ పనులను రైల్వే అధికారులతోనూ, ప్రజా ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఆధునీకరణ పనులను సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు అంబిక లక్ష్మినారాయణ, బీకే పార్థసారథి, బిజెపి జిల్లా నేత సందిరెడ్డి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# మద్యం కేసులో రెండో రోజు సిట్ కస్టడీకి శ్రీధర్ రెడ్డి!

**విజయవాడ మే 16 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ మద్యం కుంభకోణం కేసుల సజ్జల శ్రీధర్ రెడ్డిని ప్రత్యేక దర్యాప్తు బృందం రెండవ రోజు కస్టడీకి తీసుకుంది. శ్రీధర్ రెడ్డిని ఉదయం విజయవాడ జిల్లా జూలు నుంచి గవర్నమెంట్ హాస్పిటల్‌కు తరలించి వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం సిట్ కార్యాలయానికి ఆయన్ను అధికారులు తరలించారు. సిట్ కార్యాలయంలో విచారణ ప్రారంభమైంది నిన్న ఏడు గంటల పాటు శ్రీధర్ రెడ్డిని సిట్ అదికారులు విచారించారు. కీలక ప్రశ్నలు సంధించి సమాధానలు రాబట్టే ప్రయత్నం చేశారు. లిక్కర్ కేసులో ఇప్పటికే ముగ్గురిని సిట్ అధికారులు కస్టడీలోకి తీసుకుని విచారణ చేస్తున్నారు. మద్యం స్కాంలో కీలకంగా పనిచేసిన శ్రీధర్ రెడ్డి ద్వారా మరింత సమాచారం రాబట్టాలని భావించిన సిట్ అధికారులు ఏసీబీ కోర్టులో పిటిషన్ దాఖలు చేసి కస్టడీ అనుమతి పొందారు. కేసులో కీలక నిందితుడిగా ఉన్న శ్రీధర్ రెడ్డిని న్యాయస్థానం మూడు రోజులు పోలీస్ కస్టడీకి ఇచ్చింది. మే 15,16,17 తేదీల్లో సిట్ అదికారులు సజ్జలను కస్టడీలోకి తీసుకున్నారు. మరోవైపు ధనుంజయ్‌రెడ్డి కృష్ణమోహన్ రెడ్డిలు కూడా సిట్ విచారణకు హాజరయ్యారు.

# టిటిడి ఆలయాల్లో 'లడ్డూ'లు విక్రయించండి!

## - అట్టహాసంగా ప్రారంభం.. అమలులో విఫలం

**తిరుమల,మే 16ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి విచ్చేస్తున్న భక్తులు తిరుమలలో రోజుకు సరాసరి 3.50లక్షల లడ్డూలు అందుకుంటున్నారు. ఈ లడ్డూల నాణ్యత,రుచి పెరగడంతో భక్తులు తమ వెంట కనీసంఐదునుండి పదివరకు లడ్డూలు తీసుకెళ్ళేందుకు సుముఖత చూపుతున్నారు. రోజువారీగా సుమారు 70వేలమంది వరకు భక్తులు వేంకటేశ్వరుని దర్శనం చేసుకుంటున్నారు. వీరందరికీ అన్ని రకాల దర్శనాలకు ఒక ఉచిత లడ్డూ అందిస్తున్నారు. ఆ తరువాత శ్రీవారి దర్శనం చేసుకుని వెలుపలకు వచ్చిన భక్తులు అదనపు లడ్డూలకోసం సమీపంలోనే ఉన్న లడ్డూ వితరణశాలకు వెళుతున్నారు. ఇక్కడ సాధారణరోజుల్లో భక్తులు అడిగినన్ని లడ్డూలు విక్రయిస్తారు. రద్దీ పెరిగితే భక్తులకు ఒక్కొక్కరికి 4లడ్డూలు మాత్రమే విక్రయించడం జరుగుతుంది. ఇక తిరుమలలోనేగాక తిరుపతి పరిసరాల్లోని టిటిడి ఆలయాల్లో కూడా కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత అన్ని ఆలయాల్లో లడ్డూలు విక్రయాలు చేపట్టింది. రోజుకు 3వేలనుండి 5వేల లడ్డూలు సరఫరాచేసేది. ఈ లడ్డూలను భక్తులు అందుకుని సంతోషం వ్యక్తం చేశారు. గత ఏడాది సెప్టెంబర్‌లో టిటిడి ఆలయాల్లోనూ తిరుమల లడ్డూల విక్రయాలు ప్రారంభించారు. అయితే ఈ విధానం ఆరంభంలో ఆర్భాటంగా



అమలుచేసినా పూర్తిస్థాయిలో విఫలమైంది. ఈ నూతన విధానంలో ఆయా ప్రాంతాల్లో భక్తుల నుండి అనూహ్యస్పందన కూడా వచ్చింది. తిరుపతి పరిసరాల్లోని టిటిడి ఆలయాల్లోనేగాక దేశవ్యాప్తంగా ఉన్న అనేక చోట్ల లడ్డూప్రసాదాలు విక్రయాలు జరిగాయి. శ్రీవారి భక్తుల కోరిక మేరకు తిరుమల లడ్డూప్రసాదాన్ని టిటిడి స్థానిక ఆలయాలు, సమాచార కేంద్రాల్లో కూడా అందుబాటులో ఉంచి విక్రయిస్తామని గత ఏడాది టిటిడి అధికారులు ప్రకటించారు. ఇలా భక్తుల రద్దీ ఉండే టిటిడి స్థానిక ఆలయాలు తిరుచానూరు శ్రీపద్మావతిఅమ్మవారి ఆలయం, తిరుపతిలోని కోదండరామస్వామి ఆలయం, గోవిందరాజస్వామి ఆలయం, కపిలతీర్థంలోని ఆలయం, శ్రీనివాసమంగాపురంలోని కల్యాణవేంకటేశ్వరస్వామి ఆలయం, అప్పలాయగుంట ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయం, ఒంటిమిట్ట కోదండరామస్వామి ఆలయం, దేవుని కడప ఇలా అన్ని ఆలయాల్లో లడ్డూలు కొద్దిరోజులు అందుబాటులో ఉంచారు. ఆ తరువాత భక్తులు లడ్డూలు అడిగినా సరఫరా లేదు. అందేగాక దేశవ్యాప్తంగా ఉన్న హైదరాబాద్ హిమాయత్‌నగర్, జూబ్లీహిల్స్, అమరావతి, విజయవాడ, రాజమండ్రి, పిఠాపురం, విశాఖపట్నం, రంపచోడవరం,చెన్నైలోని శ్రీవారి ఆలయాలలో, బెంగుళూరు,వేలూరులోని సమాచార కేంద్రాల్లో లడ్డూల విక్రయాలు జరుగుతున్నాయి. భక్తులు లడ్డూలకోసం ఇబ్బందులు పడకుండా ఈ ప్రత్యామ్నాయం చూపినా టిటిడి ఆలయాల్లో నిరంతరాయంగా లడ్డూలు విక్రయాలు చేయాలని పలువురు శ్రీవారి భక్తులు కోరుతున్నారు. టిటిడి వార్షిక బడ్జెట్ రూ.5,258.68కోట్ల రూపాయలుగా కాగా ఇందులో లడ్డూప్రసాదాల విక్రయాల ద్వారా 600కోట్ల రూపాయలు ఆదాయం అంచనా వేశారు.

# 10 జిల్లాల డిసిహెచ్‌ఎస్‌ల పనితీరు ఆధారంగా మార్పులు

## - ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్

**సచివాలయం,మే 16,ప్రభాతవార్త :** పనితీరు సరిగాలేనందున 10జిల్లాలకు కొత్త డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్స్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ నియమితులయ్యారని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ఆయా జిల్లాల్లో సెకండరీ ఆస్పత్రుల పనితీరు ఆశించిన స్థాయిలో లేనందున ఈ మార్పులు జరిగాయి. కొత్త డిసిహెచ్‌ఎస్‌ల నియామకం జరిగినజిల్లాలుఅల్లూరి సీతారామరాజు, కోనసీమ, పశ్చిమ గోదావరి, ఎన్టీఆర్, బాపట్ల, పల్నాడు, తిరుపతి, నంధ్యాల, శ్రీసత్యసాం మరియు అన ్నమయ్య, ఆయా జిల్లాల్లోని సెకండరీ ఆస్పత్రులు ప్రజలకు మెరుగైన సేవలందించే దిశగా పర్యవేక్షణ, నాయకత్వాన్ని అందించడం ప్రధాన బాధ్యత, దీనితో పాటు సంస్థాగత ప్రసవాలు పెంపు, సిజేరియన్ ఆపరేషన్స్ తగ్గింపు, రోగ నిర్ధారణ పరికరాల పూర్తి వినియోగం, లక్ష్యాల మేరకు శస్త్ర చికిత్సలు చేయడం, ఆరోగ్య సేవలన్నింటిని డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ కింద నమోదయ్యేలా చూడటం కూడా వారి భాధ్యత, మంగళవారం (మే 13)న ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ జిల్లాల వారీగా ప్రభుత్వ ఆస్పత్రుల పనితీరును సమగ్రంగా సమీక్షించారు. కొన్ని జిల్లాల పనితీరుపై ఆందోళన వ్యక్ ంచేశారు. ఈ నేపథ్యంలో డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ డాక్టర్ సిరి 10 జిల్లాల డిసిహెచ్‌ఎస్‌లు మార్చారు. ఆయా జిల్లాల్లో సెకండరీ ఆస ్పత్రుల పనితీరుపై తరచుగా సూచనలు, హెచ్చరికలు చేసినా మారు ్ప రాలేదని, కనుక డిసిహెచ్ ఎస్‌లను ఆయా 10జిల్లాల్లో మార్చవలసి వచ్చిందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 243 కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్, ప్రాంతీయ ఆస్పత్రులు, జిల్లా ఆస్పత్రులు సెకండరీ వైద్యసేవలను అందిస్తున్నాయి.

# తిరుమల సమాచారం

## బంగారుదేవుడికి కఠి, వరదహస్తాలు విరాళం

- రూ.5కోట్ల విలువైన బంగారు ఆభరణాలు తయారీ
- పారిశ్రామికవేత్త సంజీవ్‌గోయింక అందజేత



**తిరుమల,మే 16ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచంలోనే అత్యంత సంపన్న వంతమైన దేవుడుగా తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఖ్యాతిచెందాడు. రోజువారీగా భక్తులు తమతమ స్థాయిలో దాతలై విరాళాలం దిస్తున్నారు. శుక్రవారం ఉదయం పారిశ్రామికవేతత ,ఆర్‌పిజి గ్రూప్ ఛైర్మన్ సంజీవ్‌గోయింక భక్తిశ్రద్ధలతో శ్రీవేంకటేశ్వరస్వామికి 5,267కిలోల బంగారంతో వజ్రాలు, రత్నాలతో పొదిగిన కఠి,వరద హస్తాలను 3,63కోట్లరూపాయలు విలువైన ఆభరణాలు తయారుచేయించి స్వామివారికి సమర్పించారు. ఉదయం తిరుమల ఆలయంలోపల రంగనాయకుల మండపంలో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరికి దాత గోయింక ఆభరణాలను అందజేశారు. స్వామివారికి ఈ ఆభరణాలను అలంకరించనున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, బొక్కసం ఇన్‌ఛార్జి గురురాజస్వామి, ఆలయ పేష్కార్ రామకృష్ణ పాల్గొన్నారు. ఆభరణాలు విరాళాలు స్వీకరించిన అనంతరందాతకు టిటిడి అర్చకులు వేదాశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు, శేషవస్త్రాలను అందజేశారు. తిరుమల శ్రీవారి దర్శనం కలగడం, స్వయంగా ఆయనకు సేవచేయడం అనేది నా జీవితంలో ఎంతో గొప్పసందర్భం అని దాత గోయింక తెలిపారు.

## టిటిడి వేదపాఠశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తులు



**తిరుమల,మే 16ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి వేదపాఠశాలల్లో 2025-26 విద్యాసంవత్సరంలో ప్రవేశాలకు అర్హులైన విద్యార్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు టిటిడి తెలిపింది. టిటిడి ఆధ్వర్యంలో నడుస్తున్న శ్రీవేంకటేశ్వర వేదవిజ్ఞానపీఠములు 1. వేదవిజ్ఞానపీఠం, ధర్మగిరి తిరుమల, 2 కీసరగుట్ట, 3.విజయ నగరం, 4. ఐ.భీమవరం, 5.నల్గొండ, 6.కోటప్పకొండలో బోధించబడు వివిధ కోర్సుల్లో ప్రవేశం కోసం బాలుర నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. వైదిక సంప్రదాయాల ప్రకారం ఉపనయనం కాబడి నిర్ణీత వయస్సు, విద్యాప్రమాణాలు కలిగిన వారి నుండి దరఖాస్తులు కోరుతున్నారు. ఆయా వేదపాఠశాలల్లో వివరాలకు టిటిడి వెబ్‌సైట్"డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.తిరుమల.ఓఆర్‌జి"లో వీక్షించాలి. మేనెల 30వతేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని టిటిడి తెలిపింది.

## దర్శనం పేరుతో ట్రావెల్స్ యాజమాన్యం మోసం - కర్ణాటక భక్తులు లబోదిబో

**తిరుమల,మే 16ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలేశుని దర్శనం టిక్కెట్లు ఇప్పించి స్వామివారి దర్శనం చేయిస్తామని కర్నాటక భక్తులను ఓ ట్రావెల్స్ సంస్థ నమ్మించి ,భారీగా మోసం చేసింది. ప్యాకేజీ పేరుతోకర్నాటకకు చెందిన ఓ ట్రావెల్స్ యాజమాన్యం కర్నాటక బెంగుళూరు నుండి 35మంది భక్తులను తీసుకుని తిరుపతికి చేరింది. ఒక్కొక్కరి దగ్గర 3,350రూపాయలు లెక్కన 1.20లక్షల రూపాయల వరకు వసూలుచేసింది. తామే తీసుకెళ్ళి దర్శనం చేయించి తీసుకువస్తామని నమ్మించింది. తిరుపతికి తీసుకువచ్చి నకిలీ దర్శన టిక్కెట్లు భక్తుల చేతికిచ్చి పంపారు. కర్నాటక భక్తులు 35మంది తిరుమలలో క్యూలైన్లోకి చేరుకోగానే ఆలయ సిబ్బంది టిక్కెట్లు తనిఖీ చేశారు. తనిఖీల్లో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. టిక్కెట్లు నకిలీగా గుర్తించారు. అయితే దర్శనానికి అనుమతించకపోవడంతో భక్తులు ట్రావెల్స్ ఏజెంట్‌పై తిరుమల పోలీసులకు ఫిర్యాదు చేశారు. దర్శనాల పేరుతో తమను మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే టిటిడి ఇప్పటికే ఆంధ్ర, తమిళనాడు, కర్నాటక, తెలంగాణ పర్యాటకశాఖకు ,ఆర్టీసికి జారీచేసే 300 రూపాయలు ఎస్ఇడి టిక్కెట్లు రద్దుచేసింది.

## తెలుగు రాష్ట్రాల ప్రజలు సంతోషంగా ఉండాలి

### - శ్రీవారి సేవలో ప్రముఖులు



**తిరుమల,మే 16ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో దేశంలోని తెలుగుప్రజలందరూ సంతోషంగా ఉండాలని శ్రీవారిని వేడుకున్నట్లు ప్రముఖులు తెలిపారు. శుక్రవారం ఉదయం తిరుమల ఆలయంలోనికి సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టీస్ జాస్తి చలమేశ్వర్, పాట్నా హైకోర్టు న్యాయమూర్తి జస్టీస్ అనుపమచక్రవర్తి, పారిశ్రామికవేత్త సంజయ్‌గోయింక, తెలంగాణా ప్రభుత్వ విప్ మహేందర్‌రెడ్డిలు వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకున్నారు . టిటిడి అధికారులు స్వామివారి దర్శనం చేయించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# హరిత రాజధానిగా అమరావతి

**విజయవాడ,వే16,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతిని హరితనగరంగా తీర్చిదిద్దేందుకు ఏపీ ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. విస్తీర్ణంలో 30 హరితం ఉండేలా బృహత్ ప్రణాళిక ఇప్పటికే సిద్ధమైంది. అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఏడీసీఎల్) లోని ఉద్యాన విభాగం రోడ్ల నిర్మాణంలో అడ్డుగా ఉన్న చెట్లను నరక్కుండా, శాస్త్రీయంగా తొలగించి మరో చోట నాటుతోంది. అమరావతిలో రోడ్ల నిర్మాణానికి అడ్డుగా ఉన్న చెట్లను ట్రీ ట్రాన్స్‌లొకేషన్ పద్ధతిలో జాగ్రత్తగా తొలగిస్తున్నారు. ఈ విధానంలో చెట్ల కొమ్మలను కత్తిరించి, చుట్టూ తవ్వి కొంతమేర వేళ్లను కత్తిరిస్తున్నారు. అనంతరం వేరు వ్యవస్థ కుళ్లిపోకుండా ఫంగ్ ట్రీట్‌మెంట్ ఇస్తున్నారు. వేరు చుట్టూ ఉన్న మట్టి సహా చెట్టును క్రేన్ సహాయంతో తొలగించి చుట్టూ గోనె సంచి చుడుతున్నారు. నర్సరీకి తరలించి, పెద్ద ప్లాస్టిక్ సంచుల్లో కోకోపిట్, ఎర్రమట్టి, ఎరువులు కలిపిన మిశ్రమాన్ని నింపుతున్నారు. డ్రిప్ ద్వారా నీటి తడులు అందిస్తున్నారు. ఈ పద్ధతిలో సాధారణంగా బతికే అవకాశం 40 శాతమే ఉంటుంది. ప్రత్యేక చర్యల ద్వారా 85 శాతం వరకు నమోదైంది. ఎన్17, ఈ7, ఈ9 రహదారులను నిర్మిస్తున్న సమయంలో 14 ఏళ్ళ వయస్సు దాటని రావి, మర్రి, ఉసిరి, మారేడు, బహునియా, లెగ్రస్టోమియా తదితర 4 వేల వరకు చెట్లను తొలగించారు.

# రాయలసీమకు తీరని అన్యాయం చేసిన జగన్

## త్వరలో హంద్రీ నీవా పనులు పూర్తి చేస్తాం మంత్రి నిమ్మల రామానాయుడు


హంద్రీనీవా ప్రాజెక్టు పనులపై తంబళ్లపల్లె వద్ద సమీక్షిస్తున్న మంత్రి నిమ్మల రామానాయుడు

**రాజంపేట అర్బన్, మే16 ప్రభాతవార్త** రాయలసీమ ముద్దుబిడ్డ అని చెప్పుకుంటూ ఈ ప్రాంతంలో పుట్టి కూడా తీరని అన్యాయం చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిర్మల రామానాయుడు ధ్వజమెత్తారు. హంద్రీనీవా సుజల స్రవంతి పనుల్లో మోటార్లకు కరెంట్ బిల్లులు కూడా చెల్లించకుండా దుర్మార్గంగా వ్యవహరించారని మండిపడ్డారు. త్వరలోనే హంద్రీనీవా పనులను పూర్తి చేసి రైతులకు సాగునీరు అందిస్తామని ఆయన పేర్కొన్నారు. శుక్రవారం అన్నమయ్య జిల్లా తంబళ్ళపల్లి నియోజకవర్గం దొమ్మన బావి వద్ద హంద్రీ నీవా పనులను మంత్రి పరిశీలించారు. పనులపై నీటిపారుదల శాఖ అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టడంతో పాటు అదే విధంగా నాణ్యత విషయంలో రాజీ పడకుండా చేయాలని ఆదేశించారు. నాణ్యత లేకుండా పనిచేయడం వల్ల అసలు లక్ష్యానికి తూట్లు పడతాయి అన్నారు. రాయలసీమను రతనాల సీమగా మార్చడమే ప్రభుత్వ ధ్యేయమని అందుకు అనుగుణంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పనిచేస్తున్నారని ఆంధ్రప్రదేశ్ నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. ఏడాది జూన్ నెలాఖరులోగా పరులు పూర్తి చేయాలన్న ముఖ్యమంత్రి లక్ష్యం మేరకు వేగంగా పనులు జరుగుతున్నాయని వెల్లడించారు. ప్రతివారం పనుల పురోగతిపై స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సమీక్షిస్తున్నారని తాను కూడా అధికారులతో మాట్లాడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ భాష, నీటిపారుదల శాఖ అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఫిల్మ్ టివి థియేటర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ బోర్డు అధ్యక్షునిగా ముఖేష్ కుమార్ మీనా

**విజయవాడ,వే16,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ఫిల్మ్ టివి థియేటర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ కు గతంలో వున్న పాలక మండలిని పునరుద్దరిస్తూ ఉత్తర్వ్యులు జారీ చేశారు. బోర్డు అధ్యక్షులుగా పొలిటికల్ చీఫ్ సెక్రటరీ ముఖేష్ కుమార్ మీనా ను నియమించారు. ఈ బోర్డులో పబ్లిక్ ఎంటర్ ప్రైజెస్ అదనపు కార్యదర్శి, ఆర్థిక శాఖ కార్యదర్శి డైరెక్టర్లుగా ఉంటారు. సమాచార శాఖ ప్రజా సంబంధాల డైరెక్టర్ ఇకనుంచి నీడీది కి మేనేజింగ్ డైరెక్టర్ గా వ్యవహరిస్తారు. కొంతమంది సినీ ప్రముఖులను చైర్మన్ గా, డైరెక్టర్లుగా ఈ పాలక మండలిలో నియమించే అవకాశం ఉంది. ఇవాళ చంద్రబాబు ను మర్యాద పూర్వకంగా కలసిన చలన చిత్ర నిర్మాత బండ్ల గణేష్‌తో ఇదే విషయం ముఖ్య మంత్రి చంద్రబాబు చర్చించినట్లు తెలిసింది.

# జాతీయ భద్రత కోసం సర్వమత ప్రార్థనలు

## - డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

**విజయవాడ,వే16,ప్రభాతవార్తప్రతినిధి:** జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రవాదుల దాడి యావత్ దేశాన్ని కదిలించిందని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. జాతీయ భద్రత కోసం జనసేన ఆధ్వర్యంలో సర్వమత ప్రార్థనలు చేస్తున్నామని అన్నారు. సైనిక బలగాలకు ఆధ్యాత్మిక సంఘీభావం ప్రకటిస్తున్నామని చెప్పారు. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా పవన్ కల్యాణ్ ట్వీట్ చేశారు. ఇలాంటి సమయంలో ఆపరేషన్ సిందూర్ ద్వారా పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాద మూలాలపై, వారికి సహకరిస్తున్న పాకిస్థాన్ ఆర్మీపై దాడులు చేసి ఉగ్రమూకలను అంతం చేసి తిరుగులేని ధైర్య సాహసాలను భారత బలగాలు ప్రదర్శించాయని పవన్ కల్యాణ్ చెప్పారు. భారత్‌కు రక్షణ కవచంలా నిలిచిన మన భద్రతా దళాలకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. ఉగ్రవాదాన్ని అంతం చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్న భారతదేశానికి, మన రక్షణ బలగాల రక్షణ కోసం పూజలు చేస్తున్నట్లు పవన్ కల్యాణ్ తెలిపారు. తమిళనాడులోని దేవసేనాని సుబ్రహ్మణ్య స్వామి వారి 6 షష్ట షణ్ముఖ ఆలయాల్లో, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని 4 సుబ్రహ్మణ్య స్వామి ఆలయాల్లో, ఇంద్రకీలాద్రి దుర్గమ్మ వారి ఆలయంలో, అరసవల్లి శ్రీ సూర్యనారాయణ స్వామి ఆలయంలో, ఇతర ఆలయాలు, మసీదుల్లో, చర్చిల్లో సర్వమత ప్రార్థనలు చేస్తున్నామని వెల్లడించారు. ఈ క్రమంలో జనసేన నేతలకు, జనసైనికులను మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు. మతాలకు అతీతంగా ఈ సర్వమత



ప్రార్థనల్లో పాల్గొన్న నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు చెప్పారు. భారత సార్వభౌమాధికారాన్ని కాపాడుకునేందుకు, ఉగ్రవాదాన్ని తుద ముట్టించేందుకు ప్రతి ఒక్కరూ సమష్టిగా, బలంగా నిలబడుదాం, భారత దేశపు ఐక్యతను చాటి చెబుదామని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు.

# కాకాణి గోవర్ధన్ రెడ్డికి సుప్రీం కోర్టులో దక్కని ఊరట

**విజయవాడ,మే16,ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డికిసుప్రీం కోర్టులో ఊరట దక్కలేదు. కాకాణి ముందస్తు బెయిల్‌కు సుప్రీం ధర్మాసనం నిరాకరించింది. క్వార్జ్ అక్రమాలు, భారీ ఎత్తున పేలుడు పదార్థాల వినియోగం, అట్రాసిటీ కేసులో కాకాణి ఏ1గా ఉన్నారు. దాదాపు రెండు నెలలుగా పోలీసులకు దొరక్కుండా తప్పించుకు తిరుగుతున్నారు. ఈ కేసుకు సంబంధించి గతంలోనూ ఏపీ హైకోర్టులో ముందస్తు బెయిల్ కోసం కాకాణి పిటిషన్ వేయగా.. అక్కడ కూడా నిరాశే ఎదురైంది. కాకాణికి ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరించింది. దీంతో సుప్రీం కోర్టులో ముందస్తు బెయిల్ కోసం పిటిషన్ వేయగా.. శుక్రవారం విచారణకు వచ్చింది. కాకాణి తరఫున ప్రముఖ న్యాయ వాది, మాజీ హైకోర్టు న్యాయమూర్తి దామా శేషాద్రి నాయుడు, అభినవ్ వాదనలు వినిపించారు. అయితే సుప్రీం కోర్టు కూడా కాకాణి ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు నిరాకరిస్తూ.. పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. విత్ డ్రా చేసుకోవడానికి అనుమతి ఇవ్వాలని కాకాణి తరుపు న్యాయవాదులు బ్రతిమిలాడినప్పటికీ సుప్రీం ధర్మాసనం అందుకు సుముఖత చూపలేదు.

# భక్తులకు మరింత నాణ్యమైన ఆహారం

## - ఆహారపదార్థాల పరీక్షకు మరో పరిశోధనశాల

**తిరుమల,మే 16ప్రభాతవార్తప్రతినిధి** :దేశం నలుమూలల నుండి ఏడుకొండలవేంకటేశ్వరస్వామి దర్శనానికి విచ్చేస్తున్న భక్తులకు తిరుమలలోని హోటళ్ళు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్‌లలో ఆహారపదార్థాలు ఏ మేరకు నాణ్యత, పరిశుభ్రత పాటిస్తున్నారనే పరీక్షలకు మరో ఆహారపదార్థాల తనిఖీ పరిశోధనశాలను కేంద్రం మంజూరుచేసింది. ఫుడ్‌సేఫ్టీల్యాబ్‌లు ఏర్పాటులో భాగంగా తిరుమలకు మరొకటి మంజూరుచేసింది. ఈ పరిశోధనశాలలో టిటిడికి సరఫరా అవుతున్న పలు రకాల ఆహారపదార్థాలు, పప్పులు, నూనెలు వంటివాటి నాణ్యతను పరీక్షించే వెసలుబాటు కలుగుతుంది. ఇప్పటికే తిరుమలలోని ఫ్లోర్‌మిల్ ఆవరణలో ఆహారపదార్థాల పరీక్షించే ల్యాబ్ ఉంది. దీన్ని ఇప్పటికే ఆధునీకరించి అత్యాధునిక పరికరాలు అమర్చారు. దేవునికి మూడుపూటలా తయారుచేసే నైవేద్యప్రసాదాలను ఈ ల్యాబ్‌లో పరిశోధకులు తనిఖీ చేసి ఆ తరువాత స్వామివారికి నివేదిస్తున్నారు. ఇప్పుడు తిరుమల ప్రాధాన్యత దృష్ట్యా మరో సేఫ్టీఫుడ్‌ల్యాబ్ మంజూరైంది. తిరుమలేశుని అన్నప్రసాదాల తయారీలో వినియోగించే పదార్థాల నాణ్యత పరీక్షించేందుకు అధునాతన యంత్రాలు తిరుమలకు రానున్నాయి. అంతేగాక అన్నప్రసాదాలు తయారుచేసే వెంగమాంబ అన్నప్రసాదం భవనంలో కూడా పదార్థాలు తనిఖీ చేసే అవకాశం కలుగుతుంది.

**ANDHRA PRADESH CAPITAL REGION DEVELOPMENT AUTHORITY**
Lenin Center, Governerpet, Vijayawada - 520002 (A.P.)
NIT No. 03/MAU61-USI0INF(CW)/2/2025-HB Dt. 16.05.2025
**E Procurement Short Tender Notice**
Name of Work: "Providing Bituminous surface to Alternative Road to Karakatta from BKMN Aqua junction to Seed access road on South side of Karakatta Road in Amaravati " Estimate Cost: **Rs. 75.00 Lakhs.**
The bid can be downloaded on AP e-procurement portal from 18.05.2025 to 26.05.2025 up to 14.00 Hrs. Due date for submission of Bids 26.05.2025 up to 15.00 Hrs, Technical bid opening 26.05.2025 @16.00Hrs.
For further details Please refer to www.apeprocurement.gov.in and www.crda.ap.gov.in
Sd/- Commissioner, APCRDA, Vijayawada.

వార్త

విజయం వల్ల లాభాలు ఆశించేవారు ఆ విజయాన్ని పొందేందుకు తిప్పలు పడక తప్పదు.

-డబ్ల్యు ఎమర్సన్

# ఎవరు సుప్రీం!


భారత రాజ్యాంగ రచన జరిగి 75 వ పడిలో పడుతున్న వేళ దేశ కాల మాన పరిస్థితుల రీత్యా కొన్ని కొత్త కొత్త మీమాంసలు తలెత్తుతున్నాయి. తమిళనాడు శాసనసభ ప్రతిపాదించిన బిల్లులు సుదీర్ఘ కాలం గవర్నర్ ఆమోదం లేకుండా, పెండింగ్‌లో ఉన్న విషయంపై సుప్రీంకోర్టు తీర్పు అనంతరం రాజ్యాంగ సందేహాలు ఎదురయ్యాయి. తమిళనాడు ప్రజలకు మేలు కలిగించే బిల్లులు సుప్రీం తీర్పుతో గట్టెక్కాయి. కానీ రాష్ట్రాలు పంపే బిల్లులను రాష్ట్రపతి గానీ గవర్నర్ గానీ గరిష్టంగా 3నెలల్లోగా ఆమోదించడం, లేదా తిప్పి పంపించడం చేయాలంటూ సుప్రీం ధర్మాసనం ఇచ్చిన తీర్పులోని ముఖ్యాంశాలపై తాజాగా రాష్ట్రపతి జోక్యం చేసుకుని సుప్రీం ఎవరో తేల్చాలని పట్టు బట్టడంతో విషయ ప్రస్తావన జనం చర్చలోకి వెళ్ళింది. అసాధారణ అధికారాలపై న్యాయసమీక్షకు ప్రాతిపదిక ఏమిటి? ఇలాంటి రాష్ట్రపతి ప్రశ్నలకు ఇప్పుడు సమాధానం అవసరముంది. తమిళనాడు గవర్నర్ విషయంలో తీర్పు సందర్భంగా రాష్ట్రపతిపై కూడా పరిమితులు విధిస్తూ సుప్రీం ధర్మాసనం తీర్పుపై రాష్ట్రపతి ముర్ము అసహనం వ్యక్తం చేశారు. ఈ అధికారం మీకెవరు ఇచ్చారో, ఎలా సంక్రమించిందో చెప్పాలని కోరారు. తమిళనాడు ప్రభుత్వం వర్సెస్ గవర్నర్ కేసులో ఏప్రిల్ 8న రాష్ట్రపతి, గవర్నర్లు మూడు నెలల గడువులోగా బిల్లులు ఆమోదించాల్సిందేనని ధర్మాసనం ఆదేశించింది. ఈ ఆదేశాలు రాజ్యాంగం ప్రకారం ఎలా చెల్లుబాటు అవుతాయో వివరించాలని సుప్రీంను ప్రశ్నిస్తూ 14 ప్రశ్నలను సంధించారు. గడువులోగా ఆమోదించడమో, వెనక్కి తిప్పిపంపడమో ఏదో ఒకటి చేయాలని స్పష్టం చేసింది. బిల్లులు ఆమోదించకపోతే ఎందుకనే కారణాలు కచ్చితం గా చెప్పాలని తెలిపింది. ఈతీర్పు తర్వాత కూడా ఇలాగే చేస్తుంటే నర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించవచ్చుని, రాజ్యాంగ అధికరణం 142 ప్రకారం గవర్నర్ల నిష్క్రియా పరత్వాన్ని న్యాయ నమీక్ష చేసేందుకు సంపూర్ణ అధికారం సుప్రీంకోర్టుకు ఉందని జస్టిస్ జేబి పార్దివాలా, అర్ మహదేవన్ ధర్మానసం తమ 415పేజీల తీర్పులో వెల్ల డించింది. అయితే, సుప్రీం ఇలా కాలపరిమితి విధించ డంపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తీవ్రంగా స్పందించారు. రాజ్యాంగంలో అలాంటి నిబంధనేది లేనప్పుడు ఈ తీర్పుఎలా ఇచ్చారని రాష్ట్రపతి అత్యున్నత న్యాయస్థానాన్ని ప్రశ్నించారు. జస్టిస్ జేబి పార్దివాలా, జస్టిస్ ఆర్ మహ దేవన్ ధర్మానసం తీర్పును సమీక్షించాలని కోరుతూ పిటి షన్ దాఖలు చేశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 143(1) కింద రాష్ట్రపతికి ఉన్న అరుదైన ప్రత్యేక అధికారాలనుపయోగించి ప్రశ్నలపై సుప్రీంకోర్టు అభిప్రాయాన్ని కోరారు. నూతన సీజేఐగా జస్టిస్ బి.ఆర్.గవాయ్ ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే రాష్ట్రపతి ముర్ము ఈ తీర్పుపై స్పందించడం గమనార్హం. గవర్నర్ మంత్రి మండలి నలహాకు కట్టుబడి ఉండాలా? ఆర్టికల్ 200కింద గవర్నర్ విచక్షణాధికారం న్యాయ సమీక్షకు లోబడి ఉంటుందా? ఆర్టికల్ 200 కింద గవర్నర్ చర్యలను న్యాయపరంగా పరిశీలించడానికి ఆర్టికల్ 361పై సంపూర్ణ నిషేధాన్ని విధిస్తారా? రాజ్యాంగం ప్రకారం కాలపరిమితి లేకపోయినప్పటికీ ఆర్టికల్ 200 కింద గవర్నర్లు తమ అధికారాలను వినియోగించుకునేటప్పుడు కోర్టులు గడువులు విధించవచ్చా, విధానాలను నూచించవచ్చా? ఆర్టికల్ 201 కింద రాష్ట్రపతి విచక్షణాధికారంపై న్యాయసమీక్ష చేయవచ్చు. అలాంటి విచక్షణాధికారం వినియోగించడానికి కోర్టులు కాలపరిమితిని, విధానపరమైన అవసరాలను నిర్ణయించగలవా? గవర్నర్ రిజర్వ్ చేసిన బిల్లులపై నిర్ణయంలో రాష్ట్రపతి ఆర్టికల్ 143 కింద సుప్రీం కోర్టు అభిప్రాయాన్ని కోరాలా? ఒక చట్టం అధికారికంగా అమల్లోకి రాకముందు గవర్నర్, రాష్ట్రపతి ఆర్టికల్ 200, 201 ప్రకారం తీసుకునే నిర్ణయాలు న్యాయబద్ధమైనవేనా? ఆర్టికల్ 142ద్వారా రాష్ట్రపతి లేదా గవర్నర్ వినియోగించే రాజ్యాంగ అధికారాలను న్యాయవ్యవస్థ సవరించగలదా లేదా అధిగమించగలదా? ఆర్టికల్ 200 కింద గవర్నర్ అనుమతి లేకుండా రాష్ట్ర చట్టం అమలులోకి వస్తుందా? ఒకవేళ ఉంటేదానిని ఆర్టికల్ 145(3) ప్రకారం ఐదుగురు న్యాయమూర్తుల బెంచ్‌కు నివేదించాలా? ఆర్టికల్ 142 కింద సుప్రీంకోర్టు రాజ్యాంగ లేదా చట్టబద్ధమైన నిబంధనలకు విరుద్ధంగా ఆదేశాలు జారీ చేయడం నబబేనా? ఆర్టికల్ 131 కింద దావా వేయడం ద్వారా కాకుండా వేరే మార్గాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య వివాదాలను పరిష్కరించడానికి సుప్రీంకోర్టును రాజ్యాంగం అనుమతిస్తుందా? అంటూ ప్రశ్నలు సంధించారు. ఈ ప్రశ్నలపై న్యాయస్థానం తమ అభిప్రాయాలను తెలియజేయాలని కోరింది. ఇప్పుడు తాజాగా రాష్ట్రపతి లేవనెత్తిన సందేహాలకు సమాధానం, లేదా సరైన భాష్యం ఎవరు చెబుతారో తేలాలి. కాగా, రాజ్యాంగం ప్రకారం కార్యనిర్వాహక, న్యాయవ్యవస్థలకు గల అధికారాల పరిమితిపై రాష్ట్రపతి ముర్ము సంధించిన ప్రశ్నలకు నర్వోన్నత న్యాయస్థానం ఎలా స్పందిస్తుందో వేచి చూడాలి. సుప్రీంకోర్టు నూతన ప్రధాన న్యాయమూర్తి జటిలమైన ఈ అంశంపై విస్తృత రాజ్యాంగ ధర్మాసనం ఏర్పాటు చేయడమొక్కటే పరిష్కారం కాగలదు. సుప్రీం కోర్టు తీర్పుఅనంతరం కొందరు ప్రఖ్యాత న్యాయకోవి దులు ఈఅంశంపై మిశ్రమ అభిప్రాయాలు వెల్లడించారు. ప్రజాస్వామ్యంలో నాలుగు స్థంబాలుగా పేర్కొనబడే వ్యవస్థల మధ్య అవగాహన సందర్భంలో కానీ బాధ్యతల నిర్దేశంలో కానీ రాజ్యాంగ ధర్మాసనం అభిప్రాయం తీసుకోవడం పరిపాటి. ఏదైనా రాజ్యాంగమే సుప్రీం అన్న విషయం తెలిసిందే.

మనిషి పరిపూర్ణత అతని ఆస్తులలో ఉండదు. అతని స్వభావంలో ఉంటుంది.



మహాత్మాగాంధీ

మితిమీరిన ఆశలకు పోయేవారే ఎక్కువగా మోసాలకు గురి అవుతూ ఉంటారు.



అరిస్టాటిల్

# ప్రజావాక్కు



## శిక్షలు పడితే తప్ప మారరు

అత్యున్నత పదవులు అనుభవిస్తూ, అత్యంత అభిమానించి రాజ్యాంగ పరమైన అధికారం కట్టపెట్టితే పదవులు దక్కిన తరువాత సమయం, సందర్భం, సంయమనం కోల్పోయి ఇష్టారీతిన ఎందుకూపనికిరాని పోలికలతో పనికిరాని చెత్త మాటలతోఏదో గొప్పగా మాట్లాడుతున్నామనే భావన చాలామంది ప్రజాప్రతినిధులకే కాక, మంత్రివర్యులూ మాట్లాడడం ఒక ఫ్యాషన్‌గా మారింది. చాలా సందర్భాలు చూసాం. ఈ మధ్య ఒక ప్రజాప్రతినిధి యుద్ధాన్ని గురించి మాట్లాడుతూ ఎయిర్ కలనల్ ఖురేష్యా పై చేసింది ఇటువంటిదే. సాక్షాత్తు అత్యున్నత న్యాయస్థానమే మొట్టికాయలు బాగా దంచికొట్టడం నిజంగా గమనార్హం. ఎన్ని సందర్భాలలో మనము ఇటువంటివి నాయకులు, సెలబ్రిటీలు, మంత్రులు, గొప్పగా చెప్పుకుంటున్న కొందరు విజ్ఞానులు నోటి దూలలు వింటూనే వున్నాము. గట్టి శిక్షలు పడితే తప్ప వీళ్ల మారరు.

-గార్లపాటి సీతారామయ్య, హైదరాబాద్

## జరిమానాలు విధించడం సబబుకాదు

విజయవాడలో వాహనదారులు సమాజసంక్షేమం దృష్ట్యా తీసుకుంటున్న చర్యలు హర్షణీయమే ఐనాకొన్ని విషయాలు విస్తు గొల్పుతున్నాయి. వాహనాల రిజిస్ట్రేషన్, డ్రైవింగ్ లైసెన్స్, పొల్యూషన్ సర్టిఫికెట్, రాంగ్‌రూట్ డ్రైవింగ్, అతి వేగంగా వాహనాన్ని నడపడం వంటివి సమంజసమే. కానీ, వాహనదారుల వ్యక్తిగతఅంశాలైన ఇన్సూరెన్స్, ద్విచక్ర వాహన దారుల హెల్మెట్ ధారణ అదీ బైక్‌పై ఉన్న ఇద్దరూ ధరించాలనడం సమంజసం కానే కాదు. వీటివల్ల కలిగే కష్టనష్టాల్నివాహనదారుడే భరిస్తాడు. సమాజంలో ఎదుటివారికి ఏమాత్రం సంబంధం లేని విషయాలు ఇవి. కనుక ఈ రెండు విషయాల్లో మాత్రం వాహనదారుల ఇష్టాలకు వదిలేయాలి. జరిమానాలు విధించడం సబబు కాదు.

-వీరుభొట్ల పేరయ్య శాస్త్రి, విజయవాడ

## కోచ్ పరిశ్రమ స్థాపన

కాజీపేటలో మల్టీ మోడల్ కోచ్ పరిశ్రమ స్థాపనతో ఉద్యోగాలకు ఉపాధికి రెక్కలొచ్చినట్టు అయ్యింది. ఈ మల్టీ మోడల్ పరిశ్రమ కొన్ని వేల మందికి ఉద్యోగాలు రానున్నాయి. దీనివల్ల కొన్ని వేల కుటుంబాలకు ఆర్థిక భద్రత లభిస్తుంది. జీవన ప్రమాణ రేట్ పెరుగుతుంది.

-భారత అవినాష్, జనగామ

## పెరుగుతున్న అపరిష్కృత కేసులు

ఏపి రాష్ట్ర హైకోర్టు, ఏఎన్‌యు నిర్వహించిన కార్యకలాపాల వివరాల ప్రకారం దేశంలో అపరిష్కృత కేసుల సంఖ్య ఐదు కోట్లకు దాటడం ఆందోళన కలిగిస్తుంది. సమాజంలో వ్యక్తుల మధ్య సంఘీభావం పూర్తిగా కొరవడటం, ప్రతీకార ధోరణి, ఆధిపత్య ధోరణి, అమానుష చర్యలు చాలా వరకు కేసుల పెరుగుదలకు కారణం. గ్రామ స్థాయిలోనే పెద్దల సమక్షంలో వివాదం తేల్చుకోవచ్చు. పంతాలు, పట్టింపులు ఎక్కువై పైస్థాయికి వెళ్తున్నారు. ధనం, కాలం, శ్రమ పూర్తిగా ఇరుపక్షాలకు నష్టమే. వివాదం లేకుండా ప్రవర్తించడం సమస్యను జటిలం చేస్తుంది. న్యాయ శాస్త్రపరిధిలోతీర్పుకు సమయం తప్పదు. న్యాయ శాస్త్ర నిపుణులు ప్రత్యామ్నాయ వివాద పరిష్కారాలకు కృషి ఎంతో విలువైనది. న్యాయ విద్యార్థుల క్రమశిక్షణ, సహనం అలవాటైతే ఉత్తమ ఫలితాలు, విజయం సాధ్యమే .ప్రజలు కూడా వివాదం కన్న పరిష్కార మార్గం సులువును కోరుకోవాలి.

-బొల్లోజు మేఘనాథమ్, విశాఖపట్నం

## ప్రజావాణిలో మార్పులు రావాలి

ప్రతి సోమవారం రోజున ప్రభుత్వ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి దరఖాస్తుల కార్యక్రమం మొక్కుబడిగా నిర్వహించడం తప్ప పరిష్కారం ప్రజలకు దొరకడం లేదు. సమస్యలపై అధికారులు చొరవ తీసుకొనేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకొని పరిష్కారం చూపించాలి. ప్రభుత్వ అధికారులు పౌరసేవలను సరియైన సమయం అమలు చేసేవిధంగా సూచనలు చెయ్యాలి. సమాచార హక్కుచట్టం ప్రకారం సమాచారం ఇవ్వాలి. పౌరులు పైన తెల్పిన వాటి గురించి ప్రశ్నించిన్నప్పుడు మా విధులకు ఆటంకం కల్పిస్తున్నారని అల్లరి చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిసేస్తూ పనులను చేయటం లేదు.

-ఎస్. లక్ష్మీనారాయణ, కరీంనగర్

## పట్టుదల ముఖ్యం

దేశంలోని బొగ్గుసంస్థలలో పనిచేస్తున్నజనరల్ మజ్దూర్ పదవి పేరును జనరల్ అసిస్టెంట్‌గా మార్చడం చాలా సంతోషం. అన్ని జాతీయ కార్మిక సంఘాల నాయకులు ఐక్యంగా పోరాడి తరతరాలుగా ఉన్నపేరును మార్చడం అభినందనీయం. ఈ పేరు సంఘంలో చాలా గౌరవనీయంగా ఉంటుంది. ఇదే స్ఫూర్తితో బొగ్గు రిటైర్డ్ ఉద్యోగులకు కూడా పెన్షన్ పెంపుదల చేయుటకు మెరుగైన వైద్య సౌకర్యాలు అపరిమితంగా ఉచితంగా కల్పించుటకు కృషి చేయాలి.

-దండంరాజు రాంచందర్ రావు, హైదరాబాద్

మనవి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# వసివాడుతున్న బాల్యం

**ఏ తల్లిదండ్రులు తమ పిల్లలను మనస్ఫూర్తిగా ఆ పనులకు ఆ వయసులో పంపరనేది వాస్తవం. అయినా పేగుతెంచుకొని పుట్టిన కన్నబిడ్డలను పదిరాళ్ల కోసం పరాయి పంచకు పంపడానికి కారణం కేవలం ఆర్థిక పరిస్థితేననేది సత్యం. ఆ పిల్లలు చేయరాని, చేయలేని, చేయకూడని పనులెన్నో చేస్తూ ఇంకెన్నో బాధలు అనుభవిస్తున్నారనే విషయం కూడా తల్లిదండ్రులకు తెలియంది కాదు. అయినా వారి ఆర్థిక పరిస్థితులు వారిని నోరు విప్పనీయడం లేదు. తల్లిదండ్రులకు దూరమై వారి ప్రేమావాత్సల్యాల కోసం ఆ పసిహృదయాలు ఎంత వేదన పడుతుంటాయో చెప్పడానికి మాటలు దొరకవు. అటు తల్లిదండ్రులకు, ఇటు తమకు ఇష్టంలేని వ్యవస్థలోకి పిల్లలు బలవంతంగా ప్రవేశిస్తున్నారు. అందుకు కేవలం ఆ కుటుంబాన్ని పట్టిపీడిస్తున్న దారిద్ర్యమే ఏకైక కారణం.**

దామెర్ల సాయిబాబ

చేసింది చెప్పుకోవడం సులభం. కానీ చెప్పింది చేయడం మాత్రం ఎంతో కష్టతరం. అలా హామీలిచ్చి ఆ తర్వాత మాట మార్చిన నేతలెందరో కాలగర్భంలో కలిసిపోయారు. కేవలం కొందరు మాత్రం ఇచ్చిన మాటను నిలబెట్టుకొని ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించుకుని చిరస్థాయిగా నిలిచిపోతారు. అందుకే మాట ఇచ్చేముందు అన్ని కోణాల్లో ఆలోచించి ఆచరణయోగ్యమా కాదా అందుకు తగిన వనరులు ఉన్నాయా తదితర అంశాలు పరిశీలించుకొని మాట ఇవ్వాలి. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన విషయంలో పాలకులు మాట నిలబెట్టుకోలేకపోతున్నారు. చట్టాల మీద చట్టాలు చేస్తున్నారు. అధికారుల మీద అధికారులను నియమిస్తున్నారు. అవేమీ ఆశించిన ప్రయోజనాలు చేకూర్చడం లేదు. అందుకు కారణం అమలులో చిత్తశుద్ధి లేకపోవడమే. చట్టాలు చేసేటప్పుడు నిబంధనలు విధించేటప్పుడు ఉన్న శ్రద్ధ ఆచరణకు వచ్చేసరికి ఉండడం లేదు. అందుకే ఈ వ్యవస్థ అంతకంతకు పెరిగిపోతున్నది. వాస్తవంగా పరిశీలిస్తే స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి బాలకార్మికుల వ్యవస్థను రూపుమాపేందుకు ప్రయత్నాలు జరుగుతూనే ఉన్నాయి. కొంతమేరకు ఫలితాలు కూడా సాధించారు. కానీ గత రెండు, మూడు దశాబ్దాలుగా ఆ కోణంలో చర్యలు లేవనే చెప్పొచ్చు. కరోనా రక్కసి విజృంభణ తర్వాత ఈవ్యవస్థ మరింతగా పెరిగిపోయింది. దేశవ్యాప్తంగా కోట్లాదిమంది విద్యార్థులు మరీ నిరుపేదల పిల్లలు బడిబాట మానేసి కార్మికులుగా అవతారమెత్తారు. ఆర్థిక వసతులు లేకపోవడం, కంప్యూటర్ వాట్సాప్, ఫోన్లు కొనలేక, కొన్నా సాంకేతిక పరిజ్ఞానం రాక ఇవన్నీ ఉంటేఅక్కడ ఇంటర్నెట్ సౌకర్యం లేకపోవడంతో చాలా మంది విద్యార్థులు చదువులకు స్వస్తి చెప్పారు. అధికార లెక్కల ప్రకారమే దాదాపు కోటి మందికిపైగా బాలబాలికలు చదువులకు స్వస్తి చెప్పి వ్యవసాయరంగంలోనో, లేక పారిశ్రామిక రంగంలోనో స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ఏదో పనుల్లో చేరిపోయారు. ఆ తర్వాత పాఠశాలలు తెరిచినా, ప్రభుత్వం బడిబాట కార్యక్రమాలు ఏర్పాటు చేసినా ఆ వైపు రాలేదనే చెప్పొచ్చు. దీంతో బాలకార్మిక వ్యవస్థ మళ్లీ బాగా పెరిగిపోయింది. ఫలితంగా ఆటపాటలు, చదువు సంధ్యలతో ఆనందంగా గడపాల్సిన ఎంతో మంది బాలల జీవితాలు కళ్లముందే బుగ్గిపాలవుతున్నాయి. పాత చట్టాలకు మరింత పదును పెట్టి కొత్త చట్టాలు తీసుకువచ్చామని ఎన్నిసార్లు నేతలు ప్రకటించుకుంటున్నా శతకోటి దరిద్ర్యాలకు అనంతకోటి ఉపాయాలన్నట్లు ఏదో ఒక మార్గంలో, ఏదో ఒక రూపంలో ఈ వ్యవస్థ కొనసాగుతూనే ఉన్నది. అన్నింటికంటే ప్రధానంగా ఈ కూపం నుంచి బయటకు తీసుకువచ్చిన బాలకార్మికులకు ప్రత్యామ్నాయం ఏర్పాటు చేయడంలో పాలకులు విఫలమవుతున్నారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న వాస్తవాలను పరిగణనలోకి తీసుకొని నిర్దిష్ట చర్యలవైపు అడుగులు వేయలేకపోతున్నారు. ఇది ఎన్నో ఏళ్ల నుంచి జరుగుతున్నా చాలా మంది అధికారులకు తెలిసినా పాలకులను నమ్మించేందుకు కాగితాల మీద ఏదో రాసుకొని కాలం గడుపుతున్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి నాటి ప్రధాని జవహర్ లాల్‌నెహ్రూ, నేటి ప్రధాని నరేంద్ర మోడీ వరకు రాష్ట్రపతులు, సర్వేపల్లి రాధాకృష్ణన్, అబ్దుల్ కలాం తదితర పెద్దలెందరో బాలల పట్ల అత్యంత ప్రేమాభిమానాలు చూపినవారే. ఈ బాలలే భావిభారత పౌరులని వారి జీవితాల్లో వెలుగు నింపాలని ఆశించిన వారే. ఎన్నో కార్యక్రమాలు, మరెన్నో పథకాలు ప్రవేశపెట్టి ప్రోత్సహించిన వారే. ఇక మన రాజ్యాంగ నిర్మాతలు కూడా ఈ విషయంలో ప్రత్యేక

## ఒక్క మాట

శ్రద్ధ తీసుకున్నారు. రాజ్యాంగంలోని 24వ అధికరణ బాల కార్మిక వ్యవస్థను సమూలంగా వ్యతిరేకిస్తున్నది. పధ్నాలుగు సంవత్సరాల వయసుగల పిల్లలను వ్యక్తులు కానీ, సంస్థలు కానీ పనిలో పెట్టుకోకూడదని నిర్దేశిస్తున్నది. రాజ్యాంగంలోని 39(ఇ)అధికరణ కూడా ఇదేవిషయాన్ని స్పష్టంగా పేర్కొంటున్నది. లేత వయసులో ఉన్న పిల్లలను వారి వయసుకు మించిన పనుల్లో పెట్టకూడదని రాజ్యాంగ నిబంధనలు స్పష్టం చేస్తున్నాయి. తల్లిదండ్రులు తమ ఆర్థిక అవసరాల నిమిత్తం పిల్లలను వయసుకు మించిన పనిలో నియమించరాదని రాజ్యాంగ నిబంధనలు ఘోషిస్తున్నాయి. మరొపక్క ప్రమాదాలకు అవకాశం ఉన్న పరిశ్రమల్లో బాలకార్మికులను నియమించరాదని మరో చట్టం తీసుకువచ్చారు. రాజ్యాంగ నిర్దేశాలు, చట్టాలు ఉన్నా అంతగా ఫలితం లేకపోవడంతో బాలకార్మిక వ్యవస్థలో మార్పులు రాకపోగా మరింతపెరుగుతుండడంతో 1986లో పదమూడు వృత్తులకు సంబంధించి యాభైఏడు రకాల పనులు బాలలతో చేయించకూడదనిమరో చట్టాన్ని తీసుకువచ్చారు. ఈచట్టం ప్రకారం బాలకార్మికులను పనుల్లో నియమించుకునేవారిని కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు. అయినా అంత ప్రయోజనం చేకూరలేదు. ఆందోళన చెందిన కేంద్ర పాలకులు 1994లో పటిష్టమైన చర్యలకు ఆదేశించారు. 2000సంవత్సరం నాటికి బాల కార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించగలమని అధికారికంగా ప్రకటించుకున్నారు. మరొకపక్క రోజురోజుకు పెరిగిపోతున్న బాలకార్మిక సంఖ్యను చూసి ఆందోళన చెందిన దేశ అత్యున్నత న్యాయస్థానం ఈ విషయంలో పటిష్టమైన చర్యలకు శ్రీకారం చుట్టాల్సిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. 2006లో మరొక చట్టాన్ని తీసుకువచ్చారు. దేశవ్యాప్తంగా ఇళ్లల్లో పనిచేసే కోట్లాది మంది బాలకార్మికులకు భరోసా కల్పించి వారికి అక్షరాలు నేర్పించి చైతన్యవంతులను చేయాల్సిందిగా నడుం బిగించింది. ఈచట్టం ప్రకారం హోటళ్లలోనూ, రెస్టారెంట్లలోనూ, బార్లలో తదితర చోట్ల బాలకార్మికులందరికి విముక్తి కల్పించి ప్రత్యామ్నాయం చూపాలని నిర్దేశించారు. అలాగే బాలలను పనిలో నియమించుకున్నవారిపై క్రిమినల్ కేసులు పెట్టి జరిమానాలతోపాటు జైలు శిక్ష కూడా విధించేలా చర్యలు తీసుకోనున్నట్లు ప్రకటించారు. పెద్దఎత్తున దాడులు జరిగాయి. అప్పట్లోనూ తెలుగు రాష్ట్రాల్లోనూ వేలాదిమంది బాలకార్మికులకు విముక్తి కల్పించారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి వెట్టిచాకిరిలో మగ్గిపోతున్న బాలలెందరినో బయటకు తీసుకువచ్చి వారి వారి రాష్ట్రాలకు పంపారు. ఇందులో ఆనాటి ఉమ్మడిరాష్ట్ర పోలీసులు ఎంతో కృషి చేశారు. కానీ అలా వెళ్లిన వారు ఎంతో కాలం వారి స్వగ్రామాల్లో ఉండలేకపోయారు. ఏదో మార్గం ద్వారా పాత పనులకు వచ్చి చేరుకున్నారు. ఇందుకు ముఖ్య కారణం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు లేకపోవడమే. బాల కార్మికులను ఆ కూపంనుంచి బయటకు తీసుకువచ్చామని, పునరావాసం కల్పించామని చేస్తున్న ప్రకటనలు ప్రచార్భటాలుగానే మిగిలిపోతున్నాయి. పాఠశాలల్లో చేర్పించామని చెప్పుకుంటున్నా ఆ పిల్లల్లో అధికశాతం తిరిగి తమతమ పాత పనుల్లోకి చేరిపోతున్నారు. కోట్లాది రూపాయలు దుర్వినియోగం అవుతున్నా నేతలు వాస్తవాలు పట్టించుకోవడం లేదు. ఇప్పటికీ ఆశించిన లక్ష్యం చేరుకొనే అవకాశాలు కనుచూపు దూరంలో కన్పించడం లేదు. ఇందుకు ప్రధాన కారణాలు, కారకులు ఎవరు అనేవిషయంలోకి పాలకులు పోవడం లేదేమోననిపిస్తున్నది. తల్లిదండ్రులే తమ పిల్లలను నాలుగు డబ్బుల కోసం ఇలాంటి పనుల్లో చేర్పిస్తున్నారనే వాదనను తోసిపుచ్చలేం. పాలకులు మనసుపెట్టి ఒక విషయాన్ని ఆలోచించాలి. లేత వయసులో చదువు సంధ్యలతో ఆడుతూ పాడుతూ కళ్లముందు ఉండాల్సిన పిల్లలు ఎక్కడో కన్పించని ప్రాంతాలకు పనికోసం పంపుతున్న ఆ తల్లిదండ్రులు ఎంతటి మానసిక క్షోభకు గురవుతుంటారో వేరే చెప్పక్కర్లేదు. ఏ తల్లిదండ్రులు తమ పిల్లలను మనస్ఫూర్తిగా ఆ పనులకు ఆ వయసులో పంపరనేది వాస్తవం. అయినా పేగుతెంచుకొని పుట్టిన కన్నబిడ్డలను పదిరాళ్ల కోసం పరాయి పంచకు పంపడానికి కారణం కేవలం ఆర్థిక పరిస్థితేననేది సత్యం. ఆ పిల్లలు చేయరాని, చేయలేని, చేయకూడని పనులెన్నో చేస్తూ ఇంకెన్నోబాధలు అనుభవిస్తున్నారనే విషయం కూడా తల్లిదండ్రులకు తెలియంది కాదు. అయినా వారి ఆర్థికపరిస్థితులు వారిని నోరు విప్పనీయడం లేదు. తల్లిదండ్రులకు దూరమై వారి ప్రేమావాత్సల్యాల కోసం ఆ పసిహృదయాలు ఎంత వేదన పడుతుంటాయో చెప్పడానికి మాటలు దొరకవు. అటు తల్లిదండ్రులకు, ఇటు తమకు ఇష్టంలేని వ్యవస్థలోకి పిల్లలు బలవంతంగా ప్రవేశిస్తున్నారు. అందుకు కేవలం ఆ కుటుంబాన్ని పట్టిపీడిస్తున్న దారిద్ర్యమే ఏకైక కారణం. ఆకోణంలో ఆలోచిస్తే కొంత మేరకైనా ఈ సమస్యకు పరిష్కారం దొరుకుతుంది. అంతేకానీ మూలాలు వదిలిపెట్టి చట్టాలు తెచ్చుకున్నాం, సమావేశాలు, సమీక్షలు చేస్తున్నాం అంటూ అంతా అయిపోనట్టుగా ప్రకటించుకోవడం మనలను మనం మోసం చేసుకోవడమే. ●

# పాఠశాలల పునర్వ్యవస్థీకరణ ఉత్తర్వులను సవరించాలి

వాసిలి సురేష్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల పునర్వ్యవస్థీకరణ పేరుతో కొత్త విధానంతో విద్యారంగాన్ని బాగు చేయాలని ప్రభుత్వ ఉత్తర్వులు 19, 20, 21 విడుదల చేసింది. 117 జీఓకు పూర్వం ఉండే పాఠశాల వ్యవస్థ విధానాలు కావాలని ఉపాధ్యాయ సంఘాలు కోరడం, 117 రద్దు చేస్తామని హామీ ఇచ్చిన ప్రస్తుత కూటమి ప్రభుత్వం, పాఠశాల పునర్వ్యవస్థీకరణ పేరుతో కొత్తగా ప్రభుత్వ ఉత్తర్వులు 19, 20, 21 తీసుకొచ్చింది. వీటిని అమలు చేస్తే ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కాకపోగా బలహీన పడే అవకాశం ఉంది. గత ప్రభుత్వం విద్యారంగాన్ని విధ్వంసం చేసిందని, విద్యా రంగాన్ని గాడిలో పెడతామని అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ప్రాథమిక విద్యా రంగాన్ని మరింత గందరగోళంలోకి నెట్టే పరిస్థితులు తీసుకు వస్తున్నది. గత ప్రభుత్వం కేవలం 3,4,5 తరగతులను మాత్రమే ఉన్నత పాఠశాలలో విలీనం చేస్తే ఈ ప్రభుత్వం ఒకటి, రెండు తరగతులను కూడా విలీనం చేయడం విడ్డూరంగా ఉంది. మోడల్ ప్రాథమిక పాఠశాలల కోసం, ఫౌండేషన్ పాఠశాలలను నెలకొల్పడం సరికాదు. మోడల్ ప్రాథమిక పాఠశాలలకు స్కూల్ అసిస్టెంట్ సబ్జెక్టు టీచర్లను నియమించడం అశాస్త్రీయంగా ఉంది. ఈ ప్రతిపాదనను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలి. ఫౌండేషన్ స్కూల్ స్థానంలో 1 నుంచి 5 తరగతులు ఉండే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా 20లోపు విద్యార్థులు ఉన్నప్పుడు ఏకోపాధ్యాయ పాఠశాలలుగా మారుతున్నాయి. కాబట్టి విద్యార్థుల సంఖ్యతో నిమిత్తం లేకుండా ప్రతి ప్రాథమిక పాఠశాలలో కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు ఉండాలి. విద్యార్థులకు తెలుగు మాధ్యమంలో చదువుకునే అవకాశం కోసం తెలుగు ఇంగ్లీషు మాధ్యమాలను కొనసాగించాలి. మైనారిటీ భాషల మాధ్యమాలను కూడా కొనసాగించాలి. ప్రభుత్వం ప్రాథమిక విద్య బలోపేతానికి కొత్తగా ప్రవేశపెట్టిన మోడల్ ప్రాథమిక పాఠశాలలకు స్కూల్ అసిస్టెంట్ల ఆలోచనను విరమించుకోవాలి. మోడల్ ప్రాథమిక పాఠశాలలో ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులను మాత్రమే నియమించాలి. ఎస్జీటీ టీచర్లకు ప్రైమరీ స్కూలు ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతులు ఇవ్వాలి. స్కూల్ అసిస్టెంట్‌లను ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో మాత్రమే వినియోగించాలి. మోడల్ ప్రాథమిక పాఠశాలలలో 120 మంది విద్యార్థులు దాటితే ఆరుగురు ఉపాధ్యాయులను నియమించాలి. ఉన్నత పాఠశాలలలో 1నుంచి 5 తరగతులు విలీనంచేసే ప్రతిపాదనను విరమించుకోవాలి. హైస్కూళ్లలో ఆరునుంచి పదితరగతులు మాత్రమే నిర్వహించాలి. కొత్తగా ప్రతిపాదిత ప్రభుత్వ ఉత్తర్వు21లో ఉన్నత పాఠశాలలోఉపాధ్యాయులకు 40 పీరియడ్ల భారం పడనున్నది.దానిని 32 పీరియడ్లకు మించకుండా చూడాలి. ఉన్నతపాఠశాలలో 45మంది విద్యార్థులు దాటిన చోట రెండవసెక్షన్ ఏర్పాటుచేయాలి. క్లస్టర్ స్థాయిలో ఉపాధ్యాయులను మిగులు చూపించకుండా వారిని విద్యార్థుల సంఖ్యను బట్టి డిసెండింగ్ ఆర్డర్లో పాఠ శాలలకు కేటాయించాలి. పెరిగిన జనాభాకు అనుగుణంగా మునిసిపాలిటీ, కార్పొరేషన్, నూతనంగా వెలిసిన ఆవాసాలలో నూతన పాఠశాలలు ఏర్పాటుచేయాలి. అర్హత కలిగిన సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు స్కూల్‌అసిస్టెంట్ తెలుగు ప్రమోషన్లలో సీనియారిటీ జాబితాలోచేర్చి ప్రమోషన్లు ఇవ్వాలి. ●

# వీధి కుక్కల సమస్యకు పరిష్కారమేదీ?



డివి లక్ష్మీనారాయణ

వీధి కుక్కల సమస్య ఒక ప్రాంతానికే పరిమితం కాకుండా దేశ వ్యాప్తంగా విస్తరించింది. ఆంధ్రప్రదేశ్‌లో గత సంవత్సరం 2,500 మంది కుక్కగాట్లకు గురికాగా వారిలో తొమ్మిది (9)మంది రేబిస్ వ్యాధికిగురై చనిపోయారు. తెలంగాణలోని హైదరాబాద్ నగరంలో గల నారాయణ గూడాలో ఉన్న ఇన్స్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్ వద్దకి సాధారణ రోజుల్లోనే నెలకి 2500 మంది దాకా కుక్కగాటు బాధితులు చికిత్స కోసం వస్తుంటారు. తాజాగా ఇటీవల గుంటూరులోని ఒక వీధిలో కుక్కల గుంపు దాడి చేసి 25 మందిని గాయపరిచాయి. అలానే కొద్ది రోజుల క్రితం గుంటూరులోని ఒక వీధిలో నాలుగు సంవత్సరాల బాలుడిని వీధి కుక్కలు గొంతు కొరికి చంపేశాయి. ప్రభుత్వం ఆ బాలుడు కుటుంబానికి నాలుగు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం చేసి ఆదుకుంది. తాజాగా నంద్యాల జిల్లా బేతంచర్లలో వీధి కుక్కలు నాలుగు సంవత్సరాల బాలుడిని శరీరమంతా కరిచి చంపేసాయి. అభం శుభం తెలియని ఆ నాలుగేళ్ల ఇరువురు చిన్నారులకు నూరేళ్లు నిండాయి. ఆ పాపం ఎవరిది. కుక్కల సంతతి నిరోధించేందుకు చేసే ఆపరేషన్లు ఒక్కొక్క కుక్కకు 1500 రూపాయలు ప్రభుత్వం ఖర్చు చేస్తుంది. ఆఖరికి అధికార పార్టీకి చెందిన ఒక మహిళ ఎమ్మెల్యే కుక్కల ఆపరేషన్లు సరిగా జరగడం లేదని కుక్కల సమస్యపై సుదీర్ఘంగా చర్చించి అధికారులను అసెంబ్లీలోనే నిలదీశారు. అయినా గాని ప్రయోజనం ఏమి లేదు. ఆ మహిళా ఎమ్మెల్యే ఆవేదన కుక్కకాటు బాధితుల ఆక్రందన అరణ్య రోదనగానే మిగిలిపోతోంది. కాగా కొన్ని దశాబ్దాల క్రితం ఇంతగా వీధి కుక్కల సంతతి పెరిగిపోలేదు. గత ఐదు సంవత్సరాల నుండి ప్రస్తుతం ప్రతి వీధిలో పదికి తగ్గకుండా కుక్కలు గుంపులుగా చేరి దారిన పోయే వారిని కరుస్తున్నాయి. సమాజంలో కొందరు కొన్ని మూగ జీవాలను భక్తితో పూజిస్తారు. ఉదాహరణకి గోవులు కోతులు, పాములు చెప్పుకోవచ్చు. అలానే మరి కొంతమంది కుక్కలను పెంచుతుంటారు ఎంతో ఆప్యాయంగా చూసుకుంటారు. ఎంతగా అంటే వాటిని తన కుటుంబ సభ్యులలో ఒకటిగా భావిస్తారు. అది మంచిదే అలాంటి నిజమైన మూగజీవాల ప్రేమికులు ఈ సమాజానికి చాలాఅవసరం. అలానే మూగ జీవాలను ప్రేమించే జంతు సంరక్షణ సంఘాల అనేకం ఉన్నాయి. వాళ్లంతా వీధికుక్కల పెంపకం ఒక దైవకార్యంగా భావించి వీధి కుక్కలను తమ శక్తి మేర ఎక్కువ సంఖ్యలో పెంచుకుంటే కొంతవరకు వీధి కుక్కల సమస్య పరిష్కారం అవుతుంది. అలానే ప్రభుత్వం నుండి సేవా భావం ఉన్న ఇతరుల నుండి ఆర్థిక సహాయం పొంది ఎక్కడికక్కడ వీధి కుక్కల సంరక్షణ కేంద్రాల ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు వాటికి కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయిస్తూ ఆ



బాధ్యతలు తీసుకుంటే వీధి కుక్కల సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది. అప్పుడు మూగ జీవాల రక్షణ సంఘాల, మూగజీవాల ప్రేమికుల సంఘాల స్థాపన ఆశయం నెరవేరుతుంది. అలా కాకుండా కేవలం ప్రచారానికే పరిమితమైతే అది లోకావంచన ఆత్మవంచన గానే మిగిలిపోతుంది. మూగజీవాలను ప్రేమించడం అంటే సాటి మానవులకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా చూస్తూ వాటి పట్ల దయా, జాలి కలిగి ఉండటమే. అంతేగాని సాటి మనిషి ప్రాణాల కంటే కుక్కలు బల్లులు పిల్లులు, నల్లులు, బొద్దింకలు చీమలు, దోమల మీద జాలి దయ ఎక్కువ అంటే అదేదో అంతుచిక్కని మానసిక వ్యాధిగానే పరిణమించాలి పరిగణించాలి. చిన్నపిల్లలు వృద్ధులు, పాదచారులు, సైకిళ్లు, మోటారు సైకిళ్ల చోదకులు ఎక్కువగా వీధి కుక్కల బారినపడి గాయాలై ఆసుపత్రుల చుట్టూ తిరుగుతూ కష్టనష్టాలకు గురవుతున్నారు. కార్లలో తిరిగేవారికి వీధికుక్కల గండం లేదు. అందువలన వీధి కుక్కలతో సమస్యలు, బాధలు వాళ్ళకి అర్థం కాదు. ఫలితంగా మన పాలకులు ఈ సమస్యను తీవ్రంగా పరిగణించరు. వీధి కుక్కల సమస్య వినడానికి చాలా చిన్న సమస్యగానే ఉన్న కుక్క కరిస్తే 14 ఇంజక్షన్లు చేయించుకోవాలి. లోగడ సంపూర్ణ ఆరోగ్యంతో నిండు నూరేళ్లు జీవించమని పెద్దలు దీవించేవారు. కానీ ఇప్పుడు కుక్కలు కరవకుండా కనీసం 30 ఏళ్లు జీవిస్తే చాలని దీవించే రోజులు వచ్చాయి. కొన్ని వీధులలో అయితే అర్ధరాత్రి కుక్కల బారిన పడకుండా క్షేమంగా నడిచివస్తే వాడికి పరమవీరచక్ర బిరుదుఇవ్వవచ్చు. ద్విచక్ర మోటార్ వాహనాలపై వెళుతూ వీధి కుక్కలు వెంబడించడంతో కంగారుపడి కింద పడిపోయి గాయాల పాలయిన సందర్భాలు అనేకం. పతి ఒక్క వీధిలో కనీసం 20 ఇళ్ళు ఉంటాయి. నగరాలు పట్టణాలలో ఇంటి ఖరీదు కనీసం కోటి రూపాయలు ఉంటుంది కాబట్టి వీధి కుక్కలపై అంతగా జాలి ఉంటే ఆ వీధిలో కుక్కలను వారి సొంత కొంపలో ఒక గది కేటాయించి పెంచుకుంటే అది పుణ్య ఫలాన్ని ఇస్తుంది. అంతేగాని మూగ జీవాలపై దయ పేరుతో కుక్కలకు ఆహారం పెట్టి అవి అందర్నీ కరుస్తుంటే అది జంతు ప్రేమ అనిపించుకోదు కదా అంతకుమించిన పాపం మరొకటి ఉండదు. ఇటీవల వీధి కుక్కల దాడిలో అసువులు బాసిన నాలుగు సంవత్సరాల చిన్నారుల మాతృమూర్తుల కడుపుకోత మనల్ని జీవచ్ఛవాలని చేసింది. అయినా మనం పట్టించుకోము. మన ఆశయాలు మన ఆలోచనలే మనకు ముఖ్యం ఎంతమంది ఎలా చస్తే మనకి ఏమిటి. కవి శ్రీశ్రీ గారు చెప్పినట్లు మనది ఒక బ్రతుకేనా సందులలో గొందులలో పందుల వలె అని మనకి మనం ప్రశ్నించుకునే సమయం ఆసన్నమయ్యే వరకు మనకేం పట్టవు. కాగా ఇకమూగ జీవాలలో సైతం ప్రత్యేకత కనపరుస్తుంటారు. మూగజేవాలంటే మనుషుల లాగా మాట్లాడడం పోట్లాడటం పొగడటం శాపనార్థాలు పెట్టడం చేయలేవు అని అర్థం. వాస్తవానికి కొందరు ఆహార పదార్థాలుగా తినే అనేక మూగజీవాలు మనకు ఎలాంటి అపకారం చేయవు. కష్ట, నష్టాలు కలిగించవు కానీ వాటిపై ఎలాంటి దయ ఉండదు. వివాహ భోజ నంబు ఇష్టమైన వంటకంబు అవన్నీ నాకుచాలు అని పాడు కుంటూ తింటున్నారు. నిజమేనేమో కేవలం నష్టం కలుగజేసే వాటిని చంపేస్తున్నారు. గాయపరిచి ప్రాణాలు తీసే వాటి పట్ల దయ చూపిస్తున్నారు. ●


# ఆపరేషన్ సింధూర్ విజయోత్సవ ర్యాలీ

**బాపట్ల,మే16,(ప్రభాతవార్త):** భారతీయులపై పాకిస్తాన్ ఉగ్రవాదుల దాడికి ప్రతికారంగా భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయవంతం అయిన నేపథ్యంలో ర్యాలీ




నిర్వహించడం జరిగిందని బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. శుక్రవారం స్థానిక చీలు రోడ్డు సెంటర్ నుండి జమ్ములపాలెం ఫ్లైఓవర్ వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద వరకు జాతీయ జెండాలు పట్టుకొని ఆపరేషన్ సింధూర్ విజయోత్సవ ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంపైకి ఎవరైనా దాడి చేస్తే అందరూ కలిసికట్టుగా పోరాడాలన్నారు. భారతదేశం తలుచుకుంటే పాకిస్తాన్ని ప్రపంచపటంలోనే లేకుండా చేయగలదన్నారు. ఈ విజయోత్సవ ర్యాలీలో రాజకీయ పార్టీలకు అతీతంగా నాయకులు,కార్యకర్తలు, పలువురు వ్యాపారవేత్తలు,విద్యావంతులు,స్వచ్ఛంద సంస్థల సభ్యులు,ప్రజలు, విద్యార్థులు,వివిధ హోదాలో ఉన్న ఉద్యోగస్తులు,ఎక్స్ ఆర్మీ ఉద్యోగస్తులు, అలాగే యువతి యువకులు చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరు బాపట్ల నియోజకవర్గంలో అన్ని మండలాల ప్రజలు పట్టణ మరియు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలంతా పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమం లో ఆర్డీవో గ్లోరియా,రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి తాతా జయప్రకాష్ నారాయణ,జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ, రాష్ట్ర మాజీ సైనికుల సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు, బాపట్ల తాహశీల్దార్ సలీమా,మున్సిపల్ కమీషనర్ రఘునాధరెడ్డి, టిడిపి పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు, పట్టణ సిఐ రాంబాబు,మాజీ సైనికులు తదితరులు పాల్గొన్నారు.

అమరావతి వార్త



# మొబైల్ మెడికల్ యూనిట్ వాహనాలను ప్రారంభించిన పెమ్మసాని

**గుంటూరుతూర్పు,మే16,(ప్రభాతవార్త):** గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ చొరవతో గెయిల్ ఇండియా లిమిటెడ్ సంస్థ వారి సిఎస్ఆర్ నిధులతో ఏర్పాటుచేసిన రెండు మొబైల్ మెడికల్ యూనిట్ వాహనాలను స్థానిక ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అహ్మద్ తో కలిసి పెమ్మసాని శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని మాట్లాడుతూ గుంటూరు నగరం తోపాటు, పార్లమెంటు పరిధిలో ఎక్కడెక్కడ ఏఏ సమస్యలు ఉన్నాయనేది మా టీం సమాచార సేకరణ నిమిత్తం పనిచేస్తుంది. ఒక్కో వ్యాన్ నిర్వహణకు ఏడాదికి రూ. 35 లక్షల చొప్పున 2 వాహనాలకు కలిపి రూ. 70 లక్షలను గెయిల్ సంస్థ ఖర్చు చేస్తుందన్నారు. ఈ వ్యానులో ఒక ఎంబిబిఎస్ డాక్టర్, నర్స్, హెల్పర్, డ్రైవర్ వైద్యం నిమిత్తం నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటారు. అందులో ప్రాథమిక పరీక్షలు చేసి, 100 రకాల ఉచిత మందులు



కూడా అందిస్తారు. నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం ఈ వ్యాన్ ఆయా గ్రామాల్లో, మార్గాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటుంది. బీద, బడుగు వర్గాలు నివసించే ప్రాంతాల్లో ముఖ్యంగా ఈ వాహనాలు తిరుగుతూ, ప్రజలకు నిత్యం వైద్య సదుపాయాలకు అందుబాటులో ఉంచడమే లక్ష్యంగా పనిచేస్తాయి. వన్ ఇయర్ పైలట్ ప్రోగ్రాం కింద ఈ వాహనాలు ముందుగా పనిచేస్తాయి. అందరూ పూర్తిగా



వినియోగించ గలిగితే మరో సంవత్సరం పొడిగిస్తామని తెలపారు. ఈ కార్యక్రమంలో గెయిల్ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనూప్ గుప్తా, డిప్యూటీ మేయర్ షేక్ సజీలా, జిఎంసి కమిషనర్ పులి శ్రీనివాసులు, టిడిపి సీనియర్ నాయకులు తాళ్ల వెంకటేష్ యాదవ్ , ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ నాయకులు గాదె వెంకటేశ్వరరావు, జీజీహెచ్ సూపరిండెంట్ రమణ, స్థానిక కార్పొరేటర్ ఎల్లావుల అశోక్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కిశోర బాలికల్లో రక్తహీనతపై అవగాహన సదస్సు

**కారంపూడి, మే 16 (ప్రభాతవార్త):** కారంపూడి-2 అంగన్వాడీ కేంద్రంలో కిశోర బాలికల్లో రక్తహీనతపై అవగాహన సదస్సు శుక్రవారం జరిగింది. రక్తహీనత గురించి, దాని లక్షణాలు, దాని ప్రభావం నుంచి ఎలా అధిగమించాలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కిశోర బాలికలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఎనిమియా గురించి బాలికలకు వివరించారు. కిశోర బాలికల తల్లులకు, పిల్లలకు గుడ్‌టచ్, బ్యాట్ టచ్ గురించి వివరించారు. వృత్తి, శిక్షణ నేర్చుకునే తల్లుల పిల్లలకు



బాల్య వివాహాలు చేయకూడదని, 18 సంవత్సరాలు నిండిన తర్వాతనే వివాహాలు చేయాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా డీసీసీయూ కౌన్సిలర్ శ్రీనివాసరావు, కారంపూడి మండల సూపర్‌వైజర్ వై.ఉమాదేవి, అంగన్వాడీ టీచర్లు, ఎంఎస్‌కేలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పండగ వాతావరణంలో కూటమి ఏడాది పాలన సంబరాలు

**వినుకొండ,మే16,(ప్రభాతవార్త):** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా పండగ వాతావరణంలో సంబరాలు నిర్వహించబోతున్నామని ఏపీ ప్రభుత్వ చీఫ్‌విప్ జీ.వీ ఆంజనేయులు తెలిపారు. శుక్రవారం ఈ మేరకు ఆయన విడుదల చేసిన ఒక ప్రకటనలో మాట్లాడుతూ



సంక్షేమ పథకాలు మరింత సమర్థవంతంగా, పారదర్శకంగా ప్రజలందరికీ అందించేందుకు తెదేపా పొలిట్ బ్యూరోలో తీసుకున్న కీలక నిర్ణయాలే అందుకు నిదర్శనమన్నారు. ఏడాది మొత్తానికి సంక్షేమ పథకాలు పథకాలు అమలు చేసేందుకు క్యాలెండర్ విడుదల చేయాలనే నిర్ణయాన్ని విప్లవాత్మకమై_నదిగా అభివర్ణించారు. కూటమి ప్రభుత్వం పేదల పక్షపాతి అని సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించడం జరుగుతుందని తెలిపారు.

# పలు ప్రాంతాలలో పర్యటించిన నగర కమిషనర్

**గుంటూరు కార్పొరేషన్,మే16,(ప్రభాతవార్త):** రాబోవు మూడు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున వాతావరణ శాఖ సూచనల మేరకు నగరంలో ప్రజలు ఇబ్బందులు పడకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని, గత రాత్రి కురిసిన వర్షానికి నగరంలో విరిగిన చెట్లను తొలగించడం,



హోర్డింగ్స్‌ని తొలగించడం, నీరు నిలిచిన ప్రాంతాల్లో బెయిల్ అవుట్‌ను యుద్ధప్రాతిపదికన చేపట్టాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఇంజినీరింగ్, పట్టణ ప్రణాళిక, ప్రజారోగ్య అధికారులకు స్పష్టం చేశారు. శుక్రవారం కమిషనర్, అరండల్ పేట, 3 వంతెనలు, అమరావతి రోడ్, విద్యా నగర్ మెయిన్ రోడ్, మారుతి నగర్, కంకరగుంట ఆర్యుబి తదితర ప్రాంతాల్లో పర్యటించి సంబందిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వర్షం వలన ప్రజలకు ఏ సమస్య తలెత్తకుండా జిఎంసి అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించాలన్నారు. ప్రజలు కూడా తమ ప్రాంతాల్లో త్రాగునీటి సమస్యలు, చెట్లు విరిగి ట్రాఫిక్ కి అడ్డుగా ఉన్నా, వర్షం నీరు నిలిచినా తక్షణం జిఎంసి కాల్ సెంటర్ 08632345103, 104, 105 నంబర్లకు కాల్ చేస్తే సత్వర చర్యలు తీసుకుంటామన్నారు. నోడల్ అధికారులు, ఇతర సిబ్బంది క్షేత్ర స్థాయిలో విధుల్లో ఉండాలని, విభాగాధిపతులు ఎక్కడా సమస్య రాకుండా సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. 3 వంతెనల వద్ద నిలిచిన సిల్ట్ ని, జెట్టింగ్ మెషిన్ ల ద్వారా శుభ్రం చేయాలని, కంకర గుంట ఆర్యుబి వద్ద అదనపు మోటార్లను ఏర్పాటు చేసి నీటిని బెయిల్ అవుట్ చేయాలని డిఈఈని ఆదేశించారు. విరిగిన చెట్లను తొలగించడానికి ఉద్యానవన సిబ్బందిని అందుబాటులో ఉంచి, కాల్ సెంటర్ నుండి వచ్చిన ఫిర్యాదులను తక్షణం హాజరు కావాలన్నారు. విద్యుత్ సరఫరా అంతరాయం వలన త్రాగునీటి సరఫరాకి సమస్య లేకుండా ముందస్తుగా జనరేటర్లు ఏర్పాటు చేసుకోవడం, విద్యుత్ శాఖ అధికారులతో సమన్వయం చేసుకోవాలని ఈఈలను ఆదేశించారు. మెయిన్ డ్రైన్లలోకి చిన్న డ్రైన్లు కలిసే ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన మెష్ ల వద్ద వ్యర్థాలను ప్రజారోగ్య కార్మికుల ద్వారా ఎప్పటికప్పుడు తొలగించేలా పర్యవేక్షణ చేయాలని సిఎంఓహెచ్ ని ఆదేశించారు. నగరంలో పలు ప్రాంతాల్లో హోర్డింగ్స్ విరిగి, బ్యానర్లు గాలికి ఎగురుతున్నాయని, ఆయా హోర్డింగ్ లను తక్షణం తొలగించాలని సిటి ప్లానర్ ని ఆదేశించారు. అలాగే నిర్మాణంలో ఉన్న బహుళ అంతస్తు భవన యజమానులు వర్షాలకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, శిధిలావస్థలోని పురాతన భవన యజమానులకు నోటీసులు ఇవ్వాలని పట్టణ ప్రణాళికాధికారులను ఆదేశించారు. పర్యటనలో సిఎంఓహెచ్ డాక్టర్ అమృతం, ఈఈ సుందర్రామిరెడ్డి, డిఈఈ మధుసూధన్, ఏఈలు, టిపిఎస్ లు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

# దేవాలయాల్లో దొంగతనాలకు పాల్పడే ఐదుగురు నిందుతుల అరెస్టు

## -రూ.3,20,000విలువైన బంగారు, వెండి ఆభరణాల స్వాధీనం

**గుంటూరుతూర్పు,మే16,(ప్రభాతవార్త):** గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఐపిఎస్ ఆదేశాల మేరకు సౌత్ డిఎస్పి బానోదయ ఆధ్వర్యంలో



నల్లపాడు వంశీధర్, సిసిఎస్ సిఐ సుబ్బారావు బృందం నల్లపాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని చిలకలూరిపేట వై జంక్షన్ వద్ద ముద్దాయిలను అరెస్ట్ చేయడం జరిగింది... నల్లపాడు పోలీస్ స్టేషన్ పరిధి ఓబులనాయుడు పాలెం గ్రామంలోని శ్రీ సీతారామ భద్రాద్రి స్వామి దేవాలయం తాళాలు పగులగొట్టి గుర్తు తెలియని వ్యక్తులు వెండి, బంగారపు వస్తువులు, హుండీ లోని డబ్బులు దొంగిలించారని పోలీసులకు అందిన సమాచారం మేరకు నల్లపాడు సీఐ వంశీధర్ కేసు నమోదు చేసి తన బృందంతో దర్యాప్తు చేపట్టారు. సాంకేతిక పరిజ్ఞానంతో సీసీ కెమెరాలు పరిశీలించి నార్సింగ్.గంగాధర్, నార్సింగ్.మహేష్, కారెంవ్రూడి.విజయ్ కుమార్,పుట్టా.వెంకటేష్ వేమవరపు. విద్యాసాగర్ అను వారు ఈ దొంగతనానికి పాల్పడినారని కనుగొని వారిని అదుపులోకి తీసుకుని విచారించగా వారు పలు దేవాలయాల్లో దొంగతనాలకు పాల్పడినట్టు తెలిపారు. దేవాలయాల్లో జరిగిన దొంగతనాలకు సంబంధించి సుమారు రూ.3,20,000/ విలువైన బంగారు, వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకోవడం జరిగినది. నేరం చేయు విధానం వీరు ఎక్కువగా బంగారు, వెండి ఆభరణాలు ఉన్న దేవాలయాలను టార్గెట్ గా చేసుకొని, పగటి పూట రిక్కి చేసి, రాత్రి పూట ఇనుప రాడ్డు సహాయంతో తాళాలు పగులగొట్టి వెండి, బంగారపు వస్తువులు, హుండీ లోని డబ్బులు దొంగిలిస్తారని విచారణలో వెల్లడించారు. దేవాలయాలలో దొంగతనాలకు సంబంధించి ముద్దాయిలను తక్కువ సమయంలో పట్టుకోవటం లో కృషి చేసిన నల్లపాడు పోలీస్ స్టేషన్ సీఐ కె.వంశీధర్, వీరికి దిశా నిర్దేశం చేసిన సౌత్ డిఎస్పి భానోదయని, సిసిఎస్ సీఐ ఎం.వి. సుబ్బారావు హెడ్ కానిస్టేబుల్ సుబ్బారావు, ఇతర సిబ్బంది రామకృష్ణ, వి.ప్రసాద్,పీటర్ రాజు ,వి.కృష్ణప్రసాద్, బి.వెంకటరావు,వీరయ్యలను ఎస్పీ అభినందించి, రివార్డులు ప్రకటించినారు.

# భారీ వర్షం

## జలమయమైన రోడ్లు

కొల్లిపర,మే 16 ప్రభాతవార్త: ఆకాశం శుక్రవారం తెల్లవారుజామున ఒక్కసారే మార్పు చోటు చేసుకుని భారీ వర్షం కురిసింది. అంతేగాకుండా ఈదురు గాలులకు ఆరుగాలం కష్టపడి పండించిన



అరటిపంటలు నేలవాలటంతో అది చూసిన రైతులు నీరుగారి పోయారు. ఇదిలా ఉంటే భారీ వర్షం కారణంగా మండలంలోని మున్నంగి,వల్లభాపురం,తూములూరు,చివలూరు,శిరిపురం,దావులూరు,దావులూరిపాలెం తదితర గ్రామాల్లో పల్లపు ప్రాంతాలలోని రోడ్లు అన్ని జలమయమై



పోయాయి. సరిలేని మురుగుకాలవలతో ఎక్కడ నీరు అక్కడే నిలిచింది. కొల్లిపర శివాలయం నుండి గ్రామ పంచాయతీ వరకు వర్షపు నీరు నిలవటంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు.

# గుంటూరు ప్రభుత్వ వైద్యశాలలో మీ కోసం మేము

**గుంటూరు తూర్పు, మే 16 (ప్రభాతవార్త) :** ప్రభుత్వ సమగ్ర వైద్యశాలలో మీ కోసం మేము కార్యక్రమాన్ని హాస్పటల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్.ఎస్.వి.రమణ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. స్వర్ణాంధ్ర - స్వచ్ఛఆంధ్ర కార్యక్రమం కొరకు బీట్ ద స్ట్రోక్ అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. రోగుల సహాయకులకు వేసవి కాలంలో ఆహార నియమావళిని తెలియజేశారు. పేద రోగుల కుటుంబాలకు 25 కేజీల బియ్యం, మజ్జిగ ప్యాకెట్లను అందజేశారు. వీటితో పాటు ఆసుపత్రిలో పాటించాల్సిన నిబంధనలను సూపరింటెండెంట్ డాక్టర్ రమణ తెలియజేశారు.




**ప్రభుత్వ వైద్యశాలలో 17న సమావేశం ...**

ప్రభుత్వ సమగ్ర వైద్యశాలలో ఈనెల 17వతేదీన డెవలప్‌మెంట్ సొసైటీ సమావేశం జరుగుతుందని హాస్పటల్ సూపరింటెండెంట్ డాక్టర్ రమణ తెలియజేశారు. నాట్కో క్యాన్సర్ సెంటర్ సెమినార్ హాలు నందు ఈ కార్యక్రమం జరుగుతుందని తెలియజేశారు.

# వినుకొండలో తిరంగా ర్యాలీ

వినుకొండ,మే16,(ప్రభాతవార్త: పాకిస్తాన్ ఉగ్రమూకల పీచమణిచేందుకు భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావడంతో తిరంగా ర్యాలీ కార్యక్రమం పట్టణంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.




ముఖ్య అతిథులుగా ఏపీ ప్రభుత్వ చీఫ్‌విప్, స్థానిక ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు, జీడీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావులు పాల్గొని ర్యాలీ ప్రారంభించారు. మున్సిపల్ కార్యాలయం నుంచి ప్రారంభమైన తిరంగా ర్యాలీ పట్టణంలోని స్థూపం సెంటర్ మీదుగా కారంపూడి రోడ్డు, సురేష్‌మహల్ రోడ్డు మీదుగా మున్సిపల్ కార్యాలయం వరకు కొనసాగింది. కార్యక్రమంలో జనసేన, బీజేపీ, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాసంఘాలు, పుర ప్రజలు భారీగా పాల్గొని భారత సైన్యానికి అనుకూలంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జీ.వీ మాట్లాడుతూ పహెల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారతదేశం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ ద్వారా భారతదేశం యొక్క సత్తా ప్రపంచానికి తెలిసిందన్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్‌లు ఆపరేషన్ సింధూర్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటించి అండగా నిలిచారన్నారు. పోరాటంలో అమరుడైన వీరజవాన్ మురళీనాయక్ కుటుంబానికి రూ.50లక్షలు నగదుతోపాటు 5 ఎకరాల భూమి ప్రకటించి కూటమి ప్రభుత్వం అండగా నిలబడిందన్నారు. ఇకపై ఉగ్రవాదులు భారత్ వైపు కన్నెత్తి చూడాలన్నా భయపడేలా ఆపరేషన్ సింధూర్ విజయవంతం చేసిందుకు గాను భారత ప్రభుత్వానికి, సైనికులకు, మద్దతుగా నిలిచిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, మేధావులు, పుర ప్రజలు వేలాదిగా పాల్గొన్నారు.

## ఈ నెల 18న ఎస్సీ, ఎస్టీ చట్టాలపై అవగాహన సదస్సు

**విజయపురిసౌత్, మే 16 (ప్రభాతవార్త):** విజయపురిసౌత్‌లోని మాతాసరోవర్‌లో ఈ నెల 18న ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు తెదేపా ఎస్టీ సెల్ మాచర్ల నియోజకవర్గ అధ్యక్షుడు వజ్రంనాయక్ అన్నారు. దీనికి సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వజ్రంనాయక్ మాట్లాడుతూ ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్ అసోసియేషన్, ఆలిండియా బంజారా సేవా సంఘం ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమంలో స్థానికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆలిండియా బంజారా సేవాసంఘం పల్నాడు జిల్లా ఉపాధ్యక్షుడు బాణావత్ వెంకటేష్‌నాయక్, చందు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా జాగ్రత్తలు వహించాలి : విజయవాడ మునిసిపల్ కమిషనర్

**విజయవాడ కార్పొరేషన్,మే 16,(ప్రభాతవార్త):** మన ఇంటి పరసరాల్లో నీటి నిల్వలు లేకుండా జాగ్రత్తలు వహించాలని, కూలర్లు,ఫ్లవర్‌వాజులు, పూలకుండీల్లో నీటిని తరచూ మారుస్తుండాలని మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు.



జాతీయ డెంగ్యూ దినోత్సవం ఫ్రై డే డ్రై డేని పురస్కరించుకొని శుక్రవారం ఆయన ప్రభుత్వాసుపత్రి వద్ద డెంగీ నివారణ అవగాహన ర్యాలీని ప్రారంభించారు. ఇంటి లోపల,పరిసర ప్రాంతాల్లో నీటి నిల్వలు ఉన్న ప్రాంతాల్లో లార్వా గుర్తింపు నిర్వహించి, వ్యాధుల సంక్రమణపై అవగాహనను నిర్వహించారు. మలేరియా, డెంగ్యూ వ్యాధులకు కారకాలైన దోమల నిర్మూలనకై ప్రతి ఒక్కరికి అవగామన కల్పించే కరపత్రాలు ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్థానికులతో ఆయన మాట్లాడుతూ మలేరియా,డెంగ్యూ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరు అవగామన కల్గి ఉండాలని వ్యాప్తికి కారకాలైన దోమలు ప్రబలకుండా వాటి వ్యాప్తిని అరికట్టాలని పేర్కొన్నారు. తాగి వదిలేసిన కొబ్బరిబోండాలు, పాతటైర్లు,ఖాళీ డబ్బాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. ఇంటి కిటికీలు,తలుపులకు దోమతెరలు వాడడం ద్వారా దోమకాటు నుండి రోణ పొందవచ్చుని కమీషనర్ పేర్కొన్నారు. దోమల రకాలు,జీవిత చరిత్ర వాటి నివారణకు తీసుకునే చర్యలు,దోమల నివారణకు ఉపయోగించే యంత్ర సామాగ్రి,డ్రోన్లు,కటింగ్ మిషన్లు తదితర సామాగ్రి ప్రదర్శనను పరిశీలించారు. సమావేశంలో ప్రజలతో దోమల నివారణకు తీసుకునే చర్యలు,డ్రై డే ఫ్రై డే కార్యక్రమ ఆవశ్యకత,దృఢ సంకల్పంతో మలేరియా,డెంగ్యూ పారద్రోలతాం అని ప్రతిజ్ఞ నినాదాలు చేయించారు. ఇంటి పరిసరాల్లో పరిశుభ్రత పాటించడం దానిలో ప్రజలందరూ భాగస్వాములు కావడం ద్వారా మలేరియా, డెంగ్యూ వ్యాధి రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు మనమందరం కంకణబద్దులై ఉండాలని, అధికారులు,యంత్రాంగం సమర్థవంతంగా కార్యక్రమం అమలు చేసి ప్రజల్లో మార్పు తీసుకురావడం ద్వారా ఈ వ్యాధుల నుండి రక్షణ పొందవచ్చున్నారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ యం.సుహాసిని, నగరపాలక సంస్థ బయాలజిస్ట్ సూర్యానాయక్ ,అధికారులు ,సిబ్బంది, హెల్త్ అసిస్టెంట్, ఏఎన్ఎంలు,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# డెంగ్యు మరియు సీజనల్ వ్యాధులపై అవగాహన ర్యాలీ

**తిరువూరు, మే 16, (ప్రభాతవార్త) :** జాతీయ డెంగ్యూ డే మరియు ఫ్రైడే-డ్రై డే సందర్భముగా రాష్ట్ర వైద్యశాఖ జిల్లా వైద్య శాఖ మరియు జిల్లా మలేరియా అధికారి వారి ఆదేశాను సారం పట్టన పరిధిలో యుపిహెచ్ మెడికల్ ఆఫీసర్ వారి ఆధ్వర్యంలో డెంగ్యు



మరియు సీజనల్ వ్యాధులపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రజలకు అవగాహన కొరకు పాంప్లెట్స్ అందించి దోమల వలన వ్యాధులు మరియు జాగ్రత్తలు గురించి వివరించారు. కార్యక్రమంలో యుపిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రేష్మ బేగం, సబ్ యూనిట్ ఆఫీసర్ బాబు వలి, సూపర్‌వైజర్ రవి, హెచ్‌వి ఆషాబి, ఆరోగ్య కార్యకర్తలు మరియు ఆశా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 17న సరస్వతి నది పుష్కరాలకు కాళేశ్వరానికి ప్రత్యేక బస్సు : డిఎం ఎ సుబ్రహ్మణ్యం

**ఎ కొండూరు, మే 16, (ప్రభాతవార్త) :** సరస్వతి నది పుష్కరాల సందర్భంగా ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు ఆర్టీసి డిపో నుండి కాళేశ్వరం సూపర్ లగ్జరీ బస్సు ఈ నెల 7న రాత్రి 9 గంటలకు తిరువూరు బస్టాండ్ నుండి వయా ఖమ్మం, మహబూబబాద్ భూపాలపల్లి మీదుగా తెల్లవారుజామున 3 గంటలకు కాళేశ్వరానికి చేరుకుంటుందని డిపో మేనేజర్ ఎ సుబ్రహ్మణ్యం తెలిపారు. కాళేశ్వరం చేరుకుని అంతర్వాహిని సరస్వతి నదిలో పుష్కర స్నానం అనంతరం మహా కాళేశ్వరుని దర్శించుకుని తిరుగు ప్రయాణం ఉదయం 9 గంటలకు బయలుదేరి అదే రూటులో మధ్యాహ్నం 3 గంటలకు తిరువూరు చేరుకుంటుందని డిఎం ఎ సుబ్రహ్మణ్యం తెలిపారు. ఈ ప్రత్యేక బస్సు సర్వీస్ నెంబర్ 350 36 అప్ అండ్ డౌన్ టికెట్ ధర రూ.1100లుగా నిర్ణయించారు. ఈ టికెట్లు ఆన్‌లైన్‌లో బుక్ చేసుకోవచ్చునని ఎపిఎస్‌ఆర్‌టిసి ఎటిబి ఏజెంట్ వద్ద నుండి పొందవచ్చని డిఎం తె లిపారు. వివరాలకు సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు 7382487969 - 9885661835లను సంప్రదించి, ఈ అవకాశాన్ని భక్తులు వినియోగించుకోవాలని డిఎం ఎ సుబ్రహ్మణ్యం కోరారు.

# నాసిరకం పనులు చేసిన కాంట్రాక్టర్లపై క్రిమినల్ కేసులు పెట్టాలి

## -నగరపాలక సంస్థ కమీషనర్ ను కోరిన జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి

**గుంటూరు కార్పొరేషన్,మే16,(ప్రభాతవార్త):** వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన పలు అభివృద్ధి పనుల్లో కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలను గాలికొదిలేశారని..నాసిరకం పనులు చేసిన కాంట్రాక్టర్లపై క్రిమినల్ కేసులు పెట్టాలని జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం తెల్లవారుజామున కాస్త గాలికే నగరంలోని సంపత్ నగర్, రామనామ క్షేత్రం రోడ్డులో నూతనంగా నిర్మించిన విద్యుత్ స్తంభం నేలకొరగటంపై అయన తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. సమయానికి అక్కడ పాదచారులు కానీ వాహనదారులు కానీ ఎవరు లేరు కాబట్టి పెను ప్రమాదం తప్పిందన్నారు. గాలికి పడిపోయేలా నాసిరకం విద్యుత్ స్తంభాలను నిర్మిస్తుంటే అధికారులు , క్వాలిటీ కంట్రోల్ యంత్రాంగం ఏమి చేస్తున్నారని



నిలదీశారు. గత పాలకులు , అధికారులు, కాంట్రాక్టర్లు కుమ్మక్కయి... కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దోచుకున్నారని విమర్శించారు. వైసీపీ హయాంలో అవినీతి తిమింగళాలు ఇష్టానురీతిగా రెచ్చిపోయాయని , గత పాలనలో జరిగిన పనులపై విజిలెన్స్ దర్యాప్తుకు ఆదేశించాలని నగరపాలక సంస్థ కమీషనర్ ను ఆళ్ళ హరి కోరారు.

# వర్షపు నీటిని తొలగిస్తూ డీ సిల్టింగ్ పనులు పూర్తి స్థాయిలో చేయాలి : విజయవాడ మునిసిపల్ కమిషనర్

**విజయవాడ కార్పొరేషన్,మే 16,(ప్రభాతవార్త):** నగరంలో వర్షపు నీటి నిల్వలు రోడ్లపై ఎట్టి పరిస్థితుల్లో ఉండకూడదని, దానికనుగుణంగా




ఎప్పటికప్పుడు వర్షపు నీటిని తొలగిస్తూ డీ సిల్టింగ్ పనులను పూర్తి స్థాయిలో చేయాలని మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. నగర పర్యటనలో భాగంగా శుక్రవారం ఆయన బెంజి సర్కిల్,లయోలా కళాశాల,పిన్నమనేని పాలీ క్లినిక్,మున్సిపల్ స్టేడియం,మొగల్రాజపురం, ధర్నాచౌక్,గాంధీనగర్ ప్రాంతాలను పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీ-సిల్టింగ్ ప్రక్రియ నిరంతరం జరుగుతూ ఉండాలని అప్పుడు వర్షం పడితే రోడ్లపై నీరు నిల్వ ఉండవన్నారు. తదుపరి ధర్నా చౌక్ వద్ద గల అన్న క్యాంటీన్‌ను పరిశీలించారు. ఆహారంలో నాణ్యత త్రాగునీటి సరఫరా పారిశుద్ధ నిర్వహణ వంటి అంశాలన్నీ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రతిరోజు నోడల్ ఆఫీసర్లు తమ తమ అన్న క్యాంటీన్లు పర్యటించే అక్కడున్న లోపాలను గుర్తించి వెంటనే సరిచేయాలని ఆదేశించారు. ఈ పర్యటనలో జోనల్ కమీషనర్ కె.షమ్మీ,ఛీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్,ఇన్చార్జి చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాలకృష్ణనాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మాచర్ల పట్టణంలో 18న భారత శౌర్య తిరంగా యాత్ర

**మాచర్ల, మే 16 (ప్రభాతవార్త):** ఆపరేషన్ సిందూర్‌తో మన దేశ సైన్య శౌర్యపరాక్రమాలను ఘనంగా చాటినందుకుగాను ఈ నెల 18న భారత శౌర్య తిరంగా యాత్రను మాచర్ల పట్టణంలో నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి శుక్రవారం తెలిపారు. ఆదివారం సాయంత్రం 5 గంటలకు పట్టణంలోని రింగురోడ్డు కూడలి నుంచి బస్టాండ్ సెంటర్ వరకు యాత్ర సాగుతుందని వెల్లడించారు. కార్యక్రమాలు శౌర్యపరాక్రమాలు చాటిన భారత సైన్యానికి కృతజ్ఞతలు తెలపడంతోపాటు, వీర జవాన్లకు శ్రద్ధాంజలి ఘటించేందుకే తిరంగా యాత్రకు ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర ప్రజలకు పిలుపునిచ్చారని పేర్కొన్నారు. ఈ యాత్రలో ఎన్డీయే భాగస్వామ్య పక్షాలన్నీ పాల్గొన్ని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.



# వ్యాపారస్తులు పోలీసులకు సహకరించాలి
## -అర్బన్ సిఐ వీరానాయక్

**పొన్నూరు, మే 16, ప్రభాతవార్త:** పట్టణంలోని ట్రాఫిక్ సమస్య, తదితర సమస్యల పరిష్కారానికి వ్యాపారస్తులు పోలీసులకు సహకరించాలని అర్బన్ సిఐ లావూరి వీరానాయక్ కోరారు. పట్టణానికి చెందిన పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు శుక్రవారం అర్బన్ స్టేషన్‌లో సిఐని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పట్టణంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి వ్యాపారస్తులు, తోపుడు బండిమీదు చిరు వ్యాపారాలు చేసేవారు సహకరించాలన్నారు. ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి దాతలు ముందుకు వచ్చి బారీ కేడ్లు బహూకరించి సహకరించాలని కోరారు. అందరి సహకారంతో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి కృషి చేద్దామన్నారు. ప్రజలు కూడా మైనర్లకు వాహనాలు ఇవ్వరాదన్నారు. మరీ ముఖ్యంగా యువత ఓవర్ స్పీడ్‌తో, ట్రిపుల్ రైడర్ చేస్తున్నారని, ఇది ఏ మాత్రము సరైన విధానం కాదన్నారు. తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలను ఇవ్వవద్దని కోరారు. సిఐని కలిసిన వారిలో శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయం ధర్మకర్తల మండలి ఛైర్మన్ కోట రవిశంకర్, తాటికొండ సుధీర్, లింగమల్లు మోహన్, తవ్వా విజయ్ తదితరులున్నారు.



# నేడు స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర

**పొన్నూరు, మే 16, ప్రభాతవార్త:** స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి నెలా ఒక్కో థీముతో ముందుకు సాగుతున్నామని మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు చెప్పారు. అందులో భాగంగా ఈనెల 17వ తేదీన బీట్ ది హీట్(ఎండ తీవ్రతలను ఎదురు (కవడం)అనే థీముతో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం ఎండ తీవ్రగ ఎక్కువగా ఉండడం, వడగాలులు వీస్తుండడంతో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించడమే ప్రధాన ధ్యేయంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గాంధీబొమ్మ సెంటర్, గుంటూరు బస్టాండ్ వద్ద మజ్జిగ పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజలు విరివిగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కమిషనర్ కోరారు.



# మద్యం దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు

**ఈపూరు,మే16,ప్రభాతవార్త:** మద్యం దుకాణదారులు ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని లేనియెడల కఠిన చర్యలు తీసకోవడం జరుగుతుందని ఈపూరు ఎక్సైజ్ స్టేషన్ ఇన్స్పెక్టర్ డి. వెంకటేశ్వర్లు హెచ్చరించారు. శుక్రవారం మండలకేంద్రమైన ఈపూరు గ్రామంలోని జీకె11 మద్యం దుకాణంలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు. సర్కిల్ పరిధిలో అన్ని మద్యం దుకాణాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని, నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం నేరమని పాల్పడితే చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.



# నందమూరి కళా పరిషత్ ఆధ్వర్యంలో నాటకోత్సవాలు

**వినుకొండ,మే16,ప్రభాతవార్త:** నందమూరి కళా పరిషత్ ఆధ్వర్యంలో ఈ నెల 19,20,21 తేదిల్లో నాటకోత్సవాలు ఏర్పాటు చేయడం జరిగిందని నిర్వాహకులు ముత్తినేని గిరిబాబు, బొల్లా వెంకట కోటయ్య, నలబోతుల రామకోటేశ్వరరావులు శుక్రవారం ఒక పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. 19వ తేది సోమవారం రెండు నాటికలు, 20 మంగళవారం మూడు నాటికలు, 21 బుధవారం మూడు నాటికలు ప్రదర్శించడం జరుగుతుందని పేర్కొన్నారు.

# చేపలు పడుతూ చెరువులో పడి వ్యక్తి మృతి

**నూజెండ్ల,మే16,ప్రభాతవార్త:** చేపలు పడుతూ ప్రమాదవశాత్తు చెరువులో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని అప్పాపురం గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు ప్రకాశం జిల్లా ఒంగోలు మండలం చెరగాని వారిపాలెంకు చెందిన సిహెచ్ ఏడుకొండలు చేపలు పట్టే కూలీగా జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో అప్పాపురం గ్రామ పరిసర ప్రాంతాల్లోని చెరువులో చేపలు పడుతూ అదుపుతప్పి చెరువులో పడి మునిపోయాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వినుకొండ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



# నిజాంపట్నంలో ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం

**నిజాంపట్నం, మే 16, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన నిజాంపట్నం, మండలంలోని పలు గ్రామాలలో గురువారం అర్ధరాత్రి ఉరుములు మెరుపులు, ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. మండలంలోని పల్లపట్ల, నిజాంపట్నం, పుద్దమెరక,అడవులదీవి తదితర గ్రామాలలోని పల్లపు ప్రాంతాలలో నీరు నిలిచింది. అసలే దెబ్బతిన్న రహదారులతో ఇబ్బంది పడుతున్న ప్రజలకు ఈ వర్షం కారణంగా రోడ్లపై నీరు నిలిచి ఉండటంతో ఎక్కడ గుంట ఉందో, ఎక్కడ కాలవ ఉందో తెలియని అయోమయస్థితిలో రోడ్లపై బహు జాగ్రత్తగా వాహనాలను నడుపుతున్నారు. నిజాంపట్నం, పల్లపట్ల, పుద్దమెరక తదితర గ్రామాల్లో రోడ్డు మరమ్మతుల నిమిత్తం 6 నెలల క్రితం తవ్వారు. మరలా వాటిని పూడ్చకపోవడంతో గుంతలలో నీరు నిలిచి వాహన చోదకులు పరీక్ష పెడుతున్నారు. మండలంలో అక్కడక్కడా చెట్ల కొమ్మలు విరిగిపడ్డాయి. అడవులదీవిలో వేంచేసియున్న శ్రీభ్రమరాంబ సమేత మల్లికార్జునస్వామి ఆలయ ఆవరణలోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం ముందున్న ధ్వజస్తంభం ఈదురుగాలుల ధాటికి విరిగిపడిపోయింది. నియోజకవర్గంలోని రేపల్లెలో 50.8 మి.మీ వర్షపాతం, నిజాంపట్నంలో 36.4 మి.మీ, నగరంలో 33.6 మి.మీ, చెరుకుపల్లిలో 30.4 మి.మీ వర్షపాతం నమోదైందని రెవెన్యూ అధికారులు తెలిపారు.



# ఈనెల 21న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

**నిజాంపట్నం, మే 16, ప్రభాతవార్త:** మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 21న జరుగనుందని ఎంపిడిఓ నాగలక్ష్మి తెలిపారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ మండలంలోని ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, ప్రజా ప్రతినిధులు విధిగా సమావేశానికి రావాలని కోరారు. మండలంలోని వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు తమ శాఖలకు సంబంధించిన సమాచారంతో సమావేశానికి తప్పక హాజరుకావాలన్నారు. సమావేశం ఎంపిపి మోపిదేవి విజయనిర్మల హరనాథ్ అధ్యక్షతన జరుగుతుందన్నారు.

# గ్రామాభివృద్ధి లక్ష్యంగా తెలుగుదేశంపార్టీ పని చేస్తుంది : కనుమూరి బాజీ చౌదరి

**రొంపిచర్ల, మే 16 ప్రభాతవార్త :** గ్రామాభివృద్ధి లక్ష్యంగా తెలుగుదేశంపార్టీ పని చేస్తుందని టిడిపి రాష్ట్ర కార్యదర్శి కనుమూరి బాజీ చౌదరి అన్నారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్ సహకారంతో సంకురుగుంట గ్రామాభివృద్ధిలో భాగంగా రూ.4 కోట్ల తో ఔటర్ బైపాస్ రోడ్డు నిర్మాణం చేపడుతున్నామన్నారు. ఆరేపల్లి ముప్పాళ్ల మీదుగా కారంపూడి - హైదరాబాద్ హైవేకు కలిసేలా మరో రోడ్డును ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. వీటితో పాటు రూ.80 లక్షలతో అంతర్గత రోడ్లు, సి.సి.డ్రైన్లను ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ, ఎన్ఆర్ఈజీఎస్ నిధులు సమకూర్చారని తెలియజేశారు. గ్రామంలోని ఎస్సీ కాలనీ, జిల్లాపేట తండాకు ఎం.పి.లావు శ్రీకృష్ణదేవరాయలు నిధులతో ఉపాధిహామీ మ్యాచింగ్ గ్రాంట్ ద్వారా మూడు కమ్యూనిటీ హాల్స్‌ను మంజూరు చేశామన్నారు. 11 నెలల కాలంలో రూ.10 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు నిర్వహించేందుకు సహకారం అందిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ప్రభుత్వ పెద్దలకు టిడిపి రాష్ట్ర కార్యదర్శి కనుమూరి బాజీ చౌదరి కృతజ్ఞతలు తెలిపారు.



# కబరస్తాన్ అభివృద్ధి కమిటీ ఆర్థిక సహాయం అందజేత

**నరసరావుపేట టౌన్, మే 16 ప్రభాతవార్త :** పట్టణంలోని సాతెనగర్‌కు చెందిన షేక్.కరిముల్లా కుటుంబానికి కబరస్తాన్ అభివృద్ధి కమిటీ శుక్రవారం ఆర్థిక సహాయాన్ని అందజేసింది. కరిముల్లా ఇటీవల మరణించడంతో ఆమె కుటుంబం ఆర్థిక సమస్యలను ఎదుర్కొంటుంది. పెద్ద కుమార్తె షేక్.ఆషాకు వివాహం కుదరడంతో సమాచారం తెలుసుకున్న కమిటీ ఈశ్వర్ కళాశాల ఛైర్మన్ షేక్.మీరావలి సహకారంతో రూ.5 వేలను అందించారు. వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు ఆదేశాల మేరకు కమిటీ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అబ్దుల్ గఫార్, మస్తాన్‌వలి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# ప్రతి సమస్యను పరిష్కరిస్తాం : ఎమ్మెల్యే అరవింద్‌బాబు

**నరసరావుపేట, మే 16 ప్రభాతవార్త :** ప్రతి సమస్యను పరిష్కరిస్తామని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. పార్టీ కార్యాలయంలో నియోజకవర్గంలోని నరసరావుపేట, రొంపిచర్ల మండలాల పరిధిలో ఉన్న గ్రామాల నుండి, పట్టణంలోని వివిధ వార్డుల నుండి నివాసితులు కార్యక్రమానికి హాజరయ్యారు. వారి సమస్యలను వినడంతో పాటు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అర్జీలను తీసుకున్నారు. అప్పటికప్పుడే కొన్ని సమస్యలను సంబంధితశాఖ అధికారులతో మాట్లాడి పరిష్కరించారు. రేషన్ కార్డులు, నివేశన స్థలాలు, పెన్షన్లు, గ్రామాలలో, వార్డులలో సి.సి.రోడ్లు, డ్రైన్లకు సంబంధించి అధికారులకు సూచనలు చేసి ఎస్టిమేషన్‌లు తయారు చేయడంతో పాటు అర్హత ఉన్న వారికి ఆయా పథకాలను అందించాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు సూచించారు.



# నరసరావుపేటలో ఘనంగా తిరంగా ర్యాలీ

**నరసరావుపేట, మే 16 ప్రభాతవార్త :** నరసరావుపేటలో తిరంగా ర్యాలీ కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గుంటూరు రోడ్డు నుండి ప్రారంభమైన ర్యాలీని పట్టణ ప్రధాన వీధుల్లో నిర్వహించారు. శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు, పట్టణ ప్రముఖులు కపలవాయి విజయ్‌కుమార్, జనసేన నాయకులు, బిజెపి నాయకులు, సీనియర్ సిటిజెన్స్, పెద్ద ఎత్తున మహిళలు కార్యక్రమంలో పాల్గొన్నారు. భారీ పతాకాన్ని ఈ సందర్భంగా ప్రదర్శించారు. ర్యాలీని ఉద్దేశించి ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు మాట్లాడారు. 300 అడుగుల జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహించడం నరసరావుపేట పౌరులకు ఉన్న దేశభక్తిని తెలియజేస్తుందన్నారు. భారతమాతకు జై అంటూ నినాదాలు చేసి దేశం పట్ల తమకున్న ప్రేమను చాటిచెప్పారని తెలియజేశారు. ఎస్ఎస్ఎన్ కళాశాల వద్ద నుండి మల్లమ్మసెంటర్ వరకు ఈ కార్యక్రమం విజయవంతంగా జరిగిందన్నారు. పాకిస్థాన్‌తో జరిగిన సింధూర్ యుద్ధం భారత సత్తాను చాటి చెప్పిందన్నారు. మిలటరీ బలాన్ని తెలియజేసిందన్నారు. వీరోచిత పోరాటం జరిపిన భారత సైనికులకు అభినందనలను ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలియజేశారు. కార్యక్రమంలో బిసి, ఎస్.సి, ఎస్.టి.సంఘాల నాయకులు పాల్గొన్నారు.




# నియోజకవర్గ అభివృద్ధికి జనసేన అన్ని విధాలా కృషి చేస్తుంది : సయ్యద్ జిలానీ

**నరసరావుపేట, మే 16 ప్రభాతవార్త :** నరసరావుపేట నియోజకవర్గ అభివృద్ధికి జనసేన పార్టీ తమవంతు కృషి చేస్తుందని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, నియోజకవర్గ ఇన్‌ఛార్జి సయ్యద్ జిలానీ అన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఆయన జన్మదిన వేడుకలకు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు హాజరై కేక్ కట్‌చేసి మిఠాయిలను పంచిపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన గెలుపుకు జనసేన పార్టీ చేసిన సహకారాన్ని ఎప్పటికీ మరువబోమన్నారు. వారికి అన్ని విధాలా సహకరిస్తామని తెలియజేశారు. అదే విధంగా ఎం.పి.లావు శ్రీకృష్ణదేవరాయలు సయ్యద్ జిలానీకి జన్మదిన శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు జి.వి.ఎస్.ప్రసాద్, షేక్.అష్రూఫ్, శ్రీనివాసరావు, అచ్చుల సాంబశివరావు, వంశీ, బెల్లంకొండ అనీల్ తదితరులు పాల్గొన్నారు.



# కృష్ణవేణి కళాశాలలో జాబ్‌మేళా గోడ పత్రికల ఆవిష్కరణ

**నరసరావుపేట, మే 16 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే జాబ్‌మేళా గోడపత్రికలను స్థానిక కృష్ణవేణి డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ నెల 21వతేదీ బుధవారం జరిగే జాబ్‌మేళా గోడ పత్రికలను ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ఆవిష్కరించి మాట్లాడారు. నియోజకవర్గంలోని యువతీ యువకులు జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలన్నారు. 21 కంపెనీలు మేళాకు హాజరౌతున్నాయన్నారు. టెక్ మహీంద్ర, టెక్నో టాస్క్, బిజినెస్ సొల్యూషన్, మాస్టర్ మైండ్, గోదావరి ఆంధ్రా కార్పోరేటివ్ బ్యాంక్, అపెక్స్ సొల్యూషన్స్, ఆక్రో సాఫ్ట్ సొల్యూషన్స్, హెట్రో డ్రగ్స్ కంపెనీలు హాజరౌతున్నాయని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి తమ్మాజీరావులు మాట్లాడుతూ విద్యార్హతను బట్టి రూ.10 వేల నుండి రూ.40 వేల వరకు వేతనం ఉంటుందని వివరించారు.




# రుణాల మంజూరుకు బ్యాంక్ సిబిల్ స్కోర్ తప్పనిసరి

**వినుకొండ,మే16,ప్రభాతవార్త:** డ్వాక్రా,ప్రభుత్వ రుణాలు పొందేందుకు మారిన నిబంధన మేరకు బ్యాంక్ సిబిల్ స్కోర్ తప్పనిసరిగా ఉండాలని దీనిపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని చీఫ్‌విప్ జీ.వీ ఆంజనేయులు అన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయం నందు డ్వాక్రా సంఘాలు, యానిమేటర్లతో సమావేశం నిర్వహించారు. పీఎం అజయ్-ఉన్నతి పథకం కింద వినుకొండ నియోజకవర్గానికి చెందిన 13 మంది సభ్యులకు రూ. 24.50 లక్షలు చెక్కును జీడీసీసీబీ ఛైర్మన్ మక్కెనతో కలసి జీ.వీ లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జీ.వీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సకాలంలో రుణాలు చెల్లిస్తూ సిబిల్ స్కోర్ కాపాడుకోవాలన్నారు. సిబిల్ స్కోర్ బాగా ఉన్నవారికే బ్యాంకులు రుణాలు ఇస్తున్నాయని ప్రజలు గమనించాలని చెప్పారు.





# నేడు వేమూరులో స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర

**బాపట్ల,మే16,ప్రభాతవార్త:** స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని మే 17వ తేదీన వేడిని తట్టుకోవటం అనే అంశంపై వేమూరులో శనివారం ఉదయం8 గంటలకు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జె వెంకటమురళి అన్నారు.ఈ కార్యక్రమములో జిల్లా ఇన్చార్జ్ మంత్రి, గృహ నిర్మాణ శాఖ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు, జిల్లా ప్రత్యేక అధికారి కృతిక శుక్ల తదితరులు పాల్గొంటారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# జాతీయ డెంగ్యూ దినోత్సవ ర్యాలీ

**రాజుపాలెం, మే 16 ప్రభాతవార్త :** రాజుపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ డెంగ్యూ డే అవగాహన ర్యాలీని డాక్టర్ పాల్ రవి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి మాట్లాడుతూ డెంగ్యూని ఓడించాలంటే ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అలాగే నీటి నిల్వలపై మూతలు పెట్టుకోవాలన్నారు. అదే విధంగా ఇంటి చుట్టుపక్కల దోమలు ఉత్పత్తి అయ్యే నీటి నిల్వలు ఉన్నాయేమో చూసి వాటిని తొలగించడం, నీటి నిల్వ ఉంటే తొట్టెలు, డబ్బాలు వంటి వాటిపై మూతలు ఉంచాలన్నారు. అలాగే ప్రజలకు ఆరోగ్య సిబ్బందిచే అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకులు ప్రత్తి జీవన్‌రావు, స్టాఫ్ నర్సు చందన, సౌజన్య, ల్యాబ్ టెక్నీషియన్ రమాదేవి, ఏఎన్ఎంలు రాజ్యలక్ష్మి, లక్ష్మీ తిరుపతమ్మ, ఫార్మసిస్ట్ శివ, ఆశా కార్యకర్తలు రాధ, పద్మ, ప్రసన్న, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# సుభాని నగర్‌లో పిడుగుపాటుకు కాలిపోయిన ఎసిలు, కూలర్లు తదితర ఎలక్ట్రానిక్ వస్తువులు

**చిలకలూరిపేట,మే16,ప్రభాతవార్త:** పట్టణంలో శుక్రవారం ఉదయం ఉరుములు,మెరుపులతో కూడిన భారివర్షం కురిసింది. సుభానినగర్‌లో ఆ సమయంలో పిడుగుల శబ్దం వినపడటంతో ఆ ప్రాంత ప్రజలు భయభ్రాంతులకు గురిఅయ్యారు. ఒక ఇంటికి ఆనుకొని పిడుగుపడటంతో ఆ భవనం పాక్షికంగా దెబ్బతింది. అంతేగాక ఆ ఇంటికి చుట్టుపక్కల నివాసాలలో పిడుగుపడిన సమయంలో ఆన్‌లో ఉన్న ఏసిలు, ఫ్రిడ్జ్‌లు, తదితర ఎలక్ట్రానిక్ వస్తువులు అన్ని కాలిపోయాయని స్థానికులు తెలిపారు. విద్యుత్ సరఫరా అంతరాయం జరగటం వలన ప్రజలు అసౌకర్యానికి గురయ్యారు.

# తాళం వేసి ఉన్న రెండు గృహాలలో చోరీ

**యడ్లపాడు, మే 16, ప్రభాతవార్త :** మండల కేంద్రం యడ్లపాడు గ్రామంలో తాళం వేసియున్న రెండు గృహాలలో చోరీ జరిగిన సంఘటన చోటుచేసు కుంది. సంఘటనకు సంబంధించి బాధితుల వివరాలు, పోలీసుల ప్రాథమిక విచారణ అధారంగా ఈ ఘటన గురువారం రాత్రి సమయంలో చోటుచేసుకున్నట్లు తెలుస్తుంది. గ్రామానికి చెందిన నరవారి హనుమాన్ సింగ్ అనే గృహ యజమాని తన వృత్తి నిమిత్తం వాహన డ్రైవర్‌గా వెళ్లి అర్ధరాత్రి సమయంలో ఇంటికి చేరగా, తలుపు తాళం పగటగొట్టబడిన దృశ్యం కనిపించింది. లోపలికి వెళ్లి చూశాడో లేదో ఇల్లు మొత్తం చిదరవందరంగా మారిన దృశ్యం చూసి చోరీ జరిగినట్లు అర్ధమై పోలీసులకు చమాచారం అందించారు. బాదితుడు హనుమాన్ సింగ్ తెలిపిన వివరాల ప్రకారం కుటుంబ సభ్యులంతా పని నిమిత్తం ఊరికి వెళ్లిన నేపధ్యంలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఈ దోపిడి జరిగిందని తెలిపారు. ఈ చోరీలో పిల్లలకు పీజులు నిమిత్తం దాచిన నగదు 20వేలు, వివిధ వెండి అభరణాలు 50తులాలు, పిల్లల చెవి జూకాలు, చేతి ఉంగరాలు 9గ్రాములు అపహరించినట్లు గుర్తించినట్లు వెల్లడించాడు. ఇక ఇదే సమయంలో ఇంటి ఎదురుగా ఉన్న దండ ప్రమీల ఇంట్లో కూడా దొంగలు చోరీ ప్రయత్నం చేసినట్లు తెలుస్తుంది. తాళం పగలగొట్టి లోపలకి వెళ్లినా అక్కడ విలువైన వస్తువులు కనిపించకపోవడంతో అగంతకులు అక్కడి నుంచి వెళ్లిపోయినట్లు అనుమానిస్తున్నారు. ప్రస్తుతం ప్రమీల గత రెండు రోజుల క్రితమే హైదరాబాద్ వెళ్లినట్లు బంధువులు తెలుపుతున్నారు. కుటుంబ సభ్యులు ఫోన్ ద్వారా అమెను సంప్రదించి వివరాలు సేకరించారు. సమాచారాన్ని అందుకున్న వెంటనే పోలీసులు సంఘటనా స్థలాలకు చేరుకుని క్లూస్ టీమ్ సహాయంతో అధారాలను సేకరిస్తున్నారు. రెండు ఇళ్లలో కూడా ఒకే విధంగా తాళాలు పగలగొట్టిన విధానం చూసి ప్రొఫెషనల్ దుండగులు అయి ఉండొచ్చని పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు. గ్రామంలో ఇంటువంటి దొంగతనాలు పెరుగుతుండటంతో ప్రజల్లో భయాందోళనలు నెలకొన్నాయి. రాత్రి సమయంలో గస్తీ పెంచాలని, విచారణనను వేగవంతం చేసి దోషులను తక్షణమే పట్టుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



# కొండవీడు యూపి పాఠశాల జిల్లా పరిషత్ హైస్కూల్‌గా అప్‌గ్రేడ్

**యడ్లపాడు, మే 16, ప్రభాతవార్త :** మండల పరిధిలోని కొండవీడు యూపీ పాఠశాల హైస్కూల్‌గా అప్‌గ్రేడ్ అయింది. 2025=26విద్యా సంవత్సరం నుండి హైస్కూల్ తరగతి బోధన ప్రారంభం కానున్నట్లు పాఠశాల హెచ్ఎమ్ జి శ్రీనివాసరావు వెల్లడించారు. అంతేకాకుండా ఇదే ప్రాంగణంలో ప్రైమరీ మోడల్ స్కూల్ నిర్వహణకు ఎంపిక చేసినట్లు చెప్పారు. సహోపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు పార్టీ కతీతంగా సహకారం అందిచడంతోనే వీటిని సాధించుకున్నామని అనంతరం వ్యక్తం చేశారు. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు విద్యాశాఖ ఇవ్వటం జరిగిందని తెలిపారు.



# ఈసెట్ ఫలితాల్లో రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించిన విద్యార్థిని

**యడ్లపాడు, మే 16, ప్రభాతవార్త :** మండల పరిధిలోని బోయపాలెం గ్రామానికి చెందిన దోరడ్ల మల్లిఖార్జునరావు, సౌజన్య కుమార్తె దోరడ్ల సత్య వెంకటనాగలక్ష్మి ప్రణతి అపూర్వమైన విజయాన్ని సాధించింది. బ్రాంచ్ స్థాయిలో 237, రాష్ట్రస్థాయిలో 292వ ర్యాంక్ సాధించిన ప్రణతి ఇప్పుడు గ్రామం మొత్తానికి గర్వకారణంగా నిలిచింది. గ్రామానికి చెందిన ప్రణతి ప్రస్తుతం మల్నేని లక్ష్మయ్య ఉమెన్స్ ఇంజనీరింగ్ కళాశాలలో డిప్లోమా కోర్సు పూర్తిచేసింది. ఈ సెట్ ద్వారా ద్వితీయ సంవత్సరంలో ఇంజనీరింగ్ కళాశాలలో ప్రవేశానికి అర్హత సాధించింది. పట్టుదలతో చదువు కొనసాగిస్తూ ఈ స్థాయిలో ర్యాంక్ సాధించిన ప్రణతి కృషికి పలువురు అభినందనలు తెలిపారు.



# 18న అవగాహనలో ఆరోగ్యసభ

**గుంటూరు కల్చరల్,మే 16,ప్రభాతవార్త :** అవగాహన సంస్థ గత 15సంవత్సరాల నుండి క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న ఆరోగ్య సభల్లో భాగంగా ఈవారం ఆయుర్వేదం,యోగాధ్యానం లపై సభ నిర్వహించనుంది.మే 18వ తేఇ ఆదివారం ఉదయం 11గంటలకు సంస్థ కార్యాలయం లో జరిగే 343వ ఆరోగ్యసభలో ప్రధాన వక్తలుగా ప్రముఖ ఆయుర్వేద వైద్యులు డాక్టర్ నాగేంద్ర,సీనియర్ యోగాచార్యులు ప్రొఫెసర్ గుంటుపల్లి సాంబశివరావు లు పాల్గొంటారన్నారు.ఆరోగ్యాభిలాషులందరూ ఈ ఆరోగ్యసభకు హాజరు కావాలని అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.

# విజ్ఞాన్స్ అధ్యాపకునికి డాక్టరేట్

**పొన్నూరు, మే 16, ప్రభాతవార్త:** చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ ప్రతాప్‌కుమార్ రావుల అనే అధ్యాపకుడికి సీఎస్ఈ విభాగంలో తమ యూనివర్సిటీ పీహెచ్‌డీ పట్టా అందించిందని వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పి.నాగభూషణ్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ డిటెక్షన్ అండ్ ప్రివెన్షన్ ఆఫ్ వార్మ్‌హోల్ అటాక్స్ ఇన్ ఏ వెహికులర్ అడహక్ నెట్‌వర్క్ అనే అంశంపై ఆయన పరిశోధనల చేశారని తెలిపారు. ఈయనకు విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని అడ్వాన్స్డ్ సీఎస్ఈ డిపార్టుమెంట్‌కు చెందిన మాజీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఉప్పలపాటి శ్రీలక్ష్మి గైడ్‌గా వ్యవహరించారని పేర్కొన్నారు. ఈయన తన పరిశోధనలో భాగంగా 4 స్కోపస్ పేపర్లు పబ్లిష్ చేశారని వెల్లడించారు. పీహెచ్‌డీ పట్టా పొందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ ప్రతాప్‌కుమార్ రావులను వర్సిటీ వీసి పి.నాగభూషణ్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది అభినందించారు.



# అతలాకుతలం చేసిన అకాల వర్షం

**పొన్నూరు, మే 16, ప్రభాతవార్త:** గురువారం అర్ధరాత్రి కురిసిన భారీ వర్షం, పెనుగాలులు పొన్నూరు ప్రాంత ప్రజానీకాన్ని అతలాకుతలం చేశాయి. 14.8ఎంఎం వర్షపాతం నమోదైనట్లు అధికారులు చెప్పారు. విపరీతమైన గాలులలకు విద్యుత్ పూర్తిగా నిలిచిపోయింది. పట్టణ, మండల ప్రాంతాల్లో పలు చోట్ల చెట్ల కొమ్మలు విరిగి, జన జీవనానికి అంతరాయం ఏర్పడింది. పెద్ద పెద్ద ఉరుములు, మెరుపులకు పిల్లా, పాపలు భయభ్రాంతులకు గురయ్యారు. బాపట్ల వెళ్ళే రహదారి వెంట, ఆర్టీసి డిపో ఎదురు, జీబిసి రోడ్డు వెంట పెద్ద ఎత్తున వర్షపునీరు నిలిచిపోయింది. ఆయా ప్రాంతాలను మునిసిపల్ కమిషనర్ రమేష్‌బాబు సందర్శించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. మునిసిపల్ పరిధిలో ఓవర్‌బ్రిడ్జి సమీపంలోనూ, ధూళిపాళ్ళ రవికుమార్ కాలనీ, 31వ వార్డు తదితర చోట్ల చెట్ల కొమ్మలు విరిగాయి. విషయం తెలుసుకున్న మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు తన సిబ్బందితో యుద్ధప్రాతిపదికన విరిగిన కొమ్మలను తీయించే పనిలో నిమగ్నమయ్యారు. స్వయంగా కమిషనర్ రంగంలోకి దిగడంతో సిబ్బంది కూడా చురుగ్గా కార్యక్రమంలో పాల్గొన్నారు.



# దోమల ద్వారా వ్యాప్తి చెందే వ్యాధుల పట్ల అప్రమత్తత అవసరం
## -వైద్యాధికారి డాక్టర్ హరిణి

**పొన్నూరు, మే 16, ప్రభాతవార్త:** దోమల ద్వారా వ్యాప్తి చెందే వ్యాధుల పట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ఇందిరానగర్ అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యాధికారి డాక్టర్ హరిణి సూచించారు. జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా శుక్రవారం జరిగిన డెంగ్యూ అవగాహనా ర్యాలీలో ఆమె పలు సూచనలు చేశారు. వచ్చే వర్షాకాలంలో మారిన వాతావరణ పరిస్థితుల కారణంగా దోమల ద్వారా అనేక రకాల వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉందన్నారు. మరీ ముఖ్యంగా డెంగ్యూ వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇంటిలోపల, బయట దోమల పెరుగుదలకు అవకాశం ఉన్న నీటి నిల్వలలను పరిశీలించి వాటిని తొలగించాలన్నారు. నీరు నిల్వ ఉండే తొట్టెలు, డబ్బాలు వంటి వాటిపై మూతలు ఉండేవిధంగా చూసుకోవాలన్నారు. ప్రతి శుక్రవారాన్ని డ్రై డేగా పాటించాలన్నారు. జ్వరం, దగ్గు, జలుబు తదితర సూచనలు కనిపిస్తే తక్షణమే వైద్యుని సలహా మేరకు మందులు వాడాలన్నారు. అనంతరం పట్టణంలో అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మలేరియా సబ్‌యూనిట్ ఇన్‌చార్జి కె.హరిబాబు, అర్బన్ హెల్త్ సెంటర్ సిబ్బంది, ఎఎన్ఎంలు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యల పరిష్కార మార్గమే ప్రజా దర్బార్

**బాపట్ల,మే16,ప్రభాతవార్త:** ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని బాపట్ల శాసన సభ్యులు వేగేశన



నరేంద్ర వర్మ అన్నారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మరాజు పాల్గొని ప్రజల వద్ద నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నారని కూటమి ప్రభుత్వంలోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని అన్నారు. ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని బాపట్ల నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకొని వారి సమస్యలను పరిష్కరించుకోవచ్చున్నారు. ఈ ప్రజాదర్బార్ కార్యక్రమంలో ప్రజల సమస్యలను నేరుగా ఆయన అడిగి తెలుసుకొని వారి వద్ద నుండి అర్జీలను స్వీకరించి తన పరిధిలో ఉన్న వాటిని అప్పటికప్పుడే పరిష్కరించే విధంగా అధికారులకు ఆదేశించారు. ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గొలపల శ్రీనివాసరావు, మండపాటి ఆంద్రేయ, కావూరి శ్రీనివాసరెడ్డి, సబ్బినేని కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## రక్తహీనతపై అవగాహన సదస్సు

పెదకూరపాడు, మే 16 ప్రభాతవార్త : మండలంలోని పాటిబండ్ల అంగన్‌వాడీ సెంటర్‌లో కిశోరీ వికాసం సమ్మర్ క్యాంప్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. కిశోరీ బాలికలకు రక్తహీనత ఉంటే దానిని ఎలా అధిగమించాలో తెలియజేశారు. పోషకాహారం



ఎలా తీసుకోవాలో వివరించారు. ఋతుక్రమం కారణంగా రక్తహీనత జరుగుతుందన్నారు. వేరుశనగలు, బెల్లం కలిపిన పోషకాహారం తీసుకోవాలన్నారు. అదే విధంగా ఆకుకూరలు, కూరగాయలు, మునగాకు ఎక్కువగా తీసుకోవడం వలన ప్రయోజనం ఉంటుందన్నారు. ఐసిడిఎస్ సూపర్‌వైజర్ షేక్.మున్నీ, ఏఎన్ఎం శాంతకుమారి, నసీమా, మరియమ్మ, సూరమ్మ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా పోలీసుశాఖకు 3 డ్రోన్‌లను అందజేసిన దాతలు

**బాపట్ల,మే16,ప్రభాతవార్త:** పోలీస్ శాఖలో సాంకేతికతను వినియోగించుకొని సమర్థవంతంగా విధులు నిర్వహించేందుకు డ్రోన్లు ఎంతగానో దోహదపడతాయని జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. జిల్లా పోలీస్ యంత్రాంగం అసాంఘిక చట్ట వ్యతిరేక కార్యకలాపాలను సులువుగా కట్టడి



చేసేందుకు ఉపయోగపడే అత్యాధునిక డిజెఐ ఎయిర్ 3ఎస్ డ్రోన్ లను దాతలు శుక్రవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ సమక్షంలో మార్టూరు, బల్లికురవ, సంతమాగులూరు స్టేషన్ ల పోలీస్ అధికారులకు అందజేశారు. మార్టూరు గ్రానైట్ అసోసియేషన్ ప్రెసిడెంట్, సభ్యులు కలిసి మార్టూరు పోలీస్ స్టేషన్ కు డ్రోన్ ను బహుకరించారు. దానిని ఎస్పీ చేతుల మీదుగా మార్టూరు సిఐ శేషగిరిరావు అందుకున్నారు. బల్లికురవ మండలానికి చెందిన సూర్య డైరీ ప్రొప్రైటర్ ఇప్పర్ల అంజిరెడ్డి, సంతమాగులూరు మండలానికి చెందిన గడిపర్తి రామకృష్ణ లు బల్లికురవ సంతమాగులూరు స్టేషన్లకు డ్రోన్ లను బహుకరించారు వాటిని ఎస్పీ చేతుల మీదుగా సంతమాగులూరు సిఐ వెంకటరావు, బల్లికురవ ఎస్.ఐ నాగరాజు లు అందుకున్నారు. డ్రోన్లను బహుకరించిన దాతలను జిల్లా ఎస్పీ దుశ్శాలువాతో ఘనంగా సన్మానించి పోలీస్ శాఖ నుండి అభినందిస్తూ ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ నేర నియంత్రణ, అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలను కట్టడి చేసేందుకు డ్రోన్ లు ఎంతగానో దోహదపడతాయన్నారు. శాంతి భద్రతలను పరిరక్షించడంలో సాంకేతికత పాత్ర కీలకమన్నారు. పోలీసు శాఖలో డ్రోన్ ల వినియోగం భద్రతా వ్యవస్థను మరింత సమర్థవంతంగా మార్చిందన్నారు. పోలీసు సిబ్బంది వెళ్లలేని ప్రాంతాల్లోనూ డ్రోన్‌ల సాయంతో నిఘా పెట్టడం ద్వారా బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిని, పేకాట, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిని గుర్తించి తక్షణం ఆ ప్రదేశాలకు చేరుకొని చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తిన, రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకున్న ప్రదేశాలను డ్రోన్ ల ద్వారా త్వరగా గుర్తించడం ద్వారా వేగవంతంగా సహాయక చర్యలు నిర్వహించడంతో పాటు ట్రాఫిక్‌ను సమర్థవంతంగా నియంత్రించవచ్చున న్నారు. వీఐపీల బందోబస్తులలో, తిరునాళ్ళలు, ర్యాలీలు, ఊరేగింపులు జరిగే సమయాలలో డ్రోన్లను వినియోగించుకొని ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పర్యవేక్షించవచ్చునన్నారు. జిల్లా పోలీస్ శాఖ సాంకేతికను అందిపుచ్చుకొని మరింత సమర్థవంతంగా విధులు నిర్వహించేందుకు దోహద పడే డ్రోన్ లను దాతలు బహుకరించడం ఎంతో అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల డిఎస్పీ రామాంజనేయులు, మార్టూరు ఇన్స్పెక్టర్ శేషగిరి రావు, సంతమాగులూరు సిఐ వెంకటరావు, బల్లికురవ ఎస్.ఐ నాగరాజు, ఐటి కోర్ ఎస్.ఐ నాయబ్ రసూల్, దాతలు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఈనెల 29వ తేదిన ప్రత్తిపాటి గార్డెన్స్‌లో జరిగే ఉచిత మెగా కంటి వైద్యశిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి : తహసిల్దార్ షేక్ మహ్మద్ హుస్సేన్

**చిలకలూరిపేట,మే16,ప్రభాతవార్త:** మాజీ మంత్రి, స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు జన్మదినాన్ని



పురస్కరించుకొని ఈనెల 29వ తేదిన స్థానిక ప్రత్తిపాటి గార్డెన్స్ లో శంకర కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో జరిగే ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ షేక్ మహ్మద్ హుస్సేన్ తెలిపారు. శుక్రవారం తహసిల్దార్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావుకు ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈఉచిత మెగా వైద్య శిబిరంలో నియోజకవర్గానికి చెందిన ప్రజలందరూ పాల్గొని కంటి పరీక్షలను చేయించుకోవచ్చునని, అదేవిధంగా చుక్కడాలతో బాధపడేవారికి పరీక్షలు నిర్వహించిన అనంతరం వారికి ఉచితంగా పెదకాకానిలో ఉన్న శంకరకంటి ఆసుపత్రికి తీసుకొనివెళ్లి శస్త్ర చికిత్సలు చేయించి తిరిగి చిలకలూరిపేటకు తీసుకువస్తారని ఆయన తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా ప్రజలకు తన పుట్టినరోజున ఉచిత మెగా కంటి వైద్య శిబిరాలను నిర్వహించి ప్రజలకు కంటి చూపును ప్రసాదిస్తున్న స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సేవలు వెలకట్టలేనివని తహసిల్దార్ తెలిపారు. అదేవిధంగా ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రముఖ దంతవైద్య నిపుణులు డాక్టర్ పేర్ని కృష్ణమోహన్ కోరారు.

## 17,18,19తేదీలలో ఉమ్మడి గుంటూరు జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు

**చిలకలూరిపేట,మే16,ప్రభాతవార్త:** కమ్యూనిస్ట్ యోధుడు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతిని పురస్కరించుకొని స్థానిక తూర్పు



మాలపల్లిలో ఉమ్మడి గుంటూరు జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు కమిటి అధ్యక్ష, కార్యదర్శులు సాతులూరి లూథర్, సాతులూరి బాబు తెలిపారు. శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 1959,60 సంవత్సరాలలో పుచ్చలపల్లి సుందరయ్య చేతులమీదుగా తూర్పుమాలపల్లెలో వడ్డాని అయ్యన్న ఇంటివద్ద కమ్యూనిస్ట్ యోధులు ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ జరిగిందని, ఆనాటినుండి నేటి వరకు సుందరయ్య వర్ధంతిని క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కాగా పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి ఈనెల 19వ తేదిన జరగనున్నదని ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఈనెల 17,18.19 తేదిలలో తూర్పుమాలపల్లిలోని చంద్రమౌళి పార్కులో కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రథమ బహుమతి రూ 20,000, ద్వితీయ బహుమతి రూ 15,000, తృతీయ బహుమతి రూ 10,000, నాలుగవ బహుమతి రూ5,000ను పోటీల అనంతరం పిల్లి అంకమ్మ చౌక్ వద్ద జరిగే సభలో విజేతలకు అందించనున్నట్లు వారు తెలిపారు. క్రీడాకారులకు ఉచిత భోజనం, ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు. ఆసక్తి ఉన్నవారు మరియు పూర్తి వివరాలకు ఆంజనేయరాజు, సాతులూరి హనుమంతురావు సెల్ నెంబర్ 9849794238, సాతులూరి ప్రకాష్ ,పి శివగణేష్‌లను సంప్రదించగలరని నిర్వాహకులు తెలిపారు.

## పురపాలక సంఘంలో జరిగిన అవినీతిపై 15మందిపై కేసులు నమోదు చేయాలని రాష్ట్ర మున్సిపల్ శాఖ ఆదేశం

**చిలకలూరిపేట,మే16,ప్రభాతవార్త:** చిలకలూరిపేట పురపాలక సంఘం చరిత్రలో నిలిచిపోయేలా గతంలో ఎన్నడూ లేని విధంగా మున్సిపల్ చైర్మన్



షేక్ రఫాని హయంలో జరిగిన గంగాభవాని కుంభకోణం నేడు 15 మంది అధికారులను బలితీసుకుంది. చిలకలూరిపేట మున్సిపల్ కార్యాలయంలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగిగా పనిచేస్తున్న గంగాభవాని 34లక్షల 34,397 రూపాయిల అవినీతికి పాల్పడినట్లు చిలకలూరిపేట పోలీస్‌స్టేషన్లో అప్పటి ప్రతిపక్ష నాయకులు గంగా శ్రీనివాసరావు, అప్పటి వైసిపి కౌన్సిలర్ బేరింగ్ మౌలాలిలు కౌన్సిల్ సమావేశంలో నిలదీయడంతో కేసు నమోదయింది. ఈ విషయంపై 20లక్షల రూపాయిల పైన రికవర్ చేయవలసి ఉండగా టౌన్ పోలీస్ స్టేషన్‌లో 25 జనవరి 2025న కేసు నమోదయింది. అదేవిధంగా క్యాషియర్‌గా పనిచేస్తున్న నక్కా జెస్సి ప్రవీణ్ అనే వ్యక్తి రూ13లక్షల అరవై ఏడు వేల రూపాయిల కుంభకోణం చేసినట్లు పత్రికలు, ప్రతిపక్ష నాయకులు వెలుగులోకి తీసుకురావడంతో పట్టణ పోలీస్ స్టేషన్లో 25-2025 గా కేసు నమోదయింది. అయితే చిలకలూరిపేట చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా గత ప్రభుత్వ హయంలోఈ కుంభకోణాలన్నీ జరుగుతున్నప్పుడు అప్పటి కమీషనర్ చుక్కల గోవిందరావుది కీలకపాత్రగా తెలుస్తుంది. ఆయనతో పాటు ఇరువురు మున్సిపల్ కమీషనర్లు కూడా ఆ సమయంలో విధులు నిర్వహించారు. జూనియర్ అసిస్టెంట్లలో కాలేషా, గురవయ్య, జమీర్, రమేష్‌లు ఉండగా, మేనేజర్లలో విజయలక్ష్మి, నగీనా సుల్తానాలు ఉన్నారు. రెవెన్యూ క్లర్కుగా ఉన్నవారిలో శ్రీనివాసమూర్తి, వెంకటేశ్వర్లు, అల్లాభక్షు, అబ్దుల్ ఖాదర్‌లు ఉన్నారు.

## ఈ సెట్ ఫలితాల్లో జి.వి.ఆర్. విద్యార్థుల ప్రతిభ

**గుంటూరు విద్య,మే 16,ప్రభాతవార్త :** మే 6వ తేదిన ఒరిగిన ఈసెట్ ప్రవేశ పరీక్షా ఫలితాల్లో జి.వి.ఆర్.విద్యా శిక్షణ సంస్థ విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించారని డైరెక్టర్ తురకా వీరయ్య తెలిపారు. శుక్రవారం విద్యాసంస్థ కార్యాలయంలో జరిగిన విద్యార్థుల అభినందన సభలో వీరయ్య ఆయా విద్యార్థుల ప్రతిభా విశేషాలను వివరించారు. కంప్యూటర్ విభాగం నుండి ఎ.దుర్గాప్రసాద్ 145మార్కులతో రాష్ట్రస్థాయిలో 89వ ర్యాంకు సాధించారు. ఎం.విశాంత్‌కుమార్ 130,




సిహెచ్ నవీన్ 145, ఆర్యన్ రాజేష్ 264, షేక్ నేహా 969, కె.సాయి స్వప్న 798, బి.కావ్య 847, డి.వాణి 1053వ ర్యాంకు సాధించారని పేర్కొన్నారు. ఎలక్ట్రికల్ విభాగం నుండి ఎల్.కౌశిక్ కుమార్ 140, సివిల్ విభాగం నుంచి ఆర్.మణికంఠ 303, బి.శివసందీప్‌రెడ్డి 481, జి.కీర్తి 853 ర్యాంక్‌లు సాధించారు. ఇసిఈ విభాగం నుండి పి.తేజ 401, ఎస్ఎస్‌వి 46వ ర్యాంకు ,రాజరాజేశ్వరీ 595ర్యాంకు, జివిఎల్ శ్రావణి 532, వై.కావ్య భవాని 1083 ర్యాంకు సాధించినట్లు వీరయ్య తెలిపారు. ఉత్తమ ర్యాంకులు సాధించిన ఆయా విద్యార్థులను అధ్యాపకులు వి.అమలదాస్, ఆనంద్, శ్రీకాంత్, అంకమ్మరావు, షైన్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్, తురకా ప్రసాదరావు, ఆఫీసు సిబ్బంది వసంతరావు తదితరులు అభినందనలతో ముంచేత్తారు.

## బాల్య వివాహాలు బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలి

**కొల్లూరు, మే 16 (ప్రభాతవార్త) :** బాల్య వివాహాలు బాల కార్మికుల వ్యవస్థను నిర్మూలించడంతో పాటు 14వ సంవత్సరముల లోపు పిల్లలను తప్పని సరిగా పాఠశాలలకు పంపించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని దోనేపూడి సెక్టార్ సూపర్‌వైజర్ ఫజరున్నీసా అన్నారు. శుక్రవారం కోటిపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో కిశోర వికాసం కార్యక్రమం జరిగింది. ఈ సమావేశంలో సూపర్‌వైజర్ మాట్లాడుతూ బాలల హక్కుల రక్షణ చట్టం పరిధిలో వచ్చే వివిధ అంశాలు, వాటి పరిణామాలపై బాలికలకు అవగాహన కల్పించారు. 18సంవత్సరాల లోపు బాలికలకు, 21సంవత్సరాల లోపు బాలురకు వివాహాలు చేయడం నేరమని తెలిపారు. బాల్య వివాహాల వల్ల జరిగే అనర్థాలను వివరించారు. కిశోర బాలికలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలంటే ముఖ్యంగా ఆకు కూరలతో



వండిన వంటలను తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు రాణి అరుణ, కుమారి, కిశోర బాలికలు పాల్గొన్నారు. కొల్లూరు సెక్టార్ సూపర్‌వైజర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో కొల్లూరు అంగన్‌వాడీ కేంద్రంలో కిశోర వికాసం కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ రుతుక్రమ సమయంలో పరిశుభ్రత పాటించాలన్నారు. బాలికలకు సంపూర్ణ ఆరోగ్యం శరీర పరిశుభ్రత విద్యా ప్రాముఖ్యత బాల్య వివాహాల గురించి వాటి వల్ల జరిగే అనర్థాల గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు కిశోర బాలికలు పాల్గొన్నారు.

## కేసుల మాఫీ ఉపసంహరణలో ఎమ్మార్పీఎస్ పై వివక్ష

**మంగళగిరి, మే 16, ప్రభాతవార్త :** నవ్యాంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో హక్కుల సాధనకై వివిధ వర్గాలు సామాజిక వర్గాలు నిర్వహించిన ఉద్యమాలకు సంబంధించి ఉద్యమకారులు నిర్వహించిన నాయకులుకార్యకర్తలపై నమోదు అయిన కేసుల ఉపసంహరణ ప్రక్రియలో ప్రభుత్వంరాజకీయ పార్టీలు అవలంభిస్తున్న భిన్న విరుద్ధ , ద్వంద్వ వైఖరి ఆవేదన కలిగిస్తున్నదని ఎమ్మార్పీఎస్ ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ లీగల్ సెల్ కన్వీనర్ , న్యాయవాది చిలువూరు నాగ రాజు మాదిగ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తీవ్రమైన నేరాలకు సంబంధించిన కేసులన్నిటిని భేషరతుగా రద్దు చేసిన ప్రభుత్వం స్వల్ప నేరాలకు సంబంధించి మాదిగ సామాజిక వర్గం ఎమ్మార్పీఎస్ఉద్యమకారులపై కార్యకర్తలు



విద్యార్థులపై నమోదు అయిన కేసులను ఇప్పటికీ రద్దు చెయ్యక పోవడం ప్రభుత్వం ప్రదర్శిస్తున్న కుల వివక్షకు తార్కాణం కాదా అని నాగరాజు మాదిగ ప్రశ్నించారు. ప్రజా ప్రయోజన కారణంగా చూపి అన్ని రకాల ఉద్యమకారులపై కేసులను ఉపసంహరించుకున్న ప్రభుత్వానికి ఎమ్మార్పీఎస్ నిర్వహించిన ఉద్యమంలో సదరు ప్రజా ప్రయోజనం ప్రభుత్వానికి కనపడక పోవడం ఏ నీతో చెప్పాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని నాగరాజు ప్రశ్నించారు. ధనవంతుల పై పెట్టిన కేసులన్నీ ఉపసంహరించి, బలహీనులు అయిన ఎమ్మార్పీఎస్ కార్యకర్తలపై పెట్టిన కేసులను ఉపసంహరించక పోవడం దారుణం అన్నారు. ఎస్సీ వర్గీకరణ సాధనకై ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు ఉద్యమకారులపై జులై 7, 2017 నాటి తెదేపా ప్రభుత్వ హయాంలో ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం ప్రాంగణంలో మాదిగల కురుక్షేత్ర మహాసభ నేపథ్యంలో నమోదు అయిన కేసులను ఉపసంహరించుకోకపోవడం బాధాకరం అన్నారు .పేద మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఎమ్మార్పీఎస్ ఉద్యమ బిడ్డలు సంవత్సరాల నుండి కోర్టుల చుట్టూ తిరగలేక ఆర్థికంగా నలిగిపోతున్నారు. తీవ్ర మానసిక ఆందోళనకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మాదిగ విద్యార్థుల భవిష్యత్ ప్రశ్నార్థకం అవుతున్నది కాబట్టి, కురుక్షేత్ర మహాసభ నేపథ్యంలో ఎమ్మార్పీఎస్ ప్రారంభం నుండి నేటి వరకు ఎమ్మార్పీస్ నాయకులు కార్యకర్తలు విద్యార్థులపై నమోదు అయిన కేసులన్నింటిని భేషరతుగా ఉపసంహరించుకోవాలని వ చిలువూరు నాగ రాజు మాదిగ ఆ ప్రకటనలో విజప్తి చేసారు.

## ఏపీ రాష్ట్ర జై కాపుసేన ప్రధాన కార్యదర్శిగా మొహమాటం అనిల్ కుమార్ నియామకం

**మంగళగిరి, మే 16, ప్రభాతవార్త :** ఏపీ రాష్ట్ర జై కాపుసేన ప్రధాన కార్యదర్శిగా మంగళగిరి యర్రబాలెం కు చెందిన మొహమాటం అనిల్ కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం మంగళగిరిలో జరిగిన కార్యక్రమంలో జై కాపుసేన వ్యవస్థాపక అధ్యక్షులు బసవ చిన్నబాబు చేతుల మీదుగా అనిల్ కు నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం జరిగిన సమావేశంలో జై కాపుసేన వ్యవస్థాపక అధ్యక్షులు బసవ చినబాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రంలోని పేద కాపులపై ప్రత్యేక దృష్టి సారించాలని, కాపులకు విద్య, వైద్యం ఉచితంగా అందించి న్యాయం చేయాలన్నారు. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గం లో కాపు కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం జరిగేలా కృషి చేయాలన్నారు. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ నాయకత్వం లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి కృషి చేసిన కాపు సామాజిక వర్గాన్ని దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కాపులకు అయిదు శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరారు. వెంటనే కాపు కార్పొరేషన్ కు డైరెక్టర్ లను కూడా నియమించి కాపు రుణాల మంజూరు వారి ద్వారా అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. త్వరలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లను జై కాపుసేన తరపున కలిసి కాపు సమస్యలను వారి దృష్టికి తీసుకు వెళ్లనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాపుసేన ప్రధాన కార్య దర్శిగా నియమితులైన అనిల్ మాట్లాడుతూ మాట్లాడుతూ రాష్ట్రంలోని కాపుల హక్కులు, రిజర్వేషన్ల అమలు కోసం తన వంతు కృషి చేస్తానన్నారు. జై రాష్ట్రంలో వెనుకబడిన కాపు సామాజికవర్గం అభ్యున్నతికి తన వంతు కృషి చేస్తానని రాష్ట్ర జై కాపుసేన వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమితులైన తిరుమలశెట్టి



కొండలరావు తో కలిసి అనేక కాపు అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరుగుతుందని నా మీద నమ్మకంతో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా నియమించిన రాష్ట్ర జై కాపుసేన వ్యవస్థాపక అధ్యక్షులు చిన్నబాబు కు మరియు జై కాపుసేన నాయకులకు అనిల్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ జై కాపుసేన రాష్ట్ర అధ్యక్షులు బెల్లంకొండ వెంకన్న బాబు, రాష్ట్ర ఉపాధ్యక్షులు సమ్మెట వెంకన్న బాబు, చిట్టూరి రవీందర్, మేడేపల్లి కనక రామకృష్ణ , లీగల్ సెల్ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ, గుంటూరు జిల్లా అధ్యక్షులు ఎడ్లపల్లి దానారావు, పల్నాడు జిల్లా అధ్యక్షులు అన్నదాసు శ్రీనివాసరావు, జిల్లా యువజన అధ్యక్షులు సోమరాజు సాంబశివరావు, గుంటూరు జిల్లా రైతు విభాగం అధ్యక్షులు వామన పల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## మండలంలో ఉరుములు మెరుపులతో విద్యుత్తు సరఫరాకు అంతరాయం

పెదకూరపాడు, మే 16 ప్రభాతవార్త : మండలంలో విద్యుత్ సరఫరాకు ఉరుములు మెరుపులతో కురిసిన వర్షం అంతరాయం కలిగించింది. విద్యుత్‌శాఖ ఏఈ రామకృష్ణ ఆధ్వర్యంలో 25 మంది సిబ్బంది 18 గంటల పాటు శ్రమించారు. మందపాడు నుంచి పెదకూరపాడు వరకు ఉన్న 33కె.వి.11 మరమ్మత్తు పనులు చేపట్టారు. సిబ్బంది సహకారంతోనే మెరుగైన



విద్యుత్ సరఫరా అందిస్తున్నామని ఏఈ రామకృష్ణ తెలియజేశారు. మండలంలో ప్రజలకు విద్యుత్ సరఫరాలో ఎటువంటి అంతరాయం కలగకుండా సిద్ధంగా ఉంటామని ఏఈ రామకృష్ణ ఈ సందర్భంగా తెలియజేశారు.

## పెదనందిపాడు లో జాతీయ డెంగ్యూ వ్యాధి దినోత్సవం

**పెదనందిపాడు మే 16 (ప్రభాతవార్త )** మండల కేంద్రమైన పెదనందిపాడు లో మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్లు సిబ్బంది. శుక్రవారం ప్రజలకు డెంగ్యూ వ్యాధి పై అవగాహన కలిగించుటకు ర్యాలీ నిర్వహించారు. మూడు పద్ధతులను పాటించండి డెంగ్యూను ఓడించండి అంటూ నినాదాలు చేశారు. డెంగ్యూ వ్యాధి నివారణలో భాగంగా ఇళ్ల చుట్టూ నిలువ ఉన్ననీటి గుంటలు ఉంటే. అక్కడ దోమలు చేరకుండా నిలువ ఉన్న నీటిని దూరంగా తరలిం చాలన్నారు. లేకుంటే దోమల నిలువ ఉండకుండా వాటిపై మూతలు ఏర్పాటు చేయాల న్నారు. ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా పాటిస్తే డెంగ్యూ వ్యాధిని దూరంగాతరిమేయవచ్చు అన్నా రు. తదుపరి డెంగ్యూ వ్యాధిని నిరోదించేందుకు ప్రతి ఒక్కరం చర్యలు తీసుకుంటాం అంటూ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారులు డాక్టర్



టి.కమలాకరరావు. డాక్టర్ ఎస్ .నంద కుమార్. డాక్టర్ బి.ప్రియంవద. సి హెచ్ ఓ ఎస్ ఆర్. ప్రసాద స్వామి. హెచ్ ఈ .షేక్ సుజ. స్టాఫ్ నర్స్ రాఘవయ్య . సచివాలయం ఏ ఎన్ ఎం ఎస్ భాగ్యలక్ష్మి .నజీమా. పలువురు ఆశా కార్యకర్తలు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## బస్సు ఢీ కొని వృద్ధునికి గాయాలు

**సత్తెనపల్లి, మే 16 ప్రభాతవార్త :** బస్సు ఢీ కొని వృద్ధునికి గాయాలైన సంఘటన శుక్రవారం పట్టణంలో చోటు చేసుకుంది. సత్తెనపల్లి నుండి గుంటూరుకు వెళ్ళే హయ్యర్ బస్సు బస్టాండ్‌లోకి వచ్చే సందర్భంలో ఈ ప్రమాద సంఘటన చోటు చేసుకుంది. రెంటపాళ్ళకు చెందిన పెద్దపిచ్చయ్య కాళ్ళపైకి బస్సు టైర్లు ఎక్కడంతో ఆయనకు తీవ్ర రక్తస్రావమైంది. స్థానికులు క్షతగాత్రుడిని 108 సహాయంతో ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

## మాజీ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి కలిసిన డాక్టర్ గజ్జల

**సత్తెనపల్లి, మే 16 ప్రభాతవార్త :** మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని శుక్రవారం సత్తెనపల్లి నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్‌భార్గవ్‌రెడ్డి తాడేపల్లిలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డాక్టర్ సుధీర్‌భార్గవ్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో కార్యకర్తలపై పెడుతున్న అక్రమ కేసులను వివరించారు. అదే విధంగా యాసారపు బాబును డాక్టర్ సుధీర్‌భార్గవ్‌రెడ్డి జగన్‌మోహన్‌రెడ్డికి పరిచయం చేశారు. రాబోయే రోజుల్లో పార్టీ అధికారంలోకి వస్తుందని, ఎవరూ అధైర్యపడవద్దని ఈ సందర్భంగా మాజీ సిఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి తెలియజేశారు.



## నాలుగు లేబర్ కోడ్లు రద్దుచేయాలి

**తాడేపల్లి,మే 16,ప్రభాతవార్త :** ముఠా కార్మికుల మండల విస్తృత సమావేశం తాడేపల్లి టిటిడి యార్డులో జరిగింది. సిఐటీయు యూనియన్ మండల కార్యదర్శి దుర్గారావు మాట్లాడుతూ ప్రభుత్వం ముఠా కార్మికులకు పిఎఫ్, ఈఎస్ఐ వంటి సామాజిక భద్రతా పథకాలు అమలు చేయాలని, ముఠా కార్మికుల సంక్షేమ బోర్డును



ఏర్పాటు చేయాలని కోరారు. కేంద్రం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని కోరారు. కార్యక్రమంలో బాబురావు, వెంకటయ్య పాల్గొన్నారు.

## దైవాజ్ఞలను అనుసరిస్తేనే ప్రశాంత జీవితం
### -జనాబ్ అబ్దుల్ జబ్బార్

**తాడేపల్లి,మే 16,ప్రభాతవార్త :** దైవాజ్ఞలను జవదాటకుండా అనుసరిస్తేనే ఇహ-పరలోకాల్లో ప్రశాంత జీవితం పొందవచ్చని జనాబ్ అబ్దుల్ జబ్బార్ అన్నారు. మంగళగిరి-తాడేపల్లి నగర పాలక సంస్థ పరిధి యర్రబాలెం బసవతారక నగర్ మజీద్-ఏ-మొహ్మద్‌లో శుక్రవారం జుమా ఖుత్బాకు ఆయన హాజరై ప్రసంగించారు. ఈ అనంత సృష్టిని సృష్టించిన ఆ ఏకైక దైవాన్ని మాత్రమే ఆరాదించాలన్నారు. జన్మనిచ్చిన తల్లిదండ్రుల పట్ల ఉత్తమ రీతిలో మెలగాలన్నారు. నేటి సమాజంలో చాలా మంది తల్లిదండ్రులను పట్టించుకోవడం లేదన్నారు. అటువంటి వారు నమాజ్‌కు వచ్చి ప్రార్ధనలు చేసినంత మాత్రాన ఆమోదయోగ్యం కాదన్నారు. తల్లిదం డ్రుల పట్ల సహృదయంతో మెలగాలని, కోపంలో ఉఫ్ అని కూడా అనకూడదన్నారు. తల్లి పాదాల క్రింద స్వర్గం ఉందని, తండ్రి స్వర ంలోని ముఖద్వారం వంటి వాడన్నారు. నేటి ముస్లీం సమాజంలో సైతం రుగ్మతలు పెరిగిపోతున్నాయని, కుటుంబ సభ్యులతో సైతం శతృత్వాన్ని పెంచుకోవడం భాధాకరమైన విషయమన్నారు. ముస్లీంలు ఒకరినొకరు సోదరులని, అటువంటి భావన లేకుంటే వారు విశ్వాసులే కాదన్నారు. రక్త సంబంధీకులతో మంచిగా మెలగడంతో పాటు సమాజంలో ప్రతిఒక్కరితో కలసిమెలసి ఉండాలన్నారు. ఇస్లాం అంటేనే సమాజంలో 10మందితో కలసి ఉండటమన్నారు. జీవించి ఉన్న వారికి ఆహారం ఎంత అవసరమో...చనిపోయిన వారికి దువా (ప్రార్ధనలు) కూడా అంతే అవసరమన్నారు. మనం చనిపోయిన తర్వాత భార్య, పిల్లల దువాలు మాత్రమే సరిపోవని, మన తోటి దైవ విశ్వాసుల దువా లు కూడా ఎంతో అవసరమన్నారు.

## స్కూటీని లారీ ఢీకొన్న సంఘటనలో ఒక వ్యక్తి మృతి, మరొకరికి తీవ్రగాయాలు

**కొల్లూరు, మే 16 (ప్రభాతవార్త) :** స్కూటీ మీద వెళుతున్న ఇద్దరు వ్యక్తులను లారీ ఢీ కొనడంతో ఒక వ్యక్తి మృతి చెందగా మరో వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన కొల్లూరు మండలం మొసలిపాడు చెరువు దగ్గర శుక్రవారం జరిగింది. స్థానికులు చెప్పిన వివరాల ప్రకారం అమృతలూరు మండలం ముల్పూరు గ్రామానికి చెందిన ఇంటూరి రూప తన కుమార్తె పుట్టిన గ్రామమైన కొల్లూరు మండలం



ఆలపాటి నగర్ పెళ్ళికి వచ్చి తిరిగి తన గ్రామమైన ముల్పూరుకు శుక్రవారం వెళుతుండగా కొల్లూరు మండలం మొసలిపాడు చెరువు దగ్గర స్కూటీ మీద వెళుతున్న తల్లి కూతురిని వెనుక నుండి లారీ వచ్చి లారీ ఢీకొనడంతో వెనుక కూర్చున్న తల్లి ఇంటూరి రూప (38)అక్కడికక్కడే మృతి చెందగా స్కూటీ నడుపుతున్న కుమార్తెను తీవ్రమైన గాయాలు అవ్వడంతో 108అంబులెన్స్‌లో హుటాహుటిన తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్స చేస్తున్నారు. మృతి చెందిన ఇంటూరు రూపకు ఇద్దరు పిల్లలు, కుమార్తె, కుమారుడు ఉన్నారు. ఈ సంఘటనపై కొల్లూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అధ్యాపకునికి డాక్టరేట్

**తెనాలి, మే 16 (ప్రభాతవార్త) :** పట్టణానికి చెందిన మధిర జైపాల్ బాబుకు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పిహెచ్‌డి పట్టా ప్రధానం చేసింది. జైపాల్ మంగళగిరిలోని విటిజెఎం అండ్ ఐవిటిఆర్ డిగ్రీ కళాశాలలో చరిత్ర అధ్యాపకులుగా విధులు నిర్వహిస్తున్నారు. ఆంధ్ర లయోలా కళాశాల చరిత్ర రీడర్ డాక్టర్ మొవ్వా శ్రీనివాస్‌రెడ్డి పర్యవేక్షణలో ఆయన షెడ్యూల్ తెగల ప్రాథమిక విద్యా ప్రగతికి ప్రభుత్వ కృషి, చారిత్రక పరిశీలన, తూర్పుగోదావరి జిల్లా ప్రత్యేక అనుబంధం అనే అంశంపై



పరిశోధన చేశారు. ఆ పరిశోధనను పరిశీలించిన యూనివర్శిటీ గ్రాంట్స్ కమీషన్ రెగ్యులేషన్స్ కమీషన్ రెగ్యులేషన్స్ ఆధారంగా కెరీర్ అడ్వాన్స్మెంట్ స్కీం (సిఎఎస్)ఆయనకు ప్రొఫెసర్ ఉత్తర్వులు జారీ చేసింది. డాక్టరేట్ సాధించిన జయపాల్‌ను కళాశాల కరస్పాండెంట్ వివి తాతారావు, ప్రిన్సిపాల్ డాక్టర్ వై.నాగేశ్వరరావు, ఎక్స్ ప్రిన్సిపాల్ ఎ.వెంకటేశ్వర యోగి, అధ్యాపకులు అభినందించారు.

## కిషోరీ బాలికలపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి
### -ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాధిక

కొల్లిపర,మే 16 ప్రభాతవార్త: కిషోరీ బాలికలపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాధిక అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని జెముడుబాడు అంగన్‌వాడీ కేంద్రంలో కిషోరీ బాలిక వికాస్‌పై ఐసీడీఎస్ అధికారులు అవగాహాన నదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రాధిక మాట్లాడుతూ కిషోరీ బాలికల వ్యక్తిగత పరిశుభ్రతను తప్పనిసరిగా పాటించాలని చెబుతూ ఆరోగ్య సూత్రాలను కూడా పాటించాలన్నారు.



కిషోరీ బాలికలు ఆరోగ్య పరీక్షలతో పాటు పోషకవిలువైన ఆహారాన్ని తీసుకోవటం మంచిదన్నారు. కార్యక్రమంలో ఎమ్ఎస్‌కె ఆళ్ళ జయలక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో రాష్ట్ర లైబ్రరీ డిజిటలైజేషన్ : గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్

**గుంటూరుతూర్పు,మే16,ప్రభాతవార్త:** గ్రంథాలయాలకు చేయూత విద్యాదానంతో సమానమని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. గుంటూరులోని రాష్ట్ర గ్రంథాలయానికి లైబ్రరీ ఓల్డ్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కుర్చీలు, ప్యాడ్లు, వాటర్ ప్యూరిఫైర్స్ ను




శనివారం అందించారు. ఈ కార్యక్రమానికి గ్రంథాలయ సంస్థ రాష్ట్ర చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావుతో కలిసి ఎమ్మెల్యే నసీర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. లైబ్రరీ ఓల్డ్ ఫ్రెండ్స్ తీసుకున్న ఈ నిర్ణయం రాబోయే తరానికి ఆదర్శంగా మారుతుందని తెలిపారు. రాష్ట్ర గ్రంథాలయంలో చదువుకున్న అనేక మంది గొప్ప స్థాయిలో నిలిచారని చెప్పారు. ఇదే లైబ్రరీలో తాను కూడా చదువుకున్నానని గుర్తు చేసుకున్నారు. గతంలో కేంద్ర సహాయ మంత్రి పెమ్మసానితో కలిసి గ్రంథాలయాన్ని సందర్శించామని, సీఎస్ఆర్ ఫండ్స్ ద్వారా అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించామని చెప్పారు. ఇదే లైబ్రరీలో లైబ్రేరియన్ గా విధులు నిర్వహించిన అచ్చమాంబ.. ఇదే గ్రంథాలయానికి సేవ చేయాలని రావడం అభినందనీయమన్నారు. గ్రంథాలయాలు ఇకపై పుస్తకాలకే పరిమితం కాకుండా డిజిటలైజేషన్ వైపు ప్రయత్నిస్తామని వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం, సీఎస్ఆర్, రాష్ట్ర ప్రభుత్వ నిధులు కలిపి రూ.8 కోట్లతో గ్రంథాలయాన్ని అభివృద్ధి చేయబోతున్నామని చెప్పారు. లైబ్రరీని సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థానాల్లో ఉన్న వారంతా తమవంతుగా సహకారం అందించాలని పిలుపునిచ్చారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం గ్రంథాలయాలకు మహర్దశ తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తోందని తెలిపారు. ప్రస్తుత యువత లైబ్రరీలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మురళి, పూల శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నల్లమడ ప్రాంత రైతాంగాన్ని ఆదుకోవాలి : డాక్టర్ కొల్లా రాజ మోహన్ రావు

**పెదనందిపాడు మే 16(ప్రభాతవార్త) :** నాగులపాడు లో జరిగిన కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన కేంద్రమంత్రి కి నల్లమడ రైతు సంఘం ఈ ప్రాంతంలో రైతులు పడుతున్న ఇబ్బందులు తెలియజేస్తూ వాటిని



నివారించాలని కోరుతూ. నల్లమడ రైతు సంఘ నాయకులు డాక్టర్ కొల్లా రాజమోహనరావు వినతి పత్రం అందజేశారు.ఆ వినతి పత్రంలో మొదటిది బర్లీ పొగాకు కొనుగోలు: రోజులు గడుస్తున్నా నల్లబర్లీ పొగాకును కంపెనీలు కొనటం లేదు. కొద్దిపాటి గా కొన్నా, తక్కువ ధర కు కొనుగోలు చేస్తున్నారు. గ్రేడింగ్ చేసుకుని మంచి పొగాకు ను తెమ్మని, రైతులను తిప్పి పంపుతూ ముప్పతిప్పలు పెడున్నారు. రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ మంత్రి కింజవరపు అచ్చే నాయుడు సమక్షంలో కంపెనీలు అంగీకరించిన విధంగా, గత సంవత్సరం కొన్న విధంగా15,000 రూపాయల రేటుకు తక్కువ కాకుండా బర్లీ పొగాకునుకంపెనీల చేత కొనిపించాలి.లేదా ప్రభుత్వం నేరుగా రైతుల నుండి నల్లబర్లీ పొగాకు కొనుగోలు ప్రక్రియను తక్షణమే ప్రారంభించి, రైతులకు అండగా నిలవాలని కోరుతున్నాము. రెండవది.గుంటూరు ఛానల్ పర్చూరు వరకు పొడిగించుటకు నిధులు 400 కోట్లు అవసరమని అంచనా వేశారు. బడ్జెట్ లో 100 కోట్లు సాంక్షన్ చేశారు. అవసరమైన భూమిని సేకరించుటకు 75.11 కోట్ల రూపాయలు కేటాయించినందుకు సంతోషం. అందుకు కృషి చేసిన పార్లమెంటు సభ్యులు పెమ్మసాని చంద్ర శేఖర్ , శాసనసభ్యులు రామాంజనేయులు కు కృతజ్ఞతలు తెలుపుతూ. కాలువ ను పర్చూరు వరకు పొడిగించుటకు 441 ఎకరాల భూసేకరణ కు 113.39 కోట్ల రూపాయలు అవసరం అన్నారు. లక్షల కోట్లు ఖర్చుపెట్టే ప్రభుత్వానికి ఇంకొక 38.28 కోట్ల రూపాయలు ఇవ్వటం కష్టం కాదు. వెంటనే మిగతా నిధులు కూడా మంజూరు చేయమని రైతులు విజ్ఞప్తి చేశారు. మూడవది .నల్లమడ వాగు ఆధునికీకరణ: నల్లమడ వాగు ఆధునీకరణ కు ఆ నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 2016 లో కాకుమాను లో వాగ్దానం చేశారు. మా ప్రాంతంలో నల్లమడ వరదల వలన లక్ష ఎకరాలకు పైగా వరద నష్టం తరచుగా సంభవిస్తుంది. నల్లమడ వాగుని ఆధునీకరించడం ద్వారా వరద నివారణకు చర్యలు చర్యలు తీసుకోవాలని కోరారు. నాలుగవది. గుంటూరు ఛానల్ పర్చూరు వరకు పొడిగించాలని ఆందోళన చేసిన సందర్భంలో పోలీసులు అక్రమంగా 29 మంది రైతుల మీద కేసులు పెట్టారు. అందులో 17 మంది మహిళలు. ఈ అక్రమ కేసులను ఎత్తి వేయవలసినదిగా నల్లమడ రైతాంగం కోరుతున్నాం. వినతి పత్రంలో కోరారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ ఈ సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు.

## దళితులతో మాట్లాడటం నేరమా!: కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి

**మాచర్ల, మే 16 ప్రభాతవార్త:** దళితులతో మాట్లాడటం, వారి సమస్యలపై స్పందించడం నేరమా అని మాచర్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి యరమల రామచంద్రారెడ్డి ప్రశ్నించారు. బీహార్‌లోని దర్భంగా జిల్లాలో అంబేద్కర్ కల్యాణ్ హాస్టల్ విద్యార్థుల ఆహ్వానం మేరకు లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ పార్టీ అధినాయకుడైన రాహుల్‌గాంధీ వెళ్లి వారి సమస్యలను ఆలకించడాన్ని బీహార్ ప్రభుత్వం తప్పుపట్టడం, నేరంగా చెప్పడం చాలా దుర్మార్గమని దీన్ని



కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. బీహార్ దేశంలో అంతర్భాగమా లేక ప్రత్యేక దేశమా అనే అనుమానాలు తలెత్తుతాయన్నారు. ప్రజాస్వామ్య దేశంలో రాజ్యాంగబద్ధంగా, చట్టబద్ధంగా దళితుల సమస్యలు వినడం నేరంగా పరిగణించడం దుర్మార్గం. ఇది రాజ్యాంగ విరుద్ధం. ఇది నిరంకుశత్వాన్ని ప్రకటిస్తుంది. ఇవే నిర్బంధాలు రాబోయే రాజుల్లో అమలు చేసుకుంటూ పోతే ప్రజలు తిరుగుబాటు చేస్తారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వాలే అని ఉద్ఘాటించారు. కార్యక్రమంలో మండల పార్టీల అధ్యక్షులు గాదె పుల్లారెడ్డి, కొమ్ము కోటేశ్వరరావు, చిమటా వెంకటేశ్వర్లు, దొడ్డా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ మహారాజ్ దేవాలయంలో అన్నదానం

**విజయపురిసౌత్, మే 16 ప్రభాతవార్త:** విజయపురిసౌత్ పరిధిలోని బయ్యారం జంక్షన్ వద్ద గల సేవాలాల్ మహారాజ్ దేవాలయంలో శుక్రవారం తెదేపా నాయకులు పాతలవత్ రాంచంద్ ఆధ్వర్యంలో పేదలకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల తెదేపా అధ్యక్షుడు నేరేటి



వీరాస్వామి, బొల్లా వెంకటేశ్వర చౌదరి, వజ్రంనాయక్‌లు పాల్గొన్నారు. రాంచంద్ మాట్లాడుతూ పేదలకు అన్నదానం నిర్వహించడం దేవుడు ఇచ్చిన వరమని, సేవాలాల్ మహారాజ్‌కి సేవ చేస్తూ ఇక నుంచి ప్రతి శుక్రవారం పేదలకు అన్నదానం నిర్వహిస్తానని అన్నారు. తెదేపా నాయకులు రాంచంద్ చేస్తున్న సేవలను అభినందించారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు ఆదెపు కోటయ్య, నాగయ్య, శ్రీనివాసరావు, మేఘావత్ బాలు, ఎం.బాలాజీ, రమావత్ హతీరామ్, పాతలవత్ శ్రీను, మేఘావత్ కోదండరామ నాయక్, గుండుల నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఖాజా మొహియుద్దీన్ ఎల్ఐసి సేవలు అనిర్వచనీయం

### విజయవాడ బ్రాంచ్ మేనేజర్ జయరాజు వెల్లడి

**ఎ కొండూరు, మే 16, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడ సిబి-2-685 ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ ఎస్‌బిఎం జయరాజు, 685 ఎబిఎం సిహెచ్ కిషోర్ కుమార్, సిబి2-685 ఐబిఎం కెఎన్‌విడి ప్రసాద్ ఎ కొండూరు మండలం చీమలపాడు ఎఎంటికె దర్బార్ బాబా ఎ బాగ్దాద్‌లో శుక్రవారం పీఠాధిపతి అతావుల్లా బాబా ఆధ్యాత్మిక వారసుడు మొహమ్మద్ ఖాజా మొహియుద్దీన్‌ను కలిశారు. ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ ఖాజా మొహియుద్దీన్ గత రెండున్నర దశాబ్దాలుగా ఎల్ఐసి సంస్థకు పాలసీదారులకు చేసిన సేవ అనిర్వచనీయమని పీఠాధిపతిలాంటి పనిలో నిబద్ధత కలిగిన వ్యక్తులు ఈ ఎల్ఐసి సంస్థలో పనిచేయడం సంస్థకే గర్వకారణమని తెలిపారు. ఈ ఎల్ఐసి సంస్థలో పాలసీదారులు ఏజెంట్లు అధికారులు అనధికార సిబ్బంది పనితీరును వీరు ప్రశంసించారు. ఈ సందర్భంగా వారు ఘనంగా సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా ఎఎంటికె దర్బార్ అండ్ దర్గా ప్రతినిధులు ఎండి జాఫర్, బొగ్దాది, తాజ్‌ఖాదర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## పోస్టర్‌ను ఆవిష్కరించిన కమిషనరు

**గుంటూరు కార్పొరేషన్,మే16,ప్రభాతవార్త:** పర్యావరణ కాలుష్యాన్ని అడ్డుకోవడం ద్వారా, దాని ద్వారా ఏర్పడే వేడి వాతావరణంను తగ్గించుకోవచ్చని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం ఐటిసి ఫినిష్ సంస్థ వాతావరణ కాలుష్య నియంత్రణపై రూపొందించిన వాల్ పోస్టర్ ని ఐటిసి ఫినిష్ నారయణ, పర్యావరణ విద్య నోడల్ ఆఫీసర్ తిరుపతిరెడ్డిలతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రస్తుతం సమాజం ఎదుర్కొం టున్న అతి ముఖ్యమైన సమస్యలలో పర్యావరణ కాలుష్యమన్నారు. పర్యావరణ కాలుష్య నియంత్రణకు ప్రభుత్వాలు, సంస్థలతో పాటుగా ప్రజలు కూడా వ్యక్తిగత భాధ్యతగా పాటించాలన్నారు. నగరంలో




వేసవిని దృష్టిలో పెట్టుకొని చలివేంద్రాలు, ట్రాఫిక్ సిగ్నల్ పాయింట్స్ వద్ద నీడ వచ్చేలా గ్రీన్ మ్యాట్ ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రతి 3వ శనివారం స్వర్ణాంధ్ర స్వచ్చాంధ్రలో భాగంగా ఈ శనివారం బీట్ ది హీట్ నినాదం ఇచ్చిందని, అందుకు తగిన విధంగా నగరంలోని వార్డ్ సచివాలయాల వారీగా ప్రజా ప్రతినిధులు, ప్రజలు, వివిధ స్వచ్చంద సంస్థల భాగ స్వామ్యంతో ప్రజలకు వాతావరణ కాలుష్యం, ప్రమాదాలు, నియంత్రణపై అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నామని తెలిపారు. ఐటిసి ఫినిష్ ద్వారా ప్రజలకు అవగాహన కల్గించడానికి పోస్టర్స్ అందించడం అభినందనీయమన్నారు.

## ముండ్లమూరులో జాతీయ డెంగ్యూ దినోత్సవం

ముండ్లమూరు, మే 16, ప్రభాతవార్త జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా ముండ్లమూరు ప్రభుత్వ వైద్యశాఖ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకి డెంగ్యూ వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్యశాఖ అధికారులు డాక్టర్ జాస్మిన్, డాక్టర్ వెంకటేశ్వరరెడ్డి, సీహెచ్‌ఓ హెచ్ఎస్‌హెచ్ఈ పీహెచ్‌సీ సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## మాతృత్వ వేడుకలకు ఒయాసిస్ జనని యాత్ర

**విజయవాడ, మే 16, ప్రభాతవార్త :** మేనెలను మాతృత్వ మాసంగా జరుపుకోడానికి



భారత ప్రజల నమ్మకపు ఫెర్టిలిటీ ఎక్స్పర్ట్ ఒయాసిస్ ఫెరిలిటీ సంస్థ ఒయాసిస్ జననియాత్రను ప్రారంభించింది. ఈ యాత్రను విజయవాడలో ఎమ్మెల్యే గద్దె రామమోహన్ శుక్రవారం ప్రారంభించారు. ఏపిలో 1.7శాతం కు సంతానోత్పత్తి పడిపోవడంతో ఈ సమస్యనధిగమించడానికి నాణ్యమైన సంతానోత్పత్తి సంరక్షణ ను తాము అందిస్తామని సంస్థ రీజనల్ మెడికల్ హెడ్ డా వెంకట సుజాత వెల్లంకి పేర్కొన్నారు. ఏపి తెలంగాణల వ్యాప్తంగా సంతానలేమికి గల కారణాలను ఈ మొబైల్ ఫెర్టిలిటి కేంద్రంలో వివరిస్తామని, మహిళలకు, పురుషులకు ఉచిత పరీక్షలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో డా త్రిపుర, డా సోమలత, తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

## ఐకెఎఫ్ ఫైనాన్స్‌కు నోర్వెస్ట్, మోతీలాల్ ఓస్వాల్ పెట్టుబడులు

**విజయవాడ, మే 16, ప్రభాతవార్త :** హైదరబాద్ కేంద్రంగా పనిచేస్తున్న నాన్‌బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెని ఐకెఎఫ్ ఫైనాన్స్‌కు నోర్వెస్ట్, మోతీలాల్ ఓస్వాల్ అల్టర్నేట్స్ సుమారు రు.1465కోట్ల పెట్టుబడి పెట్టినట్లు ఐకెఎఫ్ ఫైనాన్స్ ప్రతినిథులు ప్రకటించారు. 1991లో పిజికె ప్రసాద్ ప్రారంభించిన ఐకెఎఫ్ విశ్వసనీయత క్రెడిట్ పనితీరుతో భారతదేశంలో ప్రముఖ ఎన్‌బిఎఫ్‌సిగా ఎదిగిందన్నారు.

## ఈనెల 26న స్నాప్‌డ్రాగన్ 8ఎస్ జెన్ ఐక్యూ నియో10

**విజయవాడ, మే 16, ప్రభాతవార్త :** తమ నూతన స్నాప్‌డ్రాగన్ 8 ఎస్ జెన్ నియో 10 స్మార్ట్‌ఫోన్‌ను మార్కెట్లో ఈనెల 26న ఆవిష్కరిస్తున్నట్లు హైపెర్ఫార్మెన్స్ స్మార్ట్‌ఫోన్ బ్రాండ్ ఐక్యూ ప్రతినిథులు ప్రకటించారు. ప్రధానంగా మల్టీటాస్కింగ్‌కోసం యువ ప్రొఫెషనల్స్, ప్రారంభ జాబ్బర్లను లక్ష్యం చేసుకున్న తాము ఈ విభాగంలో వేగవంతమైన, ఫ్లాగ్‌షిప్-స్థాయి పనితీరుతో పాటు సృజనాత్మకత, వేగం డ్యూయల్ చిప్ శక్తితో లభిస్తుందన్నారు.

## శాంసంగ్ గెలాక్సీ ఎంపవర్డ్ ఇమ్మర్సివ్ ప్రోగ్రాం ప్రారంభం

**విజయవాడ, మే 16, ప్రభాతవార్త :** భూటాన్‌లోని మారుమూల ప్రాంతాల నుండి ప్రగతిశీల విద్యావేత్తలను తమ వృద్ధి చెందుతున్న కమ్యూనిటీలోకి ఆహ్వానిస్తున్నట్లు శాంసంగ్ ఇండియా ప్రతినిథులు వెల్లడించారు. విద్యారంగంలో ఉపాధ్యాయులు, ప్రిన్సిపాల్‌లు, నిర్వహకులకు సాధికారిత కల్పించడం ద్వారా విద్యలో గణనీయ మార్పు తేవడానికి గురుగ్రాం లోని తమ ఎగ్జిక్యూటివ్ బిజినెస్ సెంటర్లో గ్యాలక్సీ ఎంపవర్డ్ ఇమ్మర్షన్ ప్రోగ్రాం నిర్వహించామన్నారు.

## జర్నలిస్టుల సమస్యలపై పోరాడాలి

**దర్శి, మే16, ప్రభాతవార్త :** జర్నలిస్టుల సమస్యలపై పోరాడి పరిష్కరించాల్సిన బాధ్యత యూనియన్ నాయకులుదేనని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు భక్తవత్సలం అన్నారు. దర్శిలోని ఆర్అండ్‌బి బంగ్లాలో శుక్రవారం ఏపీడబ్ల్యూజేఎఫ్ యూనియన్ సమావేశం జిల్లా అధ్యక్షులు గొట్టిపాటి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గొట్టిపాటి నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలోని జర్నలిస్టుల సమస్యలపై పోరాడి పరిష్కరించింది ఒక్క ఏపీడబ్ల్యూజేఎఫ్ అని అన్నారు. నియోజకవర్గంలో గతంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ పోరాట ఫలితమే జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు వచ్చాయన్నారు. ప్రస్తుతం నియోజకవర్గంలోని జర్నలిస్టులందరికి ఇళ్ల స్థలాలు అందించేందుకు ఏపీడబ్ల్యూజేఎఫ్ కృషి చేస్తుందని అందులో భాగంగా అధికారులు, నాయకులతో ఇప్పటికే మాట్లాడటం జరిగిందన్నారు. యూనియన్ నాయకులు ఎస్వీ బ్రహ్మం మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కుల సాధనకై ఏపీడబ్ల్యూజేఎఫ్ నిరంతరం పోరాడుతుందన్నారు. విలేకర్లుగా పని చేస్తున్న అందరికి అక్రిడిటేషన్లు వచ్చే విధంగా అధికారులు, ప్రజా ప్రతినిధులతో మాట్లాడటం జరిగిందన్నారు. అనంతరం దర్శి నియోజకవర్గం ఏపీడబ్ల్యూజేఎఫ్ నూతన కార్యవర్గ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా రాగిపిండి రామకోటిరెడ్డి, అధ్యక్షులుగా కేవీ పిచ్చయ్య, ఉపాధ్యక్షులుగా కొర్రపాటి హరిబాబును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సూర్య స్టేట్ బ్యూరో ఇన్‌ఛార్జ్ గొట్టిపాటి నాగేశ్వరరావు, ప్రజా శక్తి స్టాఫర్ ఎస్వీ బ్రహ్మం, ఆంధ్రప్రభ మేనేజర్ కరిముల్లా, పి9 ఎండీ పోలినేని కిరణ్, జర్నలిస్టులు పాల్గొన్నారు.

## దొంగతనం కేసును చేధించిన పోలీసులు

### - ముగ్గురు దొంగల అరెస్టు - సొత్తు స్వాధీనం

**మార్కాపురం, మే16, ప్రభాతవార్త :** రెండు రోజుల క్రితం వృద్దురాలిపై దాడి చేసి ఒంటిపై ఉన్న బంగారు గొలుసు 4 గాజులను దొంగిలించిన కేసును పోలీసులు చేధించారు. ఈ సందర్భంగా స్థానిక డీవైఎస్పీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో డీఎస్పీ యు.నాగరాజు వివరాలను వెల్లడించారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వెనుక బజారులో నివాసం ఉంటున్న బండి రమణమ్మ అర్ధరాత్రి ఇంట్లో ఒంటరిగా నిద్రిస్తున్న సమయంలో కుదుకుందుల మల్లిఖార్జున, కురుకుందల వసుంధర దంపతులతో పాటు, దండేబోయిన కాశీనాథ్‌లు అర్ధరాత్రి ఇంటిలోనికి ప్రవేశించి నిద్రిస్తున్న మహిళ రమణ్మ నోటిని బలవంతంగా మూసి, పిడి గుద్దులు గుద్దుతూ.. అరిస్తే చంపి వేస్తామని బెదిరిస్తూ ఆమె మెడలో గల బంగారు సరుడు చేతులలో వేసుకున్న నాలుగు బంగారు గాజులను, దోచుకెళ్లారు. దొంగతనానికి పాల్పడిన ముద్దాయిలు ముగ్గురు బంధువులు అయి ఉండి, ఆర్థిక సమస్యలతో ఇబ్బందులు పడుతూ, కుటుంబ పోషణ బరువై, ఒంటరిగా ఉన్న ఈ వృద్దురాలిపై కన్నేసి దొంగతనానికి పాల్పడినట్లు ముద్దాయిలు తెలిపారు. డీఎస్పీ యు.నాగరాజు ఆధ్వర్యంలో సీఐ పి.సుబ్బారావు నేతృత్వంలో పట్టణ ఎస్సైలు ఎం.సైదుబాబు, డాక్టర్ రామ్మోహన్‌రావు, రూరల్ ఎస్సై అంకమరావు, ఇబ్బందితో మూడు బృందాలుగా వీడి కేసు విచారణ చేస్తున్న సమయంలో ఎస్టేట్ సమీపంలోని హైవే పక్కన ఉన్న మట్టి రోడ్డు వద్ద అనుమానస్పదంగా కనిపించిన ముద్దాయిలను అదుపులోనికి తీసుకుని విచారించగా దొంగతనం చేసింది తామేనని ఒప్పుకోవడం జరిగిందని, దీంతో పూర్తి స్థాయి విచారణ జరిపి వారి వద్ద గల రూ.6,40,000 విలువ గల సుమారు 80 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకుని అరెస్టు చేసినట్లు డీఎస్పీ తెలిపారు. ఈసందర్భంగా కేసును చేధించిన సిబ్బందికి అభినందిస్తూ రివార్డులను అందజేశారు.

## ప్రతి ఒక్కరూ డెంగ్యూ వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండాలి

**మార్కాపురం, మే 16, ప్రభాతవార్త :** జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా పట్టణ ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం పురవీధులలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ పి.శ్రావణ తేజ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ డెంగ్యూ వ్యాధి పట్ల అవగాహన కలిగే ఉండాలని అన్నారు. దోమల ప్రభావితం కారణంగా డెంగ్యూ వ్యాధి సంక్రమిస్తుందని దోమలు కట్టకుండా దోమతెరలు కట్టుకుని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నివాస ఇరుగుపొరుగు ప్రాంతాలలో చెత్తా చెదారం లేకుండా చూసుకోవాలని మురికి కుంటలు నిల్వ నీరు లేకుండా చూడాలని దోమల నివారణ కోసం మలాదథియాన్ ఆయిల్ పిచికారి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ అధికారి ఆర్.నాగేంద్రారెడ్డి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధిలో కమిటీలు ఎంతో కీలకం

**తాళ్లూరు, మే 16, ప్రభాతవార్త :** గ్రామాల అభివృద్ధిలో తెలుగుదేశం పార్టీ కమిటీలు ఎంతో కీలకం అని దర్శి నియోజకవర్గం నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ అన్నారు. శుక్రవారం దర్శిలోని దర్శి నియోజకవర్గం టీడీపీ ఇన్‌ఛార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ నివాసంలో మండలంలోని తూర్పు గంగవరం టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షులుగా కనిశెట్టి రామలక్ష్మయ్యను రెండో సారి నియమించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరి ఆమోదంతోనే కమిటీల ఎంపిక జరుగుతుందన్నారు. గ్రామాల అభివృద్ధికి కలిసి పని చేయాలని సూచించారు. అనంతరం స్థానిక నాయకులు, ప్రజల నుంచి సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి తనవంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం నూతన కమిటీ సభ్యుడు లలిత్ సాగర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు బొమ్మిరెడ్డి ఓబుల్‌రెడ్డి, ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, నాయకులు శాగం కొండారెడ్డి, వల్లభనేని సుబ్బయ్య, రాచకొండ వెంకట్రావు, గోపిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి(చందన), మీరా మొహిద్దిన్, చాట్ల డాని, సానె సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పొన్నలూరులో 47.2 మి.మీ వర్షం పాతం నమోదు

**పొన్నలూరు, మే 16, ప్రభాతవార్త :** మండలంలోని గ్రామాలలో శుక్రవారం వేకువజామున 3 గంటల నుంచి ఉదయం 8గంటల వరకు భారి వర్షం కురిసింది. గత కొద్ది రోజులుగా అధిక ఉష్ణోగ్రతతో ఇబ్బంది పడుతున్న ప్రజలకు ఈ వర్షం కొంత మేరకు ఊరట కలిగిస్తుందని అంటున్నారు. రాబోయే రోజుల్లో వర్షాకాలంలో మండలంలో ప్రజలు, పొలం వెళ్లే రైతులు, పశు పోషణ రైతులు, గొర్రెల కాపరులు అప్రమత్తంగా ఉండాలని తహశీల్దార్ వి.పుల్లారావు ఒక ప్రకటనలో తెలిపారు.

## విశిష్ట సేవలందిస్తున్న జర్నలిస్టులకు సత్కారం

**మంగళగిరి, మే 16, ప్రభాతవార్త :** ఏపీ రాష్ట్ర జై కాపు సేన సమావేశం ఆల్ఫా హోటల్ ఎదుట గల జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ పూర్వపు కార్యాలయంలో శుక్రవారం జరిగింది. సమావేశంలో ఇద్దరు జర్నలిస్టులను ఘనంగా సత్కరించారు. జర్నలిస్టుగా విశేష సేవలందిస్తున్న నాయుడు నాగరాజు, ఇటీవల సుప్రీంకోర్టు 48వ ప్రధాన న్యాయమూర్తి ఎన్వి రమణ చేతుల మీదుగా ఉత్తమ



జర్నలిస్ట్ అవార్డు అందుకున్న బత్తుల సాంబశివరావు (సాంబ) లకు శాలువా కప్పి, మెమెంటో అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, నాయుడు నాగరాజు జర్నలిస్టుగా, సామాజిక కార్యకర్తగా సమాజాభివృద్ధిలో విశేషమైన కృషి చేశారని అన్నారు. జర్నలిస్ట్ బత్తుల సాంబశివరావు ప్రజా సమస్యలపై తన దైన శైలిలో స్పందిస్తూ, కథనాలు ప్రచురించి వాటి పరిష్కారానికి బాటలు వేశారని తెలిపారు. వీరిరువురు కాపు సామాజిక వర్గానికి చెందినవారు కావడం తమకు సంతోషంగా ఉందని అన్నారు. భవిష్యత్తులో ప్రజలకు ప్రయోజనకరమైన మరిన్ని కథనాలు ప్రచురించడంతో పాటు మరెన్నో అవార్డులు అందుకోవాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జై కాపు సేన రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బసవ చిన్నబాబు, ఏపీ జై కాపు సేన రాష్ట్ర అధ్యక్షులు బెల్లంకొండ వెంకన్న బాబు, కార్యదర్శి మొహమాటం అనిల్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమల శెట్టి కొండలరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు సమ్మెట వెంకన్న బాబు, చిట్టూరి రవీందర్, మేడేపల్లి కనక రామకృష్ణ , ప్రధాన కార్యదర్శి మొహమాటం అనిల్ బాబు, లీగల్ సెల్ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ, గుంటూరు జిల్లా అధ్యక్షులు ఎడ్లపల్లి దానారావు, పల్నాడు జిల్లా అధ్యక్షులు అన్నదాసు శ్రీనివాసరావు, జిల్లా యువజన అధ్యక్షులు సోమరాజు సాంబశివరావు, గుంటూరు జిల్లా రైతు విభాగం అధ్యక్షులు వామన పల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## సోలార్ సెజ్ ఏర్పాటుకు రైతులు విముఖత

**బల్లికువ, మే 16, ప్రభాతవార్త :** మండలంలోని ఎస్ఎల్‌గుడిపాడు గ్రామ రైతులు సోలార్ ప్లాంట్ సెజ్ ఏర్పాటుకు విముఖత వ్యక్తం చేశారు. రాష్ట్రంలోనే ప్రతిష్ఠాత్మకంగా తొలిసారిగా సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ చొరువతో సన్నాహాలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా శుక్రవారం మండలంలోని ఎస్ఎల్‌గుడిపాడు గ్రామ సచివాలయం వద్ద గ్రామ సభ ఏర్పాటు చేశారు. తహశీల్దార్ రవి నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో చీరాల ఆర్డీఓ చంద్రశేఖర్ నాయుడు మాట్లాడారు. అధికారులు మాట్లాడుతున్నంత సేపు గ్రామస్తులు ఇక్కడ భూములు ఇస్తే తమకు ఇచ్చే ఇబ్బందులను వివరించారు. కనీసం తమ పశువులకు మేత కూడా కరువు అవుతుందని ప్లాంట్ ఏర్పాటును వ్యతిరేకించారు. ఈ గ్రామ రెవెన్యూ రిదిలో 350 ఎకరాల భూమిని అధికారులు పరిశీలించడం జరిగింది. ఇది కేవలం ప్లాంటు ఏర్పాటు వల్ల గ్రామానికి వనగూరే సౌకర్యాలను వివరించడానికి ఏర్పాటు చేసిన గ్రామసభేనని ఆర్డీఓ వివరించారు. అయినా గ్రామస్తులు మా గ్రామంలో ఈ సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయవద్దని అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ రవికుమార్, ప్రహర్ష, ఆర్ఐ పోతురాజు, సర్వేయర్ చంద్ర, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## నిజాం ఫిజియోథెరపిపై అవగాహన

**బల్లికురవ, మే 16, ప్రభాతవార్త :** మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల సిబ్బందికి, అధికారులకు శుక్రవారం ఫిజియోథెరపీ కార్యక్రమంపై అవగాహన నిర్వహించారు. ఈసందర్భంగా ఫిజియోథెరపి డాక్టర్లు వెంకటరమణ, రాంజీ గోవిందులు సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎంపీడీఓ కుసుమకుమారి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫిజియోథెరపి దైనందిక జీవితంలో ఒక భాగం చేసుకుంటే మానసిక ప్రశాంతత సమకూరుతుందన్నారు. మానసికంగా మరింత ఉల్లాసంగా పని చేసేందుకు వ్యాయామాలు ఎంతగానో దోహదం చేస్తాయన్నారు. పని ఒత్తిడిలో నిత్యం ఎదుర్కొనే సమస్యలకు చేయాల్సిన వ్యాయామాలను సిబ్బందికి ఫిజియోథెరపి డాక్టర్లు వివరించారు.

## సాగు దారు పత్రాల ద్వారా కౌలు రైతులకు ప్రయోజనం

**బల్లికువ, మే 16, ప్రభాతవార్త :** భూమి కౌలుకు చేసే రైతులందరూ సాగుదారు హక్కు పత్రాలు పొందడం ద్వారా ప్రభుత్వం అందజేసే అనేక ప్రయోజనాలు పొందవచ్చని వ్యవసాయాధికారి కుమారి తెలిపారు. శుక్రవారం బల్లికురవ, ముక్తేశ్వరం గ్రామాలలో సాగు దారు హక్కు పత్రాలపై భూయజమానులకు, కౌలు రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వీఆర్వో అశోక్ మాట్లాడుతూ అనుమతి కవులు రైతులకు అనుమతి ఇస్తే భూ యజమానికి ఎటువంటి ఇబ్బంది కలుగదని, కౌలు దారు పేరు రెవెన్యూ రికార్డులలో నమోదు చేయమని తెలిపారు. కేవలం 11 నెలల కాలానికి పంట మీద మాత్రమే హక్కు ఉంటుందని తెలిపారు. కౌలు కార్డులు పొంది పంట నమోదు చేయించుకోవడం ద్వారా సబ్సిడీపై విత్తనాలు, యంత్ర పరికరాలు పొందడానికి, ఇన్పుట్ సబ్సిడీ, పంట ఉత్పత్తులు అమ్ముకోవడానికి పంటల భీమాకు ఉపయోగపడుతుందన్నారు. కౌలు రైతులందరూ సాగుదారు పత్రాలు పొందాలని కోరారు. కౌలు కార్డు పొందడానికి యజమాని యొక్క పసుపుస్తకం జెరాక్స్, కౌలు రైతు ఆధార్, పాస్ ఫోర్ట్ సైజ్ ఫొటోతో గ్రామ రెవెన్యూ అధికారులను సంప్రదించాలన్నారు.

## 18న శ్రీవారి వాహనమునకు పూజా

**మార్టూరు, మే16, ప్రభాతవార్త :** తిరుమల తిరుపతి దేవస్థానంలో ఉచిత అన్నప్రసాదం కొరకు సుమారు 80వేల మందికి అన్న వితరణకు సరిపడ కూరగాయాలు ఈనెల 18న ఆదివారం ఉదయం 8.30గంటలకు మార్టూరు గ్రామంలోని బొడ్రాయి సెంటర్‌నుండి 4వ కూరగాయల బండి బయలుదేరుతుంది. బొడ్రాయి సెంటర్ వద్ద కూరగాయాల శ్రీవారి వాహనమునకు పూజా కార్యక్రమాలు నిర్వహించి ఊరేగింపుగా బయలుదేరి పెద్ద ఖానా వద్దకు చేరుకుని అక్కడి నుండి తిరుపతికి బయలుదేరి వెళ్తుంది. కావున మార్టూరు పరిసర గ్రామ ప్రజలు ప్రతి ఒక్కరు పూజా కార్యక్రమంలో పాల్గొని తిలకించి లడ్డూ ప్రసాదం, పులిహోర స్వీకరించి, స్వామివారి కృపకు పాత్రులు కాగలరని, ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాల్సిందిగా మార్టూరు శ్రీ వెంకటేశ్వరస్వామి భక్తి సమాజం వారు తెలియజేశారు.

## ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులతోనే సురక్షితమైన ఆరోగ్యం

**ముండ్లమూరు, మే16, ప్రభాతవార్త :** ముండ్లమూరు గ్రామంలో ప్రకృతి వ్యవసాయభాగం వారు గ్రామసభ ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో మాస్టర్ ట్రైనర్ జయ ప్రభాకర్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులతోనే సురక్షితమైన ఆరోగ్యం లభిస్తుందన్నారు. ప్రకృతి వ్యవసాయం చేయడం అలవర్చుకోవాలన్నారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు బేతపూడి రామారావు, బేతపూడి లింగారావు వారు సాగు చేసిన ప్రకృతి సాగు పద్దతుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల సభ్యులు, గ్రామ రైతులు బేతపూడి రామలింగయ్య, బేతపూడి రామారావు, గుంటుపల్లి రంగనాయకులు, సోమయ్యపల్లి కొండయ్య, దొడ్డపిచ్చారావు, మేదరమెట్ల పిచ్చారావు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది జే.ప్రభాకర్, ఎంటీ డి.యోగేశ్వరమ్మ, కోటయ్య, వేణుగోపాల్, పేరయ్య చౌదరి, వాణి చంద్రలీల పాల్గొన్నారు.

## కళాకారులకు, కవులకు అండగా కూటమి ప్రభుత్వం : డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ

**దర్శి, మే16, ప్రభాతవార్త :** కళాకారులకు, కవులకు అండగా కూటమి ప్రభుత్వం నిలుస్తుందని దర్శి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ గొట్టిపాటి లక్ష్మీ పేర్కొన్నారు. దర్శినాపురి నాటక కళాపరిషత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి గొట్టిపాటి లక్ష్మీ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. మన సాంప్రదాయాలు, నాగరికత తెలియజేసే కళలు, సంస్కృతిని కాపాడడంలో ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయన్నారు.సినీ నటులు ఎస్వీ రంగారావు, ఎన్టీఆర్, ఏఎన్ఆర్ రావుగోపాలరావు, ప్రముఖులు నాటక రంగం ద్వారా సినిమా రంగంలోకి వచ్చారన్నారు. అనంతరం గొట్టిపాటి లక్ష్మీని ఘనంగా సన్మానించారు .ఈ కార్యక్రమంలో దర్శనాపురి నాటక కళాపరిషత్ వ్యవస్థాపక అధ్యక్షులు కలవకొలను అనంత్, కమిటీ వారు పాల్గొన్నారు.

# రక్షణకు మరో రూ.50వేల కోట్లు!

## పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో ప్రతిపాదనలు



**న్యూఢిల్లీ, మే 16:** ఆపరేషన్ సిందూర్ తర్వాత రక్షణరంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు గాను కేంద్రం 50 వేల కోట్లు అదనపు నిధులు కేటాయించింది. అనుబంధ బడ్జెట్ గ్రాంట్లలో ఈనిధులు కేటాయించడం జరుగుతుందని, ఈమొత్తంతో రక్షణరంగానికి ఈ బడ్జెట్‌లో మొత్తం ఏడు లక్షలకోట్లు కేటాయించినట్లవు తుందని రక్షణశాఖ ప్రకటించింది. ఆయుధ బలగాలకోసం మొత్తం 6.81 లక్షలకోట్లు కేటాయించారు. 2025/26 బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి ఈ కేటాయింపులనుప్రకటించారు. గత బడ్జెట్‌లో పొందుపరచిన 6.22 లక్షలకోట్లకంటే 9.2శాతం ఎక్కువ కేటాయింపులు జరిపారు. పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో ఈ పెంచిన కేటాయింపులకు అనుమతులు పొందుతారు. ఈ నిధులు రీసెర్చి డెవలప్‌మెంట్, ఆయుధ కొనుగోళ్లు, ఆయుధసామగ్రి సమీకరణ ఇతర అత్యవసర సామగ్రిని కొనుగోలుకు వినియో గిస్తారు. నరేంద్రమోదీ పాలనలో 2014నుంచి కూడా రక్షణరంగానికి ప్రాధాన్యత పెరిగింది. 2.29 లక్షలకోట్లు 2014/15 బడ్జెట్‌లో కేటాయిస్తే ఈసారి ఏకంగా మొత్తం బడ్జెట్‌లో 13శాతం రక్షణరంగానికి కేటాయింపులు జరి పారు. పాక్‌తో మరింత ఉద్రిక్తతలు పెరుగు తుండటం, పహల్గాంలో ఉగ్రదాడుల తర్వాత రక్షణరంగానికి అత్యంత ప్రాధాన్యత పెరిగింది. ఆపరేషన్ సిందూర్‌తో భారత రక్షణ సంపత్తి సామర్థ్యం ప్రపంచానికి తెలిసింది. ఇజ్రాయిల్ తరహాఐరన్‌డోమ్‌లాగే భారత రక్షణ వ్యవస్థను కూడా దుర్భేద్య వ్యవస్థగా మార్చింది. ఆకాశ్ మిస్సైల్ వంటి వాటితో రక్షణ వ్యవస్థను మరింత బలపరిచింది. అప్పటినుంచి సాయుధ శక్తులు భార్గవాస్త్రను కూడా పరీక్షించేసారు. తక్కువ వ్యయంతో నిర్మించిన కౌంటర్‌డ్రోన్ వ్యవస్థను సమర్థవంతంగా పరీక్షించారు. వందగంటలపాటు జరిగిన భారత్‌పాక్ దాడుల తర్వాత రాజ్‌నాథ్ సింగ్ రక్షణరంగ సామగ్రిని దేశీయంగానే ఉత్పత్తిని చేసేందుకు మరింతగా సుముఖంగా ఉన్నారు. భారత్ సింధు నదీజలాల ఒప్పందం నిలిపివేత,పాక్‌లోని ఉగ్రస్థావరాలను ధ్వంసం చేయడం వంటి చర్యలతో భారత రక్షణరంగ పటిష్టత మరింతపెరిగిందని చెప్పారు. పాక్ ఆక్రమించిన కాశ్మీర్‌ను వెంటనే అప్పగించాలని, ఉగ్రస్థావరాలు, ఉగ్రవాదులకు స్థానంలేకుండా చేసినప్పుడే పాకిస్తాన్‌తో చర్చలుంటాయని, పాక్‌భారత్ వివాదంలో బయటి వ్యక్తుల ప్రమేయం అంగీకరించబోమని, మధ్యవర్తుల ప్రమేయం అనవసరమని, ద్వైపాక్షికమైన సుస్పష్ట వైఖరి చేసారు. దీనితోపాటే పివోకేను తక్షణమే అప్పగించాలన్న డిమాండ్‌కు అనుగుణంగానే అంతర్జాతీయంగా పాకిస్తాన్ ఏకాకిచేసే లక్ష్యంతో భారత్ వెళుతున్న సంగతి తెలిసిందే.



# యుద్ధ విరమణకు త్వరలో పుతిన్‌ను కలిసి ఒప్పిస్తా

## అమెరికా అధ్యక్షుడు ట్రంప్

### శాంతిచర్చలకు హాజరుకాని పుతిన్

**దుబాయి, మే 16:** రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ త్వరలో భేటీ కానున్నారు. స్వయంగా ఈ విషయాన్ని శుక్రవారం ట్రంప్ వెల్లడించారు. వీలైనంత త్వరగానే పుతిన్‌తో సమావేశం నిర్వహిస్తామని ట్రంప్ అన్నారు. అందుకోసం ముందునుంచే కసరత్తులు చేస్తున్నట్లు డొనాల్డ్ ట్రంప్ తెలిపారు. శుక్రవారం తుర్కియే శాంతి చర్చలకు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ హాజరుకాకపోవడం వల్లే ట్రంప్ ఈ భేటీకి ప్రయత్నాలు ప్రారంభించినట్లుగా తెలుస్తోంది. ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించేందుకు ఈ శాంతి చర్చలను ట్రంప్ ఇటీవల ప్రతిపాదించారు. అందుకోసం ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ తన బృందంతో హాజరయ్యారు. రష్యా కూడా తన ప్రతినిధి బృందాన్ని పంపింది. ప్రస్తుతం పశ్చిమాసియా పర్యటనలో ఉన్న డొనాల్డ్ ట్రంప్ మాత్రం రష్యా అధ్యక్షుడు హాజరుకాకపోవడం తనను ఆశ్చర్యానికి గురి చేయలేదని తెలిపారు. తాను లేకుండా పుతిన్ అక్కడికి వెళ్లరని అన్నారు. అంతేకాకుండా పుతిన్‌ను తాను కలవనంత వరకూ ఏమీ జరగదని ట్రంప్ పేర్కొన్నారు. ఇక ఇస్తాంబుల్ చేరుకున్న జెలెన్‌స్కీ తుర్కియే అధ్యక్షుడు ఎర్డోగాన్‌తో భేటీ అయ్యారు. ఆ సమావేశం అనంతరం మాట్లాడుతూ పుతిన్ చర్చలకు రాకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. మూడు సంవత్సరాలు జరగుతున్న రష్యా ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు పలకాలని 30 రోజులు తాత్కాలిక కాల్పుల విరమణకు అమెరికా ప్రతిపాదించింది. దీనిపై ఉక్రెయిన్ ఆమోదం తెలపాగా, రష్యా మాత్రం తిరస్కరించింది. ఆ తర్వాత శాంతి చర్చలకు పిలుపునిచ్చాయి. దీనికి రష్యా అధ్యక్షుడు పుతిన్ గైర్హాజరయ్యారు. అయితే ఇరుదేశాలు కాల్పుల విరమణ ఒప్పందం జరగాలంటే ఉక్రెయిన్ నాటోలో సభ్యత్వం ఆలోచనలను విరమించుకోవాలని పుతిన్ శాంతి చర్చలకు అంగీకరించిన సందర్భంగా మరోసారి డిమాండ్ చేశారు. అలాగే, తాము ఆక్రమించిన ఉక్రెయిన్ భూభాగాల నుంచి వారి బలగాలను ఉపసంహరించుకోవాలని అన్నారు. ఫిబ్రవరి 2022లో రష్యా ఉక్రెయిన్ యుద్ధం మొదలైన కొత్తలో ఇరు దేశాలు సంధి కోసం ముసాయిదా ఒప్పందాన్ని చేసుకున్నాయని తెలిపారు. అప్పట్లో సంధి చర్చలు విరమించుకుంది తాము కాదని, ఉక్రెయిన్ వాటి నుంచి వైదొలిగిందని పేర్కొన్నారు.

# భారత్ సమీపంలో చైనా గూఢచారి నౌక..

## పాకిస్థాన్‌ను ఆదుకునేందుకేనా?




**న్యూఢిల్లీ, మే 16:** పాకిస్థాన్ సహా, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో ఉన్న ఉగ్రస్థావరాలను ధ్వంసం చేసేందుకు మన బలగాలు ఆపరేషన్ సిందూర్‌ను నిర్వహించిన సంగత తెలిసిందే. ఆపరేషన్ జరిగిన వెంటనే భారత్ జలాల్లో చైనాకు చెందిన గూఢచారి నౌక 'ద యాంగ్ యిహావో' కదలికలు కనిపించడం చర్చనీయాంశమైంది. ఇది పాక్–చైనా బంధాన్ని తెలిపేలా ఉందని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఈ మేరకు జాతీయ మీడియా కథనం రాసుకొచ్చింది. 'ఆపరేషన్ సిందూర్' నేపథ్యంలో చైనా నౌక భారత జలాలకు సమీపంలో సంచరించడం పలు అనుమానాలకు తావిచ్చింది. మన సముద్ర జలాల్లోని భారత నౌకల కదలికలు, నిఘా, ప్రతిస్పందన సామర్థ్యాన్ని, బలాంతర్గాముల కదలికలను హైడ్రోగ్రాఫిక్ పరికరాల సాయంతో చైనా పసిగట్టే అవకాశం ఉందని ఆ వర్గాలు వెల్లడించాయి. ఆపరేషన్ సిందూర్ తర్వాత అరేబియా సముద్రం, హిందూ మహా సముద్రంలో ఉత్తరం వైపు మన నౌకాదళం అత్యంత అప్రమత్తమైన సంగతి తెలిసిందే. ఐఎన్ఎస్ విక్రాంత్, బ్రహ్మోస్ క్షిపణులతో కూడిన యుద్ధ నౌకలు, జలాంతర్గాములను మోహరించింది. ఆ గూఢచారి నౌకకు ఉన్న అధునాతన సెన్సర్లతో ఐఎన్ఎస్ విక్రాంత్ సహా భారత యుద్ధ నౌకల కదలికతలను పసిగట్టేందుకు వీలుంది. పాక్‌కు తమ మద్దతు ఉందని సంకేతాలు పంపేందుకు, నిఘా సమాచారాన్ని సేకరించేందుకు ఈ మోహరింపు ఉపయోగించుకొని ఉండొచ్చని అనుమానాలు. ఒకవేళ పాకిస్థాన్‌లోని కరాచీపై భారత్ దాడి చేసేందుకు సన్నాహాలు చేస్తే, వాటిని ముందుగానే పసిగట్టి, సదరు సమాచారాన్ని పాకిస్థాన్‌కు తెలియజేసేలా ఈ మోహరింపు ఉండి ఉండొచ్చు. చైనా ప్రతిష్ఠాత్మక బెల్ట్ అండ్ రోడ్ ఇన్షియేటివ్ (బిఆర్ఐ) కింద చైనా–పాకిస్థాన్ ఎకానమిక్ కారిడార్ నిర్మాణం జరుగుతోంది. పాక్ ఆక్రమిత కశ్మీర్ మీదుగా సిపెక్ ప్రాజెక్టు చేపట్టడంపై భారత్ మొదటి నుంచీ తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తోంది. ఈ ప్రాజెక్టు పనులు పూర్తి కావాలంటే పాక్‌లో రాజకీయంగా, ఆర్థికంగా స్థిరమైన పరిస్థితులు ఉండటం డ్రాగన్‌కు అత్యంత కీలకం. అది కూడా నిఘా వెనక కారణం కావొచ్చు. ఈ నౌక భారత నౌకాదళ విభాగాల మధ్య కమ్యూనికేషన్‌కు అడ్డంకులు సృష్టించగలదు. యాంటీ సబ్‌మెరైన్ వార్‌ఫేర్‌లో కీలకమైన జలాంతర్గాములు రాకపోకలను ఇది మ్యాప్ చేయగలదు. అలాగే ఇక్కడ సేకరించిన సమాచారాన్ని పాక్‌లో నిర్మించాలనుకుంటున్న మిలిటరీ లాజిస్టిక్స్ బేస్ కోసం ఉపయోగించుకోవచ్చు. హిందూ మహా సముద్రంలో ఇలా చైనా నౌకల కదలికలు ఉండటం ఇదే తొలిసారి కాదు. 2024లో యువాన్ వాంగ్–6 వంటి నౌకలను మోహరించింది. ఈ ప్రాంతంతో భారత ఆధిపత్యాన్ని సవాలు చేసే లక్ష్యంగానే ఈ చర్యలు ఉన్నాయనే ఆందోళన వ్యక్తమవుతోంది.



# గాజాపై ఇజ్రాయెల్ భీకర దాడులు:82 మంది మృతి

**టెల్అవీవ్, మే 16:** ఇజ్రాయెల్–హమాస్‌ల మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో పశ్చిమాసియా మళ్లీ రణరంగంగా మారింది. గాజాపై వరుస దాడుల్లో టెల్అవీవ్ విరుచుకుపడుతోంది. తాజాగా దక్షిణ గాజాలోని ఖాన్‌యూనిస్, దేర్ అల్–బలా నగర శివార్లపై వైమానిక దాడులు చేసింది. గురువారం రాత్రి నుంచి శుక్రవారం ఉదయం వరకు కొనసాగిన ఈ దాడుల్లో 82 మంది మృతి చెందినట్లు అక్కడి ఆస్పత్రి వర్గాలు వెల్లడించాయి. మృతదేహాలను నాజర్ ఆస్పత్రికి తరలించారని ఆరోగ్య అధికారులు తెలిపారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్యప్రాచ్యం పర్యటనలో ఉండగా గాజాపై ఇజ్రాయెల్ విస్తృతమైన దాడులకు పాల్పడడం గమనార్హం. కాగా తాజా దాడులపై ఇజ్రాయెల్ సైన్యం ఎటువంటి ప్రకటనా చేయలేదు. బుధవారం టెల్అవీవ్ గాజాపై చేసిన దాడుల్లో 70 మందికిపైగా ప్రజలు ప్రాణాలు కోల్పోయినట్లు స్థానిక అధికారులు వెల్లడించారు.

ఇటీవల అగ్రరాజ్యం మధ్యవర్తిత్వంతో హమాస్–ఇజ్రాయెల్ మధ్య ఒప్పందం కుదిరింది. దీంతో ఇరువర్గాల బందీలను విడుదల చేస్తున్నాయి. గాజాతో యుద్ధపై ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు ఇటీవల మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. గాజాలో తమ యుద్ధాన్ని ఆపడానికి ఎటువంటి మార్గం లేదని స్పష్టం చేశారు. హుతీలు తమపై దాడులు జరపడంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హూతీలను కచ్చితంగా ఎదురుదెబ్బ తీస్తామన్న ఆయన గతంలో ఐడిఎఫ్ చేసిన దాడులను గుర్తుపెట్టుకోవా లన్నారు. ఈసారి దాడులు మామూలుగా ఉండవని బాంబుల మోతలతో హోరెత్తుతాయని హెచ్చరించారు. దీంతో యుద్ధ విరమణ ఆశలు సన్నగిల్లాయి. గాజాలోని పాలస్తీనియనుల్లు ఖాళీ చేయాలని గతంలో ప్రతిపాదించిన ట్రంప్ గురువారం పశ్చిమాసియాలో మాట్లాడుతూ గాజాను అమెరికా అధీనంలోకి తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. గాజాలో కూలిన శిథిలాల కిందే ప్రజలు ఉంటున్నారని అది ఆమోద యోగ్యం కాదని పేర్కొన్నారు. గాజాకు సంబంధించి తనకు మంచి ఆలోచనలు ఉన్నా యని ఆ ప్రాంతాన్ని స్వేచ్ఛా మండలంగా మలచడానికి కృషి చేస్తానని అన్నారు.

# చార్‌ధామ్ యాత్రకు తగ్గిన భక్తులు

**డెహ్రాడూన్, మే 16:** ఛార్‌ధామ్ యాత్రలో భాగమైన గంగోత్రి, యమునోత్రి, కేదార్‌నాథ్, బద్రీనాథ్‌ఆలయ ద్వారాలు తెరుచుకున్నాయి. దీంతో, పూర్తిస్థాయిలో చార్‌ధామ్ యాత్ర మొదలైంది. ఈ యాత్రలో భక్తుల కోసం ఉత్తరాఖండ్ ప్రభుత్వం అన్ని రకాల ఏర్పాట్లు చేసింది. చార్‌ధామ్ యాత్రలో మొదటి రెండు వారాల్లో భక్తులు 6,62,446 మంది భక్తులు గంగోత్రి, యమునోత్రి, కేదార్‌నాథ్, బద్రీనాథ్ ఆలయాలను సందర్శించారు. అయితే గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది 31 శాతం భక్తుల సంఖ్య తగ్గింది. ఈ ఏడాది ఏప్రిల్ 30 నుంచి మే 13 వరకు 6,62,446 మంది భక్తులు ఆలయాలను దర్శించుకున్నారు. అదే గత ఏడాది యాత్ర ప్రారంభమైన మే 10 నుంచి మే 23 వరకు 9,61,302 మంది భక్తులు సందర్శించినట్లు ఎస్‌డీసీ ఫౌండేషన్ అనే సంస్థ వెల్లడించింది. జమ్మూ కశ్మీర్ పహల్గాం ఉగ్రదాడి, భారత్‌పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతల ప్రభావం భక్తులపై పడిందని ఆ సంస్థ పేర్కొంది. కాగా భారత్, పాక్‌ల మధ్య ఉద్రిక్తతలు తగ్గిన నేపథ్యంలో రానున్న రోజుల్లో యాత్రకు వచ్చే వారి సంఖ్య పెరుగుతుందనే అభిప్రాయాన్ని ఆ సంస్థ వెల్లడించింది. కాగా చార్‌ధామ్ యాత్ర ప్రారంభమన తొలిరోజు కార్యక్రమాల్లో ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామీ పాల్గొన్నారు. ఆలయ ద్వారాలు తెరుచుకునే సమయంలో భారత ఆర్మీకి చెందిన ఘర్వాల్ రైఫిల్స్ సైనికులు సంప్రదాయ భక్తిగీతాలను ప్లే చేశారు. ఆలయం పరిసరాల్లో ముఖ్య సేవక్ భండారా వద్దభక్తులకు ముఖ్యమంత్రి స్వయంగా ప్రసాదం పంపిణీ చేశారు. భక్తులకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్టు ఈ సందర్భంగా సీఎం తెలిపారు. యాత్రా మార్గాల్లో భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించామని, యాత్రికుల రాకపోకలను నిశితంగా పరిశీలిస్తున్నామని సీఎం పుష్కర్ సింగ్ ధామీ అన్నారు. స్థానికులు ఎంతో మందికి ఉపాధి కల్పించే ఛార్‌ధామ్ యాత్ర రాష్ట్రానికి జీవనాడి అని, ఏడాదంతా ఆధ్యాత్మిక యాత్రలకు అవకాశం కల్పించే ఉద్దేశంతో శీతాకాల తీర్థయాత్రలకు శ్రీకారం చుట్టినట్టు తెలిపారు. కేదార్‌నాథ్ ఆలయ అభివృద్ధి కోసం రూ.2 వేల కోట్లు కేటాయించామని, భక్తుల సౌకర్యార్థం గౌరీ కుండ్ నుంచి కేదార్‌నాథ్ వరకూ రోప్‌వే నిర్మించేందుకు కేంద్ర ప్రభుత్వం కూడా ఆమోదం తెలిపిందని ఆయన తెలిపారు.

# బిఎల్వోలకు ఎన్నికల సంఘం గుర్తింపు కార్డులు

**న్యూఢిల్లీ, మే 16:** క్షేత్రస్థాయిలో ఎన్నికల ప్రక్రియను మరింత బలోపేతం చేయడానికి ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా సంస్కరణలు చేపట్టింది. అందులో భాగంగా మొదటిసారి బూత్ లెవల్ అధికారులకు (బీఎల్ఓ)లకు ప్రామాణిక గుర్తింపు (ఐడీ) కార్డులు జారీ చేయాలని నిర్ణయించింది. వివిధ రాష్ట్రాల్లో, కేంద్ర పాలిత ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో బూత్ లెవల్ అధికారులు ఎదుర్కొంటున్న సవాళ్లను గమనించిన ఎలక్షన్ కమిషన్, వారికి గుర్తింపు కార్డులు జారీ చేయాలని నిర్ణయం తీసుకుంది. దీని ద్వారా బీఎల్ఓలకు, పౌరులకు మధ్య అంతరాలు తొలగించి, వారిని మరింత ఇంటరాక్టివ్‌గా మార్చడమే లక్ష్యంగా పెట్టుకుంది. ఇప్పటి వరకు బూత్ లెవల్ అధికారులను గుర్తించడానికి మన దేశంలో ఎక్కడా ప్రత్యేకమైన గుర్తింపు కార్డులు లేవు. అంతేకాదు ప్రస్తుతం సంబంధిత అధికారులు జారీ చేస్తున్న కార్డులపై ఈసీఐ పేరు కూడా ఉండడం లేదు. కానీ త్వరలో జారీ చేయనున్న గుర్తింపు కార్డ్ పై భాగంలో పోల్




ప్యానల్ లోగో, పేరు ఉంటుంది. దాని కింద బీఎల్ఓ ఫొటో, పేరు ఉంటుంది. అలాగే బీఎల్ఓవిధులు నిర్వర్తించే అసెంబ్లీ నియోజకవర్గం పేరు కూడా ఉంటుంది. కార్డ్ దిగువ భాగంలో ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (ఈఆర్ఓ) సంతకం ఉంటుంది. బీఎల్ఓలకు ఈ ఐడీ కార్డులు ఉండడం వల్ల, పౌరులు వారిని సులభంగా గుర్తించగలుగుతారు. వారికున్న సందేహాలను అడిగి, తగిన సమాధానం పొందగలుగుతారు. దీని వల్ల ఎన్నికల కార్యకలాపాలు చాలా సులభతరం అవుతాయని ఓ సీనియర్ ఎన్నికల అధికారి చెప్పారు. కొన్నిసార్లు బీఎల్ఓలు ఇంటింటికీ తిరిగి పనిచేయాల్సి ఉంటుంది. కానీ వారికి సరైన గుర్తింపు కార్డు లేకపోవడం వల్ల ప్రజలు వారిని అనుమానిస్తున్నారు. దీని వల్ల క్షేత్రస్థాయిలో బీఎల్ఓలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అందుకే వారికి ఐడీ కార్డులు జారీ చేయనున్నాం. దీని వల్ల వారిని గుర్తించడం సులభం అవుతుంది. పౌరులు కూడా వారితో నమ్మకం మాట్లాడడానికి అవకాశం ఏర్పడుతుందని ఆ సీనియర్ ఎన్నికల అధికారి తెలిపారు. బుధవారం ఇండియా ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డెమోక్రసీ అండ్ ఎలక్షన్ మేనేజ్‌మెంట్ సదస్సు జరిగింది. ఇందులో హరియాణా, దిల్లీకి చెందిన బీఎల్ఓలు, బీఎల్ఓ సూపర్‌వైజర్లు, ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్లు (ఈఆర్ఓ)లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో పాల్గొన్న ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ త్వరలో బీఎల్ఓలకు ఐడీ కార్డులు జారీ చేస్తామని చెప్పారు. కానీ స్పష్టమైన తేదీని మాత్రం వెల్లడించలేదు.

# సౌదీ అరేబియాను షేక్ చేస్తున్న పాక్ బిచ్చగాళ్లు!

**ఇస్లామాబాద్, మే 16:** 'మేము ఏ మిత్రదేశానికి వెళ్లినా అడుక్కోవడానికే వచ్చామన్నట్లు చూస్తారు' ఇది దాదాపు మూడేళ్ల క్రితం ప్రస్తుతం పాక్ పిఎం షెహబాజ్ షరీఫ్ ఓ సమావేశంలో చేసిన వ్యాఖ్యలు. ఆయన ఏ ఉద్దేశంతో అన్నారో గానీ దాని మిత్ర దేశాలను మాత్రం పాక్ బిచ్చగాళ్లు హడలెత్తిస్తున్నారు. యాచకులను ఎగుమతి చేసే దేశంగా అయాచిత అపకీర్తిని పొందింది. తాజా సౌదీ అరేబియాలో పాకిస్థాన్‌కు చెందిన 5,033 మంది పాక్ బిచ్చగాళ్లను వారి స్వదేశానికి బలవంతంగా పంపించింది. మరో 369 మందిని ఇతర దేశాలకు అప్పగించింది. ఈ విషయాన్ని పాక్ అంతర్గత వ్యవహారాల మంత్రి మొహసిన్ నక్వీ ఇటీవల నేషనల్ అసెంబ్లీ (ఆ దేశ పార్లమెంట్)లో వెల్లడించిట్లు డాన్ పత్రిక కథనంలో పేర్కొనడం గమనార్హం.

**సంపన్న ప్రావిన్స్‌ల నుంచే అత్యధిక మంది:** ఇక 2024 జనవరి నుంచి తమ మిత్ర దేశాలు తరిమేసిన పాక్ బిచ్చగాళ్ల సంఖ్యను కలుపుకొంటే ఇది 5,402 చేరుతుందని వెల్లడించారు. వీరిని సాగనంపిన వారిలో సౌదీతోపాటు ఇరాక్, మలేసియా, ఒమన్, ఖతార్, యుఎఇ ఉన్నాయి. ఈ మొత్తంలో సింధ్ ప్రావిన్స్‌కు చెందిన వారు 2,795 మంది, పంజాబ్ ప్రావిన్స్ నుంచి 1,437,కెపి నుంచి 1,002, బలోచిస్థాన్ 125, పిఒకె 33, మరో 10మంది ఇస్లామాబాద్ నుంచి



ఉన్నారు.

**వీసా సమస్యలు:** పాక్ రక్షణ శాఖ మంత్రి ఖవాజా ఆసిఫ్ ఏప్రిల్ 19న సియాల్‌కోట్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ దేశంలో యాచన ఓ పెద్ద సమస్యగా మారిందన్నారు. దీని వల్ల దేశాలు వీసాలు జారీ చేయడం లేదని చెప్పారు. దేశంలో దాదాపు రెండుకోట్ల మంది యాచకులు ఉన్నట్లు చెప్పారు.వీరి నెలసరి ఆదాయం 4,200కోట్లపాకిస్థానీ రూపాయలు అని ఆయనే వెల్లడిం చారు. సియాల్‌కోట్ నుంచి వారిని రెండుసార్లు ఏరివేస్తే మళ్లీ తిరిగి వచ్చారన్నారు. 2023లో పాక్ సెనెట్ ప్యానెల్ ఎదుట నాటి ఓవర్సీస్ మినిస్ట్రీ సెక్రటరీ జుల్ఫికర్ హైదర్ మాట్లాడుతూ విదేశాల్లో అరెస్టు అవుతున్న 90 శాతం బిచ్చగాళ్లు పాక్‌కు చెందినవారని వెల్లడించారు. చాలామంది యాత్రికుల వీసాలను తీసుకొని సౌదీ, ఇరాన్, ఇరాక్ వంటి ప్రదేశాలకు వెళ్లి అడుక్కుంటున్నట్లు చెప్పారు. వీరికి జపాన్ కొత్త కేంద్రంగా మారుతోందని నాడు వెల్లడించారు.

# పార్టీ రాజకీయానికి కేంద్ర బిందువు తుల్‌బుల్ నేవిగేషన్ ప్రాజెక్టు

## సిఎం ఒమర్, మాజీ సిఎం ముఫ్తీలమధ్య మాటల యుద్ధం

**న్యూఢిల్లీ, మే 16:** జమ్ముకాశ్మీర్‌లో పునరుద్ధరించతలపెట్టిన తుల్‌బుల్ నేవిగేషన్‌ప్రాజెక్టు ప్రస్తుత మాజీ సీఎంలమధ్య వివాదాన్ని రేకెత్తించింది. మాజీ సీఎం మెహబూబా ముఫ్తీ మాట్లాడుతూ ప్రస్తుతం సరిహద్దుల్లో నెలకొన్న హింస, ఉద్రిక్తత వాతావరణంలో ఈప్రాజెక్టు అత్యవసరంగా చేపట్టడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. అయితే మెహబూబా విమర్శలను ఓమర్ అబ్దుల్లా కొట్టివేసారు. మెహబూబా చౌకబారు పబ్లిసిటీకోసం వ్యాఖ్యలుచేస్తున్నారని, పాకిస్తాన్‌లో కొందరిని ప్రసన్నంచేసుకునేందుకే తుల్‌బుల్ నేవిగేషన్‌ప్రాజెక్టును వ్యతిరేకిస్తున్నారని దుయ్యబట్టారు. జీలంనదికి అనుసంధానంగా ఉన్న వూలార్ సరస్సుకు ఈ నదీజలాలే అందుతాయి. బండిపోరా జిల్లాలో ఉన్న ఈ ప్రాజెక్టు 1987లో ప్రారంభించారు. ఆ తర్వాత 2007లో ప్రాజెక్టును పాకిస్థాన్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేయడంతో నిలిపివేసారు. ఇండస్ జలాల ఒప్పందం ఉల్లంఘిస్తోందని అప్పట్లో పాక్ తీవ్రస్థాయిలో విమర్శలుచేసింది. అయితే గతనెల 23వ తేదీ పహల్గాం ఉగ్రదాడి తర్వాత ఈ నదీజలాల ఒప్పందం నిలిపివేస్తున్నట్లు భారత్‌ప్రకటించడంతో ఇపుడు ఈప్రాజెక్టును పునరుద్ధరించాలని సీఎం ఓమర్ అబ్దుల్లా నిర్ణయించారు. ఉత్తరకాశ్మీర్‌లో ఉన్న వూలార్ సరస్సుకు ఈ జలాలు వెళుతుంటాయి. ఇప్పటికే తుల్బుల్ నేవిగేషన్ బ్యారేజిలో సివిలపనులు చూస్తున్నామని ఇపుడు ఒప్పందంనుంచి బయటకు వచ్చేసామని అందువల్లనే పనులు ప్రారంభిస్తామని సీఎం తన సోషల్‌మీడియా పోస్టులో వివరించారు. ఈ ఒప్పందం కింద తూర్పుప్రాంతంలోని సట్లెజ్, బియాస్, రవి నదుల జలాలనుంచి 33 మిలియన్ ఎకరాలకు సరిపడే సాగునీరుసాలీనా అందుతుంది. పశ్చిమప్రాంతంలోని సింధు, జీలమ్, చీనాబ్ నదుల నీళ్లు 135 మిలియన్ యాకర్ ఫీట్‌జలాలు సాలీనా పాకిస్థాన్‌కు అందుతాయి. ఇపుడు హడావిడిగా మళ్లీ ప్రారంబించడాన్ని మెహబూబా ముఫ్తీ తీవ్రంగా విమర్శించారు. ఉద్రిక్తతలను మరింత పెంచడమేనన్నారు. కాల్పుల విరమణకు రెండుదేశాలు ముందుకు వచ్చిన సమయంలో ఈ ప్రాజెక్టు పనులు మళ్లీప్రారంభించడంపై ముఫ్తీ తీవ్ర విమర్శలు చేసారు. పిడిపి చీఫ్ మాట్లాడుతూ కేంద్ర పాలితప్రాంతంలో శాంతిసామరస్య వాతావరణం నెలకొని ఉంటుందని నదీజలాలను నిలిపి



వేయడం అమానవీయమని, అంతేకాకుండా ఈసమస్యను ద్వైపాక్షికంగానే చూడాలని, అంతర్జాతీయం చేయకూడదని వాదించారు. మాజీ సీఎం వ్యాఖ్యలపై అబ్దుల్లాకూడా తీవ్ర స్థాయిలో స్పందించారు. సరిహద్దులకు ఆవలి వైపున కొందరిని ప్రసన్నం చేసుకునేందుకే ముఫ్తీ ఇలాంటి చౌకబారు పబ్లిసిటీ వ్యాఖ్యలు చేసుకుంటున్నారని ఆరోపించారు. తాను నిరంతరం ఈ ఒప్పందాన్ని వ్యతిరేకించానని, ఇపుడు కూడా వ్యతిరేకిస్తానన్నారు. జమ్ము కాశ్మీర్‌ప్రజలు ఈ నదీజలాలను వినియోగించుకునే హక్కులు కలిగి ఉన్నారరని, అందుకోసం తాను నిరంతరం కృషి చేస్తానన్నారు.

# ఇండియా కూటమిలో అనిశ్చితి వాస్తవమే:

## కాంగ్రెస్ నేత చిదంబరం



**న్యూఢిల్లీ, మే 16:** బిజెపి అన్ని విధాలుగా బలంగా ఉందని కాంగ్రెస్ సీనియర్ నేత పి.చిదంబరం కొనియాడారు. అదే సమయంలో విపక్ష ఇండియా బ్లాక్ భవిష్యత్తుపై అనుమానం వ్యక్తం చేశారు. కూటమిలో అనిశ్చితి నెలకొన్న విషయం వాస్తవమేనని అంగీకరించారు. దీనిపై బిజెపి వ్యంగ్యాస్త్రాలు విసిరింది. ఒక పుస్తకావిష్కరణ కార్యక్రమంలో చిదంబరం మాట్లాడుతూ 'ఇండియా బ్లాక్ చెక్కుచెదరకుండా ఉంటే చాలా సంతోషం. కానీ అది బలహీనంగా కనిపిస్తోంది. కానీ అది పుంజుకోవడానికి సమయం ఉంది. అదే బిజెపి విషయానికొస్తే వ్యవస్థీకృతంగా బలంగా ఉంది. నా అనుభవం, చరిత్ర చూస్తే ప్రతి విభాగంలోనూ పటిష్టంగా ఉన్న బిజెపి లాంటి పార్టీ మరొకటి లేదు. ప్రతి వ్యవస్థను నియంత్రించగల, స్వాధీనం చేసుకోగల శక్తి కలిగి ఉంది. అలాగే దానిని సవాలు చేయాలంటే విపక్ష కూటమి అన్ని విభాగాలను మెరుగుపరచుకోవాలి. ఈ పరిస్థితుల్లో 2029 ఎన్నికలు అత్యంత కీలకం' అని చిదంబరం అభిప్రాయపడ్డారు. దీనిపై బిజెపి స్పందించింది. వరుస ఓటములు కాంగ్రెస్‌ను బాధించాయని ఆ పార్టీ నేత అమిత్ మాలవీయ ఎద్దేవా చేశారు. 'చిదంబరం అంచనా ప్రకారం విపక్ష కూటమిలో అనిశ్చితి ఉంది. బిజెపి బలమైన పార్టీ. కాంగ్రెస్‌కు భవిష్యత్తు లేదని రాహుల్‌గాంధీ అత్యంత సన్నిహితులకు కూడా తెలుసు' అని మరో నేత ప్రదీప్ బండారీ వ్యంగ్యాస్త్రాలు విసిరారు.

# జస్టిస్ బేలా త్రివేదిని విస్మరించిన సుప్రీం బార్



## వీడ్కోలు సభలో చీఫ్ జస్టిస్ చురకలు

**న్యూఢిల్లీ, మే 16:** భారత న్యాయవ్యవస్థలో పదవినుంచి దిగిపోతున్న ఒక మహిళా న్యాయమూర్తిని గౌరవించుకోవడంపై సుప్రీం కోర్టు బార్ అసోసియేషన్ వ్యవహరించిన తీరును సుప్రీం చీఫ్ జస్టిస్ బిఆర్‌గవాయి తప్పుపట్టారు. బార్ అసోసియేషన్ వైఖరిని తాను బహిరంగంగానే విమర్శిస్తున్నట్లు వ్యాఖ్యానించారు. వాస్తవానికి జడ్జి బేలా త్రివేది జూన్ 2025 నాటికి పదవీ విరమణ పొందాల్సి ఉన్నప్పటికీ వ్యక్తిగత కారణాలపై ఆమె శుక్రవారం పదవి నుంచి దిగిపోయారు. దీనితో సుప్రీంకోర్టు న్యాయమూర్తులు అందరి సమక్షంలోను సెంట్రల్ హాలులో ఆమెకు వీడ్కోలు సమావేశం ఏర్పాటుచేసారు.ఇదే సభలో సుప్రీం బార్ అసోసియేషన్‌నుంచి సీనియర్ న్యాయవాదులు కపిల్ సిబాల్ , ఉపాధ్యక్షులు రచనా శ్రీవాస్తవవ వంటి వారున్నారని, కానీ సుప్రీం బార్ అసోసియేషన్ జస్టిస్ బేలా త్రివేదిని పూర్తిగా విస్మరించిందని ఆయన ఆరోపించారు. బార్ ప్రతినిధులుగా కాకుండా వ్యక్తిగతంగా హాజరయిన కపిల్ సిబాల్, రచనా శ్రీవాస్తవలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. జస్టిస్ బేలా త్రివేది సుప్రీం చరిత్రలో 11వ మహిళా న్యాయమూర్తిగా నియమితులయ్యారు. ఎన్నో కీలక తీర్పులను వెలువరించారు. మరెన్నో కీలక తీర్పుల్లో సహ న్యాయమూర్తిగా కూడా కొనసాగారు. న్యాయమూర్తులందరూ ఒకే విధంగా ఉండరని, విభిన్న వ్యక్తిత్వాలతో ఉంటారన్నారు. జస్టిస్ త్రివేది ముక్కుసూటిగాను, నిజాయితీతో వ్యవహరించే న్యాయమూర్తి అని ఆమె కష్టపడిన తీరు, సమైక్యతావైఖరి ఆమెకు ఆస్తిగా నిలిచిందన్నారు. న్యాయవ్యవస్థకు జస్టిస్ బేలా త్రివేదిక ఒక స్థిరాస్తి వంటి వారన్నారు. 2021 ఆగస్టు 31న ఆమె సుప్రీంకోర్టు జడ్జిగా పదోన్నతిపొందారు. ఒకేసారి తొమ్మిది మంది కొత్త న్యాయమూర్తుల్లో ముగ్గురు మహిళా న్యాయమూర్తులు ఆనాడు పదవీప్రమాణం చేసారు. వారిలో బేలా త్రివేది ఒకరు. జులై 1995లో ఆమె గుజరాత్‌లోని దిగువకోర్టు జడ్జిగా కెరీర్ ప్రారంభించారు. జూన్ 10వ తేదీ 1960లో గుజరాత్‌లోని పటాన్‌లో జన్మించిన జస్టిస్ త్రివేది న్యాయవాదిగా గుజరాత్‌లో పదేళ్లపాటు పనిచేసారు. సిటిసివిల్ అండ్ సెషన్స్ కోర్టుకు 1995లో న్యాయ మూర్తిగా వచ్చారు. హైకోర్టు రిజిస్ట్రార్ విజిలెన్స్‌గాను, గుజరాత్ ప్రభుత్వ న్యాయశాఖ కార్యదర్శిగాను పనిచేసారు. గుజరాత్ హైకోర్టు న్యాయమూర్తిగా 2011లో నియమితులయ్యారు.

17-5Pg6exHMNWJQE.qxd:17-5Pg6exHMNWJQE.qxd 01/01/01 9:49 AM Page 1



# 21 నుంచి నెలరోజులు 'యోగామాసం'

## ప్రపంచ రికార్డులు సృష్టించేలా విశాఖలో అంతర్జాతీయ యోగాడే

### - సిఎం చంద్రబాబునాయుడు



**విజయవాడ, మే 16,ప్రభాతవార్తప్రతినిధి:** యోగసాధనం మానసిక.శారీరక ఆరోగ్యానికి కీలకమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు.అనేక సందర్భాల్లో యోగ సాధనం మనస్సు మంచి స్వాంతనిస్తుందన్నారు.ప్రపంచమంతటి యోగానికి పరిచయం చేసిన ఘనత మన భారత దేశానిదన్నారు.విశాఖపట్నంలో జరిగే 11వ అంతర్జాతీయ యోగా డే ను రికార్డు సృష్టించేలా నిర్వహించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. జూన్ 21వ తేదీన జరిగే యోగా డే కార్యక్రమంలో ప్రధాని మోదీ ఈసారి విశాఖలో పాల్గొంటున్నారు. ఈ విషయాన్ని ఇప్పటికే ప్రధాని స్వయంగా ప్రకటించారు. దీంతో ఈ కార్యక్రమం చరిత్రలో నిలిచిపోయేలా చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు భావిస్తున్నారు. గ్రాండ్ సక్సెస్ చేసే అంశంపై ఫోకస్ పెట్టిన సిఎం...కార్యచరణపై క్యాంప్ ఆఫీస్‌లో అధికారులతో సమీక్ష చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ"యోగా ఫర్ వన్ ఎర్త్, వన్ హెల్త్ ను ఈ ఏడాది యోగా దినోత్సవ థీమ్‌గా తీసుకున్నారు. "జూన్ 21న నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలి. ప్రధాని వస్తున్న ఈ కార్యక్రమాన్ని అద్భుతంగా నిర్వహించడంతో పాటు..రాష్ట్రంలో యోగా అభ్యాసానికి ఇది నాంది పలకాలి. రాష్ట్రంలో ప్రతి ఒక్కరినీ ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేయాలి. కనీసం రెండు కోట్లమందికి ఈ కార్యక్రమం చేరాలి. "యోగాంధ్ర2025 థీమ్‌తో రాష్ట్రంలో ప్రచారం చేపట్టాలి. దీని కోసం ప్రజలను సన్నద్ధం చేసేందుకు ఈనెల 21 నుంచి జూన్ 21 వరకు యోగా మంత్ పాటించాలి. ఈ నెల రోజులు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో యోగా ప్రాక్టీస్ జరగాలి. దీని కోసం ప్రైవేటు వ్యక్తులు, శిక్షకులు, యోగా అసోసియేషన్లు, నిపుణులను భాగస్వాములను చేయాలి. నెలరోజుల పాటు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విధానంలో ప్రజలకు యోగా పై శిక్షణ ఇవ్వాలి. నెల రోజుల శిక్షణ పూర్తి చేసుకున్న వారిని గుర్తిస్తూ సర్టిఫికెట్ ఇవ్వాలి. రాష్ట్రంలో గ్రామ,వార్డు సచివాలయాల ద్వారా యోగా డేలో పాల్గొనే అంశంపై ప్రజల నుంచి రిజిస్ట్రేషన్లు తీసుకోవాలి. అదే విధంగా రాష్ట్రంలోని స్కూళ్లు, కాలేజీల విద్యార్థులను ఈ కార్యక్రమంలో భాగస్వాముల్ని చేయాలి. యోగా అనేది ప్రాథమిక బాధ్యత అనేలా ప్రతిఒక్కరూ భావించాలి. యోగా డే అనంతరం కూడా రాష్ట్రంలో యోగా సాధన ఒక వ్యాపకంగా మారాలి. రాష్ట్రంలో ప్రతి చోటా యోగాపై నెలరోజుల పాటు విస్తృత చర్చ జరగాలి.

# హస్తకళల ఆకృతులు ఉట్టిపడేలా లేపాక్షి ఆధునీకరణ

### - జౌళి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్ పి సిసోడియా



కార్యాలయంలో స్కూల్ ఆఫ్‌ప్లానింగ్ ప్రతినిధులతో ఆర్ పి సిసోడియా

**విజయవాడ,మే16,ప్రభాతవార్తప్రతినిధి:** హస్తకళల ఆకృతులు ఉట్టిపడేలా లేపాక్షి విక్రయ కేంద్రాలను ఆధునీకరించనున్నట్టు చేనేత జౌళి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్ పి సిసోడియా తెలిపారు. సాంప్రదాయకతకు పెద్దపీట వేస్తూనే ఆధునిక షోరూమ్ లకు రూపకల్పన చేస్తున్నామని. ఈ క్రమంలో స్కూల్ ఆఫ్ ప్లానింగ్ తో ఒప్పందం చేసుకున్నామని వివరించారు. శుక్రవారం విజయవాడ లేపాక్షి కేంద్ర కార్యాలయంలో స్కూల్ ఆఫ్ ప్లానింగ్ ప్రతినిధులతో కలిసి వివిధ షోరూమ్ ల నూతన డిజైన్లను పరిశీలించారు. ప్రత్యేకించి దేశ రాజధాని ఢిల్లీలో ఏర్పాటు చేస్తున్న నూతన షోరూమ్ డిజైన్లను పరిశీలించి పలు సూచనలు చేసారు. ఆంధ్రప్రదేశ్ చరిత్ర, హస్తకళలు, చేనేత సౌరభాలు, తెలుగు దనం ఉట్టి పడేలా షోరూమ్ రూపుదిద్దుకోవాలన్నారు. మరోవైపు రాజమండ్రి ఎయిర్ పోర్టులో ఏర్పాటు చేయనున్న షోరూమ్ డిజైన్లను కూడా సిసోడియా పరిశీలించారు. తిరుపతి షోరూమ్ నిర్మాణంపై కూడా ఈ సమావేశంలో చర్చించారు.ప్రతి షోరూమ్ లాభాల బాటలో పయనించాలి సంస్థ పరంగా చూసినప్పుడు లేపాక్షి సంస్థ లాభాలలో ఉన్నప్పటికీ, ప్రదర్శన శాలల వారిగా పరిశీలిస్తే కొన్ని చోట్ల నష్టాలు ఉన్నాయని సిసోడియా గుర్తించారు. ఈ నేపథ్యంలో ప్రత్యేకించి షోరూమ్ మేనేజర్లతో సమావేశం నిర్వహించారు. షోరూమ్ ల వారిగా లాభ నష్టాలను పరిశీలించిన సిసోడియా, నష్టాలలో ఉన్న షోరూమ్‌ల పనితీరును లోతుగా పరిశీలించి సూచనలు చేసారు. ఉత్పత్తుల పరంగా మార్పు లేనప్పుడు అమ్మకాల పరంగా ఎందుకు వెనకడుగు పడుతుందని ప్రశ్నించారు. షోరూమ్ ల ఆధునీకరణ, సీజన్ లవారి విక్రయాలు, ఇతర సమస్యలను సిసోడియా దృష్టికి తీసుకువచ్చారు. ప్రతి సమస్యకు పరిష్కారం ఉంటుందని అన్ని షోరూమ్ లు తప్పని సరిగా లాభాల బాటలో పయనించ వలసిందేనని హెచ్చరించారు. తాను వ్యక్తిగతంగా రాష్ట్రంలోని అన్ని షోరూమ్ లను సందర్శిస్తానన్నారు. షోరూమ్ ను సందర్శించి కళాకృతుల పరిశీలన తొలుత సిసోడియా లేపాక్షి కేంద్ర కార్యాలయం ఆవరణలో ఉన్న ప్రధాన ప్రదర్శన కేంద్రాన్ని సందర్శించారు. అక్కడి విభిన్న కళాకృతులను పరిశీలించారు. సంస్థ ఎండి విశ్వ అయా కళాకృతులు దేశంలోని ఏ ప్రాంతంలో రూపుదిద్దుకున్నాయి, వాటిని రూపొందించిన కళాకారులు ఏవరు వంటి విషయాలను ప్రత్యేక ప్రధాన కార్యదర్శికి వివరించారు. ఈ సందర్భంగా సిసోడియా మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఉన్న హస్త కళాకృతులు అన్నింటినీ లేపాక్షి షోరూమ్ లలో అందుబాటులో ఉంచాలన్నారు. మార్కెటింగ్‌కు అందమైన ప్యాకింగ్ అవసరమన్నారు.



# రేపు 101 రాకెట్ ప్రయోగం

### - ఇస్రో ఛైర్మన్ నారాయణన్

**తిరుమల,మే 16ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీహరి కోటలో ప్రారంభమైన ఇస్రో 62ఏళ్ళలో 63వ పిఎస్ఎల్‌విని ప్రయోగించనుందని, ఈనెల 18వతేదీ ఆదివారం 101 రాకెట్ ప్రయోగాన్ని చేపట్టనున్నామని ఇస్రో ఛైర్మన్ నారాయణన్ తెలిపారు. పిఎస్ఎల్‌వి సి 61 భూమి పరిశీలించేందుకు ఉపగ్రహాన్ని గగనతలంలోకి తీసుకెళ్లనుందని చెప్పారు. 63వ పిఎస్ఎల్‌విని ప్రయోగించనున్నామని ఆయన ఆనందంగా తెలిపారు. ఇస్రో ఛైర్మన్ నారాయణన్ శాస్త్రవేత్తలతో కలసి శుక్రవారం ఉదయం తిరుమలకు వచ్చారు. నమూనా ఉపగ్రహాన్ని ఆలయంలోనికి తీసుకెళ్ళి శ్రీవారి పాదాలచెంత ఉంచి ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారిఆశీస్సు లందుకుని ఉపగ్రహం ప్రయోగం విజయవంతం కావాలని వేడుకున్నారు. టిటిడి అదనపు ఇఒ వెంకయ్య చౌదరి,ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, పేష్కార్ రామకృష్ణ ఆయనకు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

# మొబైల్‌లోనే 'రేషన్ కార్డు అప్‌డేట్స్'

### దరఖాస్తు స్టేటస్ ఎంత వరకు వచ్చిందో తెలుసుకొనే సదుపాయం

**విజయవాడ,మే16,ప్రభాతవార్తప్రతినిధి:** పౌరసరఫరాల వ్యవస్థ పునరుద్ధరణ మొదలుకుని వాట్సప్ గవర్నన్స్ ద్వారా కూటమి ప్రభుత్వం ప్రజా సేవల్లో భాగంగా మరో నిర్ణయం తీసుకుంది.. ఈ నేపథ్యంలో నూతన రేషన్ కార్డుల దరఖాస్తు, పరిశీలన ప్రక్రియ ఊపందుకుంది. మీరు రేషన్ కార్డుకు దరఖాస్తు చేసి ఉంటే, ఆ ప్రక్రియ ఎక్కడి వరకు వచ్చిందో మొబైల్ ద్వారానే తెలుసుకునే అవకాశం ఉంది. రాష్ట్ర వ్యాప్తంగా కొత్త రేషన్ కార్డుల కోసం సచివాలయాల్లో దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైంది. దరఖాస్తులను మూడు స్థాయిల్లో పరిశీలించిన తర్వాత కొత్త కార్డులు జారీ చేస్తారు. ఈ కేవైసీ, వీఆర్వో, తహసీల్దార్ ఇలా మూడు చోట్ల దరఖాస్తులు ఫిల్టర్ చేసి అర్హులకు మాత్రమే అందించనున్నారు.వార్డు, గ్రామ సచివాలయాల్లో వారం రోజులుగా రేషన్ కార్డుల దరఖాస్తుల స్వీకరణ కొనసాగుతోంది. మే 7న ప్రారంభమైన ఈ ప్రక్రియ జూన్ 7 వరకు నెల రోజుల పాటు జరగనుంది. కొత్త కార్డులతో పాటు పాత వాటిలో కుటుంబ సభ్యుల పేర్ల మార్పులు, చేర్పులకూ ప్రభుత్వం అవకాశం కల్పించింది. కొన్నాళ్లుగా కొత్త రేషన్ కార్డుల జారీ లేకపోవడంతో కూటమి ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకుంటున్నారు. కార్డులు అందక ఏళ్ల తరబడి అవస్థలు పడుతున్న కుటుంబాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో గ్రామ, వార్డు సచివాలయాలు కళకళలాడుతున్నాయి. ఈ కేవైసీ, వీఆర్వో, తహసీల్దార్ ఇలా మూడు చోట్ల రేషన్ కార్డుల దరఖాస్తుల పరిశీలనకు దాదాపు 21 రోజుల సమయం పడుతుంది. ఈ క్రమంలో దరఖాస్తు అప్ డేట్స్ ఆన్‌లైన్‌లో చూసుకునే వెసులుబాటును ప్రభుత్వం కల్పించింది.

# జూన్ కల్లా హంద్రీ-నీవా పనులు పూర్తి చేయాలి

### - మంత్రి నిమ్మల రామానాయుడు

**వి.కోట, మే 16 ప్రభాతవార్త :** హంద్రీ-నీవా పనులను జూన్ నెలాఖరులోగా పూర్తి చేయాలని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామా నాయుడు ఆదేశిం ారు. మండలంలోని దాసార్లపల్లి వద్ద హంద్రీ-నీవా కాలువల పనులను మంత్రి ఎమ్మెల్యే అమరనాథరెడ్డితో కలసి పరిశీలించారు. పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. పనుల నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు. గత వైకాపా పాలనలో ప్రభుత్వం హంద్రీ-నీవా కాలువలపై స్టంట్ వేసిందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర వన్నియకుల క్షత్రియ కార్పొరేషన్ ఛైర్మన్ సిఆర్ రాజన్, జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, నేతలు రామ చంద్రనాయుడు, రంగనాథ్, రాంబాబు, నారాయణస్వామి, శబరీష్, సోమశేఖర్,ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.

# అనంతపురంలో మంత్రి లోకేష్‌కు ఘన స్వాగతం



అనంతపురం సర్కిల్‌లో మంత్రి లోకేష్‌కు స్వాగతం పలుకుతున్న టిడిపి కార్యకర్తలు

**అనంతపురం, మే 16 ప్రభాతవార్తబ్యూరో** అనంతపురం జిల్లాలో రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మూడు రోజుల పాటు పర్యటించేలా ముందస్తు ఏర్పాట్లు చేసినప్పటికీ శనివారం రోజు జరిగే కార్యక్రమాల్లో పాల్గొనకుండానే శుక్రవారం మధ్యాహ్నం ఢిల్లీ వెళ్ళిపోయారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో మంత్రి నారా లోకేష్ కలిసేందుకు శనివారం అపాయింట్మెంట్ కుదరడంతో అనంతపురంలో ఆయన కార్యక్రమాలు వాయిదా పడినట్టు తెలుస్తోంది. ప్రధాని మంత్రి అపాయింట్మెంట్ ఖరారు కావడంతో మధ్యలో మంత్రి లోకేష్ పర్యటన ముగిసినట్లు అయింది. నిన్నటి రోజు (గురువారం) గుంతకల్లు నియోజకవర్గంలో టీడీపీ కార్యకర్తల సమావేశంలో మంత్రి నారాలోకేష్ పాల్గొని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. శుక్రవారం ఉదయం గుత్తిలోని బేతపల్లిలో ప్రజా దర్బార్‌లో పాల్గొని ప్రజల కష్ట నష్టాలు విని వారి ఫిర్యాదును స్వీకరించారు. ఆ తర్వాత అనంతపురం జిల్లా గుత్తి మండలంలో రెన్యూ విద్యుత్ కాంప్లెక్స్‌కు మంత్రిలో భూమి పూజ చేశారు. 2,300 ఎకరాల్లో రూ.22 వేల కోట్లతో రెన్యూవబుల్ ఎనర్జీ కాంప్లెక్స్‌కు భూమి పూజ చేసిన తర్వాత మంత్రి నారాలోకేష్ అనంతపురం జిల్లా కేంద్రానికి చేరుకున్నారు. తపోవనం సర్కిల్లో మంత్రి లోకేష్‌కు టిడిపి నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతపురంలోని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు కుమార్తె వివాహ వేడుకకు మంత్రి నారా లోకేష్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# మాజీ సిఎం జగన్‌రెడ్డికి జైలు జీవితం తప్పదు

### -పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిలకూ కారగారమే -మంత్రి మండిపల్లి ఫైర్

**చౌడేపల్లి, మే 16 ప్రభాతవార్త :** రాష్ట్రంలో అవినీతికి తెరలేపి ప్రజలను అన్ని విదాలా దోచుకొన్న మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి, అతని అనుచరుల్లో ముఖ్యులైన మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపి మిథున్‌రెడ్డిలకు జైలు జీవితం తప్పదని రాష్ట్ర రవాణాశాఖ, జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అన్నారు. మండలంలోని గడ్డంవారిపల్లి పంచాయతీ తెల్లనీళ్ళపల్లి, బోయకొండ గంగాపురంలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాజీ సిఎం వైఎస్.జగన్మోహన్‌రెడ్డిపై ఫైర్ అయ్యారు. రాష్ట్ర ప్రజలను కష్టాలకు గురిచేసి అక్రమ కేసులు బనాయించిన ఘనత మాజీ సిఎం జగన్‌రెడ్డికి దక్కిందన్నారు. రైతులు, కార్మికుల ఉసురు తగిలి ప్రభుత్వం నుంచి వైదొలిగారన్నారు. పేదల, ఇనామ్, అటవీ, ప్రభుత్వ భూములను ఎవరు దోచుకొన్నారో ప్రజలందరికీ తెలుసన్నారు. అటవీ భూమిలో భవంతులు నిర్మించుకొన్నారనీ, ఎస్సీ, ఎస్టీ తాండాలకు రోడ్డు సైతం వేయకుండా తమ గెస్ట్‌హౌస్‌ల వద్దకు వేసుకొన్న విషయం అందరికీ తెలిసిందే అన్నారు. లక్షలాది మంది పేదల ప్రాణాలతో ఆడుకొన్న లిక్కర్ విషయాన్ని ప్రజలు మరచిపోలేదన్నారు. రాష్ట్రంలో మిథున్‌రెడ్డి, రాజ్‌కసిరెడ్డిలు డిస్టలీస్‌ను వారి ఆధీనంలో పెట్టుకొని కోట్లాది రూపాయలు దండుకొన్నారని ఆరోపించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజల పక్షాన నిలబడి గత ఐదేళ్ళల్లో వారు చేసిన అవినీతి భాగోతాలను వెలికి తీస్తున్నారన్నారు. తప్పుచేసిన వారందరినీ చట్టం పరిధిలోకి తీసుకొచ్చి ఊచలు లెక్కింపజేసే రోజులు ముందున్నాయన్నారు.

# 19న ఆగస్టునెల ఆర్జితసేవల టిక్కెట్లు విడుదల

### - ఆన్‌లైన్‌లో వెంకన్న దర్శనాలకు టిటిడి సిద్ధం

**తిరుమల,మే 16ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనాలకు సంబంధించి తిరుమల తిరుపతి దేవస్థానం రానున్న ఆగస్టునెలకు సంబంధించి ఆన్‌లైన్ టిక్కెట్లు ఈనెల 19వతేదీ నుండి 24వరకు విడుదల చేయనుంది. ఆగస్టునెలకోటాను 19వతేదీ ఉదయం 10గంటలకు విడుదల చేసేలా టిటిడి ఐటి విభాగం ఏర్పాట్లుచేసింది. ఆర్జిత సేవాటిక్కెట్లు ఎలక్ట్రానిక్ డిప్ కోసం 21వతేదీ బుధవారం ఉదయం 10గంటలకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు. ఈ టిక్కెట్లు పొందిన భక్తులు మేనెల 21వతేదీ నుండి 23వతేదీ మధ్యాహ్నం 12గంటల లోపు లక్కీడిప్‌ద్వారా టిక్కెట్లు పొందిన భక్తులు నగదు చెల్లించి టిక్కెట్లు అందుకోవచ్చు. ఇక ఆర్జితసేవా కల్యాణం, ఊంజల్‌సేవ, ఆర్జితబ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకరణ సేవల టిక్కెట్లు తిరుమల తిరుపతి దేవస్థానం ఈనెల 22వతేదీ ఉదయం 10గంటలకు విడుదల చేస్తారు. వర్చువల్ సేవల టిక్కెట్లు 22న మధ్యాహ్నం 3గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. ఆగస్టునెల అంగప్రదక్షణ టోకెన్లను 23వతేదీ ఉదయం 10గంటలకు విడుదల చేస్తోంది. రోజువారీగా (శుక్రవారం తప్ప)750 టోకెన్లను ఆన్‌లైన్‌లోనే విడుదల చేస్తున్న విషయం విదితమే. ఇదిలా ఉండగా శ్రీవాణి టిక్కెట్లు ఆన్‌లైన్‌లో 23వతేదీ ఉదయం 11గంటలకు విడుదల చేస్తారు. 300 రూపాయలు ఎస్ఇడి టిక్కెట్లు కోటా 24వతేదీ ఉదయం 10గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. దివ్యాంగులు, వృద్ధుల కోటా 23న 3గంటలకు,24న గదుల కోటా విడుదలచేస్తారు. 29న శ్రీవారి సేవా కోటా విడుదలవుతుంది. టిక్కెట్లను ఆన్‌లైన్‌లో టిటిదేవస్థానమ్స్. ఎపి. జిఒవి.ఇనవెబ్‌సైట్‌లోబుక్‌చేసుకోవాలన్నారు.

# సీమలో రైల్వే ఇన్‌స్టిట్యూట్‌లకు త్వరలో ఎన్నికలు

**గుంతకల్లు రైల్వే,మే 16,ప్రభాతవార్త** రాయలసీమ జిల్లాల పరిధిలోని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలో కాలవ్యవధి పూర్తయిన రైల్వే ఇన్‌స్టిట్యూట్‌లకు త్వరలో ఎన్నికలు నిర్వహించేందుకు డివిజన్ అధికార యంత్రాంగం చర్యలు చేపట్టింది. భారతీయ రైల్వే ఎస్టాబ్లిష్‌మెంట్ మ్యానువల్,నియమావళి మేరకు రైల్వే ఇన్‌స్టిట్యూట్ పాలక మండలిలకు ఆయా రైల్వే ఇన్‌స్టిట్యూట్ సభ్యులు ప్రతి రెండేళ్లకు ఒకసారి రహస్య బ్యాలెట్ పద్దతిలో మేనేజింగ్ కమిటీలను ఎన్నుకుంటారు. రాయలసీమలో దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలో పాకాల,గుత్తి, రేణిగుంట,నందలూరు,కడప,గుంతకల్లు,డోన్,ం ాయచూర్‌లలో రైల్వే ఇన్‌స్టిట్యూట్‌లు ఉన్నాయి. వీటిలో గుంతకల్లు,రాయచూరు,గుత్తి రైల్వే ఇన్‌స్టిట్యూట్‌లకు ఈ ఏడాది మార్చి 10న,నందలూరు రైల్వే ఇన్‌స్టిట్యూట్‌కు మార్చి5న,పాకాల,కడపలకు మార్చి 15న పాలక మండలిలకు నిర్ణీత రెండేళ్ల కాలవ్యవధి పూర్తి అయిపోయింది.(డోన్ రైల్వే ఇన్‌స్టిట్యూట్ రైల్వే యాజమాన్యం ఆధీనంలో కొనసాగుతుంది.) దీంతో నిర్ణీత కాలవ్యవధి పూర్తయిన రైల్వే ఇన్‌స్టిట్యూట్‌లకు అపద్ధార్మిక(కేర్ టేకర్) కమిటీలను రైల్వే యాజమాన్యం నియమించింది.

# బిఐఎస్ నేతృత్వంలో విజయవంతంగా మనక్ సంవాద్




**విజయవాడ, మే 16, ప్రభాతవార్త :** విజయవాడ బిఐఎస్ నేతృత్వంలో మనక్ సంవాద్ కార్యక్రమం శుక్రవారం విజయవాడలోని కార్యాలయంలో విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారత ప్రమాణాల బ్యూరో బిఐఎస్ శాస్త్రవేత్త ఇ/ డైరెక్టర్ అండ్ హెడ్ ప్రేమ్ సజాని క్వాలిటీ కంట్రోల్ ఆర్డర్స్ పాటించడానికి భారతీయ ప్రమాణాలను నిర్వహించాల్సిన అవసరం తెలిపారు. లైసెన్స్ మరియు సర్టిఫికేషన్ కోసం బిఐఎస్ యొక్క డిజిటల్ ప్లాట్‌ఫాం అయిన మనక్ ఆన్‌లైన్ యొక్క ఇంటరాక్టివ్ ప్రదర్శన, సైంటిస్ట్ సి/ డిప్యూటి డైరెక్టర్ డి వివేక్ వర్ధన్ రెడ్డి లైసెన్స్ నిర్వహణ, ఉత్పత్తి ప్రక్రియలను ఎలా సమర్థంగా నిర్వహించాలో వివరించారు. బిఐఎస్ కేర్‌యాప్ గురించి వివరించారు. కార్యక్రమంలో పాల్గొన్న అంతర్దృష్టులకు పరిశ్రమ ప్రతినిధులు తమ ప్రశంసలతో పాటు మద్దతు నందిస్తామని హామీ ఇచ్చారు. కొత్తగా ధృవకరించిన పరిశ్రమలకు బిఐఎస్ లైసెన్స్ కాపీని బిఐఎస్ అధికారులు జారీ చేశారు. ఈ సర్టిఫికేషన్ పొందడం ద్వారా తయారీదారులు వారు తయారు చేసిన ఉత్పత్తులపై ఐఎస్ మార్కును ఉపయోగించడానికి ప్రామాణికరించబడతారని బిఐఎస్ అధికారులు తెలిపారు. కార్యక్రమంలో బిఐఎస్ అధికారి డి కృష్ణవీర్ వర్మ తదితర ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# విడదల రజిని పాస్‌పోర్ట్ రెన్యువల్ చేయండి:హైకోర్టు

**విజయవాడ మే 16 ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాంగ్రెస్‌పార్టీనేత, మాజీమంత్రి విడదల రజిని పాస్‌పోర్టును రెన్యువల్ చేయాలని విజయవాడ ప్రాంతీయ పాస్‌పోర్టు అధికారిని హైకోర్టు ఆదేశించింది. రజినిపై నమోదైన కేసులు విచారణ దశలో ఉన్నాయని, ఇంకా అభియోగపత్రాలు దాఖలు చేయలేదని గుర్తుచేసింది. న

# లేపాక్షి ఆలయ ముఖ చిత్రంతో పోస్టల్ కార్డు విడుదల




**లేపాక్షి, మే 16 ప్రభాతవార్త** లేపాక్షి వీరభద్రస్వామి ఆలయ ముఖచిత్రంతో పోస్టల్ కార్డు, నంది చిత్రంతో స్టాంపును ఏపీ చీఫ్ మాస్టర్ జనరల్ ప్రకాష్, కర్నూల్ రీజినల్ పోస్ట్ మాస్టర్ జనరల్ ఉపేందర్ శుక్రవారం విడుదల చేశారు. హిందూపురం పోస్టల్ డివిజనల్ అధికారి విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. లేపాక్షి ఆలయం ముఖ చిత్రం దేశవ్యాప్తంగా పోస్ట్ కార్డు ద్వారా గుర్తింపబడిందన్నారు. అదేవిధంగా నంది విగ్రహం స్టాంపింగ్‌లో పొందుపరచడం జరిగిందన్నారు. అనంతరం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రపంచంలోనే భారతీయ పోస్టల్ సర్వీస్ అతి పెద్దదన్నారు. ఈ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులు, పోస్టల్ గొప్పతనాన్ని ప్రజలకు తెలియపరచాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు. ప్రజలకు పోస్టల్ శాఖను మరింత చేరువ చేయాల్సిన బాధ్యత కూడా ఉద్యోగులపై వుందన్నారు. పోస్టల్ బ్యాంకుల ద్వారా ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం పోస్టల్ ఉద్యోగులకు వున్నదని పేర్కొన్నారు. అనంతరం లేపాక్షి ఆలయ ముఖచిత్రంతో పోస్టల్ కార్డును, నంది చిత్రంతో స్టాంపును వారు విడుదల చేశారు.

# దుర్గమ్మ ఆలయంలో ఆగమోక్తంగా హోమాలు

**ఇంద్రకీలాద్రి, మే 16, ప్రభాతవార్త** అమ్మలగన్నమ్మ బెజవాడ కనకదుర్గమ్మవారి ఆలయంలో సంకటహర చతుర్థి సందర్భంగా శుక్రవారం నాడు శ్రీ గణపతి హోమం ఆగమోక్తంగా నిర్వహించారు. ముందుగా శ్రీ గణేశునికి పంచామృతాభిషేకాదులు, మంత్రసహిత పూజాదికాలు నిర్వహించి వర్ణమయ పుష్పాలంకరణ చేసిన అనంతరం ధూప, దీప నైవేద్యాదులను సమర్పించారు. భక్తులకు తీర్ధ ప్రసాద వితరణ చేశారు. ఇఒ వికె శీనా నాయక్, పండితులు, అర్చకస్వాములు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. దుర్గమ్మవారి ఆలయంలో శుక్రవారం నాడు మూలానక్షత్రం సందర్భంగా శ్రీ సరస్వతి యాగం నిర్వహించారు. విద్యార్థులందరికి శ్రీ సరస్వతి మాత అనుగ్రహం లభించాలని, లోకసంక్షేమార్ధం జరిపిన ఈ యాగం అనంతరం పూర్ణాహుతులు నిర్వహించారు. ఇఒ వికె శీనా నాయక్, పండితులు, అర్చకస్వాములు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నా దేశసైనికులకు 'మేముసైతం'! - తిరుపతిలో సంఘీభావంగా తిరంగా ర్యాలీ




**తిరుపతి,మే 16ప్రభాతవార్తప్రతినిధి:** భారతదేశంలో 140మంది కోట్లప్రజలు భద్రతతో ,ప్రశాంతంగా ఉండటం వెనుక దేశసరిహద్దుల్లో మన సైనికులు ప్రాణాలను ఫణంగా పెట్టి రక్షిస్తుండటమేనని పలువురు వక్తలు, ప్రజాసంఘాలు, రాజకీయనేతలు తెలిపారు. దేశప్రజలను రక్షిస్తున్న సైనికులకు 140కోట్లమంది భారీతీయులు ప్రాంత, కుల,మతాలకు అతీతంగా "భారతదేశం అంతా మీ వెంటే"అంటూ తిరంగా ర్యాలీ ద్వారా దేశవ్యాప్తంగా సంఘీభావం తెలిపింది. శుక్రవారం ఉదయం తిరుపతిలో బిజెపి జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్, బిజెపి నాయకులు భానుప్రకాశ్‌రెడ్డి, నవీన్‌కుమార్‌రెడ్డి, గుండాల గోపీనాథరెడ్డి, పృథ్వీరెడ్డి, మాజీ సైనికులు, మైనార్టీలు, ప్రజాసంఘాలు, మహిళలు పాల్గొని భారీ తిరంగార్యాలీ నిర్వహించారు. ప్రధాని మోదీ నాయకత్వంలో ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే ఏ దేశాన్నయినా భారతదేశం ఉపేక్షించదని ఆపరేషన్ సింధూర్ ద్వారా ప్రపంచ దేశాలకు ఓహెచ్చరిక చేశారన్నారు. ఆపరేషన్ సింధూర్‌లో అమరవీరులైన భారత జవాన్లకు జోహార్లు..అమర్‌రహే అంటూ శ్రద్ధాంజలి ఘటించారు. ఆపరేషన్ సింధూర్‌తో ఆడపడుచుల నుదుటున పసుపుకుంకుమ చెరిపేసిన పాక్ ప్రేరిపత ఉగ్రవాదులను మట్టికరిపించి ప్రపంచదేశాలకు భారత సైనికుల సత్తాను చాటారని, అంతటి వీరులకు దేశం అంతా వెంట ఉంటుందని అన్నారు. ఈ భారీ ప్రదర్శన ఎంఆర్‌పల్లి కూడలి నుండి అన్నమయ్యవిగ్రహం కూడలి వరకు సాగింది.

# 17న విజయవాడలో పారిశ్రామికదారుల సెమినార్

**విజయవాడ, మే 16, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెట్టుబడులు పెంచే లక్ష్యంతో ఏపి ఎంఎస్ఎంఇ ఆద్వర్యంలో బిల్డింగ్ ఫైనాన్షియల్ డిసిప్లిన్ అండ్ బిజినెస్ వాల్యూ ఇన్ ఎంఎస్ఎంఇ అంశంపై ఈనెల 17న విజయవాడలోని ఏపి ఎంఎస్ఎంఇ ఇండస్ట్రీస్ లో సెమినార్ నిర్వహిస్తున్నట్లు ఏపి ఎంఎస్ఎంఇ గౌరవాధ్యక్షుడు బాయన వెంకట్రావ్ తెలిపారు. శుక్రవారం విజయవాడలోని ఎంఎస్ఎంఇ కార్యాలయంలో మీడియాతో ఆయన మాట్లాడుతూ పరిశ్రమల ఆర్థిక ప్రక్రియ క్రమబద్ధీకరణ, అభివృద్ధి, పరిశ్రమల ఏర్పాటుకు ప్రఖ్యాత నిపుణులతో నిర్వహించే ఈ సెమినార్లో నూతనంగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏపిలో పరిశ్రమలను నిర్మాణానికి, అభివృద్ధికై అనేక ప్రాంతాల్లో క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్ సెంట్రల్ గవర్నమెంట్ నుండి స్టేట్ గవర్నమెంట్ అభివృద్ధికి పెద్ద పీట వేస్తున్నారన్నారు. ఈ తరుణంలో ఇండస్ట్రియలిస్టులంతా ఫైనాన్షియల్‌గా స్ట్రాంగ్‌గా, ఏవిధమైన బ్యాంకు సదుపాయాలు, సెంట్రల్ గవర్నమెంట్ స్టేట్మెంట్ యొక్క రాయితీలు, ఆర్థికపరమైన క్రమబద్ధీకరణ గురించి తెలుసుకునేందుకు పారిశ్రామికులను సమాయత్తపరిచాలన్నారు.

# దివ్యాంగులకు గుర్తింపు కార్డులు - మంత్రి డా.డోలా బాల వీరాంజనేయ స్వామి

### - మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ తో సదరం స్లాట్ బుకింగ్ - స్లాట్ బుకింగ్ రోజు నుంచి నెల రోజుల్లో సదరం సర్టిఫికెట్లు



**విజయవాడ,మే16,ప్రభాతవార్తప్రతినిధి:** దివ్యాంగులకు గుర్తింపు కార్డులు అందజేసేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అందులో భాగంగా రాష్ట్రంలో దివ్యాంగులకు గుర్తింపు కార్డుల జారీకి అవసరమైన చర్యలు చేపట్టాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అధికారులను ఆదేశించారు. శుక్రవారం అమరావతి వెలగపూడి సచివాలయంలో దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమంపై సంబందిత అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. సదరం సర్టిఫికెట్లు, పిఎంజెవై పవందన వయోవృద్ధుల హెల్త్ స్కీమ్ పై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ..గ్రామ సచివాలయాలు, మీసేవ కేంద్రాలతో పాటు మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా సదరం స్లాట్ బుకింగ్ కి చర్యలు చేపట్టాలి. స్లాట్ బుకింగ్ చేసుకున్న రోజు నుంచి నెల రోజుల లోపు సదరం సర్టిఫికెట్లు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలి. సుదూర ప్రాంతాలు, గిరిజన తండాల నుంచి వచ్చే దివ్యాంగులకు ఇబ్బందులు లేకుండా సదరం క్యాంపులు నిర్వహించాలి. దివ్యాంగులకు గుర్తింపు కార్డులు అందజేసేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ గుర్తింపు కార్డులో అంగవైకల్య శాతం, దివ్యాంగుల వివరాలు ఉంటాయి. గుర్తింపు కార్డులు తయారీ, జారీ చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టాలి. 70 ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరికీ శిలీరిత్రివందన స్కీమ్ ద్వారా రూ.5 లక్షల ఉచిత వైద్యం అందిస్తామని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి తెలిపారు.

# నకిలీ విత్తన వ్యాపారులపై ఉక్కుపాదం



## వ్యవసాయ, పోలీసు విభాగాలు ఉమ్మడిగా దాడులు చేయాలి

## కలెక్టర్లు, ఎస్పీల, కమిషనర్లతో మాట్లాడాలని

## ప్రభుత్వ ప్రధానకార్యదర్శిని ఆదేశించిన సీఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, మే 16:** వానాకాలం పంటల సాగుకు సన్నద్ధంగా ఉండాలని వ్యవసాయ శాఖ అధికారులను ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. అన్ని జిల్లాల్లో సాగు విస్తీర్ణానికి సరిపడేన్ని విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. నకిలీ విత్తనాలు, రైతులను మోసం చేసే కంపెనీలు వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి హెచ్చరించారు. నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయించే వ్యాపారులపై ఉక్కుపాదం మోపాలని సీఎం అధికారులను ఆదేశించారు. శుక్రవారం సచివాలయంలో వ్యవసాయ శాఖ అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వానాకాలం పంటల సాగుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. కల్తీ, నకిలీ విత్తనాల దందాను అరికట్టేందుకు అన్ని జిల్లాల్లో కలెక్టర్లు, పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. జిల్లాల వారీగా వ్యవసాయ శాఖ, పోలీస్ విభాగం సంయుక్తంగా టాస్క్ ఫోర్స్ దాడులు నిర్వహించాలని, రాష్ట్ర సరిహద్దులు అన్ని చోట్ల టాస్క్‌ఫోర్స్ నిఘా ఉంచాలని చెప్పారు. రైతులను మోసం చేసే వారిపై కఠినంగా వ్యవహరించాలని అధికారులను సీఎం హెచ్చరించారు. ఎవరెవరు కల్తీ విత్తనాలు విక్రయిస్తున్నారు, ఎక్కడ నిల్వలున్నాయి? ఎక్కడ నుంచి రవాణా అవుతున్నాయనే వివరాలన్నీ అధికారులకు సమాచారం ఉందని, వారిని ఉపేక్షించకుండా చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని అన్నారు. నకిలీ దందా చేసే వ్యాపారులపై పీడీ యాక్ట్ కేసులు పెట్టాలన్నారు. విత్తనాలు, ఎరువులకు సంబంధించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, పోలీస్ కమిషనర్లతో మాట్లాడాలని సీఎస్ రామకృష్ణారావును సీఎం ఆదేశించారు. ఇప్పటికే అన్ని జిల్లాల్లో సరిపడే విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉన్నాయని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఈ సీజన్లో పత్తి సాగు విస్తీర్ణం ఎక్కువగా ఉంటుందని, పత్తి విత్తనాలు డిమాండ్ ఉన్న అన్ని కంపెనీల విత్తనాలు మార్కెట్లో ఉన్నాయని చెప్పారు. ఎరువులు, విత్తనాల గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ముఖ్యమంత్రి రైతులకు భరోసానిచ్చారు. ఈసారి రుతుపవనాలు ముందే వస్తుండటంతో, రాష్ట్రంలోనూ వానలు ముందుగానే కురిసే అవకాశముందని వాతావరణ శాఖ చేసిన సూచనలను రైతులు గమనించాలన్నారు. అందుకు అనుకూలంగా సరైన అదనులో పంటలు వేసుకోవాలని, నకిలీ విత్తనాలు కొని మోసపోవద్దని రైతులను అప్రమత్తం చేశారు. ప్యాక్ట్ విత్తనాలు తప్ప లూజ్ విత్తనాలు కొనుగోలు చేయవద్దని, విత్తన పాకెట్లు కొనేటప్పుడు తప్పకుండా బిల్లును, పాకెట్లు పంట కాలం ముగిసేంత వరకు భద్రపరుచుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. నకిలీ కంపెనీలు, కల్తీ విత్తనాల బారిన పడి రైతులు మోసపోకుండా పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖను ఆదేశించారు. సీఎం వద్ద జరిగిన సమీక్ష సమావేశంలో సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఆర్థిక శాఖ ప్రధాన కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, వ్యవసాయశాఖ కార్యదర్శి రఘునందన్ రావు, వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపితో పాటు ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# 50 ఇంజినీరింగ్ కాలేజీల ఫీజులు తగ్గే అవకాశం!

## మళ్లీ కాలేజీ యాజమాన్యాలతో ఎఫ్‌ఆర్‌సి ముఖాముఖీ చర్చలు

### భారీగా ఫీజు పెంపు ప్రతిపాదన నేపథ్యంలో మళ్లీ చర్చలు

**హైదరాబాద్, మే 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల 2025-28 బ్లాక్ పిరియడ్ ట్యూషన్ ఫీజుల్లో మార్పులు జరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే రాష్ట్రంలోని ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల ట్యూషన్ ఫీజు నిర్ధారణ కోసం తెలంగాణ అడ్మిషన్ అండ్ ఫీజ్ రెగ్యులేటరీ కమిటీ(ఎఎఫ్‌ఆర్‌సీ) దరఖాస్తులను స్వీకరించింది.. కాలేజీ యాజమాన్యాలు సమర్పించిన ఆదాయ, వ్యయాలను పరిశీలించింది.. ముఖాముఖీ చర్చలు జరిపిన తరువాత ప్రభుత్వానికి ఏఎఫ్‌ఆర్‌సీ ట్యూషన్ ఫీజులపై ప్రతిపాదనలు పంపించింది. ప్రతిపాదనల్లో భాగంగా మినిమమ్ ఫీజును రూ. 45వేలుగా నిర్ణయించగా.. అత్యధికంగా రూ. 2.94 లక్షలుగా ప్రతిపాదించినట్లు తెలిసింది. ముఖాముఖి విచారణ అనంతరం రాష్ట్రంలోని సుమారు 157 ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలకు ఫీజులను ప్రతిపాదిస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించింది. ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో మంచి పేరున్న టాప్-20లోని కాలేజీలు.. ఇప్పటికే రూ. లక్షకి పైగా ఫీజు ఉన్న కాలేజీలు తమ ట్యూషన్ ఫీజును వంద శాతం పెంచాలని పేర్కొన్నాయి. కొన్ని కాలేజీలు 50 శాతం వరకు పెంచాలని పేర్కొంటు తమ ప్రతిపాదనలను ఏఎఫ్‌ఆర్‌సీకి సమర్పించాయి. 2025-26 విద్యా సంవత్సరం నుండి ప్రారంభమయ్యే మూడు సంవత్సరాల బ్లాక్ పీరియడ్‌కు 50 శాతం నుండి 100 శాతం వరకు ఫీజుల పెంపును కోరుతూ కాలేజీ యాజమాన్యాలు ఏఎఫ్‌ఆర్‌సీకి ప్రతిపాదనలు సమర్పించాయి. అందులో భాగంగా సిబిఐటి కాలేజీ తన ఫీజును సంవత్సరానికి రూ.1.65 లక్షల నుండి రూ.2.94 లక్షలకు పెంచాలని ప్రతిపాదించినట్టు తెలిసింది. ప్రస్తుతం కొనసాగుతున్న ఫీజుకి దాదాపు రెట్టింపు ప్రతిపాదన. ఏఎఫ్‌ఆర్‌సీకి ప్రతిపాదించిన ఫీజుల్లో ఇదే అత్యధిక ఫీజుగా తెలుస్తోంది. వీజేఐఈటీ ప్రస్తుతం సంవత్సరానికి రూ.1.35 లక్షల ఫీజు ఉండగా.. దానిని కాస్త రూ.2.84 లక్షలకు పెంపును ప్రతిపాదించింది. రాష్ట్రంలోని టాప్ 15 ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలల ప్రతిపాదనల ప్రకారం.. 5 కాలేజీలు ట్యూషన్ ఫీజును రూ.2 లక్షలకు పైగా ప్రతిపాదించగా.. మిగిలిన సంస్థలు సంవత్సరానికి రూ.1.50 లక్షల కంటే ఎక్కువ ఫీజును ప్రతిపాదించాయి. సుమారు 60 కళాశాలలు రూ.1 లక్ష నుండి రూ.2 లక్షల మధ్య ఫీజును కోరినట్టు తెలిసింది. కాలేజీ యాజమాన్యాలు సమర్పించిన ఆదాయం, వ్యయాల తుది ఆడిట్ స్టేట్‌మెంట్‌లు, బ్యాలెన్స్ షీట్‌లతోపాటు.. గత సంవత్సరాల అభివృద్ధి అవసరాలు, జీతాలు, మౌలిక సదుపాయాలపై చేసిన ఖర్చు వివరాల ఆధారంగా కాలేజీలకు ట్యూషన్ ఫీజులను ఏఎఫ్‌ఆర్‌సీ ప్రతిపాదించింది. అయితే ఏఎఫ్‌ఆర్‌సి కొన్ని కాలేజీలకు ప్రతిపాదించిన ఫీజులు అసాధారణంగా ఉన్నాయని ప్రభుత్వం భావించినట్టు తెలుస్తోంది. ప్రస్తుతం ఉన్న ఫీజు కంటే 100 శాతానికి మించి పెరిగిన కాలేజీల ఫీజులపై పునరాలోచన చేయాలని.. మరోసారి కాలేజీలు సమర్పించిన ఆడిట్ రిపోర్టులను పరిశీలించి ఫీజుల పెంపు ప్రతిపాదనలను సమర్పించాలని సూచించినట్టు తెలిసింది. ఈ నేపథ్యంలో సోమవారం తరువాత మరోసారి ఏఎఫ్‌ఆర్‌సి సమావేశమై సుమారు 50 కాలేజీలు సమర్పించిన ఆడిట్ రిపోర్టులను పరిశీలించడానికి కాలేజీలకు షెడ్యూల్‌ను జారీ చేసే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.




శుక్రవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న భువనగిరి ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

# తెలంగాణ మహిళల ఆత్మగౌరవం ఏం కాలేదు

## కోడిగుడ్డుపై ఈకలు పీకొద్దు: ఎంపి చామల

**హైదరాబాద్, మే 16, ప్రభాతవార్త:** రామప్పగుడి దగ్గర అత్యుత్సాహంతో ఎవరో మిస్‌వరల్డ్ పోటీదారు కాళ్లు కడిగి ఉండొచ్చు.. దానికి తెలంగాణ మహిళల ఆత్మగౌరవానికి ఏదో జరిగినట్లు కోడిగుడ్డు పైన ఈకలు పీకినట్లు బిఆర్ఎస్ రాజకీయం చేస్తున్నారని భువనగిరి ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ఆరో పించారు. శుక్రవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ కెటిఆర్ అనబడే సైకో రాము కల్లు తాగిన కోతులాగా మాట్లాడు తున్నాడని విమర్శించారు. తెలంగాణ మహిళ ల ఆత్మ గౌరవం ఏమైంది అంటూ సోనియాగాంధీ కి ట్వీట్ చేయడం ఏంటి అని నిలదీశారు.పదేండ్లు వాళ్ళ ఇంటి ఆడబిడ్డ గురించి తప్ప ఏ ఇంటి ఆడబిడ్డ గురించి మాట్లాడలేదు అని గుర్తుచేశారు. అలాంటి కేటిఆర్ మహిళల ఆత్మ గౌరవం గురించి మాట్లాడుతున్నాడని ఆయన విమర్శించారు. కలెక్టర్లతో కాళ్లు కడిగించుకున్న దౌర్భాగ్య పరిస్థితి మీది అని జగిత్యాల సంఘటనను గుర్తు చేసుకున్నారు. జనాన్ని తప్పుదోవ పట్టించాలని కేటిఆర్ రోజు ఎదో ఒకటి తప్పుడు ప్రచారం చేస్తుండని అన్నారు. బిఆర్ఎస్ అప్పుల పాలు చేసిన రాష్ట్రాన్ని గాడిలో పెట్టాలని సీఎం రేవంత్ రెడ్డి చూస్తుంటే ,కేటిఆర్ డిస్టర్బ్ చేస్తున్నాడని అన్నారు. .గతంలో దండుకున్న వందల కోట్ల రూపాయల తో కొన్ని యూట్యూబ్ చానల్స్‌తో కేటిఆర్ తప్పుడు ప్రకారం చేస్తున్నారు. మార్ఫింగ్ వీడియోలతో తప్పుడు ప్రచారం చేస్తున్నారు. కొండా సురేఖ ఏ సందర్భంలో మాట్లాడారో ఆమె సమాధానం చెప్పుకుంటారని అన్నారు.

### తెలంగాణ మహిళతో కాళ్లు కడిగించడం అవమానకరం: సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ

రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో మిస్ వరల్డ్ పోటీలు నిర్వహించడమే అవమానకరమైన విషయమని సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ విమర్శించారు. మిస్ వరల్డ్ పోటీదారులు వరంగల్ జిల్లా పర్యటన సందర్భంగా మొత్తం పూరి గుడిసెలు ధ్వంసం చేసి చిరు వ్యాపారులు లేకుండా చేసే కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం పాల్పడిం దన్నారు. అందాల పోటీలకు హాజరైన మహిళ కాలు కడిగి తుడిచే కార్య క్రమానికి రాష్ట్ర ప్రభుత్వం పూనుకోవడాన్ని జాన్‌వెస్లీ తీవ్రంగా ఖండించారు.

# అంగన్‌వాడీ సెంటర్లకు గుడ్ల టెండర్ గడువు పెంచాలి

## మంత్రి సీతక్కకు పౌల్ట్రీ అసోసియేషన్ ప్రతినిధుల విజ్ఞప్తి

**హైదరాబాద్, మే 16, ప్రభాతవార్త:** తెలంగాణవ్యాప్తంగా ఉన్న అంగన్‌వాడీ సెంటర్లకు కావాల్సి న గుడ్లను తామే సరఫరా చేస్తామని,అందుకోసం ప్రస్తుత టెండర్ల గడువును పొడిగించాలని పౌల్ట్రీ ఫామ్స్ అసోసియేషన్ ప్రతినిధులు ప్రభుత్వాన్ని కోరారు.ఇందులో భాగంగా శుక్రవారం సచివాలయంలో మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కను నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి, అసోసియేషన్ అధ్యక్షుడు కసిరెడ్డి నారాయణరెడ్డి కలిశారు.గత బిఆర్ఎస్ హయాంలో కొందరికి లబ్ధిచేకూర్చడం కోసం సెంట్ర లైజ్డ్ టెండర్లను పిలిచారని, దీంతో తమకు సరఫరా చేసేఅవకాశం రాలేదని మంత్రి ఎదుట వారు ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలిసింది.కాంగ్రెస్ ప్రభుత్వం లో తమకు న్యాయం జరగాలంటే ప్రస్తుతంఉన్న టెండర్ విధానాన్ని రద్దు చేసి, పాత జిల్లాల వారీగా టెండర్లను పిలవాలని కోరారు. పౌల్ట్రీ పౌలీ అసోసి యేషన్ ప్రతినిధులకు టెండర్లుదక్కాలంటే ఇప్పుడు ఉన్న నిబంధ నలను సడలించి కొత్తగా టెండర్లు పిలవాల్సి ఉంటుందని, ప్రస్తుత టెండర్లను రద్దు చేస్తే ఎదురయ్యే సమస్యలపై న్యాయసలహా మేరకు తుది నిర్ణయం తీసుకోవాలని మంత్రి సీతక్క అధికారులను ఆదేశించినట్టు తెలిసింది.

# ఉన్నతంగా యోచించాలి.. పని తీరులో వేగం పెంచాలి

## ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ షానవాజ్ ఖాసీం

**హైదరాబాద్, మే 16, ప్రభాతవార్త:** డ్రగ్ కంట్రోల్, ప్రొహిబిషన్,ఎక్సైజ్ శాఖలు కలిసి పనిచేస్తే మంచి ఫలితాలు వస్తాయని,సమాచారాన్ని సమన్వయంతో పాలుపంచుకుంటే ఊహించని రీతిలో ప్రగతి కనబడుతుందని, డ్రగ్ కంట్రోల్, ప్రొహిబిషన్ ఎక్సైజ్ డైరెక్టర్ ఆఫ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ షానవాజ్ ఖాసీం అన్నారు.ఎక్సైజ్, డ్రగ్స్ కంట్రోల్ అధికారుల సమన్వయ సమావేశం అబ్కారీ భవన్‌లో శుక్రవారం జరిగింది.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాణహాని,మత్తు కలిగించే నిషేధి మందుల వినియోగం, డ్రగ్స్, గంజాయి, ఇతర రకాల డ్రగ్స్ వినియోగంతో యువత ఎంతోనష్టపోతున్నారని,ఈ విషయంలో ఏ శాఖ పనులు వారుచేసుకుంటూ, 2 శాఖలు కలిసి యువతను మత్తులోకి దింపుతున్న వాటిపై ప్రత్యేక దాడులు నిర్వహించడంతో పాటు సమాచారాన్ని పంచుకుంటే బాగుంటుందన్నారు.

ప్రధానంగా రెండు శాఖలు కలిసి పనిచేసేందుకు ఉన్నఅవకాశాలు ఏమిటి అనే అంశంపై చర్చిం చుకుని కలిసి దాడులు చేయడానికి ప్రాంతాలను గుర్తించి ముందుకు సాగాలన్నారు. రెండు విభాగాల్లో సమాచార వ్యవస్థను వృద్ధి చేసుకోవ డానికి నలుగురితో కూడిన కామన్ ఇంటిలీజెన్స్ టీమ్‌ను ఏర్పాటు చేసకోవాలని, ఇండస్ట్రియల్, ఫోరెన్సిక్ ల్యాబ్‌లు, జాయింట్ ట్రెయినింగ్, రైడ్స్, వాట్సాప్ గ్రూప్, ఇంటర్‌నేట్‌లో జరుగు తున్న డ్రగ్, డ్రగ్స్ వ్యాపారాలపై ప్రత్యేక దృష్టి పెట్టా లని సూచించారు. ఈ కార్యాచరణకు ఒక రూట్‌మ్యాప్‌ను బుక్‌లెట్ రూపంలో తీసుకు రావా లన్నారు.

ఈ సమన్వయ సమావేశంలో ఎక్సైజ్ శాఖ జాయింట్ డెరెక్టర్ సయ్యద్ యాసిన్ ఖురేషి, డ్రగ్ కంట్రోల్ జాయింట్ డెరెక్టర్ రామ్ధన్, డిప్యూటీ కమిషనర్లు కెవిబి శాస్త్రీ, పి.దశరథ్, అడిషనల్ ఎప్పీ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# శాసన మండలి భవన పునరుద్ధరణ పనులను పరిశీలించిన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, మే 16:** తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అసెంబ్లీ ఆవరణలో ఉన్న శాసన మండలి భవన పునరుద్ధరణ పనులను పరిశీలించారు. తెలంగాణ లేజిస్లేచర్ సెక్రెటరీ డా.వి.నరసింహా చార్యులు, ఆర్ అండ్ బి శాఖ అధికారులు, అగాఖాన్ సంస్థ అధికారులు, అలాగే సంబంధింత అధికారులతో కలిసి జరుగుతున్న పనులను పర్యవేక్షించారు. పనులను త్వరగా పూర్తి చేయాలని , రానున్న సమావేశాలు ఈ భవనంలో జరపాలనే దృఢసంకల్పంతో రాష్ట్ర సర్కారు ఉందని ఆయన ఈ సందర్భంగా వివరించారు. అలసత్వం వదిలి ఆర్ అండ్ బి శాఖ అధికారులు, అగాఖాన్ సంస్థ అధికారులు, సంబంధిత కాంట్రాక్టర్లు పనులు వేగంగా చేసి, నిర్ణీత సమయానికి భవనాన్ని అప్పగించాలని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సూచించారు.

# గాంధీ ఆస్పత్రిని సందర్శించిన జాతీయ వైద్య బృందం



గాంధీ ఆస్పత్రిలో జాతీయ వైద్య బృందం

## ఆభా ఐడి ద్వారా రోగుల రికార్డులు డిజిటల్ రూపంలో నమోదు

## స్కాన్ అండ్ షేర్ ద్వారా వేగవంతమైన ఒపి

**హైదరాబాద్ (సికిందరాబాద్), మే 16, ప్రభాతవార్త:** ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ వర్క్‌షాప్‌లో భాగంగా, 18 రాష్ట్రాల నుండి రాష్ట్ర నోడల్ అధికారులు శుక్రవారం సికిందరాబాద్ గాంధీ ఆసుపత్రిని సందర్శించారు. గాంధీ ఆసు పత్రిలో రాష్ట్ర స్థాయి సౌకర్యాలు, రికార్డుల డిజిటల్ నిర్వహణ సౌకర్యాలు, నూతనంగా వేగవంతమైన ఒపిడి సేవలు, స్కాన్ అండ్ షేర్ విధానం, ల్యాబ్‌లో గాంధీ సూపరింటెండెంట్ డాక్టర్ రాజ్‌కుమారి, సియస్‌ఆర్‌యంఒ డాక్టర్ శేషాద్రి వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వివిధ రాష్ట్రాలకు చెందిన వైద్యులు, నోడల్ అధికారులు వారి సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోగుల రికార్డులు డిజిటల్ చేయడం ద్వారా వారి ఆరోగ్య వివరాలు వారి మొబైల్ నెంబర్ ద్వారా వారి అకౌంట్‌లో ఉంటాయని, దీని ద్వారా ల్యాబ్ రిపోర్టులు జీవితాంతం అందుబాటులో ఉంటాయని తెలిపారు. 100 డిజిటల్ చేయాలని ఇప్పటికే పూర్తి స్థాయిలో ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. స్కాన్ అండ్ షేర్ ద్వారా త్వరగా ఒపి సేవలు అందు బాటులోకి వస్తాయని తెలిపారు. జాతీయ స్థాయి మెడికల్ బృంద సభ్యులు డాక్టర్ పంకజ్ అరోరా, సౌరభ్ సింగ్, రితిక, బబిత, అభ్యుదయ్ గాంధీ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజ్‌కుమారి, సి యస్‌ఆర్‌యంఒ డాక్టర్ శేషాద్రి, ఒపి ఆర్‌ఎంఒ డాక్టర్ రజని, నోడల్ ఆఫీసర్ ఫర్, అభా డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, ఆర్‌ఎంఒలు డాక్టర్ మీనాక్షి, డాక్టర్ నజీమ్, డాక్టర్ సుధీర్, డాక్టర్ యోగి, డాక్టర్ నవీన్, డాక్టర్ సరిత, యూసుఫ్, కిరణ్, జగదీష్, చిరంజీవి, సుప్రియ, నరేష్, రాష్ట్ర బృం దం దివ్య, డాక్టర్ విమల, సురేష్ ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన నోడల్ అధికారులు ఉన్నారు.

డిజిటల్ సేవలు అందించే విషయాలను గాంధీ హాస్పిటల్ నోడల్ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి వివరించారు. క్రాస్ లెర్నిం గ్ కార్యక్రమంలో పాల్గొన దానికి వచ్చిన వారికి గాంధీ ఆసుపత్రిలో అందుతున్న సేవలను

# హరీశ్‌రావుతో కెటిఆర్ చర్చల మతలబు మాకు తెలియాలి

## ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్

**హైదరాబాద్, మే 16, ప్రభాతవార్త:** హరీశ్‌రావు ఇంటికి వెళ్లి కెటిఆర్ చేసిన చర్చల మతలబు మాకు తెలియాల్సిందే అంటూ ప్రభుత్వ విప్ రామచంద్ర నాయక్ అన్నారు. సిఎల్‌పి కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ బిఆర్ఎస్‌లో ముసలం మొదలైందని కల్వకుంట్ల కుటుంబంలో విభేదాలు తారాస్థాయికి చేరుకున్నాయని అన్నారు. పార్టీ ప్లీనరీ సమయంలో హరీశ్ రావుకు ప్రాధాన్యత ఇవ్వకుండా ఆయనకు అంత సీను లేదని చెప్పారని నాయక్ వివరించారు. ఎప్పుడూ లేని విధంగా హరీశ్‌రావు ఇంటికి కేటీఆర్ వెళ్లాడనిరెండు గంటలకు పైగా హరీశ్‌రావును చర్చలు జరిపారు. గతంలో ఎప్పుడూ హరీష్ రావు ఇంటికి కేటీఆర్ వెళ్లలేదని రాంచంద్రనాయక్ గుర్తుచేశారు హరీష్ రావు ఇంట్లో గతంలో పంక్షన్ జరిగినా కేటీఆర్, ఆయన కుటుంబం దూరంగా ఉందని అన్నారు.

ఇప్పుడు సడన్ గా హరీష్ రావు పైన కేటీఆర్ కు ఎందుకంత ప్రేమ వచ్చిందో చెప్పాలని నిలదీశారు. హరీష్ రావు కొత్త పార్టీ పెడుతున్నాడని ప్రచారం జరుగుతోంది.కల్వకుంట్ల కవిత ఇప్పటికే పార్టీ కి వ్యతిరేకంగా బహిరంగంగా విమర్శలు చేస్తున్నారని గుర్తుచేశారు. తన మీద దుష్ప్రచారం జరుగుతోందని, దాని వెనుక ఎవరు న్నారో తనకు తెలుసునని కవిత అంటోందని చెప్పారు. మొత్తంగా కల్వ కుంట్ల కుటుంబసభ్యుల మధ్య ఆధిపత్యపోరు జరుగుతోందని తెలిపారు. రాజకీయ ఆధిపత్యం కోసం కొట్లాడుకుంటున్నారని ఎద్దేవా చేశారు.

# సమాచార శాఖ కమిషనర్లలో ఒక్క బిసికి ఇవ్వరా!

## మిగిలిన మూడు ఆ వర్గాలకే ఇవ్వాలి

## సిఎం రేవంత్‌రెడ్డికి ఎంపి ఆర్.కృష్ణయ్య లేఖ

**హైదరాబాద్, మే 16, ప్రభాతవార్త:** సమాచార శాఖకు చీఫ్ కమిషనర్‌తో సహా ఆరు మంది కమిషనర్లను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఇందులో ఒక్కరికి కూడా బీసీలకు చెందిన వారిని నియమించలేదని జాతీయ బీసీ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. మిగిలిన మూడు కమిషనర్ పోస్టులన్నింటిని బీసీలతో నియమించాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శుక్రవారం సిఎంకు ఆయన లేఖ రాశారు.'ఒకవైపు ప్రభుత్వం బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42 శాతంకు రిజర్వేషన్లు పెంచుతామని అసెంబ్లీలో బిల్లు పాస్ చేశారు. ఇంకొక వైపు రాహుల్ గాంధీ జనాభా ప్రకారం బీసీలకు పదవులు ఇస్తామని వరుస ప్రకటనలు ఇస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ జనాభా గణనను తెలంగాణ బీసీ ఎజెండా దేశవ్యాప్తంగా ప్రచారం చేస్తూ తెలంగాణ మోడల్ ఆదర్శంగా తీసుకున్నారంటూ రాజీవ్ గాంధీ ప్రకటననలను గుప్పిస్తున్నారు. తెలంగాణ మోడల్ అంటే ఇలా ఒక్కరికీ కూడా పదవిలో కూడా బీసీలకు ఇవ్వకపోవటమేనా అని కృష్ణయ్య ప్రశ్నించారు.

ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర బిసి వ్యతిరేక చర్యలకు ప్రభుత్వం పాల్పడుతుంది. మంత్రివర్గంలో కేవలం ఇద్దరికీ ఇచ్చి అవి ప్రాధాన్యత లేని శాఖలు ఇచ్చి అవమానపరిచారు. కార్పొరేషన్ చైర్మన్ ఇతర నామినేటెడ్ పదవులలో బీసీలకు 20 శాతం పదవులు కూడా ఇవ్వలేదు. అధికారుల నియమకాలలో బిసిలకు అన్యాయం చేస్తున్నారు.ఇక స్థానిక సంస్థలలో బీసీల రిజర్వేషన్లను 42 శాతం రిజర్వేషన్లను పెంచుతూ అసెంబ్లీలో బిల్లు పాస్ చేసి జీవో తీసి అమలు చేయకుండా కేంద్రం మీద నెడుతూ తప్పించు కోవాలని చూస్తున్నారు. పేరుకు ప్రచారం కోసం బీసీ అజెండా వాడుకుంటున్నారు. కానీ ఆచరణలో అగ్రకులాలకు పదవుల ఇస్తూ బీసీలకు అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. అలాగే కాలేజీ విద్యార్థులకు ఫీజుల బకాయిలు చెల్లించకుండా వారు చదువుకోకుండా కుట్రలు చేస్తున్నారని విమర్శించారు.

కాంట్రాక్టర్లకు వేల కోట్లు బిల్లులు 10 శాతం కమిషన్లు తీసుకొని చెల్లిస్తున్నారు. కానీ రాష్ట్రంలో లక్షమంది విద్యార్థులకు ఒక కాంట్రాక్టర్లకు ఇచ్చే బిల్లుకు ఇచ్చే మొత్తంతో 14 లక్షల మంది విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, ఫీజులు ఇవ్వవచ్చునని అన్నారు. బహిరంగంగా ఇంత అవినీతి పాల్పడుతూ కమిషన్లు తీసుకుంటున్న అవినీతి చర్యలకు పాల్పడుతున్న ప్రభుత్వం విద్యార్థులకు ఇన్ని ఇబ్బందులు పెడుతున్న ప్రతిపక్షాలు నోరు మెదపడం లేదని ఆయన సిఎంకు రాసిన లేఖలో పేర్కొన్నారు.



ప్రజావాణిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న చిన్నారెడ్డి

# ప్రజావాణికి అందిన దరఖాస్తులు 226

**హైదరాబాద్ (బేగంపేట) మే 16, ప్రభాతవార్త:** మహాత్మాజ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణీ కార్యక్రమంలో మొత్తం 226దరఖాస్తులు అందాయి.వీటిలో పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కు సంబంధించి 64దరఖాస్తులు,రెవెన్యూ శాఖకు సంబంధించి 54దరఖాస్తులు,హోంశాఖకు సంబంధించి 20దరఖాస్తులు,ఇందిరమ్మ ఇండ్లకోసం 37దరఖాస్తులు వచ్చాయి.ఇతర శాఖలకు సంబంధించి 51దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలియజేసారు.వివిధ కారణాలతో విధుల నుంచి తొలగించిన ఆర్టీసీ ఉద్యోగులు తమను తిరిగి విధులలోకి తీసుకోవాలని ,త్రిసభ్య కమిటీలో తుది నిర్ణయం తీసుకోవాలని కోరగా అందుకు తగిన నిర్ణయం త్వరలోనే తీసుకుంటామని చిన్నారెడ్డి,దివ్యలు వారికి వివరించారు.సీఎం ప్రజావాణీ ఇంచార్జ్ ,రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డా.జి.చిన్నారెడ్డి స్టేట్ నోడల్ అధికారి దివ్యలు దరఖాస్తులు స్వీకరించి వారి సమస్యలు విని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యలను పరిష్కరించారు.

# మంత్రివర్గ విస్తరణ సిఎంకు ఇష్టం లేదు

## రాష్ట్రం దివాలా అనే సిఎం వ్యాఖ్యలపై స్పందించని డిప్యూటీ సిఎం భట్టి

## వారిద్దరి మధ్య విభేదాలు ఉన్నాయి

## మంత్రుల మధ్య కొరవడిన సమన్వయం

## బిజెఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి వ్యాఖ్య

**హైదరాబాద్, మే 16, ప్రభాతవార్త:** రాష్ట్ర మంత్రివర్గ విస్త రణను అడ్డుకుంటున్న సూత్రధారి, కుట్రదారుడు సిఎం రేవంత్‌రెడ్డేనని బిజెఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మీడియాతో నిర్వహించిన చిట్ చాట్‌లో మహేశ్వరరెడ్డి మాట్లాడారు. రాష్ట్రం దివాలా తీసిందని ముఖ్యమంత్రి ప్రకటించినప్పటికీ డిప్యూటీ సిఎం భట్టి ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి విషయంలో సిఎం తీరును తప్పు పడుతూ బిఆర్ఎస్, బిజెపి ముఖ్య నేతలు మాట్లాడి నప్పటికీ, వారికి కౌంటర్ ఇవ్వ డానికి భట్టి విక్రమార్క ఏనాడు ఆసక్తి చూపలేదు. దీన్నిబట్టి సిఎం రేవంత్ రెడ్డితో డిప్యూటీ సిఎం భట్టికి తీవ్ర విభేదాలు న్నాయని స్పష్టమవు తుంద న్నారు. ఉద్యోగుల విషయంలో రేవంత్ చేసిన వ్యాఖ్యలపై మంత్రివర్గంలో విభేదాలు వచ్చా యన్నారు. రాష్ట్రంలో ఆర్థిక ఎమర్జెన్సీని పెట్టి సంక్షేమ పథకాలు, ఉద్యోగుల బకాయిలు ఎగ్గొట్టేందుకు చూస్తున్నారని విమర్శించారు. ఆర్థిక ఎమర్జెన్సీ స్టేట్‌మెంట్‌ను మిగతా మంత్రులు వ్యతి రేకిస్తున్నారని, ఈ నేపథ్యంలో మంత్రిమండలి రెండుగా చీలిందంటూ వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రికి హైకమాండ్‌కు గ్యాప్ కంటిన్యూ అవుతుందన్నారు. ఇటీ వల రాహుల్‌గాంధీ హైదరాబాద్ వచ్చినప్పుడు రేవంత్‌ను పలకరించలేదని తెలిపారు. ఆర్థిక ఎమర్జెన్సీ పెట్టాలనే ఆలోచనతోనే చీఫ్ సెక్రటరీగా రామకృష్ణరావు నియా మకం జరిగిందని అన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వికారాబాద్ సభలో మాట్లాడుతూ తెలంగాణలో కుటుంబాలను మించి రేషన్ కార్డులు ఉన్నాయిని, రాష్ట్రం లో కోటి పది లక్షల కుటుంబాలు ఉంటే కోటి పాతిక లక్షల రేషన్ కార్డులు ఉన్నాయని ఉచితాలు తగ్గించాలని పేర్కొన్నారు. కేబినెట్ మంత్రుల్లో సమన్వయం కొరవ డిందన్నారు. రంగారెడ్డి జిల్లాకు మంత్రి పదవి ఇవ్వాలని సీనియర్ నేత జానారెడ్డిచే కాంగ్రెస్ హైకమాండుకు లేఖ రాయించడం, మాదిగలకు, లంబాడాలకు క్యాబినెటులో స్థానం కల్పించాలంటూ సంబంధిత ఎమ్మెల్యేల నుంచి తాను స్వయంగా వినతిపత్రం తీసుకోవడమే కాకుండా హైకమాండుకు రిప్రజంటేషను పంపడం వంటి వ్యూ హాలను అమలు చేశారు. ఆదిలాబాద్ జిల్లాకు సంబంధించి మంత్రి పదవి విషయంలో ఇద్దరు ఎమ్మెల్యేల మధ్య విభేదాలు వచ్చేలా వ్యవహరించడం వంటి ఎత్తుగడలన్నీ సిఎం రేవంత్ రెడ్డి వేసిన స్కెచులేనని పేర్కొన్నారు. బిసిలకు క్యాబినెటులో ప్రాతినిధ్యం తక్కువగా ఉంది. మంత్రివర్గ విస్తరణ జరిగితే బిసిలకు 42 శాతం రిజర్వేషన్ ఫార్ములా ప్రకారం మరో నాలుగు బెర్తులు ఇవ్వాల్సి ఉంటుంది. బిసిల నుంచి పొన్నం ప్రభాకర్‌కు డిప్యూటీ సిఎం పదవి, మాదిగల నుంచి దామోదర రాజనర్సింహకు కూడా డిప్యూటీ సిఎం పదవి ఇవ్వాల్సి ఉంటుంది. ఆ దృష్ట్యా భట్టి విక్రమార్క కూడా మంత్రివర్గ విస్తరణకు అడ్డు పడుతున్నారు. తనకు అనుకూలమైన వారికి మంత్రి పదవులు వచ్చే అవకాశం లేకపోవడం, కొత్త మంత్రులు వస్తే తన వద్ద ఉన్న హోంశాఖ, మున్సిపల్ అడ్మి నిస్ట్రేషన్ పట్టణాభివృద్ధి శాఖ, విద్యా శాఖ ఇంకా ఇతర శాఖలను వదులుకోవడం సిఎం రేవంత్‌కు ఇష్టంలేదు. అందుకే విస్తరణకు వ్యూహాత్మకంగా అడ్డుపడుతూ నెపం హైకమాండుపై నెడుతున్నారన్నారు. లోకల్ బాడీ ఎన్ని కల తర్వాత సిఎం మార్పు గురించి ఆలోచిస్తామని హై కమాండ్ పెద్దలు సీనియర్ మంత్రులు భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డిలతో చెప్పిందట, అందుకే వారిద్దరు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ, హైడ్రా, మూసి ప్రక్షాళన, ఫ్యూచర్ సిటీ, కొడంగల్ భూముల సేకరణ వంటి అంశాల్లో సిఎం రేవంత్‌రెడ్డి లోపాలు, తప్పిదాలతో పాటు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి తీరుపై అసంతృప్తితో ఉన్న అంశాలపై హైకమాండుకు నివేదికలు పంపుతున్నారట అని ఏలేటి పేర్కొన్నారు.

17-5pg10.qxd:17-5pg10.qxd 01/01/01 7:32 AM Page 1



# కోహ్లీ కంటే ముందే అరంగేట్రం



ఇషాంత్ శర్మ



చతేశ్వర్ పుజారా



జయదేవ్ ఉనద్కత్

## ఇంకా రిటైర్ కాని టీమిండియా క్రికెటర్ల జాబితాలో ఇషాంత్, చెతేశ్వర్, జయదేవ్

**న్యూఢిల్లీ:** టీమిండియా స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లీ కంటే ముందు టెస్ట్ క్రికెట్‌లోకి అరంగేట్రం చేసిన పలువురు భారతీయ ఆటగాళ్లు ఉన్నారు. ఇందులో కొంతమంది ఇంకా రిటైర్మెంట్ ప్రకటించ లేదు. భారత మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ టెస్ట్ ఫార్మాట్‌కు వీడ్కోలు పలికి క్రికెట్ ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచిన సంగతి తెలిసిందే. కోహ్లీ 2011లో వెస్టిండీస్‌పై టెస్ట్ అరంగేట్రం చేశాడు. అలాగే ఈ ఏడాది జనవరిలో ఆస్ట్రేలియాపై తన చివరి టెస్ట్ ఆడాడు. గత 14 సంవత్సరాలలో, ఈ కుడిచేతి వాటం స్టార్ బ్యాట్స్‌మన్ 123 టెస్ట్ మ్యాచ్‌లు ఆడి, 46.85 సగటుతో 9,230 పరుగులు చేశాడు. టెస్ట్ క్రికెటర్‌గా తన కెరీర్‌లో 30 సెంచరీలు, 31 అర్ధ సెంచరీలు సాధించాడు. అయితే కోహ్లీ కంటే ముందు టెస్ట్ క్రికెట్‌లో అరంగేట్రం చేసి రిటైర్ కాని ముగ్గురు క్రికెటర్లు ఉన్నారు. విరాట్ కోహ్లీ కెప్టెన్సీలో ఇషాంత్ శర్మ భారత టెస్ట్ జట్టులో కీలక పాత్ర పోషించాడు. ఈ కుడిచేతి వాటం ఫాస్ట్ బౌలర్ మొత్తం 105 టెస్ట్ మ్యాచ్‌లు ఆడి 311 వికెట్లు పడగొట్టాడు. ఈ కాలంలో, అతను 11 సార్లు 5 వికెట్లు, ఒక మ్యాచ్‌లో 10 వికెట్లు తీశాడు. ఇషాంత్ తన టెస్ట్ కెరీర్‌ను 2008లో ఆస్ట్రేలియాపై ప్రారంభించాడు. అతను తన చివరి టెస్ట్ మ్యాచ్‌ను నవంబర్ 2021లో న్యూజిలాండ్‌తో ఆడాడు. అప్పటి నుంచి అతను జట్టులోకి తిరిగి రాలేదు సరికదా రిటైర్మెంటూ ప్రకటించ లేదు. మరో అనుభవజ్ఞుడైన భారత క్రికెటర్ చతేశ్వర్ పుజారా కూడా ఉన్నారు. కోహ్లీ కెప్టెన్సీలో టీమిండియా సాధించిన విదేశీ విజయాలలో పుజారా కీలక పాత్ర పోషించాడు. పుజారా ఇప్పటివరకు భారత్ తరపున 103 టెస్ట్ మ్యాచ్‌లు ఆడాడు. అతను 3 డబుల్ సెంచరీలు, 19 సెంచరీలు, 35 అర్ధ సెంచరీలతో సహా 7,195 పరుగులు చేశాడు. తన తొలి టెస్ట్ మ్యాచ్‌ను 2010లో న్యూజిలాండ్‌తో ఆడాడు. అతని చివరి మ్యాచ్ 2023లో ఇంగ్లాండ్‌లో ఆస్ట్రేలియాతో జరిగిన డబ్ల్యూటిసి ఫైనల్ ఆడాడు. అతను ఇప్పటికీ రెడ్‌బాల్ టోర్నమెంట్‌లలో చురుగ్గా ఉన్నాడు. ఇక ం ఇప్పటివరకు 4 టెస్ట్ మ్యాచ్‌లు మాత్రమే ఆడాడు. కానీ, అతను విరాట్ కోహ్లీ కంటే ముందే టెస్ట్ అరంగేట్రం చేశాడు. 2010లో సూపర్ స్పోర్ట్ పార్క్‌లో దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌కు ముందు ఉనద్కాద్ తన తొలి టెస్ట్ క్యాప్‌ను అందుకున్నాడు. ఈ ఎడమచేతి వాటం పేసర్ తన తొలి మ్యాచ్‌లో పెద్దగా ఆకట్టుకోలేక పోయాడు. 2022 చివర్లో బంగ్లాదేశ్‌తో జరిగే సిరీస్ కోసం ఉనద్కాద్ భారత టెస్ట్ జట్టులోకి తిరిగి వచ్చాడు. 2023లో వెస్టిండీస్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌లో కూడా ఉనద్కాద్ ఆడాడు. విరాట్ కంటే ముందే ఉనద్కట్ టెస్ట్ అరంగేట్రం చేశాడు. ఇంకా రిటైర్ కాలేదు. కానీ, విరాట్ కెప్టెన్సీలో అతనికి టెస్ట్ ఆడే అవకాశం ఎప్పుడూ రాలేదు.



## మహిళల టి20, వన్డే.. ఇంగ్లండ్‌తో పోరుకు భారత్ రెడీ

**న్యూఢిల్లీ:** ఇంగ్లండ్ పర్యటనకు భారత్ మహిళా జట్టు సిద్ధమైంది. ఈ పర్యటనలో భారత్ 5 టి20లు, 3 వన్డేల్లో పాల్గొనుంది. ఈ మేరకు జట్టును సెలక్టర్లు ప్రకటించారు. టి20 కోటం 15 మందిని, వన్డేలకు 16 మందిని ఎంపిక చేయగా, రెండు టీమ్‌లకు హర్మన్ ప్రీత్ కౌర్ కెప్టెన్‌గా, స్మృతి మందాన వైస్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నారు. భారత్ వేదికగా జరిగే వన్డే వరల్డ్ కప్‌కు ముందు భారత్ జట్టు అడనున్న అఖరి వన్డే సిరీస్ ఇదే కానుంది. దూకుడైన అటతో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న యువ ఓపెనర్ షఫాలీ వర్మ భారత్ జట్టులో పునరాగమనం చేసింది. గత ఏడాది అక్టోబరు తర్వాత అమె స్థానం కోల్పోయింది. ఉమెన్ ప్రీమియర్ లీగ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ తరపున 9 మ్యాచ్‌లలో 304 పరుగులు చేసి షఫాలీ సత్తా చాటింది. అయితే షఫాలీని టీ20లకు మాత్రమే ఎంపిక చేసిన సెలక్టర్లు వన్డే జుట్టులో స్థానం కల్పించ లేదు. ఇక వికెట్ కీపర్ బ్యాటర్ యస్తిక భాటియా కూడా తిరిగి జట్టులోకి వచ్చింది. గత ఏడాది నవంబరులో మణికట్టు గాయంతో అటకు అమె దూరమైంది. యస్తికకు వన్డే, టి20ల్లో రెండు టీమ్‌ల్లోనూ చోట లభించింది. ఇటీవల శ్రీలంకతో ముక్కోణపు టోర్నీలో ప్లేయర్ అఫ్ ద టోర్నీగా నిలిచిన స్నేహ్ రాణా కూడా టి20ల్లో మళ్లీ చోటు దక్కించుకుంది. ఇదే టోర్నీలో అకట్టుకుంటున్న అంధ్రప్రదేశ్ లోని వైఎస్సార్ కడప జిల్లాకు చెందిన లెఫ్టార్మ్ స్పిన్నర్ శ్రీచరణి తొలిసారి టి20 టీమ్‌లోకి ఎంపికైంది. హైదరాబాద్ పేసర్ అరుంధతి కూడా టి20లోకి పునరాగమనం చేసింది. భారత్ మహిళల టి20 టీమ్‌లో హన్మన్ ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మందాన (వైస్ కెప్టెన్), షఫాలీ వర్మ, జెమీమా రోడ్రిగ్స్, రిచా ఘోష్, యస్తిక భాటియా, హర్లీన్ డియోల్, దీప్తి శర్మ, స్నేహ్ రాణా, శ్రీచరణి, శుచి ఉపాధ్యాయ్, అమన్‌జోత్ కౌర్, అరుంధతి, క్రాంతిగౌడ్, సయాలీ సత్‌ఘరే ఉన్నారు.

## బ్యాడ్మింటన్ టోర్నీలో.. భారత్ ఆలౌట్

### తరుణ్, ఉన్నతి, మాళవిక, ఆకర్షి ఓటమి



తరుణ్



ఉన్నతి




మాళవిక



ఆకర్షి

**న్యూఢిల్లీ:** సూపర్-500 బ్యాడ్మింటన్ టోర్న మెంట్‌లో భారత్ క్రీడాకారులు ఘోర పరాజయం చెందారు. పురుషుల సింగిల్స్ విభాగంలో మన్నేపల్లి తరుణ్, మహిళల సింగిల్స్ విభాగంలో ఉన్నతి హుడా, మాళవిక బన్సోద్, ఆకర్షి కశ్యప్, మహిళల డబుల్స్ విభాగంలో పుల్లెల గాయంత్రి- ట్రెసా జాలీ జంట ప్రీక్వార్టర్ ఫైనల్స్‌ను దాటలేకపోయారు. క్వాలిఫయర్ హోదాలో మెయిన్ డ్రాలో అడుగు పెట్టిన తరుణ్ బ్యాంకాక్‌లో జరిగిన ప్రిక్వార్టర్ ఫైనల్లో 14-21, 16-21తో ప్రపంచ మూడో ర్యాంకర్, డెన్మార్క్‌కు చెందిన అంటోన్‌సెన్ చేతిలో ఓడిపోయాడు. 42 నిముషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో తరుణ్ రెండో గేమ్‌లో కాస్త పోటీనిచ్చాడు. ఇక మహిళల సింగిల్స్ ప్రిక్వార్టర్ ఫైనల్లో ఉన్నతి హుడా 14-21, 11-21తో ప్రపంచ రెండో ర్యాంకర్ థాయ్‌లాండ్‌కు చెందిన పోర్న్‌పవీ చోచువోంగ్ చేతిలో పోరాడి ఓటమి చెందింది. అలాగే 9-21, 14-21తో థాయ్‌లాండ్‌కు చెందని సుపనిద కటెథోంగ్‌తో జరిగిన హోరాహోరీ పోరులో ఆకర్షి కశ్యప్ పరాజయం చెందింది. ఇక మాళవిక బన్సోద్ 12-21, 16-21తో ప్రపంచ మాజీ ఛాంపియన్ థాయ్‌లాండ్‌కు చెందిన ఇంతనోన్ రచనోక్ చేతిలో ఓటమి చవి చూసింది. కాగా మహిళల డబుల్స్ ప్రిక్వార్టర్ ఫైనల్లో పుల్లెల గాయత్రి-ట్రెసా జాలీ ద్వయం 20-22, 14-21తో జపాన్‌కు చెందిన రుయ్ హిరోకామి-సయాకా హోబారా జోడీ చేతిలో ఓడిపోయింది.

## ఇటాలియన్ ఓపెన్‌లో.. సబలెంకకు షాక్



**న్యూఢిల్లీ:** మహిళల టెన్నిస్‌లో ప్రపంచ నంబర్‌వన్‌గా ఉన్న అరీనా సబలెంకకు ఇటాలియన్ ఓపెన్‌లో చుక్కెదురైంది. ప్రతిష్టాత్మక ఫ్రెంచ్ ఓపెన్‌కు ముందు జరుగుతున్న ఈ టోర్నీ మహిళల సింగిల్స్ క్వార్టర్స్‌లో సబలెంక 4-6, 3-6తో కిన్వెన్ జెంగ్ (చైనా) చేతిలో పరాభవం పాలైంది. 22 ఏండ్ల ఈ చైనా అమ్మాయికి కెరీర్‌లో సబలెంకపై ఇదే తొలి విజయం. 2025 ఇటాలియన్ ఓపెన్‌లో ప్రపంచ నంబర్ 1 అరినా సబలెంకా, ప్రస్తుత ఒలింపిక్ ఛాంపియన్ జెంగ్ క్విన్వెన్ చేతిలో షాక్ ఓటమి పాలైంది. తన సీజన్‌లో ఇప్పటివరకు అత్యుత్తమ ప్రదర్శనలలో ఒకటిగా నిలిచి సబలెంకాను ఓడించింది. ఓటమి సమయంలో సెంటర్ కోర్టులోని రోగ్ హెక్లర్‌తో జరిగిన మ్యాచ్‌లో సబలెంకా తన సహనాన్ని కోల్పోయింది. సబలెంకా మరియు క్విన్వెన్ మధ్య ఇది ఏడవ పోరు. క్విన్వెన్‌పై సబలెంకా సాధించిన అతిపెద్ద విజయం 2024 ఆస్ట్రేలియన్ ఓపెన్ ఫైనల్‌లో జరిగింది. అయితే, శుక్రవారం ప్రపంచ 8వ ర్యాంక్ క్రీడాకారిణి అద్భుత ప్రదర్శన చేసి హెడ్ టు హెడ్ రికార్డును 1-6కి స్వల్పంగా మెరుగు పరిచింది. కాగా ఎనిమిదో సీడ్ జెంగ్ సెమీస్‌లో అమెరికా సంచలనం కోకో గాఫ్‌తో తలపడనుంది. ఇక పురుషుల సింగిల్స్‌లో అల్కారజ్ 6 4-, 64-తో డ్రాపర్ (బ్రిటన్)ను ఓడించి సెమీస్‌కు దూసుకెళ్లాడు.

## నేటి నుండి ఐపిఎల్ మళ్లీ స్టార్ట్





**న్యూఢిల్లీ:** భారత్, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితి ముగిసిన తర్వాత, మరోసారి ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 నేటి నుంచి ప్రారంభమవుతుంది. కాగా, మే 8న, భద్రతా కారణాల దృష్ట్యా పంజాబ్ కింగ్స్-ఢిల్లీ క్యాపిటల్స్ మ్యాచ్ అకస్మాత్తుగా మధ్యలో ఆగిపోయింది. దీంతో బిసిసిఐ అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేసి ఐపిఎల్‌ని ఒక వారం పాటు వాయిదా వేసింది. ఇప్పుడు ఐపిఎల్ 2025 రెండవ దశలో, మొదటి మ్యాచ్ డిఫెండింగ్ ఛాంపియన్స్ కోల్‌కతా నైట్ రైడర్స్ వర్సెస్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మధ్య జరుగనుంది. ఇది రాత్రి 7:30 నుంచి ఎం చిన్నస్వామి స్టేడియంలో జరుగుతుంది. అజింక్య రహానే నేతృత్వంలోని కోల్‌కతా జట్టు చెన్నై సూపర్ కింగ్స్‌తో తమ చివరి మ్యాచ్ ఆడింది. ఆ మ్యాచ్‌లో రెండు వికెట్ల తేడాతో ఓడిపోయింది. ఆ తర్వాత ప్లేఆఫ్‌కు కోల్‌కతాకు మార్గం చాలా కష్టంగా మారింది. కెకెఆర్‌కి ఇంకా రెండు మ్యాచ్‌లు మిగిలి ఉన్నాయి. రెండింటిలోనూ గెలిస్తే ప్లే ఆఫ్స్ అవకాశాలు ఉండొచ్చు.


### కోల్‌కతా-బెంగళూరు మధ్య కీలక పోరు

### కెకెఆర్ ప్లేయింగ్ ఎలెవెన్‌లో కీలక మార్పులు

ఈ రెండు గెలిస్తే, కోల్‌కతా 15 పాయింట్లను మాత్రమే చేరుకోగలదు. ఇటువంటి పరిస్థితిలో వారు ఇతర జట్ల ఫలితాలపై ఆధారపడవలసి ఉంటుంది. ఈ క్లిష్ట పరిస్థితిలో, కోల్‌కతా నైట్ రైడర్స్ ఆల్ రౌండర్ మొయిన్ అలీ జట్టును విడిచిపెట్టి ఇంటికి తిరిగి వచ్చాడు. అయితే ఈ మ్యాచ కెకెఆర్‌కు కీలకం కానున్న దృష్ట్యా ప్రాబబుల్ ప్లేయింగ్ ఎలెవన్‌లో కీలక మార్పులు చేసింది. అజింక్యా రహానే (కెప్టెన్), రహ్మానుల్లా గుర్బాజ్, సునీల్ నరైన్, వెంకటేష్ అయ్యర్, రింకూ సింగ్, ఆండ్రీ రస్సెల్, రోవ్‌మన్ పావెల్, వైభవ్ అరోరా, హర్షిత్ రాణా, వరుణ్ చక్రవర్తి, అనుకూల్ రాయ్. ఇంపాక్ట్ ప్లేయర్ అంగ్‌క్రిష్ రఘువంశీగా మార్పులు చేసింది.

# తుర్కియే సెలెబీకి ఈక్విటీ షాక్

**ముంబై, మే 17:** తుర్కియేకు చెందిన సెలెబీకి భారత్ కొట్టిన దెబ్బ కాస్త గట్టిగానే తాకినట్లుంది. మే 16న ఇస్తాంబుల్‌లో ఆ కంపెనీ షేరు ధర ఏకంగా 10శాతం పతనమైంది. గత నాలుగు సెషన్లలో ఈ షేరు విలువ 30శాతం ఆవిరైంది. సెలెబీ సబ్సిడరీ కంపెనీ ద్వారా భారతీయ విమానాశ్రయాలలో సరకుల రవాణాతోపాటు బహుళ సేవలను ఇన్నాళ్లూ అందించింది. కానీ, ఆపరేషన్ సిందూర్ సమయంలో తుర్కియే ప్రభుత్వం పాకిస్థాన్‌కు మద్దతు ఇవ్వడంతో పాటు తమ సైనికులను అక్కడకు పంపింది. దీంతో ఆగ్రహించిన భారత ప్రభుత్వం సెలెబీకి ఉన్న సెక్యూరిటీ క్లియరెన్స్‌లను రద్దు చేసింది. మరోవైపు అదానీ ఎయిర్ పోర్టు సంస్థ కూడా సెలెబీతో ఉన్న ఒప్పందాన్ని రద్దు చేసుకొంది. దీంతో ముంబయి, అహ్మదాబాద్ ఎయిర్‌పోర్టుల నుంచి అది బయటకు వెళ్లినట్లైంది. ఈ విషయాన్ని రెండు ఎయిర్ పోర్టులకు చెందిన ప్రతినిధి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రస్తుతం అదానీఎయిర్ పోర్ట్స్ హోల్డింగ్‌కు ముంబయి, అహ్మదాబాద్, మంగళూరు, గువహాటి, జైపుర్, లఖ్‌నవూ, తిరువనంతపురం విమానాశ్రయాలను నిర్వహిస్తోంది.



ప్రభుత్వ నిర్ణయం తర్వాత దిల్లీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు లిమిటెడ్ కూడా తన ఒప్పందాన్ని రద్దు చేసుకొంది. ఆ స్థానంలో ఏఐఎస్ఏటీఎస్, బర్డ్‌గ్రూప్‌తో కలిసి పనిచేయనున్నట్లు తెలిపింది. ఇక తమది తుర్కియే కంపెనీయే కాదని తాజాగా సెలెబీ వివరణ ఇచ్చింది. ఆ దేశాధ్యక్షుడు ఎర్డోగాన్ కుటుంబంతో తమకు సంబంధం లేదని, ఆయన కుమార్తె తమకు బాస్ కాదని వివరణ ఇచ్చింది. తుర్కియే అధ్యక్షుడు ఎర్డోగాన్ కుమార్తె సుమెయ్యి మా కంపెనీని నియంత్రిస్తున్నారంటూ జరుగుతున్న ప్రచారంలో నిజం లేదు. మా మాతృ సంస్థలో ఆ పేరుతో ఎవరికీ హక్కులు గానీ, వాటాలు గానీ లేవు. అసలు మాది తుర్కియే సంస్థే కాదు. మా కంపెనీ యాజమాన్య హక్కులన్నీ సెలెబీయోగ్లు కుటుంబానికే పరిమితం. వారికి ఎలాంటి రాజకీయ సంబంధాలు లేవు అని కంపెనీ తమ ప్రకటనలో వెల్లడించింది.

## ఎస్‌బిఐ డిపాజిట్ల వడ్డీరేట్లు సవరణ

**ముంబై, మే 16:** ప్రభుత్వ రంగ అతిపెద్ద బ్యాంక్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక నిర్ణయం తీసు కుంది. ఫిక్స్‌డ్ డిపా జిట్లపై వడ్డీ రేట్లను 20 బేసిస్ పాయింట్ల మేర తగ్గించింది. శుక్రవారం నుంచే ఈ కొత్త రేట్లు అమల్లోకి రానున్నాయి. రేట్ల కోతపై ఎస్‌బీఐ ఇప్ప టికే బ్యాంకు సిబ్బందికి సందేశాలు పంపినట్లు తెలుస్తోంది. అత్యధిక వడ్డీ ఇచ్చే 444 రోజుల స్పెషల్ డిపా జిట్ స్కీమ్ అమృత్ వృష్టితో పాటు అన్ని కాలావధి డిపాజిట్లపై ఈ కోత ఉంటుందని బ్యాంకు తెలిపింది. 444 రోజుల డిపాజిట్ స్కీమ్‌పై ఇప్పటివరకు 7.05 శాతం వడ్డీ ఇవ్వగా.. ఇప్పుడు దాన్ని 6.85కు తగ్గించింది. రూ.3 కోట్ల లోపు ఎఫ్‌డీలపై 1 2 ఏళ్ల వ్యవధికి వడ్డీ రేటును 6.50శాతానికి కుదించింది. డిపాజిట్లపై వడ్డీరేట్లను ఎస్‌బీఐ తగ్గించడం నెల వ్యవధిలో ఇది రెండోసారి కావడం గమనార్హం. ఈ ఏడాది ఏప్రిల్ లోనే వివిధ కాలావధి డిపాజిట్లపై వడ్డీని 1025 బేసిస్ పాయింట్లు తగ్గించింది. కీలక వడ్డీరేట్లను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వరుసగా రెండు సార్లు తగ్గించిన సంగతి తెలిసిందే. ఇప్పటివరకు రెపో రేటును 50బేసిస్ పాయింట్ల మేర తగ్గించింది. దీంతో బ్యాంకు లూ ఆ ప్రయోజ నాన్ని రుణ గ్రహీతలు బదిలీ చేస్తు న్నాయి. అదే సమయం లో ఫిక్స్ డ్ డిపాజిట్లపైమాత్రం వడ్డీరేట్లను తగ్గించడం మొదలుపెట్టాయి. హెచ్‌డీఎఫ్‌సీ వంటి ఇతర బ్యాంకులూ ఇటీవల డిపాజిట్ రేట్లలో కోత పెట్టాయి.



## స్విగ్గీ, జొమాటో షేర్లు ర్యాలీ..

**ముంబై, మే 16:** ప్రముఖ ఫుడ్ డెలివరీ యాప్స్ అయిన స్విగ్గీ, జొమాటో షేర్లు రాణిస్తున్నాయి. శుక్రవారం ఇంట్రాడేలో ఇరు కంపెనీ షేర్లు దాదాపు 3.3 శాతం మేర లాభపడ్డాయి. రెయిన్ సర్‌ఛార్జ్ మినహాయింపును తొలగిస్తుండటమే ఇందుక్కారణం. అంటే ఇకపై స్విగ్గీ వన్, జొమాటో గోల్డ్ చందాదారులు కూడా ఈఅదనపు రుసుము భరించాల్సి ఉంటుందన్నమాట. అయితే ఈ అంశాన్ని ఇరు సంస్థలు అధికారికంగా వెల్లడించలేదు. స్విగ్గీ తన కస్టమర్లకు మెరుగైన సేవలు, సౌలభ్యం కోరుకొనే వినియోగదారుల కోసం స్విగ్గీ 'స్విగ్గీ వన్' పేరిట, జొమాటో జొమాటో గోల్డ్ పేరిట సబ్‌స్క్రిప్షన్ ప్లాన్లను అందిస్తోంది. వీటిని కొనుగోలు చేసిన వారికి ఇరు సంస్థలు పలు ప్రత్యేక ప్రయోజనాల్ని అందిస్తున్నాయి. వాటిలో రెయిన్ సర్‌ఛార్జ్ కూడా ఒకటి. అయితే తాజాగా ఈ సదుపాయాన్ని చందాదారులకు తొలగించినట్లు తెలుస్తోంది. అంటే ఇకపై సాధారణ యూజర్లు మాదిరిగానే వీళ్లు కూడా ఈ రుసుము కట్టా ల్సిందే. భారీగా వర్షం పడే సమయంలో ఈ సర్‌ఛార్జ్ రూ.15 నుంచి రూ.30 వరకు ఉంటుంది. ఇప్పటికే ఈఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్‌లు క్విక్ కామర్స్ విభాగంలో పెద్దఎత్తున నష్టాల్ని మూటగట్టుకుంటున్న విషయం తెలిసిందే. మరోవైపు తమ నష్టాలను తగ్గించుకొనే ప్రయత్నంలో భాగంగా ఈ చర్యలు చేపడుతున్నట్లు తెలుస్తోంది.



# వాణిజ్యం

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మే 16:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిశాయి. గరిష్ఠాల వద్ద మదుపర్లు లాభాల స్వీకరణకు దిగడంతో సూచీలు నష్టాలను చవిచూశాయి. భారతీ ఎయిర్‌టెల్, ఇన్ఫోసిస్, ఎస్‌బీఐ షేర్లలో అమ్మకాలు సూచీలను పడేశాయి. సెన్సెక్స్ 200 పాయింట్లు నష్టపోగా, నిఫ్టీ మాత్రం 25 వేల పాయింట్ల పైనే కొనసాగుతోంది. స్మాల్, మిడ్‌క్యాప్ సూచీలు మాత్రం రాణించాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 సూచి 0.94 శాతం మేర లాభపడగా, నిఫ్టీ స్మాల్‌క్యాప్ 100 సూచి 1.86 శాతం మేర లాభపడింది. సెన్సెక్స్ ఉదయం 82,392.63 పాయింట్ల వద్ద నష్టాల్లో ప్రారంభమైంది. రోజంతా నష్టాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 82,146.95 పాయింట్ల వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచి చివరికి 200.15 పాయింట్ల నష్టంతో 82,330.59 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 42.30 పాయింట్ల నష్టంతో 25,019.80 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 3 పైసలు బలపడి 85.51గా ఉంది. ఎటెర్నల్, హిందుస్థాన్ యూనిలీవర్, ఏషియన్ పెయింట్స్, ఐటీసీ, టాటా మోటార్స్ షేర్లు రాణించాయి. భారతీ ఎయిర్‌టెల్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, ఎస్‌బీఐ, ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. అంతర్జాతీయంగా బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 64.44 డాలర్ల వద్ద కొనసాగగా, బంగారం ఔన్సు మళ్లీ 3200 మార్కు దాటి 3205 డాలర్ల వద్ద ట్రేడయింది.




## వరల్డ్ టాప్ 50 బ్రాండ్లలో టిసిఎస్

**న్యూఢిల్లీ, మే 16:** ప్రముఖ ఐటి దిగ్గజం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ కాంటర్ బ్రాండ్‌జెడ్ మోస్ట్ వాల్యూయబుల్ గ్లోబల్ బ్రాండ్స్ 2025 నివేదికలో ప్రపంచవ్యాప్తంగా 100 అత్యంత విలువైన బ్రాండ్లలో ఒకటిగా నిలిచింది. న్యూయార్క్‌లో కాంటార్ నిర్వహించిన స్పెషల్ 20వ ఎడిషన్ వేడుకలో టిసిఎస్ బ్రాండ్ విలువ 57.3 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ఇది గత యేడాది కంటే 28శాతం ఎక్కువని తెలుస్తోంది. మెమెంటమ్ ఐటిఎస్ఎంఎ నిర్వహించిన స్వతంత్ర బ్రాండ్ ఆడిట్లో ప్రపంచ వ్యాప్తంగా 95శాతం మంది బిజిఎస్ ఎగ్జిక్యూటివ్‌లు టిసిఎస్ బ్రాండ్‌ను గుర్తించారని తేలింది. పరిశ్రమరంగాలలో ప్రపంచంలోని ప్రముఖ బ్రాండ్లను కలిగి ఉనన్న జాబితాలో టిసిఎస్ ప్రపంచవ్యాప్తంగా 45వ స్థానంలో ఉంది. ఇది కంపెనీ వేగవంతమైన వృద్ధిని సూచిస్తుంది. బ్రాండ్ విలువ, ఈక్విటీలో ఈ పెరుగుదల కంపెనీ నిరంతర బ్రాండ్ నిర్మాణ ప్రయత్నాలను హైలైట్ చేస్తుంది. ఈ సందర్భంగా కాంటర్ బ్రాండ్‌జెడ్ హెడ్ మార్టిన్ గెరిరియా అధిపతి మాట్లాడుతూ, సరైన పెట్టుబడి, వ్యూహాత్మకదృష్టితో బ్రాండ్లు తమ యజమానులకు మంచి వృద్ధిని అందించగలవు. టిసిఎస్ ఈ యేడాది చూపిన పని తీరు, ఎఐ సామర్థ్యాలను విస్తృతంగా వినియోగించుకోవడం వంటివి దీని వృద్ధికిదోహదపడ్డాయి. టిసిఎస్ చేపడుతున్న కార్యక్రమాలే సంస్థ బలమైన గుర్తింపుకు కారణమైంది.



## ఎయిర్‌టెల్, ఇండస్‌ఇండ్ బ్యాంకు షేర్లు డౌన్..

**ముంబై, మే 16:** ప్రముఖ ప్రైవేటురంగ ఇండస్‌ఇండ్ బ్యాంక్ షేర్లు శుక్రవారం ట్రేడింగ్ సెషన్‌లో క్షీణించాయి. బ్యాంకులో అకౌంటింగ్ లోపాలు వెలుగుచూసిన నేపథ్యంలో ఇవి ఒత్తిడికి గురవుతున్నాయి. దీంతో ఇంట్రాడేలో షేర్లు 5 శాతానికి పైగా క్షీణించాయి. 202425 ఆర్థిక సంవత్సరంలో మూడు త్రైమాసికాల్లో రూ.674 కోట్ల మొత్తం వడ్డీ ఆదాయాన్ని తప్పుగా నమోదు చేసింది. ఈ విషయం అంతర్గత ఆడిట్ నివేదికలో బయటపడింది. అయితే ఆ లోపాల్ని 2025 జనవరి 10 నాటికే సరిదిద్దామని నిన్న స్టాక్ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్‌లో కంపెనీ స్పష్టంచేసింది. అయినా క్రమంగా బ్యాంకులో వెలుగుచూస్తున్న అకౌంటింగ్ లోపాలు షేర్లపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ఇంట్రాడేలో బీఎస్ఈలో 5.68 శాతం నష్టంతో రూ.735.95 వద్ద కనిష్ఠాన్ని తాకిన షేర్లు ఇంట్రాడేలో రూ.760.15 వద్ద ట్రేడవుతున్నాయి. ప్రముఖ టెలికాం సంస్థ ఎయిర్‌టెల్ షేర్లు శుక్రవారం నష్టాల్లోకి జారుకున్నాయి. ఇంట్రాడేలో దాదాపు 3 శాతం మేర షేర్లు కుంగాయి. సింగపూర్ సంస్థ సింగటెల్‌కు ఎయిర్‌టెల్‌లో 1.4 శాతం వాటాను విక్రయించనుందని వార్తలు వచ్చిన నేపథ్యంలో షేర్లపై ఒత్తిడి పెరిగింది. బ్లాక్ డీల్ ద్వారా షేర్లను విక్రయించనుందని తెలుస్తోంది. దీని ఫ్లోర్ ప్రైజ్ రూ.1800గా నిర్ణయించినట్లు సమాచారం. అంటే ప్రస్తుతం స్టాక్స్ ట్రేడవుతున్న ధర కంటే డిస్కౌంట్‌కే ఈ డీల్ జరగనుంది. అయితే ఇప్పటివరకు ఈ విషయంపై టెలికాం సంస్థ నుంచి ఎటువంటి అధికారిక ప్రకటనా రాలేదు. ఎయిర్‌టెల్ షేర్లు ఎన్ఎస్ఈలో 2.81 శాతం నష్టంతో రూ.1,814 వద్ద ట్రేడయ్యాయి.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14